THE BOOK WAS DRENCHED

Tanjore Saraswathi Mahal Series No. 23

DWIPADA BHAGAVATAMU

(A DWIPADA KAVYA)

1:592
JD

By
MADIKI SINGANARYA

UNIVERSAL
LIBRARY
OU_206226
UNIVERSAL
LIBRARY

Tanjore Saraswati Mahal Series No. 23

DWIPADA BHAGAVATAMU

(DASAMA SKANDHA)

By

MADIKI SINGANARYA

Critically Edited

By

Sri Vasishta A. MAHADEVA SASTRY
Pandit, Saraswathi Mahal Library, Tanjore

Published By :

Sri S. GOPALAN, B.A., B.L.,
Honorary Secretary for the Administrative Committee,
T. M. S. S. M. Library, Tanjore

Price] 1950 [Rs. 3 0 0

తంజావూరు సరస్వతీ మహల్ ప్రచురణము - 28

ద్విపదభాగవతము.

మడికి సింగనార్య విరచిత

ద్విపదకావ్యము.

పరిష్కర్త
శ్రీ వాసిష్ఠ అ. మహాదేవశాస్త్రి
పండితుఁడు, సరస్వతీమహాల్ గ్రంథాలయము తంజావూరు.

తంజావూరు సరస్వతీమహాల్ గ్రంథాలయ నిర్వాహక సంఘము తరఫున
గౌరవ కార్యదర్శి
శ్రీ S. గోపాలన్, B.A., B.L, గారిచే
ప్రచురింపఁబడినది.

మూల్యము) 1950 (రూ 3-0-0

Printed at
THE NATIONAL ART PRESS
91, Mount Road, Madras-18

PREFACE

This publication contains the earliest Telugu version available of SRI BHAGAVATA 10th Skanda, dealing with Sri KRISHNA'S life in MADHURA and in DWARAKA. The author Madiki Singanaraya lived in the early part of the fifteenth century. He was therefore an elder contemporary of POTHANNA the celebrated author of ANDHRA BHAGAVATAMU.

The present work which is in Dvipada is anterior to POTHANNA'S work. The merits of the Author's poetry can be gathered from the fact that his verses are cited as models in standard works on Grammar and Rhetoric. The author has also written three other works in Telugu namely :—

1. VASISHTA RAMAYANA
   The well known philosophical work,
2. PADMA PURANA
   and
3. SAKALA NITI SAMMATAMU
   a work in politics,

The present work has three Kandas in it:—(1) Madura Kanda (2) Kalyana Kanda and (3) Jagadhabiraksha Kanda. The Kandas dealing with the Balaleela in the beginning and the Bhaktanugraha in the end are missing.

The portion that is now published is complete so far as it goes and has been selected for its value as a high class Dvipada Kavya of the early classical age in Telugu literature. For a fuller account ot the Author and the diverse merits of the work the reader is referred to the Telugu introduction of the learned Editor who has spared no pains in editing this work.

Our thanks are due to him for his valuable services.

Our grateful thanks are due to the Government of Madras for the liberal grants which have enabled us to publish this and other valuable manuscripts of this Library.

Saraswathi Mahal,
Tanjore.
15—1—1951.

S. Gopalan,
Honorary Secretary
T.M.S.S.M. Library Committee

శ్రీ

శ్రీ రమణమహర్షయే నమః

ఉపోద్ఘాతము.

—: గ్రంథకర్త - మడికి సింగనార్యుఁడు :—

శ్రీపతియొక్క యెనిమిదియవ యవతారమగు శ్రీకృష్ణ భగవానుని చరిత్రగలది భాగవతమందు దశమస్కంధము. భాగవతమహాగ్రంథమును దెనుఁగు భాషలో విలసిల్లఁజేసిన మహాకవి బమ్మెరపోతరాజు. ఈ బమ్మెరపోతనార్యుఁడు హూణశకము 1400 మొదలు 1470ల ప్రాంతమందుండినట్లు, ఆంధ్ర కవుల చరిత్రలో శ్రీ కందుకూరి వీరేశలింగము పంతులుగారు చర్చించి యున్నారు. వాసిష్ఠరామాయణ, పద్మపురాణ, భాగవతదశమ స్కంధముల కర్తయగు మడికి సింగనార్యుఁడు హూణశకము 1430వ ప్రాంతము వఱకున్నైనను జీవించి యుండవలయునని వారు నిర్ధరించిరి. పోతనార్యుని భోగినీదండకము తన 25వ వత్సరమున అనగా 1425వ సంవత్సరమున విరచించినట్లు తెలియుచున్నది. మడికి సింగనార్యుఁడు పద్మపురాణమును దెనిఁగించి ముగించిన వత్సరము దాని కృత్యంత పద్యములవలన స్పష్టమగుచున్నది.

మంగళమహాశ్రీ :—

"ఆకరయుగానల మృగాంకశకవత్సరములై పరఁగుశార్వరిని
బుణ్య
ప్రాకటిత మార్గశిర పంచమిని బొల్చు నడుపాలసుతవాసరము
నందున్
శ్రీకరముగా మడికి సింగన తెనుంగున రచించెఁ దగఁ బద్మ
పురాణం
బాకమల మిత్ర శశిరాంశువుగఁ గందసచివాగ్రణికిన్ మంగళ
మహాశ్రీ."

(శర=2 యుగ=4 అనల=3 మృగాంక=1 అంకానాం వామతోగతిః. కాబట్టి శాలివాహన శకము 1342. హూణశకము 1420 శార్వరి సంవత్సరమున మార్గశీర్ష శుద్ధ పంచమీ బుధ వారమునాఁడు పద్మపురాణము ముగింపఁ బడెను.)

దీనిని బట్టి పర్యాలోచించి చూచిన మడికి సింగనార్యుఁడు ప్రౌఢావస్థయందున్న సమయమందు పోతనార్యుని భోగినీదండకము పుట్టినదని నిర్ణయించుటకు వీలున్నది. అప్పటి కింకను పోతనార్యుఁడు భాగవతమును దెనిఁగించుటకుఁ బూను కొని యుండలేదు.

"వాసిష్ఠ రామాయణము పద్మపురాణమునకుఁ దరువాత రచియింపఁ బడిన దగుటచే నది 1420కిఁ దరువాతఁ జేయఁబడినది. ఈ రెండు కావ్యములకు నడుమ సింగన్న భాగవత దశమ స్కంధమునుఁ గూడఁ దెనిఁగించి కందనామాత్యునకే యంకిత మొనరించెను. సింగన కృత భాగవత దశమ స్కంధము నాకు లభింప లేదు. అటుతరువాత నీకవి సకలనీతిసమ్మతమను నీతి గ్రంథమును సమకూర్చెనని రామకృష్ణ కవిగారు చెప్పుచున్నారు

వీనినన్నిటిని విచారించి చూడఁగా మడికి సింగన్న 1480వ సంవత్సరము వఱకైనను జీవించి యుండును. [ఆంధ్ర॥ కవు॥ చరి॥ ప్ర॥ భా॥ 378 పుట]

మడికి సింగనార్యుఁడు 1420కిఁ బూర్వమే భాగవత దశమ స్కంధమును రచించినట్లు తెలియుచున్నది. కాఁబట్టి పోతనామాత్యుని భాగవతమునకు ముందుగా రచింపఁబడినది మడికి సింగనార్యుని భాగవత దశమస్కంధ మనుటలో సందేహముండదు.

సింగన్న నియోగి బ్రాహ్మణుఁడు భారద్వాజ గోత్రుఁడు. అయ్యలమంత్రివరునకును సింగాంబికకును జన్మించినవాఁడు. సింగన్నకృతమగు వాసిష్ఠ రామాయణములోని యీ క్రింది పద్యములను గమనింపుడు.

సీ॥ "అతఁడు తిక్కనసోమయాజుల పుత్రుఁడై
కొమరారు గుంటూరి కొమ్మ విభుని
పుత్రి చిట్టాంబిక బుధలోకకల్పక
వల్లి వివాహమై వైభవమున
భూసారమగు కోటభూమిఁ గృష్ణానది
దక్షిణ తటమున ధన్యలీల
నలరు రావెల యను నగ్రహారము తన
కేక భోగంబుగా నేలుచుండి

యందుఁ గోవెల గట్టి గోవిందు నెన్న
గోపినాథుఁ బ్రతిష్ఠయుఁ గోరి చేసి
యఖిల విభవములందును నతిశయిల్లె
మనుజమందారుఁ డల్లాడ మంత్రివిభుఁడు.

క॥ "అయ్యవతీరమణులకును
నయ్యల మంత్రీంద్రుఁ డుదితుఁడై ధారుణిలో
నెయ్యెడ నర్థార్థులు మా
యయ్య యని పొగడఁగ నెగడె సౌదార్యమునన్.

సీ॥ ఆత్రేయ గోత్రపవిత్ర పేరయమంత్రి
పుత్రి సింగాంబికఁ బుణ్యసాధ్వి
వెలయ వివాహమై వేఁగి దేశంబులో
శేపారు రాజమహేంద్ర పురికి
నధిపతి తొయ్యేటి యనపోత భూపాలు
మంత్రియై రాజ్యసంపదఁ బొదలి
యొప్పారు గౌతమి యుత్తర తటమున
మహనీయమగు పెద్ద మడికి యందు

స్థిరతరారామతతులు సుక్షేత్రములును
బెక్కులార్జించి సితకీర్తి బెంపు మిగిలి
యఖిలజగదన్నదాతనా నవనిఁ బరఁగె
మధురగుణధుర్యుఁ డయ్యలమంత్రివరుఁడు.

చ॥ ఒనరఁగఁ దద్వధూవరులహోబలదేవునిఁ గొల్చి తద్వరం
బున నొగి సింగనార్యుని నమోఘ గుణాఢ్యు ననంతుని స్మహీ
జనసుతు నబ్బయాంకు బుధసన్నుతి పాత్రుని నారయాహ్వయున్
గని నరసింహనామములు గారవ మారఁగఁ బెట్టిరందఱున్.

క॥ వారలలో నగ్రజుఁడను
వారిజదళనయనచరణవారిజసేవా

సారమతి నతులవాక్య
శ్రీరచనాచతురమతిని సింగ యార్యుఁడన్.

పై పద్యముల వలన నీకవి తిక్కనసోమయాజుల మనుమరాలి మనుమఁడనియు, గోదావరి మండలములోని పెద్దమడికి నివాసుఁ డనియు, స్పష్టమగుచున్నది. ఈ విధముగాఁ దర్కించి చూచి నప్పుడు మడికి సింగనార్యుఁడు 15వ శతాబ్దపు కవియని నిర్ణయించు టలో సందేహమునకుఁ దావు లేదు.

ప్రస్తుత పరిష్కరణమైన భాగవత దశమస్కంధము మడికి సింగనార్యుని కృతమా కాదా యనునది చర్చింప వలసియున్నది. అనేక ప్రబల నిదర్శనములపై నేను ద్విపద బద్ధమైన యీ భాగవత దశమ స్కంధము మడికి సింగనార్య కృతమను నిశ్చితాభిప్రాయ మునకు వచ్చితిని. కాండాంతద్విపదలను గమనింపుడు.

ద్విపద. "అని యిట్లు నయనిర్జరామాత్యుపేర
ధన ధాన్య మణిమయ దానాఢ్యు పేర
భూభరణక్షమ భుజసారుపేర
నాభళ మంత్రి కందామాత్యు పేరఁ
గోరి భరద్వాజ గోత్ర సంజాతుఁ
డారూఢ మతి యయ్యలార్యనందనుఁడు
శృంగార రసకళా శ్రితివచోధనుఁడు
సింగయామాత్యుఁడు చెలువగ్గలింప
సలలితరసభావ శబ్దగుంభనల
మహనీయమగు దశమస్కంధ సరణి
విహితలీలలనొప్పు విష్ణుచరిత్ర

పాక్రిటంబగు మధురాకాండమనిన
నాకల్ప మాకల్పమగు భంగిఁజెప్పె."

భరద్వాజగోత్రసంజాతుఁడును, ఆరూఢమతి యయ్యలార్య నందనుఁడును నగు సింగయామాత్యుఁడు ఔబళమంత్రి కందామాత్యున కంకితముగా శ్రీభాగవతదశమస్కంధమును రచించినట్లు స్పష్టము: మఱికి సింగనామాత్యుఁడు రచించిన వాసిష్ఠరామాయణము యొక్క ప్రారంభమున నొక వచన భాగమును దిలకింపుడు.

"అని సకలజన సమ్మతంబుగా నుపక్రమించి భాగవత దశమ స్కంధంబును దెనుంగున రచియించి యిచ్చి, అప్పుణ్య పురాణంబులకుఁ గృతిపతిగా నెవ్వన్యునిఁ బ్రార్థింతునోయని విచారించి,, గజగంధవారణగంధ గోవాళ చలమర్తి గండగండరాయ గజశేఖరదొంతి మన్యవిభాళాది నానా బిరుదవిఖ్యాతులఁ బ్రసిద్ధుండగు రామగిరి పట్టణాధీశ్వరుం డైన కుమారముప్ప భూపాలు మాన్యమంత్రి పదధురంధ రుండగు నమ్మహారాజు దిగంతవ్యాప్తకీర్తిలతాలవాలుం డును, ధర్మచారిత్రుండును, నీతిచాతుర్య విశేషగుణగణా లంకారుండును, అనవరతదాన శీలుండును, అఖిల దిక్పూరిత విశాలుండును, వారణ వంశాబ్ధిసుధాకర కాశ్యప గోత్ర పవిత్ర అబ్బనాచార్య తనూభవ కందనామాత్యుండు నాకు నతిస్నేహ బాంధవుండును నభీష్ట ఫలప్రదుండును నపూర్వ వచనరచనానుబంధబంధుర కావ్య రసాభిజ్ఞుండును, అర్థి జన పారిజాతంబును గావున నమ్మంత్రి యుగంధరుం గృతి పతింగావించి, వెండియు కవిత్వతత్వ రచనా కౌతుకంబున

జిత్తంబు జొత్తిల్ల నొక్క కృతిఁ జెప్పంబూనితి..........."

రాచగిరి పట్టణాధీశ్వరుఁడగు కుమార ముప్పభూపాలుని మాన్య మంత్రియైన కందామాత్యునకుఁ గవి భాగవత దశమస్కంధమును దెనిఁగించి యంకితమొనర్చినట్లు ఈ వచన భాగమునుండి స్పష్ట మగుచున్నది. ప్రస్తుత పరిష్కరణము యొక్క కాండాంత పద్యము లందు కననగు కృతికర్త కృతిభర్తల నామగోత్రాది వివరములు ను, వాసిష్ఠరామాయణ పద్మపురాణములయొక్క కృతికర్త కృతిభర్తల నామగోత్రాది వివరములును నచ్చొత్తినట్లు సరిపోయి యున్నందున భాగవతదశమస్కంధము (ప్రతస్తుపరిష్కరణము) మడికి సింగనార్య కృతమనుటలో సందేహముండదు. తెనుఁగు జాతీయతను బోషించు శైలిని బట్టి చూచినప్పుడును భాగవత దశమస్కంధము, వాసిష్ఠ రామాయణము, పద్మపురాణము ఈ మూఁడును నేకకవికృతములను సత్యము నుద్ఘాటించుచున్నవి.

వాసిష్ఠరామాయణ పద్మపురాణములను బద్యకావ్యములుగా చించిన మడికి సింగన్న భాగవత దశమస్కంధమును మాత్రమేల ద్విపదకావ్యముగా విరచించెను? శ్రీకృష్ణభగవానుని లీలలను వీనుల విందుగాఁ బండిత పామరులందఱును, ఆబాలగోపాలము పాడుకొని యానందించుటకు వీలగునట్లు సరళమైన జాతీయగీతమగు ద్విపదలలో నిమడ్చి రచియించుట మంచిదని యుచితజ్ఞుఁడగు కవి తలంచి యట్లొనరించెనని తలంచెదను. అదియునుగాక క్రీ.శ.1240వ ప్రాంతమున రచింపఁబడిన రంగనాథరామాయణముయొక్క సకల జనాదరణమును విచారించి కవి తాను గూడ నట్టి కావ్యమును రచింప నుత్సహించి భాగవత దశమస్కంధమును ద్విపదబద్ధము గావించెనేమో!

—: కృతిభర్త - కందామాత్యుఁడు :—

మడికి సింగనార్యుఁడు భాగవతదశమస్కంధమును, పద్మపురాణమును దెనిఁగించి ఔబళ కందామాత్యునకుఁ గృతిగా నిచ్చియున్నాఁడు. పద్మపురాణమందుఁ గృతిపతిని వర్ణించు పద్యము లీ క్రింది విధముగానున్నవి.

సీ॥ స్వామి భక్తుఁడు కార్యచతురుఁడు బహుకళా
 వేది నీతిజ్ఞుఁడు విప్రహితుఁడు
సరస సల్లాపుఁడు సప్తాంగరక్షణ
 క్షముఁడు భావజ్ఞుఁడు సర్వసులభుఁ
డరి మంత్రభేదన పరుఁడు ధర్మాత్ముఁడు
 సుందరాకారుండు సుజనవినతుఁ
డురుదయా పరుఁడు నిత్యోత్సవా సక్తుండు
 సద్గుణాధారుండు సౌమ్యమూర్తి

సతత గురుదేవతా పరిచారరతుఁడు
 గుణసముద్రుండు కాశ్యప గోత్రజనితుఁ
డనఁగ నుతికెక్కె పెంపున నతిశయిల్లు
 మడన సదృశుండు కందన మంత్రివరుఁడు.

సీ॥ ఈ ధర్మచారిత్ర నేధాత్రిపతి యేలు
 నాధాత్రిపతి యేలు నఖిల జగము
నీ కామినీ కాము నే కామినులు చూతు
 రా కామినులు చూడ రన్యపురుషు
నీయర్కసుతతుల్యు నేయర్థి గొనియాడు
 నాయర్థి యొరు వేఁడ నాస సేయఁ

డీమంత్రి కులచంద్రు నేమంత్రి వురణించు
నామంత్రి విముఖాత్ముఁ డఖిలమునకు
ననఁ బ్రగల్భరూపఘనదాననయమార్గ
ముల నుతింప నొప్పు ముజ్జగములఁ
వారహారహీరధవళాంశుసమకీర్తి
కలితుఁ డౌబళ కందవిభుఁడు.

కందన మంత్రికిఁ దాతకుఁ దాతయైన గన్నయ మంత్రి కాకతీయ గణపతి దేవుని కాలములో నుండినట్లు పద్మపురాణములోని యీ క్రింది పద్యము చెప్పుచున్నది.

చ॥ "పరువడిఁ గాకతీయ గణపక్షితినాయకు నొద్దమాన్యుఁడై
ధరణిఁ బ్రశస్తుఁడై నగడి దానములెల్లను జేసి భక్తిపెం
పిరవుగ గుళ్ళు గట్టి గణపేశ్వర దేవుని గోపికాధిపున్
దిరముగుచున్న లక్ష్మిని బ్రతిష్ఠలు చేసెఁ బ్రభుత్వమేర్ప
డన్."

కృతిపతి కందామాత్యుని వంశవృక్షము నిచ్చుచున్నాను.

గన్నయమంత్రి
|
మల్లన
|
గణపతి
|
అప్పయామాత్యుఁడు (ద్వితీయ పుత్త్రుఁడు)
|
కందనమంత్రి
(మూఁడవ కుమారుఁడు కృతిభర్త)

కాకతీయ గణపతిరాజు క్రీ.శ.1200 మొదలు 1260 వఱకును రాజ్య పరిపాలన జేసెను. దీనిని బట్టి శ్రీ వీరేశలింగము పంతులుగారు తరమునకు నలుబదేసి సంవత్సరముల చొప్పున చేర్పఱచి కందన మంత్రికాలమును 1420గా లెక్క వేసిరి. 1420వ సంవత్సరమునఁ బద్మపురాణమును గందనమంత్రి కృతినందుట దీనికి సరిపోయినది.

మడికి సింగనార్యుఁడు తాను మొదట రచించిన పద్మపురాణ భాగవతదశమ స్కంధములను నరాంకితము చేసెను. కాలక్రమమున నతని చిత్తవృత్తి దైవపరాధీనమగుట బట్టి కాఁబోలును దన మూఁడవ కృతియగు వాసిష్ఠరామాయణమును అహోబలస్వామి కంకితమొనర్చెను. తనకు ముందుండిన నన్నయాది యాదిమ కవీశ్వరుల యాచారము ననుసరించి కృత్యాదిని గీర్వాణభాషాబద్ధమగు శ్లోకమును వేసుకొనెను. వాసిష్ఠరామాయణము యొక్క ఆదిమ శ్లోకమును జూడుడు.

"శ్రీమద్దివ్యమునీంద్రచిత్తనిలయ సీతామనోనాయకం
వల్మీకోద్భవ వాక్పయోధిశశినం స్మేరాననం చిన్మయం
నిత్యం నీరదనీలకాయ మమలం నిర్వాణ సంధాయినం
శాంతం నిత్యమనామయం శివకరం శ్రీరామచంద్రం భజే."

ఇవి గాక మడికి సింగనార్యుఁడు "సకలనీతిసమ్మత" మను నీతిశాస్త్రమును రచియించెను. సకలనీతిసమ్మతమును శ్రీమానవల్లి రామకృష్ణకవిగారు ప్రచురించినట్లు తెలియుచున్నది, దీనిలోనికొన్ని పద్యములను కీర్తిశేషులైన శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారు, ఈ గ్రంథాలయపు తరపున మద్రాసు ప్రభుత్వసహాయముచేఁ బ్రచురింపఁబడిన "ఆంధ్రకామందకము" యొక్క పీఠికలో నుదహరించియున్నారు.

ఈ విధముగా సంస్కృతాంధ్రములందసాధారణ పాండిత్యము కలవాఁడును, సితి వేదాంతశాస్త్రములందభిరుచి కలవాఁడును, మహాకవియునగు మడికి సింగనార్యుని ప్రభావంతమైన అమృతవాహినియగు లేఖిని పండిత పామర రంజకమగు ద్విపదలచే భక్తజనమందారమగు భాగవత దశమస్కంధమును రచించి, ఆంధ్ర సారస్వతమునకు మహత్తరమగు సేవ యొనరించినది!

—: పరిష్కరణ — కథాభాగము :—

తంజావూరు సరస్వతీమహల్ లైబ్రరి నం 150 తాళపత్రప్రతి, ఈ పరిష్కరణకు మాతృకయై యున్నది. ఇట్టి ప్రతిగాని, ఇంకొకప్రతిగాని వేఱె యెచ్చటను లేనందున నేను గావించిన సంస్కరణము పూర్తిగా నీతాళపత్ర ప్రతిపైననే యాధారపడి యున్నది. దీనియందు 180 తాళపత్రములున్నవి వ్రాత సుమారుగా నున్నను, తప్పులు విశేషములుగా దొర్లియున్నవి. అక్రూరుఁడు శ్రీకృష్ణభగవానుని స్తుతించు ఘట్టమునుండి యారంభమగుచున్నది. మొదటి నాలుగు పత్రములు కీట దష్టములు: అక్షరముల యాకారము పూర్తిగానశించియున్నది.

కవి భాగవత దశమస్కంధము యొక్క పూర్వోత్తర భాగములను కాండ సంజ్ఞలతో విభజించుకొని యున్నాఁడు. దశమస్కంధపూర్వభాగము కంసుఁడు తన చెల్లెలు దేవకిని వసుదేవునితోఁ గలిపి రథారూఢులఁజేసి మంగళతూర్యనినాదవైభవములతో భర్తృగృహమునకుఁ దానే సారథియై రథమును నడుపుటతో నారంభించుచున్నది. తరువాతి కథయగు నాకాశవాణి కథనము, శ్రీకృష్ణావతార ఘట్టము, నందగోపుని యింట శ్రీకృష్ణుని

బాల్యము, పూతనాదిరాక్షసమథనము మొదలగు వాని నన్నిటిని నొక కాండములో కవి రచించి యుండునని నాయూహ. ఆ కాండము దురదృష్టవశముచే ఖిలమైపోయి యుండునని తలంచెదను. ప్రస్తుత పరిష్కరణ ప్రతి రెండవకాండమగు మధురాకాండముతో ప్రారంభమగుచున్నది. ఇది జరాసంధుని రెండవమారు దండ యాత్ర కథతో నంతమొందుచున్నదే. ఈ కాండము యొక్క మొదటిభాగము కొంతలుప్తమై పోయినది.

కల్యాణ జగదభిరక్షకాండములలో నుత్తరభాగ కథలు చెప్పఁ బడినవి. శ్రీకృష్ణుని వివాహములు, ఈ కాండలయందు వర్ణింపఁ బడినవి. జగదభిరక్షకాండము శిశుపాల వధతో నిలిచిపోయినది. ఇఁక నుత్తర భాగకథలగు సాల్వమథనము, దంతవక్త్రసంహారము. కుచేలోపాఖ్యానము, సుభద్రా పరిణయము మొదలగునవి వివరిం చుచు మఱియొక కాండమును గూడ కవి రచియించియే యున్నాఁడని నాదృఢాభిప్రాయము. దుర్భాగ్యవశముచే నదియు మనకులభింపలేదు. "అని సకలజన సమ్మతంబుగా నుపక్రమించి భాగవత దశమ స్కంధంబును దెనుఁగున రచియించి యిచ్చి......అని వాసిష్ఠ రామాయణములో వ్రాసి యుద్ఘాటించిన మడికి సింగనార్యుఁడు కొంతభాగమునే వ్రాసినాఁడని చెప్పుట యుక్తమగునా!

కొన్నిచోట్ల గ్రంథాంతరమందు ద్విపదలలో నేకపాదము లున్నవి. ఇవి గ్రంథపాతములేమో యని మొదట నేను శంకించితిని. కాని పరిశీలించి చూచినప్పుడు అన్వయము చెడకుండ కథాభాగము నడుచుచున్నందున నా యేకపాద ద్విపదలనట్లే పూర్తి ద్విపదల క్రిందనే లెక్కించి వేసితిని. ఇట్టి లుప్తపాఠములు కల శ్లోక భాగ ములు పూర్వగ్రంథములలోఁ బెక్కులుండుట సహజమే.

విజ్ఞాననిధియగు మహాకవి సింగనార్యుని విరచితమైన దీనిని పరిష్కరించుటలో నాయల్పయమగు బుద్ధిని సాధ్యమైనంతవఱకు వరికట్టి మిక్కిలి శ్రద్ధగానే యుపయోగించితిని. యుక్తికందు బాటులో నున్నట్టి కొన్నిలుప్తభాగములను బూరించి కుండలీకరణముగావించి పాఠకులకుఁ జూపి యున్నాను. వ్రాయసకాని ప్రమాదముచే నేర్పడిన గణభంగములను సవరించితిని. ఈ సవరణ కవిహృదయమునకు భంగముండదని విమర్శన జ్ఞానముతోనే చేయఁ బడినదని మనవి చేసుకొనుచున్నాను. అన్వయము సరిగా కాని కొన్ని ద్విపదభాగములను సరిదిద్దిన పూర్తిగా క్రొత్తరూపము సిద్ధించునని తోచిన చోట్ల యథా మాతృకముగానే విడిచి వేసితిని.

బురదలో మాణిక్యమువలె, గుణగ్రాహకుల దృష్టికి మఱుఁగుపడి, ఈ ద్విపదకావ్యము సరస్వతీమహాల్ లైబ్రరి అల మారలలోఁ బడియుండినది. దాని యునికిని, శ్రేష్ఠతను నాకెఱుక పఱచినవారు మన్మిత్రులును, బహుగ్రంథ ద్రష్టలును, విద్యానిధులును నగు బ్రహ్మశ్రీ నిడదవోలు వెంకటరావుగారు M. A. (Head of the Telugu Department Madras University) వారికి నా మనఃపూర్వకమైన కృతజ్ఞతాభివందనము లర్పించు కొనుచున్నాఁడను.

—: రచన :—

శ్రీమద్భాగవతములో రసవంతమైనభాగము దశమస్కంధము. దీనిని సంగ్రహించి తెనుఁగు చేయుటలో మడికి సింగనార్యుఁడు కవితాశక్తితో పాటు విషయములను పెంచియో, క్లుప్తపఱచియో ఘట్టములను బ్రతిపాదించుటలోఁ దన విమర్శనాజ్ఞానమును జూపి యున్నాఁడు.

తెనుఁగు సారస్వతరథ మొక్కొక్క శతాబ్దము. నం దొక్కొక్క పోకడను గల్గి సాగినది. నన్నయాదుల కాలము ప్రాయికముగా సంస్కృతములోని పురాణేతిహాసములను దెనుంగు భాషలో ప్రచారమునకుఁ దీసుకొని వచ్చునదిగానుండెను. పెద్దనాదుల కాలమందు దెనుఁగు సారస్వతముయొక్క పోకడ మారినది. ఒక చిన్న కథా వస్తువును దీసుకొని పెంచి వన్నెలు చిన్నెలు దిద్ది స్వతంత్రముగాఁ బ్రబంధ రచన యాకాలమందు సాగినది. తరువాతి కాలపు కవులు రెండువిధములైన పోకడలను ననుసరించుట లోనే నిమగ్నులై యుండిరి. ప్రతిభావంతులగు మహాకవులందఱును భాషాంతరీకరణము నందును, శృంగారాది వర్ణనలయందును నిమగ్నులై తమ యమూల్యమైన భాషాజ్ఞానమును గవితాశక్తిని చెక్కడపు పనులతో నగిషీచేర్చిన చక్కని పెట్టెలలో నిమడ్చి బంధించిరేకాని స్వేచ్ఛగా నడుచుటకవకాశమిచ్చినవారు కారైరి! వారు తమతమ నాయకానాయికల వర్ణనలయందు చాతుర్యమును జూపుటలోఁ గనఁబఱచిన కవితా శక్తిని ఆయాయాకాలములందుండిన దేశీయ జీవన ప్రతిపాదకములగు విషయములందుఁ గనఁబఱచి యుండినచో నాంధ్రభాషాయోష సర్వాంగ సుందరియై యుండును గదా! ఈ విషయములో నన్నయాదుల భాషాయుగమే కొంత మెఱుఁగని నాస్వాభిప్రాయము. ఏలనన భారతభాషాంతరీకరణము తెనుఁగు జాతీయ కవిత్వమును బోషించుటయే గాక మానవ జీవితమున కావశ్యకములగు యనేక యుపాఖ్యానములతోఁ జదువుచున్న కొలఁది చదువ వలయునని యాశక్తిని గల్గించునదిగానున్నది.

మడికి సింగనార్యుఁడు నన్నయాదులయొక్క పోకడ ప్రధానముగాఁ గల్గినకవిసత్తముఁడు. ఇతఁడు నన్నయ తిక్కనలఁ దక్క నెవరిని స్తుతి యొనరించినవాఁడు కాఁడు.

గీ॥ వ్యాసవాల్మీకశుకకాళిదాస బాణ
హర్షణాదుల నాధ్యుల నాత్మనిలిపి
సకలభాషారసజ్ఞుల సముల నన్న
పార్య తిక్కన కవీంద్రుల నభినుతింతు.

(వాసిష్ఠ రామాయణము)

తెనుఁగు జాతీయ కవిత్వమును బాగుగాఁ బోషించి, దీర్ఘములగు సంస్కృత సమాసములను దొర్లించి విసువుఁ బుట్టించక భాగవత దశమస్కంధ రచన యింపుఁ గల్గించునట్లు దె యున్నదన్నచో సత్య దూరము కాదు. కవి స్వాభిమానము కలవాఁడు. తన శక్తిని బాగుగాఁ గుర్తెఱిఁగిన వాఁడు.

క॥ ఆపరమేశ్వర మకుట
వ్యాపిత గంగాప్రవాహ కవితా స
ల్లాపుఁడగు మడికి సింగనఁ
జేపట్టక కీర్తిగలదె శ్రీమంతునకున్.

(పద్మపురాణము)

కవి గొప్ప భక్తుఁడు. వేదాంత శాస్త్రమందభిరుచి కలవాఁడు. కాఁబట్టి సాక్షాత్ లక్ష్మీదేవి యవతారమగు రుక్మిణిని వర్ణించు సందర్భమునందు స్తోత్రసాహిత్య శక్తిని పాదాదికేశాంత వర్ణన జేసి యున్నాఁడు

ద్వి॥ “ఉచ్ఛ్రిత పండ్లతో నుల్లసంబాడు
నచ్ఛపలాశికి నంగుష్ఠచయము;
పదనఖద్యుతుల నుపచరించు నెలవుఁ
గదియ మౌక్తికములుఁ గట్టి నట్లుండు;

తనరు గచ్ఛప నిధిద్వయ మింతి పాద
వనజాతముల మీఁద వ్రాలెనో యనఁగ;
గమనజాడ్యము శుభాకరమును నగుచుఁ
గమనీయలీల మీఁగాళ్లొప్ప సతికి;
పగడంపుఁ దీగల పంక్తులో యనఁగ
మగువకు నొప్పారు మడిమల తీరు ;
..............................."

(ద్వి॥ భా॥ పుట 72)

విష్ణు శక్తియగు రుక్మిణీదేవి వర్ణనము శ్రీకృష్ణుని వద్దకు దూతగా వెళ్ళిన బ్రాహ్మణుని నోట నుండి వచ్చునప్పుడు చితజ్ఞుఁడగు కవి చూపిన మర్యాదను, బ్రాహ్మణుఁడు రుక్మిణీదేవి యొక్క యభిప్రాయమును రసికాగ్రేశరుఁడగు శ్రీకృష్ణుని యెదుట ప్రతిపాదించిన నేర్పును గమనింపుడు.

ద్వి॥ "అనఘాత్మ! భీష్మకుండను విదర్భేశు
తనయ రుక్మిణియను ధవళాయతాక్షి
తనుమధ్య యుత్ఫుల్ల తామరసాక్షి
గరుడ కిన్నర యక్షగంధర్వసతులు
దొరయలేరా యింతితో నీడుఁబోల్ప ;
దేవర సౌభాగ్య దివ్యవర్తనలు
వావిరి జనులెల్ల వర్ణింపుచుండ
విని పుష్పధన్వుని విషమబాణములు
యనవొందఁ దనువున నట నాటుటయును
జిత్తంబులో నీదు చెలువైన మూర్తి
చిత్తరు వ్రాత్తిన చెలువంబుఁ దోఁపఁ
జింతించు వెఱఁగందు చేష్టలు మఱచు

నంతకంతకు నిన్ను నభిమతి సేయు
విరహాగ్ని శిఖఁ గ్రాఁగు వెలవెల నగుచు
మరులెత్తినట్లు పల్మరు చిన్నఁబోవు
నీభంగి నున్న యీ యిభరాజగమనఁ
బ్రాభవంబునఁ జైద్యపతి పెండ్లియాడ
నెల్లుండి చనుదెంచు నెటులేఁగి యాయింతి
యెల్ల విధంబుల నిది నీకుఁ జెప్పి
వుత్తెర వచ్చితిఁ బుండరీకాక్ష!
చిత్తంబులో నొండు చింతింప నేల
ఆభామ నిజభార్యయై యుండునట్టి
సౌభాగ్య మెవరికి సమకూరు? నీవు
నారుక్మిణిబ్బంగి నాసలు సేయు
కారుణ్యమూర్తివి కమలాక్ష! నిన్నుఁ
గడసి నీదరహాస కౌముదిఁ గ్రోలి
ముదిత నేత్ర చకోరములు చేరఁగోరు
నలవడి నీప్రియాణాంబువులోనఁ
గలకంఠి చాతకి కను వేడ్క సేయు
నీవెటులైనను నేచిన వేడ్క
నావెలందుక నేలుటది నీకు నొప్పు;
నిను నమ్మియుండిన నెలఁతుక నొకఁడు
కొనిపోవగాఁ జూడఁగూడునే నీకు?"

మొదట శ్రీరుక్మిణి యొక్క నామ వంశాదికమును జెప్పి యాదవాన్వయవంశమణియగు శ్రీకృష్ణుని వరించుటకుఁ దగిన యోగ్యతను నిరూపించెను. తరువాత దక్షిణనాయకుఁడైన శ్రీకృష్ణుని చిత్తము నాకర్షించుటకై యువజనాకర్షకములైన తను

మధ్యత్వము, యుత్ఫుల్ల తామరసాక్షులు, దేవకన్యలతోఁ గూడ నీడుఁ బోల్పఁగారాని లావణ్యము మృదువుగాను క్లుప్తముగాను నాటు నట్లు వ్రాసెను. పిమ్మట సమస్తగుణగణములతో విరాజిల్లు శ్రీకృష్ణునియందు ఆమెకున్న మోహపాశమును వివరించెను. శ్రీకృష్ణుని విరోధి యీమెను బెండ్లాడ నిశ్చయమైనందున దన రాకకు ముఖ్యకారణమని నొక్కి చెప్పెను. కొసకు "ఆభామ నిజభార్యయై యుండునట్టి సౌభాగ్య మెవరికి సమకూరు"? అని ప్రశ్నించి శ్రీకృష్ణుని యుత్సాహమును రేకెత్తించెను. చూచితిరా కవి చాతుర్యము! చాతుర్యముతోఁ పాటు కవితాధార మిట్ట పల్లములులేని నడకతో సొంపుగా సాగెడు తీరును గమనింపుడు!

అదే సందర్భమందుఁ బోతనార్యుని వర్ణన యించుక గమనింపుఁడు.

సీ॥ "పల్లవశ్రీ భవాస్పదములగు పదములు
కనకరంభాతిరస్కారు లూరు
లరుణప్రభా మనోహరములు కరములు
కంబు సౌందర్యమంగళము గళము
మహిం... వాభావ మధ్యంబు మధ్యంబు
చతురుత్సవదాయి చంద్రదోయి
పరిహసితార్ధేందు పటలంబు నిటలంబు
జితమత్త మధుకర శ్రేణి వేణి

భావజాశుగముల ప్రావులు చూపులు
గుసుమకరుని వింటి కొమలు బొమలు
చిత్తశోషణములు చెలువ భాషణములు
జలజనయనముఖము చంద్రసఖము."

వెలలేని యీపద్యరత్నము నెంతకొనియాడినను దనివి తీరనిది. కాని స్థానము చెడి శోభింప లేకున్నది. దూత్యముఁ జేయఁబోయిన బ్రాహ్మణుఁడిట్లు వర్ణించుట సందర్భోచితము కాఁజాలదు. ఈ సందర్భమునందు సింగనార్యుని రచనయే స్వాభావికమై యింపును గూర్చునదిగా నున్నది .

సౌధవర్ణన, ఋతువర్ణన, యుద్ధవర్ణన మొదలగునవి కవి చాలచోట్ల చేసియున్నాఁడు. ప్రబంధముల విసుగు పుట్టించు ఘట్టములిట్టి వర్ణనాడంబరములే యగును. అయినను జతురుఁడగు నీకవి పాఠకులకా భాగములందు వినోదమునే కలిగించి చరితార్థుఁడయ్యెను. మచ్చునకు కొన్ని యెత్తి చూపించుచున్నాను.

పురస్త్రీలు శ్రీకృష్ణబలరాములను జూచి వారిలో వారు మాట్లాడు కొనుటను దిలకింపుడు.

"ఈతఁడే, ఎలనాగ! ఇసుమంత నాఁడు
పూతన (పాల్ దావి) పొరిఁగొన్నవాఁడ,
"సకియరో! ఈతఁడే శకటమై వచ్చు
ప్రకట దానవుఁ డుర్విఁ బడఁ దన్నినాఁడు.
ముద్దియ! ఈతఁడే మొగి ఱోలుఁ ద్రోచి
(మద్దియలు) కూల్చిన మహనీయ యశుఁడు
అక్కరో! ఈతఁడే యఘదైత్యుఁ జీరి
కొక్కెర రక్కసుఁ గూల్చిన వాఁడు.
గోవర్ధనముఁ గేల గొడుగుగాఁబట్టి
(గోవుల దే)ర్చిన గోవిందుఁ డితఁడె.
కొమ్మ! ఈతఁడే పిల్లగ్రోవూది వ్రేతఁ
గొమ్మల గడు వెఱ్ఱిఁ గొలిపిన వాఁడు."

కవి శ్రీకృష్ణుఁడు బలరామునితోఁ గలసి కంసుని కొలువు కూటములో ప్రవేశించు సందర్భమున, శ్రీకృష్ణుని స్వరూపమును గుణగణములతో సహా పాఠకుల కంటిముందటి కెంత మనోహరముగాఁ జిత్రించుచున్నాఁడో చూడుడు !

"కరిమదరక్త పంకములచే మేన
దొరగెడు ఘర్మ బిందువులును నరయ
హారిమేను చిత్రవనాంబుద మనఁగ
నరుదారఁ జూపట్టె నందంద చూడ;
గజదంతములుఁదాను కామపాలుండు
భుజశిఖరంబులఁ బొలుపొందఁ దాల్చి
దారుణతర దండధరయుగ్మమనఁగ
గొరత మల్లరంగము సొచ్చి నిలువఁ
గోరి మల్లులకెల్ల కులిశమై, ప్రజకు
ధారుణి నాథుఁడై, తల్లిదండ్రులకుఁ
బసి బాలుఁడై యొప్ప, పంకజాక్షులకు
నసమాస్త్రుఁడై, వల్లవాళికి నెల్లఁ
బరమాప్తుఁడై, యతిప్రతతికి నెల్లఁ
బరతత్త్వమూర్తియై, బంధు సంతతికి
దైవమై, రోహిణీతనయుఁడు దాను
నావిష్ణుఁడరుదెంచె నందఱుఁజూడ."

శ్రీకృష్ణుని రూపును వర్ణించు కొన్ని ద్విపదలు చిత్రకారులకుంచెకు రసాయనమై ప్రోత్సాహమును గల్గించునదిగా నుండుట జూడుడు !

"నల్లని మేనున్నతమైన యురము
దెల్లదమ్ముల మించు తెలి గన్నుగవయు
నెరిజడ చొల్లెము నిటల రేఖయును
జిరునవ్వు మోమును జేత వేణువును
పాయక జగిమించు పసిఁడి చేలయును
దలఁచురి పెనవు కదంబ మంజరియు
ధళధళ వెలిఁగెడు దంతదీధితియుఁ
గలరూపు మోమున గట్టినట్లుండు."

ఈ విధముగా వివిధమైన మనోహరవర్ణనలతోను, ఇంపును గూర్చు స్వభావోక్తులతోను, చక్కని తెనుఁగు నడకతోను, నాతిదీర్ఘములగు మధురమైన సమాసములతోను శ్రీకృష్ణుని చరిత్ర ద్విపదబద్ధముఁ గావించి మహాకవియగు మడికి సింగనార్యుఁడు భాగవత దశమ స్కంధమును మాటల్లాడు చలన చిత్రముభంగి పాఠకుల దృష్టి పథమునకుఁ బ్రదర్శించి ధన్యుఁడయ్యెను !

—: కొన్ని వ్యాకరణాంశములు :—

1. సంధి :—" పరిమార్చినతఁడు " " రుక్మిణిబ్బంగి " ఇత్యాది సంధిరూపములక్కడక్కడ కన్పడుచున్నవి. ఇట్టిసంధులు భావలోవిరళములు. మహాకవుల సమ్మతములే. " తామరసనేత్రలిండ్లు " " మా భక్తులొద్ద " " ఇతరులిండ్లు " ఇట్టి ప్రయోగముల నేకములున్నవి.

2. " హరుషనిర్భర చిత్తుఁడై పలికె నతఁడు" ఇచ్చట "హర్ష" అనుపదమును విడదేసి " హరుష " అని ప్రాసకొఱకు ప్రయోగింపఁ బడియున్నది.

అప్పకవివంటి లాక్షణికుఁడు మడికి సింగనార్య కృతమగు వాసిష్ఠరామాయణములోని రెండు పద్యములను "అప్పకవీయ" ములో నుదహరించి యున్నాఁడు.

—: ముగింపు :—

సరస్వతీమహల్ లైబ్రరిలోని తెనుఁగు వ్రాతప్రతుల సంఖ్య సుమారు 816 ఉన్నవి. ఇవి తంజావూరాంధ్ర నాయక రాజుల కాలమునుండి వచ్చుచున్నవి. నాయకుల పరిపాలన హుణశకము 1535—1675 వఱకు సాగినది. తరువాత మహా రాష్ట్ర రాజులు తంజావూరును బరిపాలించిరి. నాయక రాజులలో "రఘునాథ నాయకుఁడు", అతని కుమారుఁడు "విజయరాఘవ నాయకుఁడు" ఈ యిద్దఱును తంజావూరాంధ్ర సాహిత్యమునకు జీవగఱ్ఱలై యుండిరి. స్వయముగా గూడ అనేక గ్రంథములను విరచించిన ప్రజ్ఞానిధులు వారు. మహారాష్ట్ర రాజులలో గూడ తెనుఁగు సాహిత్యము కొనసాగినదే కాని మొరడు పోలేదు. మహారాష్ట్ర రాజులైన ఏకోజి, శాహ మహారాజులు స్వయముగా తెనుఁగు ప్రబంధములను వ్రాసిన మేధావులు. లైబ్రరిలోని తెనుఁగు గ్రంథములను ఈక్రింది విధముగా విభజింపవచ్చును.

(1) పద్యకావ్యములు
(2) ద్విపదకావ్యములు
(3) శతకములు
(4) దండకములు
(5) గానములు
(6) నాటకములు (యక్షగానములు)

(7) వచన కావ్యములు
(8) శాస్త్రసాహిత్యము
(9) వివిధగ్రంథములు.

మద్రాసు ప్రభుత్వమువారు స్వతంత్రమును బొందిన హిందూదేశ పురోభివృద్ధికి విజ్ఞానము ప్రధానాంశముగా గమనించి పైబ్రరి లోని తెనుగు శాఖకు సంబంధించిన పుస్తకములను గొన్నింటిని బ్రచురించి, ఆంధ్రసాహిత్యమునకు మహోపకారమును జేయుటకు పూనుకొని యున్నారు. ఈ విషయమందు మద్రాసు ప్రభుత్వము వారు చూపిన శ్రద్ధకు ఆంధ్రలోకము మనఃపూర్వకమైన ధన్య వాదములు సమర్పించుకొనుటలో వెనుకంజ వేయదు. ఈ చిన్న సేవను జేయు సందర్భమును నాకిచ్చి భాగవతదశమ స్కంధము యొక్క పరిష్కరణ భారమును నాకొసంగిన సరస్వతీమహాల్ లైబ్రరి గౌరవకార్యదర్శి శ్రీయుతులు యస్. గోపాలన్ బి.ఏ., బి.ఎల్., గారికి నాకృతజ్ఞతాభివందనములను సమర్పించుకొను చున్నాను.

మా సరస్వతీమహాల్ లైబ్రరి విమర్శనశాఖా నిర్వాహ కులును, బహుగ్రంథ ద్రష్టలును, సర్వతోముఖ పాండిత్యమును గల శ్రీయుతులు కే. వాసుదేవ శాస్త్రిగారు నాకన్నివిధములుగా ప్రోత్సాహము నొసంగి నాయుద్యమము కొనసాగుటకు సహాయ మొనరించిరి. వారికి నా మనఃపూర్వకమైన కృతజ్ఞతాభి వందనము లర్పించుకొనుచున్నాను.

నాకన్ని విధములను జేదోడు వాదోడుగానుండి సహాయ మొనర్చిన మన్మిత్రులు శ్రీయుతులు విరలదేవ్వని సుందరశర్మగారికి నాకృతజ్ఞతాభివందనములను నివేదించు కొనుచున్నాను. తాళపత్ర

ప్రతి గ్రంథమును శ్రమను పాటించక శ్రద్ధగా వ్రాసి యిచ్చిన లైబ్రరి తెనుఁగు లేఖకుఁడు చిరంజీవి య. విశ్వనాథునకు నా యాశీర్వాదపూర్వకమైన ధన్యవాదములు. ఈ చిన్న పొత్తమును సకాలమందు తగువిధముగా ముద్రణ చేసిన "అముదనిలయం" ముద్రణాలయమువారికి నా ధన్యవాదములను సమర్పించుకొను చున్నాను.

ఈ యుపోద్ఘాతారంభము మా కులమునకు పరమగురువులగు శ్రీరమణ మహర్షులవారికి నమస్కృతులతో ప్రారంభించినది. నాజనకులును, గురువును దైవమునగు శ్రీ వాసిష్ఠ కావ్యకంఠ గణపతి మునులవారిని స్మరించుటతోపాటు శ్రీకృష్ణభగవానుని పై వారు సెలవిచ్చిన శ్లోకముతో నీ యుపోద్ఘాతమును ముగించు చున్నాను.

శ్లో॥ భూమిభార వారణాయ యోయదుష్వభూ ద్విభు
ర్విస్మయం శిశోశ్చ యస్య చేష్టితాని తేనిరే
శర్మవః స పూరుషో రథాంగమాయుధం దధ
త్కర్మయోగదేశికః కరోతు పార్థసారథిః.

సరస్వతీమహాల్ లైబ్రరి
తంజావూరు. 7-12-50.

వాసిష్ఠ, అ. మహాదేవశాస్త్రి.

ఉపోద్ఘాతానుబంధము.

క్రీ. శ. 1948 వ వత్సరమునందు జరిగిన భాగవత ముద్రణమునకు విద్యారత్న శ్రీ నిడదవోలు వెంకటరావుగారు M. A (Senior Lecturer and the Head of the Telugu Department, Madras University.) వ్రాసిన పీఠికలో "భాగవతానువాదములు" అను శీర్షికలో నుదాహరింపఁబడిన ద్విపదభాగవతముల పట్టిక నీక్రింద నుదాహరించుచున్నాను. చిత్తగింపుడు.

1. పండ్రెండు స్కంధములు (సంపూర్ణము) తరిగొండ వెంగమాంబ (అముద్రి)
2. మొదటి నాలుగు స్కంధములు – తేకుమళ్ళ రంగశాయి (అము)
3. దశమ స్కంధము (ప్రస్తుతపరిష్కరణము) – మడికి సింగన.
4. ,, రత్నాకరము గోపాలకృష్ణకవి (అము)
5. రుక్మిణీకల్యాణము – చెన్నయ (అము)

పరిష్కర్త

వ్యా॥ భా॥

విషయ సూచిక.

—: మధురాకాండము :—

పుట.

అక్రూరుఁడు శ్రీకృష్ణుని స్తుతియించుట 1

శ్రీహరి అక్రూరుని కంసునికడకుఁ బంపుట 2

శ్రీకృష్ణుఁడును బలరాముఁడును మధురాపురికేతెంచుట ... 2

పురస్త్రీలు శ్రీకృష్ణ బలరాములఁజూచి వర్ణించుట ... 3

శ్రీకృష్ణుఁడు రజకుని రూపుమాపుట 4

శ్రీకృష్ణుఁడు అన్నుపచరించిన పట్టుశాలిననుగ్రహించుట ... 5

శ్రీకృష్ణుఁడు సుదాముఁడను పుష్పలావికుని యనుగ్రహించుట 6

శ్రీకృష్ణుఁడు కుబ్జకు మంచిరూపమునిచ్చి యనుగ్రహించుట 7

శ్రీకృష్ణుఁడు కంసుని మహాధనువును విఱుచుట ... 8

కంసుఁడు శ్రీకృష్ణునిచేఁ దన ధనుర్భంగమును విని విచారించుట 9

శ్రీకృష్ణుఁడు కంసుని పంపున నేతెంచిన రక్కసుల రూపడరించుట 9

కంసుఁడు దుర్నిమిత్తములను జూచి బెగడుట ... 10

కంసుఁడు కొలువుకూటమందు శ్రీకృష్ణబలరాముల రాకను ఎదుఱు చూచుట 11

కొలువునకు ముష్టికచాణూరులేతెంచుట 12

శ్రీకృష్ణునిపై మావటీఁడు మదగజమును బురికొల్పుట ... 12

పుట.

శ్రీకృష్ణుఁడు మదగజమును సంహరించుట ... 13

శ్రీకృష్ణుడు కొల్వుకూటమును ప్రవేశించుట ... 15

కంసుఁడు చాణూర ముష్టికులను శ్రీకృష్ణునిపైఁ బోరఁబంపుట 16

ముష్టికచాణూరులు బలరామకృష్ణుల నధిక్షేపించుట ... 17

శ్రీకృష్ణుఁడు హేళనగా జాణూరునకు బదులు చెప్పుట ... 18

శ్రీకృష్ణుఁడు చాణూరునితో మల్లయుద్ధముఁ జేయుట ... 18

బలరాముఁడు ముష్టికునితో మల్లయుద్ధముఁ జేయుట ... 19

శ్రీకృష్ణబలరాములఁగాంచి పౌరులు శోకించుట ... 20

శ్రీకృష్ణుఁడు చాణూరుని జంపుట 20

బలరాముఁడు ముష్టికుని జంపుట 21

కంసుఁడు ముష్టికచాణూరులు మడియుటఁజూచి తన సేనా
పతులతోఁ బలుకుట 22

శ్రీకృష్ణుఁడు కోపించి కంసునిపై లంఘించి యీడ్చి చంపుట 22

కంసుని మరణముఁ గని దేవతలు హర్షించుట ... 23

కంసుని స్త్రీలు తమపతి మరణముకు విలపించుట ... 23

శ్రీకృష్ణుఁడు కారాగృహమునుండి దేవకీవసుదేవులను
విడిపించుట 24

శ్రీకృష్ణుఁడు తల్లిదండ్రులఁజూచి చింతించుట ... 25

శ్రీకృష్ణుఁడు ఉగ్రసేనుని రాజ్యభారమును వహింపఁజెప్పుట ... 26

శ్రీకృష్ణుఁడు నందునికడకు వచ్చుట 27

శ్రీకృష్ణుఁడు తనగురువగు గర్గ్యునివద్ద విద్యల నభ్యసించుట ... 28

శ్రీకృష్ణుఁడు గర్గ్యుని గురుదక్షిణఁ గోరుమనుట ... 28

ప్రభాసతీర్థమందు మునిఁగి చనిపోయిన కుమారుని తెచ్చి
పెట్టుమని శ్రీకృష్ణుని గర్గ్యుఁడు కోరుట 29

	పుట.
శ్రీకృష్ణుని సముద్రుఁడు పూజించి వచ్చినపనిఁ దెలియఁ జెప్పుమనుట	29
శ్రీకృష్ణుఁడు యమలోకమునకు వెళ్ళి గురుపుత్రుని యసువులను దెచ్చుట	30
శ్రీకృష్ణుఁడు ఉద్ధవుని నందకుఁ బుచ్చుట	31
నందుఁడు ఉద్ధవుని పూజించి శ్రీకృష్ణుని వృత్తాంతము నడుగుట	32
ఉద్ధవుఁడు శ్రీకృష్ణుని గుఱించి యశోదానందులకుఁ జెప్పుట ...	33
ఉద్ధవుఁడు వ్రేతలఁ గన్గొనుట	34
విరహార్త్తలగు గోపభామినులు ఉద్ధవునిఁ జూచి పలుకుట ...	35
గోపికల విరహము	35
ఉద్ధవుఁడు గోపికల నూరార్చుట	36
గోపికలు శ్రీకృష్ణుని రూపును జేష్టలును వర్ణించుట ...	37
ఉద్ధవుఁడు గోపికల మాటలను విని వారిపుణ్యమునకై మెచ్చుకొనుట	39
ఉద్ధవుఁడు మథురా నగరికి మరలుట	39
శ్రీకృష్ణుఁడు కుబ్జ యభీష్టమును నెరవేర్చుట ...	40
శ్రీకృష్ణుఁడు అక్రూరుని మందిరమునకు జనుట ...	40
అక్రూరుఁడు శ్రీకృష్ణుని స్తుతియించుట	40
శ్రీకృష్ణుఁడు అక్రూరుని పాండవుల సేమము నరయుటకై హస్తినాపురికిఁ బుత్తెంచుట	41
అక్రూరుఁడు హస్తినాపురిఁ బ్రవేశించుట	43
అక్రూరుఁడు విదురునియింట విడియుట	43
అక్రూరుఁడు కుంతీదేవిని గాంచి కుశలప్రశ్న గావించుట ...	44

	పుట.
అక్రూరునితోఁ గుంతి తన కష్టములను జెప్పుట ...	45
అక్రూరుఁడు కుంభజాదుల యిండ్లకుఁ జనుట ...	46
అక్రూరుఁడు ధృతరాష్ట్రునకు హితోక్తులనుడువుట ...	46
కంసునిభార్యలు మగధేశుని వద్ద మొఱయిడుట ...	47
మగధేశుఁడు యాదవులపై దండెత్తుట	48
యాదవమాగధుల యుద్ధము	48
శ్రీకృష్ణబలరాముల యుద్ధవర్ణన	51
తనసైన్యముయొక్క పాటును జూచి జరాసంధుఁడు విజృంభించుట	52
కట్టువడిన జరాసంధుని శ్రీకృష్ణుఁడు దయచే విడిలి పుచ్చుట...	53
నారదుని ప్రోత్సాహముచే కాలయవనుఁడు సైన్యముతో జరాసంధునకు సహాయుఁడై వచ్చుట	54
జరాసంధ కాలయవనుల దాడినిఁజూచి శ్రీకృష్ణుఁడు క్రొత్తపట్టణమును నిర్మించుట	55
శ్రీకృష్ణుఁడొంటరిగా కాలయవనుని కడకుఁ జనుట ...	56
శ్రీకృష్ణుఁడు వెంటఁ దఱుముచున్న కాలయవనుఁడు చూచుచుండగా నొక కొండగుహను బ్రవేశించుట ...	56
శ్రీకృష్ణుఁడను భ్రాంతిచే కాలయవనుఁడు ముచికుందుని లేపుట	57
ముచికుందుని వృత్తాంతము	57
ముచికుందుఁడు శ్రీకృష్ణునిఁ గాంచుట	58
శ్రీకృష్ణుఁడు ముచికుందునకుఁ దన వృత్తాంతము నెఱుఁగఁ జెప్పుట	59
శ్రీకృష్ణుఁడు ముచికుందునకు వరము ప్రసాదించుట ...	60

పుట.

మరల జరాసంధుఁడు శ్రీకృష్ణునిపై దండెత్తుట 61

హర్షాచలముపై నెక్కిన బలరామకృష్ణులను జూచి జరాసంధుఁడు కొండకు నిప్పంటించుట 61

బలరామకృష్ణులు నిప్పులోమాడిరని తలంచి జరాసంధుఁడు మఱలిపోవుట 62

—: కల్యాణకాండము :—

విదర్భరాజు తనకుమార్తె రుక్మిణిని శిశుపాలునకిచ్చుటకుఁ దీర్మానించుట 64

రుక్మిణీదేవి తనపురోహితుని శ్రీకృష్ణుని వద్దకు పంపుట ... 64

పురోహితుఁడు శ్రీకృష్ణుని వద్దకు వెళ్లి రుక్మిణి ప్రేమను రూపును వర్ణించుట 66

శ్రీకృష్ణుఁడు రుక్మిణినిఁగాపాడి వరించుట కొప్పుకొనుట ... 68

శ్రీకృష్ణుఁడు కుండినపురికిఁ బయనమగుట 68

పౌండ్రకదంతవక్త్రాదులు కుండినపురి కేతెంచుట ... 69

రుక్మిణి శిశుపాలాదులు వచ్చుట విని హరిరాకకై పరితపించుట 70

రుక్మిణి గౌరియాలయమునకు వెడలుట 71

రుక్మిణి కృష్ణుని బతినిగాఁజేయుమని గౌరిని ప్రార్థించుట ... 75

చండికాగారము వదలి వచ్చుచు కృష్ణునిఁగానక రుక్మిణి కలఁగుట 76

శ్రీకృష్ణుఁడు రుక్మిణిని దనరథముపై నెక్కించుకొని చనుట ... 77

పౌండ్రకాదులు శ్రీకృష్ణునిఁ దాఁకుట 77

బలరాముఁడు యుద్ధము చేయుట 78

పుట.

శిశుపాలుఁడు క్రోధముతో హరిపైఁగవయుట ... 81
రుక్మికృష్ణుని దూలనాడుచుఁ గవియుట 82
శ్రీకృష్ణుఁడు రుక్మిని ధ్వజస్తంభమునకుఁగట్టి తలగొరుగుట ... 83
రుక్మిణి తనయన్నను విడిపింపుమని శ్రీకృష్ణునిఁ బ్రార్థించుట 84
బలరాముఁడు రుక్మిని విడిపించుట 84
శ్రీరుక్మిణీదేవి వివాహము 85
ప్రద్యుమ్నుని జననము 87
పురిటింటిలోనుండి ప్రద్యుమ్నుని శంబరుఁడపహరించుట ... 88
సముద్రములో వేయఁబడిన బాలకుని మత్స్యమొకటి
మ్రింగుట 88
మాయావతి ప్రద్యుమ్నకుమారుని మక్కువతోఁ బెంచుట ... 89
మాయావతి ఆరూఢయౌవనుఁడగు ప్రద్యుమ్నుని గాంచి
మోహించుట 89
శంబరప్రద్యుమ్నుల యుద్ధము 90
ప్రద్యుమ్నుఁడు సతితోఁగూడ ద్వారవతికి వచ్చుట ... 91
సత్రాజిత్తుని వృత్తాంతము 93
శ్రీకృష్ణుఁడు సత్రాజిత్తుని స్యమంతకమణిని యాచించుట ... 94
సత్రాజిత్తు ప్రసేనునకు మణినిచ్చుటయు, వాఁడు వేటకు
బోవుటయు 94
సత్రాజిత్తు శ్రీకృష్ణుఁడు మణి నపహరించెనని సందేహించుట 95
శ్రీకృష్ణుఁడపవాదమును సహింపక మణిని వెతుకుటకై
యడవికిఁబోవుట 96
శ్రీకృష్ణ జాంబవంతుల సమావేశము 96
శ్రీకృష్ణజాంబవంతుల యుద్ధము 96

పుట.

శ్రీకృష్ణుఁడు జాంబవతీకన్యను బరిగ్రహించుట ... 98
బిలద్వారమందుండిన పౌరులు పురమునుజేరి శ్రీకృష్ణుఁడు మడిసెనని చెప్పుట 98
సత్రాజిత్తు సత్యభామను శ్రీకృష్ణునకు భార్యగా నర్పించుట ... 100
శ్రీకృష్ణబలభద్రులు కరిపురంబునకు వెడలుట ... 100
శతధన్వుఁడు సత్రాజిత్తుని వధించి మణిని హరించుట ... 101
శ్రీకృష్ణుఁడు శతధన్వునిఁ జంపుట 101
బలరాముఁడు మిథిలానగరమునకు వెళ్లుట; అచ్చట దుర్యోధనుండతని వద్ద గదాయుద్ధ మభ్యసించుట ... 102
అక్రూరుని వృత్తాంతము 103
అక్రూరుని శ్రీకృష్ణుఁడు పిలిపించి బుద్ధులు చెప్పి మఱల వానికే మణిని బ్రసాదించుట 104
శ్రీకృష్ణుఁడు ఇంద్రప్రస్థపురమునకు వెడలుట 105
శ్రీకృష్ణుఁడు పాండవుల క్షేమవార్తల నరయుట ... 106
శ్రీకృష్ణుఁడును బార్థుఁడును వేఁటకై వెడలుట ... 106
కాళిందీపరిణయము 108
మిత్రవిందాపరిణయము 109
సత్యాపరిణయము 110
శ్రీకృష్ణుఁడు భద్రలక్షణలను వివాహమాడుట ... 112
నరకాసురుని వృత్తాంతము 112
దేవేంద్రాదులచేఁ బ్రార్థింపఁబడి శ్రీకృష్ణుఁడు నరకునిపై దండెత్తుట 113
మురాసుర సంహారము 114
మురాసురుని పుత్రులు తామ్రాదులు యుద్ధము ... 115

	పుట.
నరకాసురుని యుద్ధము	... 116
భూదేవి తనకుమారుఁడు నరకుని చావునకై దుఃఖించుట	... 117
భూదేవి శ్రీకృష్ణుని ప్రార్థించుట ...	... 117
పదియాఱువేల గోపికలను శ్రీకృష్ణుఁడు పెండ్లియాడుట	... 118
శ్రీకృష్ణుని యమరావతీ ప్రవేశము ...	... 119
పారిజాతాపహరణము	... 120
ఇంద్రుఁడు శ్రీకృష్ణునితో యుద్ధముఁ జేయుట	... 121
శ్రీకృష్ణుని లీలావిహారములు	... 122
రుక్మిణీదేవి సౌధవర్ణనము	. 122
శ్రీకృష్ణునికి రుక్మిణి రాజోపచారములు గావించుట	... 123
శ్రీకృష్ణుఁడు రుక్మిణి చిత్తమును శోధించుట ...	... 124
మూర్ఛపోయిన రుక్మిణిని శ్రీకృష్ణుఁడోదార్చుట	.. 125
ప్రద్యుమ్నాది కుమార జననవృత్తాంతము ...	... 126
అనిరుద్ధుని వివాహము కలహము ...	... 128
బలరాముఁడు రుక్మి జూదపుఁ బలక నెత్తి కొట్టి చంపుట	... 130
బాణాసుర వృత్తాంతము	... 130
బాణాసురుఁడు శ్రీశంకరునికిఁ దనయుద్ధకాంక్షఁ దెలిపి ప్రార్థించుట	... 131
బాణాసురపుత్రి ఉషాకన్య స్వప్నములో ననిరుద్ధునిఁగూడుట	133
ఉషాకన్య విరహము	... 133
చిత్రరేఖ ఉషాకన్యను నూరార్చుట	... 135
ఉషాకన్య చిత్రరేఖతోఁ దనస్వప్న వృత్తాంతముఁ జెప్పుట	... 136
చిత్రరేఖ చిత్రపటము వ్రాసి ఉషాకన్యకకుఁ జూపుట	... 136
చిత్రరేఖ తనమాయచే ననిరుద్ధుని యపహరించుట	... 138

పుట.

అనిరుద్ధుఁడు ఉషాకన్యతోఁ గ్రీడించుట 139
అంతఃపురవాసులు బాణాసురునకు ననిరుద్ధుని గుఱించి తెలియపర్చుట 140
అనిరుద్ధుని నాగపాశములచే బాణాసురుఁడు బంధించుట ... 141
నారదుని చేననిరుద్ధుని యునికిఁ దెలిసి శ్రీకృష్ణుఁడు సైన్యముతో శోణితపురిని చుట్టుముట్టుట 141
ద్వంద్వయుద్ధము 143
ప్రద్యుమ్నగుహుల ద్వంద్వయుద్ధము 145
హలిపుష్పదంష్ట్రుల ద్వంద్వయుద్ధము 145
బాణపుత్రుఁడు సాంబునిపైఁ గవియుట 146
శ్రీకృష్ణబాణాసురల ద్వంద్వయుద్ధము 147
పినాకి శ్రీకృష్ణునితోఁ బోరాడుట 148
శీతజ్వరపీడితమై తాపజ్వరము శ్రీకృష్ణుని శరణు వేఁడుట.... 150
అంబిక శ్రీకృష్ణుని ప్రార్థించుట 151
బాణుని రెండవ యుద్ధము 152
ఉషాకల్యాణము 154

—. జగదభిరక్షకాండము :—

నృగుని శాపవృత్తాంతము 157
వసంతఋతు వర్ణనము 161
బలరాముఁడు వ్రేపల్లెకు నరుదెంచుట 164
బలరాముఁడు వ్రేతలతో యమునాతీరమందు క్రీడించుట 165
బలరాముఁడు యమునను నాగలిచే నెత్తుట 167
యమున బలరాముని ప్రార్థించుట 167
పౌండ్రక వాసుదేవుని వృత్తాంతము 168

పుట.

పౌండ్రుఁడు దూతను శ్రీకృష్ణుని వద్దకుఁబనుచుట 169
పౌండ్రుఁడు హరిని దాఁకుట.... 170
పౌండ్రుని మరణమును గాంచి కాశిరాజు శ్రీకృష్ణునిపైఁ
గవిసి మడియుట 171
కాశిరాజకుమారుఁడు రుద్రుని వరమును బొంది కృత్తిని
బుట్టించుట 172
అగ్నిలోనుండి పుట్టిన కృత్తి శ్రీకృష్ణునిపై వెడలుట 173
శ్రీకృష్ణుఁడు సుదర్శనమును కృత్తిపై పనుచుట 174
ద్వివిదుఁడను వానరుఁడు తన చెలికాఁడగు నరకుని జంపి
నందులకుఁ బగఁబూని చెలరేఁగుట 176
బలరామ ద్వివిదుల ద్వంద్వయుద్ధము 177
సాంబుఁడు దుర్యోధనుని కుమార్తె లక్షణ నపహరించుట 179
కురువీరులందఱుఁ గూడి సాంబుని విరథునిగాఁ జేసి పట్టు
కొనుట 180
బలరాముఁడు యాదవుల కోపమును జల్లార్చి స్వయముగా
హస్తినాపురికి వెడలుట 181
హేళన జేయు సుయోధనునిపై నాగ్రహముచే సీరి
హస్తినాపురిని నాఁగటి కొమ్మునచే పెకనెత్తుట 182
కురుపతి బలరాముని ప్రార్థించుట 184
నారదుఁడు శ్రీకృష్ణుని లీలలను జూడ నేఁగుచుట 186
శ్రీకృష్ణ లీలలు 188
సాయంకాల వర్ణనము 191
శ్రీకృష్ణుఁడు మేల్కని ప్రాతఃకాల కృత్యములఁ దీర్చుకొనుట 192
రాజులచేఁ బంపఁబడిన దూత శ్రీకృష్ణుని యెదుట
మొరపెట్టుట 195

పుట.

నారదుని యాగమునకు 195

నారదుని మాటలను విని శ్రీకృష్ణుం డుద్ధవాచార్యుని యభిప్రాయము నడుగుట 197

శ్రీకృష్ణుని ఇంద్రప్రస్థ ప్రయాణము 198

ధర్మజాదులు శ్రీకృష్ణుని సమ్మానించుట 199

ధర్మరాజు రాజసూయయాగ విషయమై శ్రీకృష్ణుని యెదుట ప్రస్తావించుట 200

శ్రీకృష్ణుడు రాజసూయయాగమును నాచరింపవలసి నదిగా ధర్మపుత్రుని ప్రోత్సహించుట 201

పాండవులు దిగ్విజయ యాత్రకై వెడలుట 202

శ్రీకృష్ణుండు జరాసంధుని మాయించెదనని చెప్పుట 202

శ్రీకృష్ణుండు భీమార్జునులతో బ్రాహ్మణ వేషములను ధరించి గిరివ్రజము ప్రవేశించుట 203

శ్రీకృష్ణుండు జరాసంధుని యుద్ధమునకు వేడుట 203

భీమజరాసంధుల మల్లయుద్ధము 205

జరాసంధవధ 206

శ్రీకృష్ణుండు జరాసంధుని కుమారుండు సహదేవుని రాజ్యమునందునిచి, కారాగృహవాసులగు రాజులను విడిచిపుచ్చుట 207

శ్రీకృష్ణుండు భీమార్జునులతో నింద్రప్రస్థ పురికి మఱలి వచ్చుట 290

శ్రీకృష్ణుని ప్రోత్సాహముచే ధర్మరాజు రాజసూయ మునకు గడంగుట 210

యుధిష్ఠిరుండు శ్రీకృష్ణున కగ్రపూజ నొసంగుట 211

శిశుపాలుండు శ్రీకృష్ణుని నిందించుట 212

శిశుపాలవధ 213

శ్రీరస్తు

ద్విపదభాగవతము.

(దశమస్కంధము)

మధురకాండము.

—: అక్రూరుఁడు శ్రీకృష్ణుని స్తుతియించుట :—

.... లబ్ధిచయము
లన్నగంబులు, సుహ్యామ ప్రజాపతియు
నగు, విశ్వరూపాత్మ! అధ్యాత్మరహిత!
నిగమార్థగోచర! నినుఁగొల్తుఁగృష్ణ!
విద్యా (ధరస్తుత్య) విశ్వలోకేశ!
ప్రద్యుమ్న! యనిరుద్ధ! బలవాసుదేవ!
సంకర్షణాభీమ సర్వసర్వాత్మ!
పంకజోదర! శుభప్రద! హృషీకేశ!
[1]జలధిలోపల నున్న జలచరములును
[2](చెలఁగ) నవని సర్వజీవులు నినుఁదు
సరసిజాననరుద్రమహేంద్రముఖభోగి
వరులును, నీలీల వర్ణింపలేరు.
ఏనొక్కమనుజుండ హీనమానుసుఁడ

---

[1] జలధిలోపల జలచరము. [2] ....నిలో సర్వజీవులునుదు.

........మూర్తిఁ బొగడంగ గలనె ? ”
(అనియిట్లు) కొనియాడు నక్రూరుఁజూచి,
తనరార శౌరి యంతర్ధానమయ్యె.
అతతసుస్నాతుఁడైన యక్రూరు
(నీతరిముర)హరి యీక్షించిపలికె.

*   *   *   *   *
*   *   *   *   *
*   *   *   *   *
*   *   *   *   *
*   *   *   *   *
*   *   *   *   *
*   *   *   *   *
*   *   *   *   *

—: శ్రీహరి అక్రూరుని కంసునికడకుఁ బంపుట :—

“ కావున నీవు నక్కంసుతోఁ జెప్పు,
వేవేగ మేము నీవెంటనే వత్తు
మనవుండు నక్రూరుఁ డరదంబునెక్కి
.... నచ్చటి వార్తఁజెప్పె.
తనయింటికేఁగినంతట రామకృష్ణు
లనుపమంబగు వేడ్క ననుఁగులుఁదారు,

—: శ్రీకృష్ణుఁడును, బలరాముఁడును మధురాపురికేతెంచుట :—

తోడిపూసి కట్టి సంతోషంబుతోడ,
............దెంచికనిరంతరమాల ;

పసిడిగోపురములుఁ బసిడికోటలును
బసిడి మాడవులను బసిడిమేడలను
హేమకుంభంబుల నెంతయునొప్పి
హేమ (మయముగ) సొంపెసలారి యుండఁ
గని వానిమహిమకుఁ గడుసోద్యమంది
తనరార తత్పురద్వారంబు సొచ్చి
రమణీయ (శోభపుర) మునసే తెంచుఁ
గమలాయతాక్షులఁగని చాలవేడ్కఁ
బౌరకామినులెల్ల భావకోల్లాస
పారవశ్యంబునఁ బరతెంచి పేర్చి

—: పురస్త్రీలు శ్రీకృష్ణ బలరాములఁజూచి వర్ణించుట :—

సౌధాగ్రములయందు సదనంబు(లందు)
(వీధు)లయందును వెఱవొప్ప నిలిచి
కరపల్లవంబులఁ గరమొప్పఁజూపి
సొరిది వారందఱుఁ జూపులు వఱపి ;
" ఈతఁడే, యెలనాగ! ఇనుమంతనాఁడు
పూతన (పాల్ద్రావి) పొరిఁగొన్నవాఁడు,
సకియరో! ఈతఁడే శకటమైవచ్చు
ప్రకట దానవుఁ ద్రుళ్లిపడఁదన్నినాఁడు.
ముద్దియ! ఈతఁడేమొగిఱోలుఁద్రోచి
(మద్దియలు)డిపిన మహనీయ యశుఁడు.
అక్కరో! ఈతఁడే యఘదైత్యుఁజీరి
కొక్కెరరక్కసుఁ గూల్చినవాఁడు.
గోవర్ధనముఁగేల గొడుగుగాఁబట్టి

(గోవులఁ దే)ర్చిన గోవిందుఁ డితఁడె.
కొమ్మ! ఈతఁడె పిల్లఁగ్రోవూది వ్రేతఁ
గొమ్మలఁ గనువెట్టిఁ గొలిపినవాఁడు.
కాళీయపడగలు గ్రతఁ ద్రొక్కి వాని
కాళి..............న పుణ్యుఁడితఁడె.

*   *   *   *   *

*   *   *   *   *

*   *   *   *   *

[1](పదపని దండ్రిచేఁబలిమినిఁగొన్న)
యెదిరిః కంసుని యేపుమాయించి
యీతఁడే రాజ్యాన నిలయెల్లఁ బ్రతుకు ;

*   *   *   *   *

నెలఁత యీతఁడు రోహిణీదేవికొడుకు
బలుఁడను రక్కసుఁ బరిమార్చినతఁడు ;"

*   *   *   *   *

మలసి యిద్దఱి విక్రమంబులఁజూడ
నారామ కృష్ణులు నాపట్టణంబు,
భూరిసౌఖ్యముల నుబ్బుచుఁబోయి

—: శ్రీకృష్ణుఁడు రజకుని రూపుమాపుట :—

(రాచ)చీరలఁ దెచ్చు రజకుని శౌరి
చూచి యల్లన నవ్వుచుఁ జేరి పలికె.
" మడివాల! మాకైన మడుఁగుఁబుట్టములు

---

[1]......తండ్రిచేకొన్న.

కడు వేగ(దెమ్మన్న" కనలి (వాఁడనియె).
"అద్దిరా! లెస్సవో యగునగు మీకు
దిద్దంగవచ్చునే తివిరి మీగుణము
నిను విచారించవు, నినుఁజూచు కొనవు
చనునె యీరాచ (వసనము)లడుగ
నడవ్రులలో మందలాఁగి రానేల ?
పొరలుపెట్టెడు పుట్టుభోగులు మీరు
పరిఘమ్ములును గోరుపడము గొంగళ్లు
(కరకంచు)కోకలు కట్టుదు మీరు.
(ఈరాచ)కోకలు యిమ్మన్న నెట్లు,
నోరాడె ? నొంచితి, నొవ్వకుండనిన,
శౌరి కోపించి యాచాకలిఁబట్టి
* * * * *
పిడికిటఁబొడిచినఁ బెల్లుగానేలఁ
బడి తన్నుకొని వాఁడు ప్రాణముల్ విడిచె;
వడి వాఁడుఁగూలిన వానితో వచ్చు
మడివాళ్లు బెగ్గలి మడుఁగు(లువీడి)
కనుఁగొని పారినఁగన్నిచ్చ వచ్చు
తనుపారు చీరలు ధరయించి శౌరి
బలరామునకును గోపాలసంతతికి
వలయు వస్త్రములిచ్చి వారును దాను

—: శ్రీకృష్ణుఁడు తన్నుపచరించిన పట్టుశాలి ననుగ్రహించుట —

జ(నుచున్నచోఁ) బట్టుశాలి యొక్కరుఁడు
తననేర్పు మెఱసి వస్త్రము నేసి వేడ్క

మనుజేంద్రునకు నిచ్చి మన్నన వడయఁ
గొనిపోవుచు బ్రోల గోవిందుఁగాంచి
(యనుపమ) భక్తితో నడుగుల కెఱఁగి
తనచేతి చీర ముందటబెట్టి నిలిచి ;
" యవధరింపుము కృష్ణ! అంభోజనయన!
తవిలి పుణ్యుఁడనైతి ధన్యుఁడనైతి
(నాపద్మ) జాదుల కందగరాని
నీపాదము (లభించె) నిఖిలలోకేశ!
మునిలోకనుతపాద! మురవైరికృష్ణ!
(కొనుము యీపుట్టంబు గోవింద! యనినఁ)
గనిశౌరి కరుణ (సకలకామ్యములును)
తనలోకమును నిచ్చి ధన్యునిఁజేసె

—: శ్రీకృష్ణుఁడు సుదాముఁడను పుష్పలావికుని యనుగ్రహించుట :—

అరుగుదేర సుదాముఁడను పుష్పలావుఁ
డరిగి యెదుర్కొనె నత్యంతభక్తి
బలరామ కృష్ణుల పాదాబ్జములఁ
జెలువారఁ బూజించి చెంగల్వదండ
లిరువురకునునిచ్చి యింపుసొంపార
విరు(లమాలి)కలిచ్చి వెస వేయుగతులఁ
గీర్తింపఁగని హృషీకేశుండు శౌరి
యార్తరక్షణశీలి యతనిమన్నించి
వరము వేఁడుమటన్న వాఁడు " మీపాద
సరసిజంబులఁగొల్చు సద్భక్తి నాకు

దయసేయుమనుచు నాతనిఁదన్పుసేసి
నయమైన తత్ప్రసూనములర్థిఁదాల్చి
మనమున హర్షించి మరలిపోవంగఁ

—. శ్రీకృష్ణుఁడు కుబ్జను మంచిరూపమునిచ్చి
యనుగ్రహించుట :—

గనియెఁగృష్ణుఁడు రహిగంధపుచిప్ప
వలచేతఁబూని త్రివక్రయై నడచు
జలరుహాక్షుఁడు కుబ్జ చపలాక్షి(నారసి)
(కని)చల్లననగుచు కలకంఠి యెందుఁ
(జనియెదు)గంధభాజనమెవ్వరికిని
గొనిపో(వుచున్నావు కొమరొప్ప నీవి?)
(అనవుఁడు) హరిఁజూచి యాకుబ్జ పలికె.
"వనపాక్షరోను.............త్రివక్ర
యనుదాన రాజు నన్నర్థి మన్నించు
గంధంబు వాసించి కలపంబుఁగూర్చి
యందంబుగా మేన నలఁదఁగా సేర్తు
నిదె, దేవరకు యోగ్యమీగంధ, మలఁది
కవి వేలుభూములు పాలింపు"మనుచు
• మ్రొక్కి గంధపుచిప్ప ముందఱ నిడిన
నక్కజంబుగ శౌరి హలియుఁదాను
చందనంబలఁది యాచపలాక్షిమేని
చందంబుఁజూచి యాచతురుఁడు దాని
కాలుకాలున మెట్టి కందువకేలఁ
గీలించినంత మైకిటుకును మాని

మెలఁతుక గ్రొవ్వాఁడి మెఱుఁగకోయనఁగఁ
గలికి కన్నులసోయగము నివ్వటిల్ల
మురిపంబు చిరునవ్వు మోమున మెఱయ,
హరిఁజేరి సరసోక్తి నల్లనే పలికె.
నా కాలుఁద్రొక్కితి నన్ను మన్నించి
నాకోర్కెఁదీర్చుట నెయ్యంబు నీకు
నాయింటికే తెమ్ము నలినాక్ష!" అనుఁడు,
ఆయింతిఁగనుఁగొని "యటుఁబోయి మఱలి,
చనుదెంచెదముగాన చనియెద" మనుచు
వనిత వీడ్కొలిపి, యావసుదేవసుతుఁడు
చని వణిక్పథమున సకల (బేహార్లు)
అనుపమదివ్య గంధాంబరాభరణ
ములు కానుకలు చేసి మ్రొక్కి దీవింప ;
చెలువల మనములఁజిత్తజానలము

—: శ్రీకృష్ణుఁడు కంసుని మహాధనువును విరచుట :—

మురిగొని చూడఁగ మొగశాల కడకు
నరుదెంచుచో సుందరాంతంబునందుఁ
బొలుచు మహాభోగి భోగమో యనఁగఁ
జలనన మొందనియట్టి చాపమో యనఁగఁ
బ్రకటారిజలరాసిపటు సేతువనఁగఁ
గకుటివారణ కరకాండమో యనగఁ
నారూఢ గంధపుష్పార్చితంబగుచు
మేరుశైలాకృతి మెఱయు కార్ముకముఁ
గని, దాని చాపకర్కశలు వారింప

దనుజారి యమ్మహాధను వెక్కుఁద్రోచి
వడిగుణధ్వని సేసి వారక తివిసి
పిడికిలి వదలిన ఫెళఫెళధ్వనులు
దిక్కులు వ్రయ్యంగ దిగిభంబులగలఁ
చుక్కలు డుల్లంగ సురలోకమదర
ధారుణి వణఁక పాతాళంబువగుల
వారాసి పిండలివండుగఁ గలఁగ
పిడుగులు పదివేలుపెట్టి యొక్కెడను
పడియనోయన విల్లు బ్రల్లన విఱిగె
అట [illegible] ధ్వని విని యాపౌరులెల్లఁ
బెఱుగతిఁ దూలఁగ భూపతి బెట్టుకలఁగి

—: కంసుఁడు శ్రీకృష్ణుని చేసిన ధనుర్భంగమును విని విచారించుట :—

తన కలంకులనున్న దానవాధిపులఁ
గనుఁగొని పలికె నుత్కటకోపమొనఁగ.
కోపించి "వసుదేవుఁగొడుకులు నేఁడు
నా పట్టణముఁ జొచ్చి నావిల్లువిఱిచి
చలముచేకొని ధనుశ్శాల నున్నారు.
బలసి మీరందఱు బలశక్తి మెఱసి
వారలనద్దఱ వధియింపుఁ డొండె
కారాగృహాన నుక్కారఁబెట్టుఁడొండె".

—: శ్రీకృష్ణుఁడు కంసుని పంపున నేతెంచిన రక్కసుల రూపడరించుట :—

అని పుచ్చుటయు దైత్యులసమసాహసులు,

చనుదెంచి వారితో సమరంబు సేయ
నా రామకృష్ణులు నవ్వీరవరులఁ
దోరంబుగల వింటితునుకల నడచి
మెఱసి కంసునియింటిభృత్యుని బలునిఁ
బరిమార్చి యందఱిఁ బఱపి యాలోన
గమ్మన నాయుధాగారంబు వెడలి
యిమ్ములఁ బురలక్ష్మి నెలమిఁ జూచుచును
నొప్పార నందాదులున్న యయ్యెడకుఁ
దప్పకఁ జనిరంతఁ దపనుండుఁ గ్రుంకె.

—: కంసుఁడు దుర్నిమిత్తములను జూచి బెగడుట :—

తనరార కోలాహలమ్ములుఁ దీర్చి
యనుపమసుఖలీల నారాత్రియందు
నంతనంతయువిని యాభోజనృపతి
చింతించి బెగ్గలి చేష్టలు సడలి
దారుణంబైన వేదనఁ బొంది కంది
కూరుకుఁగానకఁ గొందలంబంది
యద్దంపు నీడలో నాతతంబునను
నిద్దంబుగాఁ దననీడఁ జూడఁగను
తలలు రెండై యుంట.........
గలవెత నగ్నులు గానంగ బడుట
ఖరలులాయోష్ట్రాదికములును గనుట
యురుదార తలనూనెలంటుకొంచుంట
విసములుఁదినుచుంట ప్రీతిదాసనవు
కుసుమధామంబులఁ గొనధరించుటయు

ధూళిలోఁ దొంపిలోఁ ద్రొక్కినయపుడు
కాలుమోవక పాదఖండమై యుంటఁ
చెవులు మూసినయెడ సింధుఘోషంబుఁ
బ్రవిమలంబుగ వినఁబడకుండుటయును
నివియాదిగాఁ బెక్కులీక్షించి తనకు
నవసానకాల మానని యాత్మనెఱఁగి
పురపురఁ బొక్కుచుఁబొగిలి లోఁగంది
మరణభయంబున మదిఁదప్పెనంత;
నెట్టకేలకు వేఁగ నినుఁడు పూర్వాద్రి
దట్టుఁ బై పొడ తెంచెఁ దమ్ములింపలర.

—: కంసుఁడు కొలువుకూటమందు శ్రీకృష్ణబలరాముల రాకను ఎదురుచూచుట :—

అంతఁ గంసుఁడు పూర్వాహ్ణక్రియలు
సంతసంబునఁ దీర్చి సకలభూపతులుఁ
గొలిచియుండఁగఁ బెద్దకొలువుండి వేడ్క
బలరామకృష్ణుల బవరంబుఁ జూడఁ
దలఁచి పెంపెసలారు తమకంబులందు
వలయువారును దాను వసియించెనంత;
మఱియును బహువిధమంచియలందు
వరులు సద్విజరాజవైశ్యశూద్రులను
బ్రవిమలంబుగనుండి, రంగమధ్యమున
వివిధపుష్పసుగంధవిధులు వాసించి 110
పరగనవ్వేళ గోపాలురుఁదాను
నరుదెంచి నందుండు నాభోజపతికిఁ

బోడఁజూపి తమ తెచ్చు భూరివస్తువులు
కడఁకతో నిచ్చినఁ గరము మన్నించి
తనచేఁతవని యొక్క తమకంబుమీఁద
మనిచి వారును దాను నొగిఁజూచుచుండె.
కరియూధమే తెంచుగతిమల్లవర్గ
మరుదెంచ వందిబృందారవం బెసఁగఁ

—: కొలువునకు ముష్టికచాణూరులే తెంచుట :—

జను దెంచి ముష్టికచాణూరముఖ్యు
లెనయ రంగస్థలం బెల్లఁ దారగుచు
భుజమప్ఫాళింపుచుఁ బోరి విజృంభించి
గజభజింపుచునుండఁగా నంతలోన;

—: శ్రీకృష్ణునిపై మావటీఁడు మదగజమును బురికొల్పుట .—

వికసితపుష్కరవిభవంబుఁ జెంది
యకుటిలదీర్ఘశృంగారూఢి నొప్పి
మానుగా వంశాఢ్యమహిమఁ జెన్నొంది
దాననిర్ఝరలీలఁ దనుపారఁ బేర్చి
పొడవు తక్కువగాని భూధరేంద్రంబు
వడువునఁ జెలువారు వరశక్తిచేత
నష్టదిగ్గజముల నాపంగనోపు
నష్టమదాపూర్ణమై పేర్చుకరిణి
కువలయపీడంబు కోరి యాశాల
నవిరళంబుగ నిల్చి యతికౌతుకమున

నెదురుగాచుచునుండె నెంతయు వేడ్క.
యదుకులోత్తంసులు హలియును హరియు
రమణీయజలజాకరమునఁ గ్రీడింప
గమనోగ్రగతివచ్చు గజయుగ్మమునకుఁ
గరియూధముల క్రిందఁ గలుషించివచ్చు
హరికిశోరద్వయమునఁ బెంపు మిగిలి
పౌరులుఁదముఁ జూచి బహుభంగిఁబొగడ
నారూఢరంగము నటు డాసి శౌరి
యరుదారఁ దెరువున కడ్డంబు వేర్చు
కరిఁజూచి మావంతుఁగనియు నిట్లనియె.
" ఈకరిఁ దొలగించి యిటుఁద్రోవఁ జూపు
మాకంసుకడకు మాకరుగఁగావలయుఁ
బోవనీకుండినఁ బొరిపుత్తు" ననిన;
మావంతుఁడంతనమర్షంబుతోడఁ
గరిపతి హరిమీఁదఁ గదియింప నదియుఁ
దిరిగి మహోదండతీవ్రతుండంబుఁ
బ్రసరింపుచును గృష్ణుఁబట్టుశక్తి నొడియ
నసమసత్వుఁడు కృష్ణుఁడటుఁ దప్పుగ్రుంకి

—: శ్రీకృష్ణుఁడు మదగజమును సంహరించుట .—

చరణమధ్యములకుఁ జని బాహువెత్తి
యరుముష్టి బొడిచిన యురమూరదాఁకి
హుంకారరవమున నోడించి మొరగ
నంకుశంబున నూది హస్తిపుండార్వఁ,
బుడికొని కరటి యాపుండరీకాక్షుఁ

గరకాండమొత్తి యొక్కట మేనుఁజుట్టి
తివిచినఁ దనమేనుఁ దివియక శౌరి
యవిరళ భోగిభోగావృంతబగుచు
దిరిగెడి మందరాద్రియుఁబోలెఁ దిరిగి
కరమొప్ప శక్తిఁబుష్కర మొప్పఁబట్టి
వెనకకుఁ ద్రోచిన వివశమై యొరగి
ఘనరౌద్రమున లేచి కఠినదంతముల
హరిమేను బొడవంగ నతఁడుమైఁదప్పె.
కరముగ్రమగు ముష్టిఘాతలఁ జాప
మావంతుఁడలిగి తోమరములు మూఁట
నావిశ్వవిభుమైన నతఁడు కోపించి
కడఁగి హస్తిపకుని కడకాలుఁబట్టి
పుడమిపైఁబడ నీడ్చి పారిఁద్రొక్కిచంపె.
మావంతుఁడీల్గిన మత్తేభమదరి
గోవిందుపై నాఁకఁ గొనకఁబెల్లురకఁ
బడతాడనంబులఁ బరుషఘాతముఁ
బ్రిదులంబులును బోని పిడికిళ్ళఁ బొడువ
ముక్కునవాతను మొగికర్ణములను
నక్కుజంబుగ నెత్తురందందఁ దొలుక
నవిఁ దాఁకి కూలిన పర్వతంబనఁగఁ
బవనుచేఁజను మహావృక్షమో యనఁగ
గజము నిశ్చేష్టమై గజధములుడిగి
గజగతి వసఁకి యక్కజముగాఁద్రెళ్లె,
కడువడిమెడఁ ద్రొక్కి (గజదంతములను)
బెదిరింపు లావునఁ జెటికి మురారి
దానవకుంభనిర్దళనంబు సేసి

మేను ద్రేయఁగ వేఁగి మిడమిడ మిడికి
గైరికనిర్ఝరకలితాద్రి వోలె
భూరిరక్తంబులఁ బొలిచె నగ్గజము.

—: శ్రీకృష్ణుఁడు కొల్వుకూటమును బ్రవేశించుట :—

కరిమదరక్తపంకములచే మేనఁ
దొరగెడు ఘర్మబిందువులును నరయ
హరిమేను చిత్రవనాంబుద మనఁగ,
నరుదారఁ జూపట్టె నందందఁ జూడ;
గజదంతములుఁ దాను కామపాలుండు
భుజశిఖరంబులఁ బొలుపొందఁ దాల్చి
దారుణతరదండధరయుగ్మ మనఁగ
గారత మల్లరంగము సొచ్చి నిలువఁ
గోరిమల్లుల కెల్ల కులిశమై, ప్రజకు
ధారుణి నాథుఁడై, తల్లిదండ్రులకుఁ
బసిబాలుఁడై యొప్ప, పంకజాక్షులకు
నసమాస్త్రుఁడై, వల్లవావళి కెల్లఁ
బరమాప్తుఁడై, యతిప్రతతికి నెల్లఁ
బరతత్త్వమూర్తియై, బంధుసంతతికి
దైవమై, రోహిణీతనయుఁడుఁ దాను
నావిష్ణుఁ డరుదెంచె నందఱుఁ జూడ.
అతులితగంధపుష్పామోదితులును
సతతసౌఖ్యాఢ్యులఁ జారుభూషణుల
శ్రీతకీర్తియుతుల, నాశ్రితకల్పతరులఁ
బ్రతిభటవనదావపావకసముల

ఘనదీర్ఘబాహుల, కఠినవిక్రముల
వనజాతనేత్రుల, వసుదేవసుతుల.
నా రామకృష్ణుల, నతులవిక్రముల,
నారూఢ నవయౌవనాంగులఁ జూచి
భోరున జనులెల్లఁ బొగడఁగఁ గంసు
డారవ మాలించి యటఁ జూచునంత;
కువలయాపీడంబుఁ గూల్చి తన్నర్థి
కువలయంబంతయుఁ గొనియాడ వచ్చు
హాలిక మపాలుర నందందఁగాంచి
తిరుగుడువడి గుండె దిగులొంది తాల్మి

—: కంసుడు చాణూరముష్టికులను శ్రీకృష్ణునిపైఁ బోరఁబంపుట :—

డింది చాణూరముష్టికులరప్పించి
దండడిఁ బెడవులు దడవుచుఁ బలికె,
" మనమంటపము సొచ్చి మనవిల్లు విఱిచి
మనపట్టపేనుఁగ మడియించి వీరు
మనమీఁద వచ్చిరి మహితవిక్రములు.
తనరార మల్లయుద్ధము నేర్పు మెఱసి
పోర మీరిరువురుఁ బొలియించి వేగ
నారాజ్యమును నన్ను నాబంధుజనుల
రక్షించి నాదుసామ్రాజ్యమెంతయును
నక్షయంబుగ నేలుమ''ని పల్కుటయును;
తివిరి యుక్కున దాని తీర్చినయట్ల
ప్రవిమలంబగు మహాప్రతిమ యనఁగ

నవయలంబులుగల యద్రులో యనఁగ
[1]పవిత్రవేయ నాపెడు బలుదిట్టలనఁగ
ముష్టికచాణూరముఖ్యులు నృపతి
యిష్టంబుఁగని రంగమెల్లఁదారగుచుఁ
గినుకమై బలరామకృష్ణులఁ జేరఁ
జనిమహాధ్వని మల్లచఱచి యిట్లనిరి.

—: ముష్టికచాణూరులు బలరామకృష్ణుల నధిక్షేపించుట :—

“ వసుదేవసుతులార ! వసుధలో మిమ్ము
లసమానసత్త్వాఢ్యులండ్రెల్ల వారు
పెక్కండ్రదనుజులవీచంబులణఁచి
యక్కజంబుగ మెఱసినయట్టి సాహసులు ;
భోజభూవిభుఁడు మీపోరు నీక్షించి
రాజిల్ల మమ్మిట రప్పించినాఁడు ;
మందగోపల గొల్లమగనాండ్లఁ దిరిగి
నందింపుచును నాడ సానురాగములఁ
బిల్లగ్రోలూఁదుచుఁ బెరయుటగాదు
మల్లయుద్ధములకు మమ్ము దగ్గరుట ;
యేను చాణూరుండ యితఁడు ముష్టికుఁడు
పూని నీవును నేను బోరుద మెలమి
ముష్టికుతోడ రాముఁడు మల్లయుద్ధ
మిష్టలీలల నొప్పఁడిదిసాటి” యనుఁడు.
అల్లన నవ్వుచు నంబుజోదరుఁడు

---

[1] పవిత్రవెయ్యవాపిన బలుచాగలనంగ

—: శ్రీకృష్ణుఁడు హేళనగాఁ జాణూరునకు బదులు చెప్పుట :—

"పల్లవులము చిన్నపాపలు మేము
తగిన జెట్టులను మీరు ధరణీశునొద్ద
జగతిపైఁ బోరుల నడిగన్నవారు
మీతోడ రణవీధి మెఱసి సేయంగ
నాతరంబులవారమగుదుమే మేము!
చెఱసి భూపతి వేడ్కఁ జెడకుండ కొంత
పెనఁగెద"మని పల్కి ప్రీతి మైపెంచి

—: శ్రీకృష్ణుఁడు చాణూరునితో మల్లయుద్ధముఁ జేయుట :—

వడిమల్లచఱచి భూవలయంబు పగుల
బెడిదంబుగా నార్చి పిడికిళ్లు చాఁచి
వానిమై కదియు ముష్టాముష్టి గవియఁ
జాణూరుఁడును మల్లచఱచి యిట్లొరసి
యురువుర భుజముప్పళించు చప్పుళ్లు
శరనిధి కలఁగ నాశాచక్రమగిలె
నంతకుఁ దెసఁజేరి యవనిపరాగ,
మింతింతఁగాన మేన నిరవారఁజల్లి
కొనిపదఘాతల కూర్మంబు వగులఁ
దనరు మహాభద్రదంతుల రీతిఁ
జేతికి నొడిసినఁ జేయూక తివిసి
ఘాతసేయంగ దగ్గతి మేనువొలఁగి
పొడిచిన నది వెలిపుచ్చిమైవంచి
యొడిసి తొడలఁదట్టి యార్చిపెల్లురికి

లాగంబుఁ గొంచను మేలనఁదలఁగ్రుంకి
బాగుఁదప్పకఁ దలప్రహతుల నొంచి
నడుముఁ బీడింప విఙ్ణానుదున మలఁగి
విడిపించుకొని ముష్టి విసరమై పొడిచి
పట్టుచు విడుచుచుఁ బరుషఘాతముల
దట్టించి కూర్పరోద్ధతుల నొప్పించి
కరవశంబుఁగొనకాభీరుకోక
దరకాండములు లోనుగానీక తొలఁగి
శిసకంబొనరింప శిరమూన్చి పెట్టు
గాసిల్లి కేలడొక్కరమున నొత్తి
రంకెలువైచు గోరాజుల భంగి
ఝుంకించి బింకంబు సరిగాఁగఁబెనఁగి
ముంగలు బలసింగములభంగిఁబొంగి
నింగిమోవంగనార్చి నిడుగుడిపై కుఱికి
మెడయుగాళ్లును బట్టి మీఁదికి నెత్తి
పుడమి మోవంగ వ్రేయ భోరున నగసి
యడపకరాఁగేల నిరియ బిగించి
వడినుగ్రమగు ముష్టి వక్షంబుఁబొడువఁ
దడబడ ముష్టిఘాతల మోములవసి
దాడిదాడీ పన్నెత్తురులు వఱ్ఱుగాఁగ
హరియు చాణూరుఁడు నటమల్లయుద్ధ
పరుషతఁదుల్యులై బవరంబు సేయ ;

—: బలరాముఁడు ముష్టికునితో మల్లయుద్ధముఁ జేయుట :—

సీరితోఁ దొడరి ముష్టికుఁడుగ్రవృత్తిఁ
జోరెఁ జూపరకు సభ్యులు చూచి పొగడ ;

హరిరాములకు జయంబయ్యెడుననుచు
సురలు దీవించిరి, శోకించి పౌరు

—: శ్రీకృష్ణబలరాములఁగాంచి పౌరులు శోకించుట :—

" అక్కటా! ఈకంసుఁడతి పాపకర్ముఁ
డెక్కడి యీబాలు రెక్కడి వీర
లెక్కడనని(జూడ కిట్లుగావించె
నక్కటా! వారించరైరి యెవ్వరును.
ఈసుకుమారుల నిటుసేయఁదనకు
దోసంబుఁ దిట్టును దూరును గాదె?
పరుషత రిపులతో బవరంబు సేయ
హరిమేను ఘర్మకణాంచితంబగుచు
[1]వివశితాంగ్రోజంబువిధమొందెఁజూడు
డీవాసుదేవులకీ బారిగడవు
దైవమాయని" మ్రొక్కి తరుణులు వగవ;
దేవకియును వసుదేవుఁడుఁ బ్రీతి
గోవిందబలులఁ గనుఁగొని వంతనొంది

—: శ్రీకృష్ణుఁడు చాణూరుని జంపుట :—

రప్పుడు దనుజారి యామహాజట్టిఁ
దప్పకఁ జూచి యుద్ధత శక్తి మొఱసి
పిడికిటఁ బొడిచినఁ బెంపేది వాఁడు
పడియెడ్డ నిల్చి యాపంకజోదరుని
వక్షంబు శిరమున పడిదాఁకుటయును ;

[1] ఈ పద్యపాద మొక్కటియే కన్పడుచున్నది.

ఈక్షించి హరివాని వెనుకకుఁ ద్రోచి
కుడిరెట్టవట్టి పెలుకుఱఁ ద్రిప్పి నేలఁ
బడవైచి తన్ని గొబ్బున మీఁదికుటికి
మెడఁద్రొక్కి యినుమునమ్మోట మోదినట్లు
తడబడ ముష్టిఘాతల మేను నొంప;
వెగడొంది (ప)ట్టెమ్ము విఱిగి గుండియలు
పగిలి చాణూరుండు ప్రాణముల్ విడిచె.

—: బలరాముఁడు ముష్టికుని జంపుట :—

అప్పుడు ముష్టికుండమరులీక్షింపఁ
జెప్పబెట్టులుగాఁగ సిరితోడఁదొడరి
పులులచందమున సుబ్బుచుఁ బొంగిపొంగి
బలులులాయంబులపగిది దాఁటుచును
పాయుచు డాయుచు బాహార్గళముల
వేయుచు నొగిఁబెక్కు విధములఁ బోర;
ద్రిప్పించి సాపర దిగుఁబొంద నిలిచి
ముష్టికుండదరి రాముని బెట్టుఁ బొడువ
ఘాలంబు వగిలి తప్పక నెత్తురొలుక
నేలపైఁబడి లేచి నీలాంబరుండు
పిడుగు వేసిన భంగిఁబిడికిటఁబొడువఁ
బడితన్నుకొని బెట్టిప్రాణముల్ విడిచె;
గతుఁడైన ముష్టికుఁగని వానితమ్ముఁ
డతిబలాఢ్యుఁడు కూటుఁడను వాఁడు సీరిఁ
బోకుఁబోకని దాఁకి పోరిముష్టిఁబొడువ
యాకూటుఁ దెకటార్చి యార్చి మిన్నద్రువఁ
గోసలప్రభృతులొక్కొట యేడుగురను

వాసుదేవుఁడు వారివధియించె నంతఁ
గనుఁగొని మల్లవర్గమువారు పారుటయును
యనిమిషావలిఁ జూచి యచ్చెరువందె.

—: కంసుఁడు ముష్టికచాణూరులు మడియుటఁజూచితన సేనాపతులతోఁ బలుకుట :—

భోజభూపతి వారు పొలియుటఁజూచి
రాజసంబెడలి బోరన నశ్రులొలుక
పడివాద్యముల మ్రోఁత వారించితనదు
పడవాళ్ళఁబిలిచి నిర్భయవృత్తిఁబలికె.
"ఈ పాపకర్ముల నిరువుర నీళ్ల
ద్రావించి, వసుదేవుఁదును మూడి, నంద
గోపునియిల్లు ముట్టుకొని చెఱఁబెట్టి
గోపాలకులఁబట్టికొని, యుగ్రసేను
దండించు"డని భోజధరణీశుఁడాడు
డండిమాటలకల్గి దానవాంతకుఁడు

-: శ్రీకృష్ణుఁడు కోపించి కంసునిపై లంఘించి యీడ్చి చంపుట :-

గిరిశృంగమునకు లంఘించు సింహంబు
కరణి దన్గన దనుకలిమీఁది కెగయ,
కనిభోజపతి కేలఖడ్గమంకించి
కొని యాజికెదుఱంగఁ గోరనవ్వ వెలయ
నురగంబు పక్షీంద్రుఁడు వోడియు చందమున
కరవాలుఁ గేలునుగ్రతశక్తిఁబట్టి
కొసవెండ్రుకలు వట్టి గోరగోరనీడ్చి
వసుమతిఁబడఁద్రోచి వడి మీఁదికుతికి

పిడికిళ్ళనొప్పింపఁ భిరికిప్రాణములు
యొడలికిఁబెడఁబాయ నొప్పార కంసు
ఘనకళేబరము రంగము వాయనీడ్చి
యనుపమధ్వనిఁజేర్చి యార్చి మురారి
యతనితమ్ములు సునాభక్రోధనాథు
లతిసత్త్వులైనమండ్రమలపాణి చంపె;
నప్పుడు పౌరులయార్పులు నింగి
నుప్పొంగి బహుపాశకోత్తులఁజెలంగె.

-: కంసుని మరణముఁగని దేవతలు హర్షించుట :-

భవకమలాసనప్రముఖదేవతలు
ప్రవిమలంబుగఁ బ్రణుతించిరెలమి
దివిబీఁటకొనిమ్రోసె దేవదుందుభులు
దివిజకామినులు నర్తించిరింపార ;
పొరిఁబొరి మందారపుష్పవర్షములు
సురకోటి దేవకీసుతుమీఁదఁగురిసి
రంతట, కంసుండు హతుఁడౌట యెఱిఁగి
యంతఃపురాంగనలడలుదీపింప
నడుగులు తడబడ నాత్మలు కలఁగ
నుడివడి [illegible]గుంది స్రుక్కి బల్వడిని,
నురములశిరముల నొరిమ్రోదుకొనుచు
పరిపరివిధముల పలవించి మిగుల
నార్తనాదంబుల నంతందఁబొగిలి

—— : కంసునిస్త్రీలు తమపతి మరణమునకు విలపించుట : ——

భర్తపై వ్రాలుచు బహుభంగి నొగిలి
హా! యని యేడ్చుచు హా నాథ! యనుచు

పోయితే! మము బాసి భోజవంశాఢ్య!
కటకటా! శోకానలగ్రాలంగ మమ్ము
నిటఁజూడవించుక యేలఁగైకొనవు?
ఇనుఁడు నీమీఁదట యెండరానోడు;
ననిలుండు నీమీఁద నటవీవ వెఱచు;
ననలుండు తీవ్రార్చులడరింపనోడు;
ననిమిషాదులు మీకు నడకుదురెపుడు;
నీయాజ్ఞ నీలావు నీరాజసంబు
నీయొప్పు నీనేర్పు నీమంచితనము
వ్రేయవారలచేత వేల్మిడినడఁగి
మాయమైపోయితే మనుజదేవేంద్ర!"
అని బహుభంగుల నార్తులైపొగుల
వనితలనూరార్చి వాసుదేవుండు

-:శ్రీకృష్ణుఁడు కారాగృహమునుండి దేవకీవసుదేవులను విడిపించుట:-

కారాగృహంబునఁ గడునొచ్చియున్న
వీరుని వసుదేవు, వెలఁది దేవకిని,
గనివారికాలి సంకెలలూడ్పించి
వినయంబుతో మ్రొక్క వెఱఁగందివారు
గోవిందహలులఁ గన్గొని తమపాలి
దైవంబులని, యాత్మఁదలఁచిరిగాని
తనయభావంబుగాఁదలఁచకయున్నఁ
తనమాయ హరి మోహతమముఁగారించ
చన్నులఁ బాలును నమ్మదాశ్రువులు
కన్నులఁ దొరల నక్కాంతలలాము

సుతులఁ గౌఁగిటఁ జేర్చి శోకంబుఁ దక్కి
యతులితంబగు ప్రేమ నందఁదఁ జూడ
వసుదేవుఁడును బుత్రవరుల నీక్షించి
యసమానమగు ప్రేమ నక్కునఁ జేర్చి
పుణ్యాత్మ! మీయట్టి పుత్రులఁ గాంచి
పుణ్యకీర్తులఁ గంటి పుణ్యుఁడ నైతి;
నింతగాలము మిమ్ము నీక్షింపలేక
సంతాపమందుచు శత్రులచేతఁ
బడని బాధలఁ బడి పసువుచుండితిమి;
కడపట! నినుఁ జూడఁ గంటిమి నేడు;
జన్మజన్మాంతర సంచితౌఘములు
చిన్మయ! నినుఁ దలఁచిన మాత్రమేఁగు.
మహనీయ! నీవు కుమారుఁడ వైతి
విహపరంబుల మాకు నేమిటఁ గొఱత?
అనియున్న గురుల సత్యాదరలీలఁ
గనుఁగొని శౌరి యుత్కటబాష్పుఁడగుచు

—: శ్రీకృష్ణుఁడు తల్లిదండ్రులఁ జూచి చింతించుట :—

"మానినిమిత్తముల దుర్మనుజులచేతఁ
బూని బహుక్లేశములు మీకుఁ గలిగె;
జనియించినపుడే యిచ్చటనున్న వెఱచి
యనఘ! నందుని యింటికనిచిన, వారు
బాల్యంబు మొదలుగా భక్తిఁ బోషింపఁ
గాల్యవర్తనల మెలఁగి కాంచితిఁగాని
యప్పటప్పటికి మమ్మరసి మీయర్థిఁ
జెప్పిన పనిసేయ సిద్ధించదయ్యె;

తనయుఁడు జనియించి తల్లి దండ్రులకు
ననుపమంబగుభక్తి నరయకుండినను
దనయుండె? అతఁడు తల్లి యవ్వనముఁ
గానకొని తెగఁజూచు గొడ్డలిగాక !"

-:శ్రీకృష్ణుఁడు ఉగ్రసేనుని రాజ్యభారమును వహింపఁజెప్పుట:-

అనిభక్తిసూరాగ్ని యయ్యుగ్రసేనుఁ
గనుఁగొని కౌఁగిటఁగదియించి, శౌరి
"నీరాజ్యమంతయు నిర్దయవృత్తిఁ
గ్రూరుఁడై తానక్కై కొని యంతఁబోక
యాకలఁబెట్టి మిమ్మలఁచినయతఁడు
కాకున్న పనియట్లగాక పోరాదు
హీనమానసులైన యాదురాత్ములకుఁ
గానఁజింతింపకఁ గంసాదిసుతుల
కగ్ని సంస్కారాదులఁ జేయింపు
ప్రాజ్ఞులవిప్రులఁ బనిచి వేవేగ
రాజ్యభారముఁ దాల్చిరమణ మాకెల్ల
పూజ్యుఁడవై లీల భూమిపాలింపు",
మనుటయు హరిఁజూచి యయ్యుగ్రసేనుఁ
"డనఘ! నన్నిమ్మాటలాడంగఁదగునె?
హీనుఁడనతివృద్ధ నీరాజ్యభరము
పూననాకర్హంబె? పుండరీకాక్ష !
వసుదేవుఁబట్టంబు వలనొప్పఁగట్టి
యసమానగతిని రాజ్యము నీవెతీర్పు;
కన్నులు చల్లఁగాఁగలకాలమెల్ల

నిన్నుఁజూచుచుఁ బ్రీతి నెగడదే కృష్ణ!"
అనుచుఁబల్కిన శౌరి యారాజుఁజూచి
వినయంబు నీతియు వెలయ నిట్లనియె.
" యాదవులకు రాజ్యమర్హకృత్యములు
గాదు యయాతి వాక్యముఁద్రోయరాదు;
కావున సామ్రాజ్య కమనీయలక్ష్మి
నీవె పాలించుమన్నించు, బాంధవుల
రప్పించి వారికి రాజ్యంబులిచ్చి
తప్పక మమ్మెల్ల దయనేలుకొనుము.
నిఖలభూపతులును నింపుసేయంగ
సుఖలీలనుండు; కంసుని వంతమాను".
మనిపల్కి యాతని నవనీభరంబుఁ
గానకొనుమని నీయకొలిపి మురారి

-: శ్రీకృష్ణుఁడు నందుని కడకు వచ్చుట :-

బలుఁడుఁదానును నందుపాలికేతెంచి
కలిసి యాతనిఁ జిక్క కౌఁగిటఁ జేర్చి
భోజాధిపతియింటఁ బొందుచు వస్తువులు
రాజ్యయోగ్యములైన రవణంబులిచ్చి
యతని మన్నించి నెయ్యము తియ్యదనము
నతిగారవంబున నమరనిట్లనియె.
" నీవు నీసతియును నెమ్మిఁబోషించి
ప్రోవఁగఁ బ్రతికిన ప్రోఢలమేము
తల్లియుఁదండ్రియు ధనములియ్యాముసు
నెల్లబంధువులును నిటమాకునీవ ;
మండలోపలికి నెమ్మదినేఁగి మీర

లందఱిసేమంబులడిగితిమనుఁడు;
యేనాఱుదినముల యీలోన నచటి
కే నేఁగుదెంచెద నీవంతమాను”.
మనివారి నూరార్చి యనుప నందుండుఁ
జనియె గోపాలకసమితియుఁదాను.
అంతట నిశ్శంక నారాత్రి సౌఖ్య
సంతోషలీలలు సలిపిరింపొంద.
మరునాఁడు శౌరి కుమారులఁజూచి

-: శ్రీకృష్ణుఁడు తనగురువగు గర్గునివద్ద విద్యల నభ్యసించుట :-

తెరగొప్ప సద్గురుద్విజుల రప్పించి
కాలోపనయనసంస్కారాదివిధులుఁ
గాలోచితక్రియగతులుఁ జెప్పింప
యదుకులాగతగురుఁడగు గర్గువలనఁ
జదువొప్ప వేదశాస్త్రములభ్యసించి
యెఱుక సాధింపుడంచను విప్రునింట
యఱువదినాల్గువిద్యలు నభ్యసించి

—: శ్రీకృష్ణుఁడు గర్గుని గురుదక్షిణఁ గోరుమనుట :—

గురువులఁబూజించి కొలిచి మన్నించి
“ గురులార! యేనీకు గురుదక్షిణార్థ
మిరవార మదినున్న యీప్సితార్థములఁ
దరమిడికొనివత్తు దయవేఁడు” మనిన
నతఁడు భార్యయుఁదాను నటవిచారించి
హితబలాఢ్యునిఁ గృష్ణు నెఱిఁగి యిట్లనియె.

—: ప్రభాసతీర్థమందు మునిఁగి చనిపోయిన కుమారుని తెచ్చిపెట్టుమని శ్రీకృష్ణుని గర్గ్యుఁడు కోరుట :—

“ తనర ప్రభాసతీర్థములోనఁదొల్లి
మునిగిపోయినపుత్త్రు మొగిఁదెచ్చియిమ్ము
[1]డిదిదుష్కరపుకార్యమిటు సేయుఁ”డనిన
యగుఁగాకయని ప్రీతి హలియునుదాను
నగణితాయుధపూర్ణమగురథంబెక్కి

—: శ్రీకృష్ణుని సముద్రుఁడు పూజించి వచ్చినపనిఁ దెలియఁ జెప్పుమనుట :—

చనుదేర; నెదురేఁగి జలరాశి మ్రొక్కి
యనుపమదివ్యరత్నాళిఁబూజించి
“ తామరసాక్ష! మానవ! లోకవంద్య!
ఏమి విచ్చేసితిరెఱిఁగింపు”మనుఁడు;
“ తొడరి మాగురుపుత్త్రుని మ్రింగినాఁడ
వుడుకకఁదెచ్చి మాకొప్పించు” మనిన;
“ నాకేమిపని యిది! నాలోననుండి
భీకరాకారుండు పృథుకంపురూపుఁ
డగురాక్షసుఁడుమ్రింగె” నని చెప్ప శౌరి
యగణితశక్తిని యంభోధినుఱికి
వేదచోరునిఁదొల్లి విదళించుభంగి
నాదుష్టదనుజుని యడగించి వాని
కడుపులోనున్న శంఖము పుచ్చుకొనుచు
తడయక వెడలి రథంబెక్కికదలి

---

1 “డిది మాయాభీష్టమిది దుష్కరపుకార్యమిటు శేయుండనిన” అని వాఠము, దీనిని రెండు పాదములుగా విభజింప వీలులేనందున పైవిధముగా సరిదిద్ది యొక పాదముమాత్రమివ్వబడినది.

—: శ్రీకృష్ణుఁడు యమలోకమునకు వెళ్ళి గురుపుత్రుని యసువులను దెచ్చుట :—

కాలుని పురము దగ్గర వచ్చి శౌరి
కాలమేఘధ్వనిగతి శంఖరవము
సేసిన, యముఁడుగాసిల్లి యేతెంచి
యాశౌరి బొడగాంచి యర్ఘ్యపూజించి
"ఏమి వేంచేసితిరిందిరాధీశ !
నామీఁద కృపఁ జేసి నా కెఱింగింపు"
మనవుఁడు "గురుపుత్రు నక్కటా! ఏల
కొనివచ్చినాఁడవు? కోరి నాకొసఁగు"
మనవుఁడు సమవర్తి యా విప్రతనయుఁ
గొనివచ్చి వెసలోకగురునకు నిచ్చె.
ఏపార జమునింటి కేఁగిన సుతుని
కోపించి లావునఁగొనివచ్చి శౌరి
గురులముందటఁ బెట్ట గోవిందుఁజూచి
హరుషనిర్భరచిత్తుఁడై పలికెనతఁడు
"భూరిసత్త్వాఢ్యులు పుణ్యమానసులు
కారణపురుషులుగారె? ఎవ్వరికిఁ
జమునిల్లుఁజొచ్చినఁజత్తువుఁదెచ్చు
నమితసత్త్వాఢ్యులీయవనిలోఁగలరె!
నాకోర్కిఁ దీర్చితి నాపుత్రునిచ్చి
యాకల్పసుఖలీల నవుఁగాక మీకు".
అనియర్ఘ్య దీవించి యవ్విప్రవరుఁడు
తనర వీడ్కొల్ప నిద్దఱు రథంబెక్కి
యమరపట్టణతుల్యమైపొల్చు మధుర
కమరలోకార్చితులరుదెంచిరలమి.

తల్లిదండ్రులకును దగనుగ్రసేను
వల్లభునకు మ్రొక్కి వారిజోదరుఁడు
మతిసురాచార్యుఁడై మాన్యుఁడై పొల్పు
నతని నుద్ధవుఁడనుయాదవుఁ జూచి

—: శ్రీకృష్ణుఁడు ఉద్ధవుని మందకుఁబుచ్చుట :—

తనరార మన్నించి తగఁ గౌఁగిలించి
కొని బుజ్జగించి మ్రొక్కుచు సిరివలికె.
"ఏపార వ్రేపల్లెకేఁగి యానంద
గోపయశోదలఁ గొమరారఁ గాంచి
మక్కువ వారిసేమము లెల్ల నడిగి
మ్రొక్కితినను, నేము మొగిఁ దమ్ముఁ జూడ
వచ్చెదమను, వేగ వసుదేవు దొంటి
యిచ్చటిచుట్టాలు యేమును గలసి
యున్నారమను, మమ్ము నుగ్రసేనుండు
మన్నించునని చెప్పు, మందలోఁ గల్గు
గోపాలకుల నెల్లఁ గోరి వేర్వేర
నేపార నక్కున నిడినంటి ననుము;
ననుఁ బాసి మదనబాణములలో దారి
ఘనమైన విరహాగ్నిఁ గ్రాఁగుచునున్న
వల్లవసతుల నెవ్వగ లెల్లఁ దీర్చ
నెట్టుటిలోననె నేతెంతుననుము
పొమ్మన్న" నయ్యదుపుంగవుఁడెలమి
క్రమ్మర రథమెక్కి కదలి మాపటికిఁ
గరమొప్పు రవికన్యకాతీరభూమి
బొరి గిన్నరేశునిపురి గేలిసేసి

సకలసంపదలకు సదనమై పొలుచు
నకలంకగతి మందకరిగె నుద్ధవుఁడు
తనరాక నెరిగింపఁ దగ నందుఁడెదురు

—: నందుఁడు ఉద్ధవుని పూజించి శ్రీకృష్ణునివృత్తాంత మడుగుట :—

చనుదెంచి యతనికి సాష్టాంగ మెఱఁగి
కొనిపోయి పెక్కుభంగులఁ బూజసేసి
యనుపమప్రీతిమై నప్పార్ఘ్యధనుని
యలవడ మజ్జనయాహారవిధుల.
నలయికఁ దీర్పించి యతనికిట్లనియె.
" దేవకియును వసుదేవుఁడు సుఖులె?
గోవిదగ్రామణి కొడుకులుఁదాను
సురచిరశ్రీకమై సుఖమున్నవాఁడె?
హరిమమ్ముఁదలఁచునే యప్పటప్పటికి?
సురలోకవైరిఁ గంసుని నేలఁగూల్చి
ధరణిరాజ్యము వానితండ్రికి నొసఁగి
యన్నయుఁదమ్ముఁడు నతులితప్రేమ
నున్నారె సౌఖ్యులె, యుద్ధవాచార్య!
బహురక్కసులబారిఁబడి చావనీక
చెలఁగు మహాదావశిఖిఁ గ్రాఁగనీక
యహివిషానలవహ్ని నడగంగనీక
మహనీయమగువాన మడియంగనీక
యప్పటప్పటికి మమ్మరసి గండములు
దప్పించి రక్షించె దానవారాతి.

కడపటఁ దనుఁజూడఁ గానక యేముఁ
బొడవడఁ బొక్కి కఁబోలు రాఁడాయె;
నతనివిక్రమలీల లాత్మలయందు
సతతంబు దలఁచి నిశ్చలవృత్తులగుచు
వ్రేపల్లె విహరించు వెలఁదులుపతులు
నాపూర్ణధన్యులు యగుదు రేప్రొద్దు
మాయింటఁబెరిగిన మందమేలమున
నాయన్నదమ్ముల నాత్మజులనుచుఁ
దలఁతుము దేవతాతనువులు గాక
యిలనిట్టి విక్రమంబెవరికి గలదు?"

-: ఉద్ధవుఁడు శ్రీకృష్ణుని గుఱించి యశోదానందులకుఁ జెప్పుట :-

అనిపల్కి నందుండు నయ్యశోదయును
మనమున హర్షించి ప్రమాన్పడి మేను
గరుపార హర్షాశ్రుకణములు దొరుగఁ
బొరిఁబొరిఁ జిత్రరూపులుభంగి నున్న
యాదంపతులఁ జూచి యనియె నుద్ధవుఁడు.
" వేదాంతవిదుఁడైన విష్ణునియందుఁ
బూని మీచిత్తాబ్జములుఁ బెట్టినారు
కాన యెందును బుణ్యకర్ములు మీరు.
కృష్ణ! జనార్దన! కేశవ! శౌరి!
విష్ణు! నారాయణ! వేదాంతవేద్య!
అని తలంచిన వారికఘములు వొలియుఁ
బెనుపార వారలఁ బెంచి పోషింప
మీభాగ్యమహిమకు మితి వేరె కలదె?

శోభనాఢ్యులమిమ్ముఁ జూడంగఁగలిగె;
పరికిని మీమీఁది యర్మిలి ఘనము
సొరిది మిమ్మందఱేఁ జూడంగ వచ్చు
జననంబు మరణంబు శత్రులు హితులు
తనువులింద్రియములు తల్లిదండ్రులును
నతనికెవ్వరు లేరు యతఁడె యందఱికిఁ
బతి, జగత్పతి, రామపతి, సర్వసముఁడు,
నిర్గుణుండయ్యును నిఖిలంబుఁద్రావ
స్వర్గాదులకు వచ్చు సర్వాత్ముఁడతఁడు;
అతఁడు సర్వాత్ములయందు కాపుండు
నతనివ్యతిరిక్తమది లేదు దలఁప".
అనియిట్లు బోధించి నవ్విభావరియుఁ
జనియె నంతట గోపసతులొప్ప పెరుగు

-: ఉద్ధవుఁడు వ్రేతలఁ గన్గొనుట :-

ద్రచ్చుచు ఘుమఘుమధ్వనులతోఁ గృష్ణు
సచ్చరిత్రముఁ బాడు సామగానములు
ఘోషింప నంతనర్కుఁడుదోఁప వినయ
భూషణుఁడగు యదుప్రవరుఁడు వెడలి
యరథంబు వెసనెక్కి యమునకు నరిగి
తరమిడి కాలోచిత బులుఁ దీర్చి
చనుదెంచి వల్లవసతుల నీక్షించి
యనునయోక్తుల వారినందఱఁ బిలిచి
తప్పక కృష్ణుఁడు తమతోడ మున్ను
చెప్పినమాటలు నేర్పుగాఁ జెప్ప

విని గోపరమణులు వెఱఁగంది యతనిఁ
గనుఁగొని పలికిరుద్ధత బాష్పులగుచు.

—. విరహార్తలగు గోపభామినులు ఉద్ధవునిఁజూచి పలుకుట :-

" హరి నిన్నుఁబుత్తేర నరుదెంచి యం త
వరయశోదకును నవ్వార్తలుఁజెప్పి
యూరకె పోవేల! ఒగిమమ్ముఁ జూచి
చేరి స్వామిహితంబుఁ జెప్పదుగాక !
ఇట నింక నెనరువారెవ్వరు గలరు!
కటకటా! మమ్మేల కమలాక్షుఁడడుగు!
అడిగెడివాఁడైన నరుదేఁడె యిట్లు
విడుమనే మమ్ము నీవిరహాగ్ని నడుమ!"
అని పల్కి కృష్ణుని యంగంబుసోఁబగుఁ
దనుబారులీలలు, తనువుచిత్తమునఁ
గ్రొత్తైన విరహాగ్ని గురునులు వార
నత్తలోదరులు సిగ్గరి యాడిపాడి
యొకయింతి కుసుమగుచ్ఛోద్భూతమధువుఁ
బ్రకటితంబుగఁగ్రోలి పాడుచునున్న
మధుపంబుఁ జూపి నెమ్మది మాటువెట్టి
మధురగర్వోక్తి నున్మాదియై పలికె.

-: గోపికల విరహము :-

" చంచరీకమ! నీవు చంచలాత్ముఁడవు
వంచకుండవు పుష్పవతులఁ గేలింతు
నిలిచినకాలున నిలువవేప్రొద్దు

నలినాంగుఁడవు దానమహిమ కాసింతు
వెచ్చోటికైనను నేఁగుదుగాని
మచ్చిక కలునా? మరియొల్ల; నీవు
పక్షపాతివి నీవు బహుచుంబకుఁడవు
వీక్షింప నివి నైజవిద్యలు నీకు!
ఏలయ్య! మధుకర! ఈపుష్పరసముఁ
గ్రోలెదు వేడుకఁ గులకాంత మీఁద
నెయ్యంబు వదలెదు నినుఁబాసియంత
దయ్యదే నవ్వదే దర్పకుఁజేత?''
అని పెక్కుభంగుల నన్యాపదేశ
మునఁ బల్కుచున్న యవ్వాలుఁతులఁ జూచి
యల్లన నుద్ధవుండా కృష్ణు మాట
లెల్లను బల్కుట యెఱిఁగి యిట్లనియె.

—: ఉద్ధవుఁడు గోపికల నూరార్చుట :—

'' దానతపోధ్యానధర్మవర్తనల
కైనను గలుగదీహరిభక్తి పెంపు
తనయులఁబతులను దల్లిదండ్రులను
యనుగులఁజుట్టాలనందఱి విడిచి
హరియందు మర్మలు నై తిరిగాన
నిరవార మీభాగ్య మేమని చెప్ప!
హరి వేడ్క మీతోడ ననుమన్న పలుకు
వెరవేది చెప్పెద వినుఁడు యింతయును
సర్వేంద్రియంబులు సమతఁ బోషించు
నిర్వికల్పజ్ఞానధి యైన నన్ను

విరహాగ్ని నెపమున వెలుపల మఱచి
పరమయోగధ్యానపరులచందమున
పరమానురక్తి హృత్పద్మంబులందు
చిరలీల నిలిచి భజింపుటఁ జేసి
మీతలంపులయందు మెలఁగుదుఁగాని
మీతో వియోగమేమియు లేదు నాకు
నిచ్చట పనిఁజూడ నెఱిఁగి మీకడకు
వచ్చెదననియె నవ్వసుదేవతనయుఁ"
డనిచెప్ప, నుద్ధవాచార్యునిఁ జూచి
మనసిజోన్మాదులై మగువలిట్లనిరి.

—: గోపికలు శ్రీకృష్ణుని రూపును జేష్టలును వర్ణించుట :—

"నల్లని మేనున్నతమైన యురముఁ
చల్లదమ్ముల మించు తెలిగన్నుఁగవయు
నెరిజడ చొల్లెము నిటలరేఖయును
జిరునవ్వుమోమును జేత వేణువును
నాయతబాహులు నధరంపుకెంపు
పాయక జగిమించు పసిఁడి చేలయును
[1]దలఁబురిపెనపు కదంబమంజరియు
ధళధళ వెలుఁగెడు దంతదీధితియుఁ
గలరూపు మోమున గట్టినట్లుండ
తలఁచకుండిన నుండు తలఁచిన నుండు
[2]కలలందు మాతోడఁ గవయుచు నుండు
నెన్నఁడు వచ్చునో యిందిరావిభుఁడు

[1] తలబిరిపెనపు. [2] ఈ పద్యపాదమొక్కటే కన్పడుచున్నది.

కన్నులాకలి దీర్పఁగలుగునో!'' అనుచుఁ
దరుణులు ప్రేమనుద్ధవుఁ జూచి ''మమ్ము
నెరవుగాఁ జూడక నిందు రమ్మనుచు
నిక్కడఁ గృష్ణుఁడు, ఇందటుఁ జూడ
గొక్కెరరక్కసుఁ గూల్చిన చోటు;
గిరిఁగొని యున్నది కేళిమైఁ జూడ
హరిచేత [1]గతజన్మఁడఘదైత్యు డొక్కఁ;
యావులఁ గృపను మమ్మందఱిఁ గాచి
గోవిందుఁడెత్తిన గోవర్ధనాద్రి;
సఖులుఁ దాను శౌరి చల్దులు గుడిచి
సుఖలీల నుండిరి సురపొన్న నీడ;
నీసైకతస్థలి నిందిరావిభుఁడు
రాసకేళిఁ జరించు రమణులుఁ దాను;
జల్లని యీరూపచాయ మురారి
పిల్లగ్రోలూదు గోపికలాత్మ మెచ్చ;
నాపొన్నక్రిందఁబో హరి వేడ్కనెల్ల
గోపికలలుక గ్రక్కున మ్రొక్కి తీర్చు;
బలభద్రుఁడును దాను బసుల మేపుచును
యులమి చిమ్మనబంతు లిచ్చట నాడు;
పొలుచు నీగురివింద పొదరిండ్లలోన
జలజలోచనఁ గ్రీడ సలిపి మాధవుఁడు
అమ్మాని నీడ నాకిఱిఁ గౌఁగిలించి
తమ్ముఁ బ్రసాదించె తామరసాక్షుఁ''
డని పెక్కుభంగుల హరి విచారములు

[1] గతజన్మయఘదైత్యు డొక్కఁ.

—: ఉద్ధవుఁడు గోపికల మాటలను విని వారి పుణ్యమునకై మెచ్చుకొనుట :—

తనరారఁ జెప్ప నుద్ధవుఁడు చిత్తమున;
"వీరు ధన్యాత్ములు వీరు పావనులు
వీరికి శౌరికి వేరు లేదెందు
వీరలఁ గనుఁగొంట విష్ణునిఁ గంట
వీరికై హరివచ్చి వ్రేపల్లెఁ బెరిగె
నిన్ని చందంబుల నీమందవారి
మన్నించి కృష్ణుఁడు మమత వాపించి 420
నామీఁదఁ గృపఁగల్గి నన్ను మన్నించి
యీమహాకార్యార్థ మిటు వచ్చె శౌరి
యిది జన్మఫలసార మిదిదోషమార
మిదిగదా సౌభాగ్య మిదిగదా యోగ్య"
మని సంతసిల్లుచు, నతివలుఁదాను
జనుదెంచి ప్రేమ మజ్జనభోజనములు
సలిపి, గోపికలు నిచ్చలు మానసములఁ
గలిసి చెప్పక విష్ణుకథలెల్ల వినుచు;
నందయశోదలున్నతిఁ గారవింప
మందవారెల్ల సమ్మతి విందులిడఁగ
నొకకొన్ని నెలలుండి యుద్ధవుఁడంత;

—: ఉద్ధవుఁడు మధురానగరికి మరలుట :—

యాకలంకగతి వారలనుపంగఁ గదలి
మధురకుఁ జనుదెంచి మాధవుఁగాంచి

మధురోక్తి నచ్చటి మాటలు చెప్ప ;
నందంద నడుగుచు నప్పటప్పటికి
మండలోఁగలుగు సేమములెల్ల వినుచు
ననుపమయోగవిద్యాలీల శౌరి
తనుఁబొందఁగోరిన తరుణి నెంతయును

—: శ్రీకృష్ణుడు కుబ్జయభీష్టమును నెరవేర్చుట :—

కరిగామియగు గంధకారికి యింటి
కరుదేర నది శౌరియడుగుల కెఱఁగి
మజ్జనభోజన మహితసౌఖ్యముల
నజ్జగన్నాథున కతిభక్తిఁదనుపఁ
బువ్వులసజ్జపై పుండరీకాక్షుఁ
డవ్వేళఁ గృప నంగజాహవకేళి
దాని యభీష్టంబు దయనిచ్చె శౌరి

—: శ్రీకృష్ణుఁడు అక్రూరుని మందిరమునకుఁ జనుట :—

మానుగా నక్రూరుమందిరంబునకుఁ
జనుదేర నెదురుగాఁ జనియు నొండొరుకు
వినతుఁడై చనుదెంచి వేతెఱంగులను
గంధమాల్యాంబరఘనభూషణముల

—: అక్రూరుఁడు శ్రీకృష్ణుని స్తుతియించుట :—

బంధురార్చనలిచ్చి ప్రణుతుఁడై నిలిచి
" మాన్యుఁడనైతిని మత్కులంబెల్ల

ధన్యమై వెలుఁగొందె తామరసాక్ష!
కులముద్ధరించితి కులశైలధైర్య!
నీవె భూతంబుల నెరయఁబుట్టించి
ప్రోవనడపఁగనోపు పురుషుండ వీవ
[1] సకలంబుఁ గనుఁగొను సాక్షివి నీవ
వసుదేవునకును దేవకికుద్భవించి
వసుధభారము మాన్చి వైరుల నడఁచి 440
యక్షయ! నీచేత నసురసైన్యంబు
లక్షోహిణిశతంబణఁ బోగలదు ;
దేహబంధంబులుఁ దెలియంగ లేక
మోహాంధుఁడైన నామోహపాశములుఁ
దెగఁగోసి నాకోర్కె తెలుపానతిమ్ము
సగుణనిర్గుణరూప! సత్యసల్లాప!"
అని వేడుకొనియెడు నక్రూరుఁ జూచి

—: శ్రీకృష్ణుఁడు అక్రూరుని పాండవులసేమము నరయుటకై హస్తినాపురికిఁ బుత్తెంచుట :—

"అనఘ! పితృపివ్యుండ వాత్మబంధుఁడవు
సరసవాక్ప్రౌఢిని సౌమ్యచిత్తుఁడవు
పరమాప్తుఁడవు మాకు బంధులలోన
నీయట్టి చెలికాఁడు నీయట్టి సుకృతి
నీయట్టి సుజ్ఞాననిధి యెందుగలఁడు ?
మాతండ్రియట్లట్ల మమ్ము శిక్షించి

[1] పద్యపాద మొక్కటె కన్పడుచున్నది.

యీ తెఱంగని చెప్పు దేకార్యమైన ;"
ననిపల్కి కమలాక్షుఁడక్రూరుఁ జూచి
తనరార బాంధవత్వముఁదోఁపఁ బలికె.
" ఆనకదుందుభియనుజ ! ధర్మాత్మ !
మేనత్తగూకు నర్మిలి తల్లికంటె
పెనిమిటి గడచన్న బిడ్డలుఁదాను
మనపట్టు లేక యున్నలికతోఁగొంతి
క్రూరాత్ముఁడగు బావ కుదురునేయున్న
యారాజ పుత్రులు యసమసాహసులు
తమ్మునిపాలుఁ దత్తనయులకిచ్చి
నెమ్మదినుండగ నేరఁడానృపతి
వారికి వీరికి వసుధకైఁబోర
నీరసంబున మీఁద నెట్లుగాఁగలదో ?
కరిపురికేఁగి యక్కడ పాండుసుతుల
నరసి యిచ్చటి సేమమంతయుఁ జెప్పి
[1]గర్వితుఁడగు కంసుఁ గడపి తజ్జనకు
నుర్వి యేలింపుచున్నారమనుము
ధృతరాష్ట్రుచందంబుఁ దెలిసి
మఱియెల్లఁ దెలిసి క్రమ్మర వేగరమ్ము
పొమ్మందటకుఁగట్నములు భూషణములు
నిమ్మంచు" దెప్పించి యిచ్చి యాలోన
నుద్ధవుండును దాను నొగియింటి కరిగి
బద్ధానురాగుఁడై పద్మాక్షుఁడుండె.

[1] దర్పితుండగు కంసద్రుంచి తజ్జనకు.

—: అక్రూరుఁడు హస్తినాపురిఁ బ్రవేసించుట : —

అరుదార నక్రూరుఁడట రేపఁగదలి
యరదంబు వెసనెక్కి హస్తినాపురికి
నరిగి యాధృతరాష్ట్రు నలమొగసాల
నరదంబు డిగిపోవ నటయింద్రులీల
కొలువిచ్చి యున్న యాకురురాజుఁ గాంచి
యలసతఁజని యల్ల నడుగులకెఱఁగ
గద్దియపైనుండి కౌఁగిటఁ జేర్చి ;
గద్దియఁ దనగద్దెఁ గదియఁబెట్టించి
యర్ఘ్యపూజలఁదన్ప నక్రూరుడంత
హరియిచ్చు కట్నంబు లారాజుకిచ్చి
సేమంబులడిగి తత్సేమంబుఁ జెప్పి
ప్రేమకాలోచితప్రియములుఁ బలుక
విడియుంగఁ బంపించి విదురుని యింట

—: అక్రూరుఁడు విదురునియింట విడియుట —

విడియు మట్లని చెప్పి వీడుకొల్పుటయు ;
నతని మందిరమున కరుగంగ విదురుఁ
డతులితగంధపుష్పార్చన లిచ్చి
పొలుపార మజ్జనభోజనవిధులు
సలిపి యిద్దఱు మృదుశయ్యల నుండి
హరి జనించిన మొదలె, వచ్చి మధుర
దొరసి యేలుచునుండఁ దుదియైనలీల
లక్రూరుచే విని హర్షాశ్రులొలుకఁ
జక్రాయుధునిఁ దల్చి సాష్టాంగ మెఱఁగి

పులకలు నెఱిఁ గ్రమ్మఁ బుండరీకాక్ష !
జలశాయి ! గోవింద ! శౌరి ! శ్రీకృష్ణ !
అని భక్తిఁ గీర్తించి యతనిఁ దోడ్కొనుచుఁ
జనుదెంచి పాండుని సతి యింటికడకు

—: అక్రూరుఁడు కుంతీదేవినిగాంచి కుశలప్రశ్నఁ గావించుట :—

చనుదేరఁ గొంతియు నక్రూరుఁ జూచి
కరచకితాస్యయై కన్నీరు దొరఁగ
నెలుఁగెత్తి యేడ్చుచు నెడయైన వగలఁ
బలుమారు పలవింపఁ బడఁతి నూరార్చి
ధర్మనందనవృకోదరపార్థకవల
నర్మిలిఁ గౌఁగిట నంటఁగఁ జేర్చి
యందఱ మణిభూషణాళిఁ బూజించి
గాందినీసూనుఁడా కమలాక్షుఁ గనుచు.
"అమ్మ మీ మేనల్లుఁడమరేంద్రవంద్యుఁ
డమ్ముకుందుఁడు మిమ్ము నరయఁ బుత్తెంచె.
పాండుమహీపతి పరలోకమరుగ
నిండిన వగలతో నీవుఁ బుత్రులను
యిచ్చటి కరుదెంచి రెట్టేఁగి రమ్మనిన
వచ్చితి, నచ్చట వసుదేవుఁడాది
మనవార లెల్ల నెమ్మది నున్నవారు
ఘనపాపకర్ముని గంసునిఁ ద్రుంచి
ధరణిరాజ్యము వాని తండ్రికి నిచ్చి
హరియెల్ల శత్రుల నణఁచుచున్నాఁడు ;
తగిన మీకిట్టిదుర్దశ వొందు టెట్టేఁగి

వగచుచునుండు నావసుదేవసుతుఁడు;
తనపుత్రులట్ల తాఁదలఁచి నీసుతుల
యనుఁగొప్ప బ్రోచునా యాండికేయుండు?
దుర్యోధనాదిపుత్రులు వీరితోడఁ
గ్రౌర్యంబు లెడబాసి కలసియుండుదురె?
పండిత సామంత బంధులు మిమ్ముఁ
బాండుఁ గొల్చినయట్ల భజియింతురమ్మ?"

—: అక్రూరునితోఁ గుంతి తనకష్టములను జెప్పుట :—

అనిపల్కుటయుఁ గొంతి యక్రూరుఁ జూచి
యనుకంపతోడ నిట్లని యల్లఁబలికె
"ఆరాజు సముఁడౌను యతని నందనులు
క్రూరులు ప్రజ వీరిఁగొలువంగనీరు.
అదిగాక బిడ్డల నందఱఁద్రోచి
మదిఁబూని బంధించి మడుగులోపలను
గరళంబు పెట్టించి ఘనసర్పవితతి
పరువడిఁ గరపింప బ్రాణగండములఁ
దలఁచిన వీరును తప్పఁగాఁగొనరు
వలదని సుతులను వారింపఁడతఁడు
దైవంబు కలిగిన నింతలు గారులడఁగె
గోవిందుతోడ మాకుశలంబుఁ జెప్పు 490
పుట్టిన యిల్లునుఁ బొరిఁజూచ్చి యిల్లు
నిట్టిదె మాభాగ్య మేమంచు వగవ
౦. దేవకి కడుపున దేవేంద్రవంద్యుఁ
డావిష్ణుఁడుదయించునని పెద్దలాడఁ

బలుకులు విందు [1]భాగ్యంబు కతనఁ
దలఁచిన తెఱఁవులు దలకూర్చె దైవ
మ’’ని చెప్పుటయు విని యక్రూరుఁడంత
వినయంబుచేఁగొని విదురుఁడుఁ దాను

—: అక్రూరుఁడు కుంభజాదులయిండ్లకుఁ జనుట :—

దుర్యోధనాదిపుత్రుల గుంభజాది
యార్యుల కర్ణాదులగు యోధవరుల
నాపగా[1]దాయాదులగు బంధుజనుల
నేపారఁగని వారియిండ్లకు నరిగి
కుతుకంబుతో నందు గొన్నాళ్లు నిలిచి
ధృతరాష్ట్రుకడ కేఁగి తెంపును దగవు
[2]హితవును ధర్మంబు నేర్పడఁ బలికె

—: అక్రూరుఁడు ధృతరాష్ట్రునికి హితోక్తులనుడువుట :—

“ ధరణీశ! నీవును ధర్మచిత్తుఁడవు
భరతవంశాఢ్య! నీ ప్రతియెవ్వరెందు!
పాండుభూపతి నీకుఁ బరమభక్తుండు
దండివీరుఁడు నిన్ను ధరణి నేలించె 500
నాతని పుత్రులకతిబలాఢ్యులకుఁ
బైతృకంబగు రాజ్యభారంబుఁ బంచి
యిచ్చిన నీకుఁ బెంపెక్కు లోకములఁ
[3]బొచ్చంబుఁగల్గఁ బోవుదువధోగతికి

---

[1] తనయాదులగు. [2] ఈపద్యమునకుపాద మొక్కటే కన్పట్టుచున్నది. [3] బొంచంబ గలిగిన బోవధోగతికి.

నీపుత్రమిత్రులు నీశరీరంబు
నీపురి యీరాజ్య మింతయు మిథ్య
మేమెఱిఁగినను గద మిమ్మొందుఁ గాని
కాలంబుచేతఁ గ్రాఁగని వారు లేరు
హరి పాండుపుత్రులకాత్మబాంధవుఁడు
హరిసంతసించుట యదిలెస్స మనకు
చిత్తమేభంగిరో చెప్పుమ''నంత
నుత్తరంబీఁజూచి యొయ్యనఁ బలికె
"నీవాడినన్నియు నిజమంటి, తెఱఁగుఁ
గావింతు నటదైవగతి యెట్టిదగునో!
అమృతతుల్యములు నీవాడు వాక్యములు
కమలనాభునకు నీక్రమ మెఱిఁగింపు"
మనిపల్కి, హరికుపాయనమిచ్చి యతనిఁ
దనరారఁ బూజించి దయవీడుకొల్ప
నరిగిపాండవులతో నంతయుఁ జెప్పి
యరయ సౌఖ్యమునొంది యక్రూరుఁడంత. 510

—. కంసుని భార్యలు[1] మగధేశునివద్ద మొఱయిడుట :—

అస్తియు............ నను కంసుభార్య
లస్తికుండను మగధాధీశు సుతలు
హరిచేతఁ దమభర్త యడఁగిన దుఃఖ
పరవశలై తండ్రిపాలికేతెంచి
యడుగులపైఁబడి యడలూనఁ జెప్పఁ

---

1 సుమిత.

గదురోషభీషణాగ్రహవృత్తిఁ బలికె
"ఏమేమిరా! కృష్ణుఁడే యింత సేసె!
భూమినయాదవంబుగ సేయవలయు"

—: మగధేశుఁడు యాదవులపై దండెత్తుట :—

ననిపల్కి, యందంద ననిభేరి వ్రేయ
ఘనభాంకృతుల నబ్ధిగలఁగ సైనికుల
నీక్షించి మొనలేర్చి యిరువదినాల్గు
యక్షోహిణులఁగూడి యటవచ్చి మధుర
వెడలె మైముచ్చటు విడిసిన ప్రజను
వాడకుండ శ్రీకృష్ణుఁడుగ్రసేనాదు
లగువారుఁ దానుఁ గార్యాలోచనంబుఁ
దగఁజేయ వేగ నందఱుఁజూచుచుండ

—: యాదవమాగధుల యుద్ధము :—

దివ్యరథంబులు దివ్యాయుధములు
నవ్యోహగతివచ్చి హరిమ్రోల నిలిచె
నప్పుడు కమలాక్షుఁడన్న నీక్షించి
"తప్పకచూడు యాదవకోటి నెల్ల
మడియఁగాలంబన మనమీఁద నాజి
నడచి వచ్చిరి వీరి నడఁచక నుండ
నొండుపాయంబున నుడుగునే వీఁడు!
దండిమీరిన యాయుధంబులుఁ బూను"
మనవుఁడు ముసలము హాలమునుఁ బుచ్చు

కొని దివ్యరథముపైఁ గొమరారె సీరి,
హరి శంఖచక్రగదాదిశార్ఙ్గముల
ధరియించి కరమొప్పఁ దనరథంబెక్కె
మేరుశిఖరముల మెఱుఁగులతోడ
సారమై బహువిధచ్ఛాయలఁ గలిగి
[1]ధారాధరము బంగిఁ దనరారెఁ జూడ;
నాలోన వృష్టిభోజాంధకాధిపులు
నేలఁబట్టవియించి నిష్ఠురోక్తులను
గరిఘటాబృంహితఘననేమిరావ
తురగఘోషితరావతూర్యముల్ మ్రోయఁ
బురికొని వెడలి యార్పులు నింగి ముట్టఁ
బరవసంబునఁ దాఁకెఁ బరగ సైన్యములు;
నేలయీనిన భంగి నిగిడి "యే మేము
చాలుదుమనివచ్చు" సైనికోత్తముల
యురుపాదహతులను నొర్వక దివికి
నరిగెనో యన ధూళి యర్కునిఁ గప్పె;
నప్పుడు గోవిందుఁడఖిలసైనికులు
నుప్పొంగ నిజశంఖమొత్తె, నొత్తుటయుఁ
బెదరె దిగ్గజములు, భీతిల్లె దిశలు,
కదలె కులాద్రులు, కలఁగె వారిధులు
వంగె మేరువు ధరావలయంబు దిరిగె,
క్రుంగెఁ గచ్ఛపరాజు, ఘూర్ణిల్లె నభము,
కెరలి సేనలు పెల్లగిలి పారఁజూచె
శరపరంపరలు భీషణముగా నిగిడి

[1] ఒకపాఠము కన్పడుచున్నది.

కరములు దునిసి యంగంబులు నాటి
శిరములు వెసఁ ద్రుంచి శిడములు నఱికి
బరులు ప్రక్కలు వాపి పదములు విఱిచి
కత్తళంబులు చించి కంఠంబు లెడపి
నెత్తురు వెడలించి నెనళ్లు గలఁచి
కండలుఁ దెగఁజెండి గాత్రంబు లడఁచి
గుండెలుఁ గూల్చి ప్రేగులు వెల్వరించి
బొమ్మిడకల్ రాల్చి బొఁడగలుఁగూల్చి
యెమ్ములు నలిసేసి యెఱచులు చదిపి
పోరి వీరి వారినిఁ బోలింపరాక
బెరసె పీనుగులై పృథివియంతయును ;
హాలికుండు నఱికిన యడవిచందమునఁ
గలసి కాల్వురు చాపకట్టుగాఁ బడిరి
ముందఱ బయలైన మొఁసి రావుతులు
యుండఁబు నొక్క సాహసకేళి నలిపి
తురగంబు రవుతును దునుకలై పడఁగఁ
దరవలికత్తి నుద్ధతి మొత్తువారు
లవుణిప్రేశిన మేను లవుణిమై తిరిగి
తివిరి ఖడ్గంబులఁ దెగవ్రేయు వారు
యంతళంబుల మేను లందంద పొదువ
నెత్తురు వఱ్ఱలై నెఱేఁ గూలువారు
మునిగాళ్లు తెగి వాహములు మ్రొగ్గ నరకు
గొనక మార్తురమ్మని కొనునాశ్వికులును
యమ్ములు తగనాట యావల వెడలి
బొమ్మలక్రియఁ గూలి పొలయు గుఱ్ఱములు

తుండంబు గొమ్ములను దునియ రోఁజుచును
గొండలవలె బ్రాలు కుంజరంబులును
నొగలూడి యిరుసులు నులిసి చక్రములు
పగిలి రథంబులు ప్రాణంబులెడలి
రక్షకులు మడిసి సారథు ల్దర్యిఁగూలి
రథములు వికలమై రణభూమి నిండె.
కీలాలనదులలోఁ గీలాలకేళి
నోలలాడుచునుండు నోలిభూతములుఁ
గంకగృధ్రాదుల కలకలంబులును
బింకంబుతో నాడు భేతాళములును
గొడుగులచిప్పలు గుబురులై పడిన
పడగలు తుమురైన బహుశస్త్రములును
నాడెడు నట్టలు హతవీరవరుల
నాడకుఁ గొనిపోవు నమరకామినులు
నీభంగి రణభూమి యెసఁగి చూడ్కులకు
బీభత్సరసములు బెరసి యాలోన
సరభసంబున జరాసంధుఁడు తరుమ
భరమంది యాదవబలమోహటించి
¹విరిసినసేనఁ గవిసి యార్చుచును

—: శ్రీకృష్ణబలరాముల యుద్ధవర్ణన .—

తరమి యుద్ధతలీలఁ దాలాంకుడంత
నరదంబు వరపించి యట్టహాసమున
శరలాఘవమున భీషణవృత్తిఁగురియ

---

¹విరిసినశాన పైవిని.

మ్రగ్గె[1] నేనుఁగలు మడిసెగాల్బలము
మ్రొగ్గె రథములశ్వములుఁ గీటడఁగె.
అక్షీణబలశాలియగు సీరిచేత
నక్షౌహిణులు పడి యవనిపైఁగూలె.
గరుడకేతనకాంతి గగనంబుఁ గప్ప
యరదంబు రప్పింప హరి యాజికెఱఁగి
పటుశౌర్యనిర్ముక్త బాణజాలముల
విటతాటమై కూలె వీరసంఘంబు
హరివజ్రహతిఁ గూలె నటవారణములు
తరిమి కృష్ణుని చక్రధారలచేతఁ
బరివరలై మ్రొగ్గె బహుశతాంగములు
దనుజారి నందకదారుణహతుల
తునకలై ధరవ్రాలె తురగసంఘములు
నడవులనేర్చు దావాగ్ని చందమునఁ
గడువడి శౌరి సంగరకేళి సల్ప
నతనితోఁబద్నాలుగక్షౌహిణులును
హతమయ్యె వెస ప్రహరార్ధమాత్రమున

—. తనసైన్యముయొక్క పాటును జూచి జరాసంధుఁడు విజృంభించుట :—

నంతట మగధీశుఁడాత్మసైన్యంబు
నంతకుకడ కేఁగుటంతయుఁ జూచి
ఘనరోషలయకాలకాలునిభంగి
తనర ధనుర్గుణోద్ధతి సింహనాద

1 మ్రొగ్గ.

నేమి నిర్ఘోషంబు నెరపంగ రథము
కామపాలుని తేరుఁ గదియించి పలికె.
" చిన్నవాఁడవు మున్ను భీమసంగ్రామ
మెన్నఁడైనను జూచి యెఱుఁగుదే(నీవు)?
పటుశత్రువనదావపావకుండనఁగ
నిటఁ జరాసంధుని నెఱుఁగవే తొల్లి?
తలఁ గోసివేసెదఁ దరలక నిలువు
కలఁచి నాయుల్లునిఁ గ్రక్కెంతుననుచు ;"
యమ్ములు వఱగించ యందంద సీరి
యెమ్ములఁ గీలింప నెంతయు నలిగి
యేమిటికీరజ్జలిటు ప్రేలెదనుచు
నామహాబలశాలి యరదంబు డిగ్గి
వానకుఁ దలవంచి వచ్చు గోరాజు
పూనికె వాని యమ్ములు లెక్కఁగొనక
ముసలంబుఁగొని హయంబులఁ జావ మోది
యెసఁగి సూతుని తల నిల డొల్లవ్రేసి
కదిసి జరాసంధు కాయంబు మోముఁ
జదియంగ నడిచి నిశ్చలితుగాఁ జేసి
పెడకేలుఁ గట్టి యాభీమవిక్రముఁడు
పెళపెళ నార్చినఁ బేర్చి సైన్యములు
పటహశంఖారావపటుసింహనాద
చటుల ఘోషముల దిక్సంధులు పగిలె.

—:కట్టువడిన జరాసంధుని శ్రీకృష్ణుడు దయచే విదలి పుచ్చుట:—

కడువేగ హరివచ్చి కరుణాత్మ నతని

విడిపించి యనిపిన వెలవెల నగుచు
నసిహేతి హతశేషులగు వారుఁ దాను
మసలకఁ జనియె నమ్మాగధభూవిభుఁడు
జయముఁ జేకొని రామజలజాక్షులంత
జయజయధ్వనులును సామగానములు
వందిమాగధభాగవతసంఘనినద
మందంద మ్రోయఁగ నమరేంద్రు లీల
పురము సొత్తెంచి యిమ్ముల రాజ్యభోగ
వరసౌఖ్యలీలల వ్రాలుచు నుండె
నాలో జరాసంధుఁడఖిల బాంధవుల
నాలోచనము సేసి యప్పుడెంతయును
నలువొంద నిరువదినాలుగక్షౌహి
ణులుఁ గూర్చి మధురమున్నుగ వచ్చి చుట్టి
వదలకఁ దొంటికైవడి నొచ్చి పోయి
పదునెనిమిదిమార్లు బవరంబు సేసి
హరితో జరాసంధుఁ (డావహకేళిఁ)
బరిభవంబందుట పరికించి చూచి

—: నారదుని ప్రోత్సాహముచే కాలయవనుఁడు సైన్యముతో జరాసంధునకు సహాయుఁడై వచ్చుట :—

యారూఢుఁడగు కాలయవనునితోడ
నారదుఁడెఱిఁగింప నలివాఁడు కదలి
ఘోరసత్త్వుల మూఁడుకోట్లను నేర్చి
శౌరిపై దండెత్తి చనుదెంచె నంత ;

—: జరాసంధకాలయవనుల దాడినిఁ జూచి శ్రీకృష్ణుఁడు
క్రొత్తపట్టణమును నిర్మించుట :—

హరి రాముఁడును దాను నటు విచారించి
" పరఁగ యాదవులకాపద వచ్చెఁ జూడు
డిదె వచ్చె బలవంతుఁడీ కాలయవనుఁ
డదె జరాసంధుఁడు నటు వంక వచ్చె
నేది కార్యము ? మనకీ ప్రోలనుండ
రాదు ; నాశమునొందుఁ బ్రజయిందు నున్న
దనిపల్కె ; గోవిందుఁడబ్ధిఁ బ్రార్థించి
చనుదెంచి దేవతాశైలంబుపొంతఁ
గరమొప్ప విశ్వకర్మ రావించి
పురము నిర్మింపఁ బంపుటయు నతండు
బహువప్రగోపురధర్మహర్మ్యముల
బహురత్నకనకవిభ్రమచిత్రితముల
తతి చెలంగగను ద్వాదశయోజనములఁ
జతురశ్రమంబుగా సౌభాగ్యలీల
వలను మీరఁగ ద్వారవతి యనుపేరఁ
గలిగింప నప్పురిఁ గని సంతసిల్లి
తనరారఁ బారిజాతము సుధర్మమును
యనిమిషేంద్రుఁడు శౌరివీథిఁ బుత్తెంచె
ధనదునిఁ దలఁచిన దన మహాద్రవ్య
మెనిమిది కోశంబులిచ్చి పుత్తెంచె.
అధిక యోగారూఢుఁడగు ముకుందుండు
మధురలోపలఁ[1] దన్ను మఱచి నిద్రించు

[1] నాద

జనుల నెత్తుక రాత్రి చని ద్వారవతినిఁ
దనరు మందిరములఁ దగుభంగి నునిచి
మరలి సీరయుఁడాను మధుర కేతెంచి

—: శ్రీకృష్ణుఁడొంటరిగా కాలయవనునికడకుఁ జనుట :—

హరి నిరాయుధలీల నట కాలయవను
కడకు నిర్భయత నొక్కరుఁడు నేతేరఁ
గడుసోద్యమంది యక్కమలాక్షు నెఱిఁగి
యదరి దిగ్గన లేచి యటఁ గాలయవనుఁ
డదనయ్యె నదె పట్టుడని వెంటఁదగుల
హరి వానిఁ గడపట నందంద పరువ
వెరవేది వాఁడును వెనుకొని పలికె
" వీరధర్మము మాని వెలివారు నగఁగ
నీరీతిఁ బారుట యిది బంటుతనమె?
పగవాఁడు నీవెంటఁ బడ సిగ్గుమాలి
తెగిపారఁ బ్రాణంబు తీపటె కృష్ణ!
పోవకు పోయినఁ బోరిగొందు ననిన "

—: శ్రీకృష్ణుఁడు వెంటఁ దఱుముచున్న కాలయవనుఁడు చూచుచుండఁగా నొక కొండగుహను బ్రవేసించుట :—

నావిష్ణుఁడదరి మహాద్రిగహ్వరముఁ
జొచ్చిన వాఁడును జొచ్చి తోడ్తోన
నచ్చోట సుఖసుప్తుఁడగు పుణ్యుఁగాంచి
హరి యదృశ్యుఁడైన యట నిద్రనొందు
నరుఁగాంచి యతఁడు నున్నతప్రీతిఁ బలికె

—: శ్రీకృష్ణుఁడను భ్రాంతిచే కాలయవనుఁడు ముచుకుందుని లేపుట :—

" ఓరి! గోపాలక! ఓర్వక వెఱచి
దూరించి వెడఁగుసందులుఁ జొచ్చి యుచట
నిద్రపోయినఁ బోదునె? నిన్ను దీర్ఘ
నిద్రఁ బుచ్చెదనంచు నిగుడి తాఁకటయుఁ
బెద్దకాలము నిద్రఁ బేర్చిన పుణ్యుఁ
డద్దురాత్ముఁడు చావ నట మేలుకాంచి
యీక్షింపఁ గాలాగ్ని యెరఁ గాలయవనుఁ
డాక్షణంబున భస్మమై పోయె ననుఁడు

—: ముచికుందుని వృత్తాంతము :—

" ఎవ్వఁడా పురుషుఁడందేల నొక్కరుఁడు
నవ్విధి నిద్రితుండై యుండఁ గోరె?
అతని చూపులఁ గాలయవనుఁడు కాల
గతమేమి? ఆయనకథఁ జెప్పవలయు "
ననుఁడు నాశుకయోగి యారాజచంద్రుఁ
గనుఁగొని విస్మయకలితుండై పలికె. 620
కురువిభుఁడిక్ష్వాకుకులవార్ధిచంద్రుఁ
బరహితచంద్రుఁడు ప్రథనసాహసుఁడు
మాంధాతసుతుఁడు నిర్మలమతి సత్య
సంధాన్యుఁడఖిలరాజన్యశేఖరుఁడు
ముచికుందుఁడను వాఁడు మును దేవతార్థ
మచలితస్థితిఁ బోరి యసురులనోర్చె.
అతనిని మెచ్చి యింద్రాదిదేవతలు

యతులితంబగు వరమడ్గవే యనిన
నారాజు పెక్కండ్రు యసురులతోడఁ
బోరాడి తనియకనో నిద్రఁ బోవ
" వరమిందు నన్ను నెవ్వఁడు మేలుకొలుపుఁ
బొరివాఁడు భస్మమై పోయెడు" ననుచు
దివిజుల వీడ్కొని ధృతి నొక్కశైల
వివరంబు సొచ్చి యవ్విధి నిద్రవోంద
హరిమాయఁ బడెఁ గాలయవనుఁడీరీతి.

—: ముచికుందుఁడు శ్రీకృష్ణునిఁ గాంచుట :—

ధరణీశవర్యుఁడంతట లేచి వచ్చి
జలజాక్షు దేహతేజస్ఫూర్తి బిలము
వెలుఁగొంది చీఁకటి విఱియుటఁ జూచె.
ఆయతాంబునేత్రు నతిదీర్ఘబాహు
తోయదనీలాంగు తుహినాంశువదను
కనకపీతాంబరుఁ గౌస్తుభోద్భాసి
వనమాలితోరస్కు వారిజనాభు
మకరకుండలదివ్యమకుటకేయూరు
వికసితాలంకారు విష్ణునిఁ గాంచి
వెఱఁగంది యందంద వెఱచి గోవిందు
నెఱుఁగక ముచికుందుఁడిట్లని పలికె.
" హరివహ్నిశశిభానులందొక్కదివ్య
పురుషుఁడవో ? కాక భువినిట్టి తేజ
మెవ్వరికున్నదిం దేల విచ్చేసి
తెవ్వరు నీనామ మెఱిఁగింపు మనిన.

—: శ్రీకృష్ణుఁడు ముచికుందునకుఁ దన వృత్తాంతము నెఱుఁగఁ జెప్పుట :—

" వసుదేవతనయుండ, వాసుదేవుండను
నసమసాహసుఁ గంసు నవలీలఁ జంపి
మసలక రాక్షస మథనంబు సేసి
మథురాపురంబు నెమ్మది నేలుచుండ
నధికసత్త్వుండు కాలయవనుఁడేతెంచి
నలిమీఱి మాపట్టణము నిరోధింప
నెలయించి యాతని నిటు తోడితేర
నీకోపశిఖచేత నీరయ్యె నాతఁ
డేకతంబీ గుహ నేల యున్నాఁడ?
వాదిరాజులకంటె నధికుండవైతి
మేదినీశ్వర! నిన్ను మెచ్చితి వరము
పోఁడిగా నిచ్చెదఁ బోఁ నేదియైన
వేఁడుము." అన్న వినతుఁడై పలికె.
" దివ్యతేజోమయ! దేవేంద్రవంద్య!
అవ్యయాత్మజ! కృష్ణ! అంభోజనయన!
భక్తపరాధీన! భక్తలోకేశ!
భక్తవ్రజత్రాణ! పరమకల్యాణ!
రాజ్యంబు సేసి యారాజులలోన
పూజ్యుండనై మఱి పుత్రులఁ గంటి
ధనధాన్యవస్తుసంతతియందు నాకు
మనము రోయుట సేసి మదికోర్కులుడిగె
నేకర్మములు మాని యీగుహాంతమున
నేకచిత్తుండనై యిట నిద్రవోవ

నామీఁదఁ గృపఁగల్గి నన్ను మన్నింప
నీవిందు విచ్చేసితేఁ గృతార్థుఁడను ;
బ్రహ్మాదియోగీంద్రులు భావింపలేని
బ్రహ్మమై తోఁచు నీపదపంకజములుఁ
గనుఁగొంటి నీదు లోకముఁ బ్రసాదింపు
వనజాక్ష! యేనొండు వరమొల్ల” ననుఁడు

—: శ్రీకృష్ణుఁడు ముచికుందునకు వరము ప్రసాదించుట :—

“ రాజవై యుండియు రాజధర్మములు
రోజఁ దప్పక యుండియును మృగహింస
మాని చిత్తమునఁ జిన్మయుఁడగు నన్నుఁ
బూని నిల్పితిగానఁ బొలిసెఁ బాపములు
భావిజన్మమున విప్రత్వంబుఁ దాల్చి
సేవకోత్తమ! నన్నుఁ జెందెద”వనుచు
ముచికుందు బోధింప మొగి నమ్మహీశుఁ
డచలితంబగుభక్తి నందంద మ్రొక్కి
హరికిఁ బ్రదక్షిణమై వచ్చి నృపతి
గురుతరంబగు శైలగుహారంబు వెడలి
యతిసూక్ష్మతర దేహులగు మనుష్యులను
నతిసూక్ష్మతరువుల నందంద చూచి
కలియుగంబున వెళ్లగా నోపు ననుచుఁ
దలఁచుచు గంధమాదనముల కరిగి
బదరికావనభూమిఁ బద్ధాత్ము నాత్మ
వదలక ఘనతపోవరనిష్ఠనుండె.
హరి కాలయవనుని యడఁచి యమ్మధుర

కరిగి తత్సేనల నవనిపైఁగూల్చి
వాని ఘోటకమణి వారణావళుల
మానైన హాటకమణి కటంబముల
ద్వారావతికిఁబుచ్చి తానుసీరియును
నారూఢజయకాములై యుండిరంత.

—: మరల జరాసంధుఁడు శ్రీకృష్ణునిపై దండెత్తుట :—

నట జరాసంధుఁడు నత్యుగ్రలీల
భటకోటిరథకరిప్రకరంబుఁ గూర్చి
యీతింప నదిగాక యిరువదినాల్గు
యక్షోహిణులు దాను నట దండువచ్చి
మధురపై విడిసిన మదిఁజింత వొడమి
మధువైరి హాలియు నమ్మగధేశుకడకు
నల్లనఁ గాల్నడ నరుదేర వీర
లెల్లను జూచి వీరెవ్వరో యనఁగఁ
జని జరాసంధుఁడచ్చటఁగోపుఁడగుచు
వెనువెంట నడువంగ వెఱచిన భంగిఁ
బరువంగ మగధాధిపతి సేనతోడ
నరిమురిఁ దరుమంగ నతిదూర మరిగి

—: హర్షాచలముపై నెక్కిన బలరామకృష్ణులను జూ
జరాసంధుఁడు కొండకు నిప్పంటించుట :—

హరియు రాముఁడుఁ దాను హర్షాచలంబుఁ
దరమిడి నెక్కి నుద్ధత జరాసంధుఁ
డాకొండ దిరిగిరా ననలంబు వెట్టి

చేకొని కాల్పఁగా నీయు హరియు
వారుఁ గానక యుండ వడిదిగ నుఱికి
ద్వారకాపురికి నిద్దఱు నేఁగిరంత.

—: బలరామకృష్ణులు నిప్పులో మాడిరని తలంచి
జరాసంధుఁడు మఱలిపోవుట :—

నాలో జరాసంధుఁడా గోపవరులఁ
గాలి చచ్చిన వారిగా నిశ్చయించి
యగణితంబగు సేనలన్నియుఁ గొలువ
మగధదేశమునకు మగుడ నేతెంచె.
అక్కడ గోవిందుఁ డఖిలబాంధవులఁ
దక్కక తనుఁగొల్వ ద్వారకాపురిని
నానకదుందుభి యనుమతి నుగ్ర
సేనుఁడు తనపంపు సేయ సామ్రాజ్య
కలనంబునకుఁ దాన కర్తయై పేర్చి
బలభద్రుఁగూడి నిర్భయవృత్తి నుండె.
మధురలోపల శత్రుమథనంబు సేసి
మధువైరి విహరించు మహనీయకథలఁ
దాత్పర్యమున విన్న ధన్యచిత్తులకు
సత్పుత్రలాభంబు శత్రుజయంబుఁ
గమనీయధర్మార్థకామమోక్షములు
సమకూరి హరిభక్తిసౌఖ్యంబు నొందు
నని చెప్పుటయు వీని ననఘునిచేత
విని కృతార్థుఁడనైతి వివిధసంపదల
హరి యెట్లు విహరించె నట మీఁది కథలఁ

బరిపాటితోడ నేర్పడఁ జెప్పుమనిన 680
నమ్మహీశ్వరునకు నభిమన్యుసుతుకు
నమ్మహాయోగి యిట్లని చెప్పఁదొడఁగె.
అనియిట్లు నయనిర్జరామాత్యు పేర
ధనధాన్యమణిమయదానాఢ్యు పేర
భూభరణక్షమభుజసారు పేర
శోభనమంత్రి కందామాత్యుపేరఁ
గోరి భారద్వాజగోత్రసంజాతుఁ
డారూఢమతి నయ్యలార్యనందనుఁడు
శృంగారరసకళాశ్రితవచోధనుఁడు
సింగనామాత్యుఁడు చెలువగ్గలింప
సలలితరసభావశబ్దగుంభనల
వలనొప్ప శ్రీభాగవతపురాణమున
మహనీయమగు దశమస్కంధసరణి
విహితలీలల నొప్పు విష్ణుచరిత్రఁ
బ్రాకటంబగు మధురాకాండ మనిన
నాకల్పమాంకల్పమగు భంగిఁ జెప్పె. 688

మధురకాండము సమాప్తము.

శ్రీరస్తు.

శుభమస్తు.

ద్విపదభాగవతము.

కల్యాణకాండము.

—: విదర్భరాజు తనకుమార్తె రుక్మిణిని శిశుపాలునకిచ్చుటకుఁ దీర్మానించుట :—

ఆరూఢయౌవన నాయింతి జనకుఁ
డారాజు తనయున కిత్తు నేననుచుఁ
జింతించి చైద్యుండు శిశుపాలుఁడర్హుఁ
డింతికి నని నిశ్చయించి పెండ్లికిని
సకలదిక్పాలుర సకలభూపతుల
సకలమహీశ్వరసమితి రప్పించి
ధీయుక్తమై నాలు దినములలోన
నాయతంబగు లగ్నమరుదెంచుటయును
నంత నారుక్మిణి యంతయు నెఱిఁగి

—: రుక్మిణీదేవి తనపురోహితుని శ్రీకృష్ణుని వద్దకు పంపుట :—

చింతించి "నేనింక శిశుపాలు నెట్లు
వరియింతు ? త్రైలోక్యవరుఁడు నావిభుఁడు

హరి నాకుఁ బ్రాణేశుఁడై యున్నవాఁడు
నేనేమి సేయుదు నిటమీఁద నింక!
నానోములన్నియు నన్నుఁ ద్రోక్కొనియె
నెవ్వారు గలరింక నాబారి గడప?
ఎవ్వఁడోవుడు నాకు నీవార్తఁ జెప్పు.”
అని పల్కి చింతించి యవ్వరారోహ
తన పురోహితపుత్రు ధర్మచరిత్రుఁ
బిలిపించి యెంతయుఁ బ్రీతి నెమ్మోము
కలఁగఁగఁబలికె గద్గదకంఠయగుచు;
“అనఘాత్మ! మనవారు లవనీతి సేసి
నను [1]చైద్యపతికి నున్నతిఁ బెండ్లిసేయఁ
దలఁచుచున్నారు నాతలఁపు జీవనము
జలజాక్షుఁడనుచు నిశ్చలవృత్తి నుందు
నీమాటలన్నియు నెఱిఁగింపరాదు
నామీఁదఁ గృపఁగల్గి నన్ను మన్నించి
యరసి తోఁబుట్టినయట్లుగాఁ జూతు
మొరవు సేయకఁ జిత్త మెఱిఁగి వర్తింతు
వటుగాన నాకైన యక్కఱఁ దీర్ప
నిట నీవె కాక యింకెవ్వరు బంధు
లాయసంబునఁ జని యాద్వారవతికిఁ
బోయి కృష్ణునిఁగాంచి పొసగంగఁ జెప్పి
మరుఁడెత్తుకోల నామానంబు గొనును
పరువెత్తి రాకున్నఁ బరిణయలగ్న
మొడలేదు! తానింక నేతేరకున్న

[1] చైత్య.

విడుతుఁ బ్రాణంబులు వేఱొండు లేదు.'' !
అనిన నావిప్రుఁడు నతివచోధనుఁడు

—: పురోహితుఁడు శ్రీకృష్ణుని వద్దకు వెళ్లి రుక్మిణి ప్రేమను రూపును వర్ణించుట :—

జనియె సత్వరమున శౌరిసన్నిధికి.
అరుదార ద్వారపాలావళిచేత
వారివిని యెదుఱేఁగి యా విప్రవరునిఁ
దోడ్కొనిపోయి సంతుష్టుఁ గావించి
వేడ్క ప్రియంబును వెలయ నిట్లనియె.
" ఎవ్వరు బుత్తెంచి రెందుండి వచ్చి
తెవ్వరు నీనామ మెఱిఁగింపు '' మనిన
" అనఘాత్మ! భీష్మకుండను విదర్భేశు
తనయ రుక్మిణియను ధవళాయతాక్షి
[1]తనుమధ్య యుత్ఫుల్ల తామరసాక్షి
గరుడకిన్నరయక్షగంధర్వసతులు
దొరయలేరాయింతితో నీడుఁబోల్ప ;
దేవర సౌభాగ్యదివ్యవర్తనలు
వావిరి జనులెల్ల వర్ణింపుచుండ
విని పుష్పధన్వుని విషమబాణములు
యనువొందఁ దనువున నటనాటుటయును
చిత్తంబులో నీదు చెలువైనమూర్తి
చిత్తరువొత్తిన చెలువంబుఁదోఁపఁ
జింతించు వెఱఁగందు చేష్టలు మఱచు

[1]ఒకేపాదమున్నది.

నంతకంతకు నిన్ను నభినుతి సేయు
విరహాగ్నిశిఖఁ గ్రాఁగు వెలువెలనగుచు
మరులెత్తినట్లు పల్మరు చిన్నఁబోవు
నీభంగినున్న యీయిభరాజగమనఁ
బ్రాభవంబునఁ జైద్యపతి పెండ్లియాడ
నెల్లుండి చనుదెంచు టెఱిఁగి యాయింతి
యెల్లవిధంబుల నిది నీకుఁ జెప్పఁ
బుత్తెర వచ్చితిఁ బుండరీకాక్ష!
చిత్తంబు [1]నొందు చింతింప నేల?
ఆభామ నిజభార్యయై యుండునట్టి
సౌభాగ్యమెవరికి సమకూరు? నీవు
నారుక్మిణిభంగి నాగలుఁ సేయు
కారుణ్యమూర్తివి కమలాక్ష! నిన్నుఁ
గడసి నీదరహాసకౌముదిఁ గ్రోల
ముదితనేత్రచకోరములు చేరఁగోరు
నలవడి నీప్రయాణాంబువులోన
కలకంఠిచాతకి కడువేడ్క సేయుఁ
నీవెటులైనను నేచినవేడ్క
నావెలందుక నేలుటది నీకు నొప్పు;
నినునమ్మియుండిన నెలఁతుకనొకఁడు
కొనిపోవఁగాఁ జూడఁగూడునే నీకు?
పురవరాంగణములఁ బోరి దుర్గఁగొలువ
నరుదేర నాకన్య నాసురలీల
వరియించి చైద్యభూవరుసైన్యములను

[1] జెప్పు.

నరగున సమయించి జలజాక్షిఁ గొనినఁ
గీర్తియు లాభంబు గెలుపు పౌరుషము
నార్తరక్షణమును నగు నీకు కృష్ణ!
ఈ కార్యమెడమైన నిందిరారమణ!
ఆకామినీమణి యసువులు విడుచు
నిన్నిమాటలుఁ జెప్ప నెడలేదు వేగ
నున్నతి పరిణయంబొనరించుటొప్పు."
అనియని చతురోక్తు లల్లనఁ బలుక
ననియె విప్రునితోడ నంబుజోదరుఁడు

—: శ్రీకృష్ణుఁడు రుక్మిణినిఁ గాపాడి వరించుట కొప్పుకొనుట :—

"వనజాక్షి రూపులావణ్యసంపదలు
విని చిత్తమునఁ జూడ వేడుక పుట్టి
వచ్చెదమనువేళ వరవ్రణ్యా నీవు
విచ్చేసితివి లెస్స విధమయ్యెఁ దలఁప
నాకన్యకకు నాకు నలరుబంధుఁడవు
గాక యెందును వేరు గలదయ్య మనకు!
ఇదె వచ్చి శిశుపాలు నే గెల్చి నీనఁ
జదిపి యందఱు మెచ్చఁ జపలాక్షిఁ దెత్తు"
అనుచు మజ్జనభోజనాదికృత్యములు
తనరార సలిపి యాతనిఁ బూజసేసి

—: శ్రీకృష్ణుఁడు కుండినపురికిఁ బయనమగుట :—

సైన్యసుగ్రీవాదిచటులాశ్వపాంచ
జన్యచక్రస్ఫూర్తి చదలెల్లఁగప్ప

గరుడకేతన కాంతి కరమొప్పుచున్న
యరదంబు సన్నాహమై ప్రోల నిలుప
దారకుఁడును విప్రతనయుఁడుఁ దాను
నారూఢశుభ వేళ నరదంబు నెక్కి
గగనంబునను దివాకరబింబమోయ
నఁగ ఁజనియె విదర్భ నలినాక్షురథము ;
పోవుటయును సీరి బుద్ధిఁ జింతించి
"యావిష్ణుఁడొంటిమై నరిగెఁ బెండ్లికిని
బలియురు మాగధప్రముఖభూపతులు
కలహంబు పుట్టు నేగదిసెద ననుచు
బలువొప్పఁ జదురంగ బలసైన్యపతులుఁ
గొలువంగ హలివచ్చె కుండినపురికి.

—: పౌండ్రకదంతవక్త్రాదులు కుండినపురికేతెంచుట :—

అంతట శిశుపాలుఁడతి వైభవమున
దంతితురఁగసద్భటపదావళియు
వలనొప్ప పటహాదివాద్యముల్ మొరయ
బలియుఁడై చనుదెంచెఁ బరిణయంబునకు
హరితో విరోధాత్ములగు సాల్వమగధ
ధరణిఁ బౌండ్రకవరదంతవక్త్రులును
గొమరార శిశుపాలుఁగూడి యేతేర
నప్పుడు భీష్మకుండధికవైభవము
లొప్పారఁ బురమున నుత్సవంబొదవ
కలుపదంబులు మేలుకట్లు తోరణము
లలవడ నేతెంచి యధికవైభవము

కలయఁ గుంకుమనీటఁ గలయాపులలికి
మెలుపార కస్తూరి మేడలఁ బూసి
మొనసిన కప్పురమున ముగ్గు వెట్టి
తనరారఁ గదలికాస్తంభంబు లెత్తి
పురము సింగారించి పురుహూతులీలఁ
దరుణులు గొలిచిరా తరుణులుఁ దాను
వంది సన్నుత గీతవాద్యముల్ మొరయఁ
జెంది పేరంటాండ్రు సేసలుఁ జల్ల
గురుసంపదల నెదుర్కొని తోడి తెచ్చి
ధరణీశనరుల సంతతి మనోహరము
లగుచోట విడియించి యఖిలసౌఖ్యములఁ
దగుభక్తి నొనరించి దక్షులఁ బిలిచి
ఘడియారమిడఁగ మంగళతూర్యనినద
మెడపక మ్రోయంగ నెఱిఁగి రుక్మిణియు

—: రుక్మిణి శిశుపాలాదులు వచ్చుట విని హరిరాకకై పరితపించుట :—

కలఁగి మ్రాన్పడి నిల్చు, కళవళంబందుఁ
బెలుకుటులోఁ దాఱు పెదవులుఁ దడపుఁ
బలుకూరకనుండుఁ బలుమాటలాడు
నిలువనేరక మ్రాలు నిట్టూర్పువుచ్చు
నంతయు హరిఁ జేర్చు నంతరంగమున
సంతాపమొదవంగఁ జర్చించి చూచు ;
" నక్కట ! యెక్కడి కరిగెనో ! విప్రుఁ
డెక్కడఁ బోయెనో ! ఏలకో తడసె !

హరికి యిక్కడివార్తలంపెనో! నడుమ
దిరిగెనో! శౌరిఁదోతెచ్చుచున్నాఁడో!
ఈకార్య మెఱిఁగింప నిందిరావిభుఁడు
కైకొనకుండునో! కడువేడ్కతోడ
వచ్చునో! ఎవ్వరే వలదందురొక్కొ!
మచ్చికతో నన్ను మన్నించు నొక్కొ!
నెడమకన్నును జన్ను నెడమభుజంబు
వడి నదరెడి హరివచ్చు నిశ్చయము."
అని యిచ్చ నూహింప నంబుజోదరుఁడు
చనుదెంచి సీరితో సైన్యంబుతోడ
నావురోద్యానంబు నందొప్పు విడిసి
భూపాలతనయకింపుగఁ దనరాకఁ
జెప్పి పుత్తెంచినఁ జెన్నార విప్రుఁ
డప్పొలంతుకఁ గాంచి హరివచ్చెననుడు
హరుషాశ్రువులు గ్రమ్మ నందంద మేను
గరుపార నవ్విప్రుఁ గని యిట్టులనియె.
"పురుషార్థపరుఁడవు పుణ్యచిత్తుఁడవు
పరమాప్తుఁడవు నాకుఁ బ్రాణంబు నీవ!
ప్రాణవల్లభుఁడైనఁ బద్మాక్షుఁ దెచ్చి
ప్రాణంబుఁ గాచితి పలుకులింకేల!"
అనిపల్కి యతనికి నంద ద మ్రొక్కి
కనకాంబరములిచ్చి ఘనతతో ననిచె.

—: రుక్మిణి గౌరియాలయమునకు నడలుట :—

గౌరికి మ్రొక్కింపఁ గరము సంప్రీతి

నారాజబింబాస్య నటతోడి తేరఁ
గలికి రాయంచల గతుల గీడ్వఱచుఁ
జెలువలు నలుగడఁ జెన్నారి కొలువ
పటహకాహళశంఖపణవాదులొలయ
పటుతరంబగు వీరభటకోటి కొలువ
దేవతనగరికే తెమ్మన్న, శౌరి
కావార్త యెఱిఁగింప నవ్విప్రుఁబంచె.
ఆమొలఁత కాల్నడ నరుదెంచె నప్పు
డేమని వర్ణింతు! ఇభపురాధీశ!
అడుగడుగిడుచోట నవనియంతయును
గడునొప్పు పద్మరాగశ్రీవహించు ;
ఉచ్చిఁతపండ్లతో నుల్లసంబాడు
నచ్చపలాక్షికి నంగుష్ఠచయము ;
వదనఖద్యుతులనుపచరించు నెలవుఁ
గదియ మౌక్తికగుళులుఁగట్టి నట్లుండు ;
తనరు గచ్ఛపనిధిద్వయమింతిపాద
వనజాతముల మీఁద బ్రావెలెనో యనఁగ ;
గమనజాడ్యము శుభాకరమును నగుచుఁ
గమనీయలీల బొఱఁగాల్లొప్పు సతికి ;
పగడంపుఁదీగెలపంక్తులో యనఁగ
మగువకు నొప్పారు మడిమల తీరు ;
తరిసేయు మదనుపుత్త్రికలుఁ దమకు
నెరతనంబంచును నెరసులు వలుకుఁ
గనకకాహళకాంతిఁ గడచి చూపరకుఁ
గనుపట్టు కాంతజంఘలు దన్యమగుచు ;

కదళికాయుగళంబు కటిభార మొప్ప
నదనవుఁగరికరయుగళంబు పసిఁడి
తొలచి నిలిపిన భంగిఁ దొలుకాడు రుచులఁ
గలకంఠి కొప్పారుఁ గరభోరుయుగము ;
వెడవిల్తుఁ గల్యాణ వేదికతోడఁ
దడఁబడు కొంత నితంబభారంబుఁ
గరిశిరస్పర్ధియై కనకపుపెట్టె ;
వరసైకతంబనా వలనొప్పు కటియు ;
కటిసూత్రఘంటికా ఘనరత్నకాంతి
పటిమతో నొప్పారు పసిఁడిదువ్వలువ ;
కామునికై పుత్రకామేష్టి వెల్వ
హోమగుండముభంగి నొప్పారునాభి ;
చలదలపల్లవసంకాశమగుచు
పలుచనై కనుపట్టు భామిని కడుపు ;
అలమిన ముష్టిలోనడఁగి చూపరకు
కలదు లేదను వాదుఁ గలిగించు నడుము ;
ఆపూర్ణకుచవిహారాద్రులకిడిన
సోపానములభంగిఁ జూపట్టు వళులు ;
హరినీలనాళంబులందుద్భవించు
గురుహేమసరసిజకోరకద్వయము
కరణి నూఁగారుపై ఘనకుచద్వయము
కరమొప్పుఁ జూడ నా కామినీమణికి ;
పసిఁడి మించుల మించు పణఁతి కక్షములు ;
బిసవల్లికలయోజ బెరయు చేఁదోయి ;
కెందమ్మిరేకుల గెలిచి కెంపొదవు

నందమై లేమకు నరచేతులమరు ;
విద్రుమలతలతో నీడు దోఁగాడు
విద్రుమద్యుతి చేతివ్రేళ్లు పెంపొదవు ;
కలువరేకుల మించుఁ గరనఖద్యుతులు ;
పోలుచు శంఖముభంగిఁ బొలఁతికంఠంబు ;
జలజంబుఁ దెలివియుఁ జంద్రకాంతి యును
జలజాస్య నెమ్మోము సరిసేయరాదు ;
చెలువారు పగడంపుజిగురకో ! బింబ
ఫలమకో ! యననొప్పు భామ కెమ్మోవి ;
వెలఁది వెన్నెలనీట వెలసిన కుంజ
కళికలో యననొప్పు కాంతపల్వరుస ;
దరహాసచంద్రిక ధళధళ వెలుఁగు
కరిదంతరుచి మించు గండపాలికలు ;
పోలుపైన పసిఁడితిలపుష్పమో యనఁగ
నలినాక్షి కొప్పారు నాసాపుటంబు ;
చారు శ్రీవర్ణంబు సరినచ్చులొత్తి
చేరినయట్లొప్పుఁ జెవులు రుక్మిణికి ;
కందర్పుఁడింపుగాఁ గదల నిర్గమము
ముందట విల్లునమ్ములు నిడెననఁగఁ
దరలాక్షి నెమ్మోము తామరమీఁదఁ
గరవంకబొమలతోఁ గనుదోయి పొలుచు ;
శశి యింతి నెమ్మోము సవతుగాలేక
యసలార నగమైన యట్లొప్పు నొసలు ;
వదనాంబుజాతంబు వాసనఁ గ్రోలఁ
గదియు తేంటులభంగిఁ గాన్పించుగురులు ;

తోయ్యలి మోముచందురు వెంటఁదగులు
నయ్యహిభంగిఁ జెన్నగు నీలవేణి ;
భావజన్మని నెత్తపలకచందమున
నావామలోచనకసలారె వెన్ను ;
కటకనూపురహారకంకణరత్న
పటలరోచుల దిశాభగంబుఁ గప్పఁ
గరిరాజగమనంబుగతి రాజతనయ
యరుదెంచె గౌరినిజాలయంబునకు.
ఈభంగి సౌభాగ్యమెసఁగ నేతెంచి

—: రుక్మిణి కృష్ణుని బతినిఁ జేయుమని గౌరిని బ్రార్థించుట :—

యాభామినీమణి యంబిక కెఱఁగి
ఘనసారకస్తూరికమదగంధమాల్యములు
కనకపుష్పంబుల ఘనధూపదీప
నైవేద్యతాంబూలనవ్యోపచార
భావార్చనంబేసి ప్రణుతించి మ్రొక్కి, 180
"అంబిక! గౌరి! లోకాంబ! కల్యాణి!
అంబుజాసనవంద్య! ఆత్మసంచారి!
శంకరుమేనిలో సాబాలుఁగొన్న
శంకరి! పావకశశిభానునయన!
ఈలగ్నమెడరుగానీక శ్రీవిభుని
వాలాయమున నాకు వరునిఁగావింపు"
మని ప్రదక్షిణపూర్వమై భక్తివిప్ర
వనితలకును బెక్కువాయనాలిచ్చి
కంకణఝణఝణత్కారంబు లెసఁగ

నంకించి వెసఁబాడియాడి కీర్తించి
కన్నుల మెఱుఁగు లక్కజముగా నిగుడఁ
గ్రన్ననఁ జండికాగారంబు వెడలి

—: చండికాగారము వెడలి వచ్చుచు కృష్ణునిఁగానక రుక్మిణి కలఁగుట :—

జలజాక్షురామికిఁ జంచలంబందుఁ,
దలపోయు, మార్గంబుఁ దప్పక చూచు
"నావల శుభలగ్న మాసన్నమాయె
నావిష్ణుఁడేలకో యరుదేరఁ దడసె!
ఆవిప్రవరునితో నాడినమాట
నేవిధంబున తప్పఁడేలకో! ఇంక
నింతట హరిరాక యెడసేసేనని
కంతుని పూనిక కడ చేరకున్నె!"
అనివిచారింపుచో నాసీరితోనఁ
జనుదెంచి విమలభీషణవృత్తిఁదోఁప
గరుడకేతనకాంతి గగనంబుగప్ప
నరదంబుపైఁ గృష్ణుఁడడ్డంబు వచ్చి
కనియెఁగోమలి నీలకచఁ గంబుకంఠిఁ
దనుమధ్య నుత్ఫుల్లతామరసాక్షి
నారూఢయవ్వన నమృతాంశుముఖిని
హారకంకణనూపురాలంకృతాంగి
నాదిమలక్ష్మిఁ గన్యాశిరోమణిని
వైదర్భిఁగని యదువరుఁడుత్సహించె.

—: శ్రీకృష్ణుఁడు రుక్మిణిని దనరథముపై నెక్కించుకొని చనుట :—

ఆకన్యయును ప్రేమ నంబుజోదరుని
రాకాశశాంకవిరాజితవదను
మకరకుండలకర్ణ మాణిక్యరుచిర
వికచగండస్థలు విభవేంద్రవంద్యుఁ
నారూఢయవ్వను నతులసౌభాగ్యు
నారాయణుని హరిన్నళినాక్షిఁగాంచి
సిగ్గును భయమును జిడిముడిపాటు
నగ్గలింపఁగ నిల్చె నంబుజనయన :
ఆలోనఁ గృష్ణుఁడు నవ్వాలుగంటి
నాలింగనముసేసి యర్మిలి నెత్తి 150
కొనిపోయి రథముపైఁ గూర్చుండఁ బెట్టి
యనునయోక్తులఁ దేర్చి యంగంబు నిమిరి
దారుకుఁ జూచి " రథము వేగ పఱువు
ద్వారకాపురికి " ని దైత్యారి కదలె.

—: పౌండ్రకాదులు శ్రీకృష్ణునిఁ దాఁకుట :—

ఆసమయంబున హరి భీష్మతనయ
నాసురంబునఁ గొంచు నరుగుటనెల్ల
విని చైద్యమాగధవిభులాగ్రహమునఁ
జనిరంతఁ బౌండ్రకసాల్వవైదర్భు
" లెక్కడికృష్ణుడు ? ఎక్కడిరాముఁ
డుక్కడంచెదము"ని యురువడిఁగదలి

చటులఘోటకకరిస్యందనవీర
భటపాదహతుల భూభాగంబు వగులఁ
బేర్చినయలుకలఁ బృథులరావముల
నార్చుచు దాఁటిరా యాదవోత్తములఁ
గవిసియుఁగార్చిచ్చుగతిఁ బెచ్చుపెఱిగి
యవిరళంబుగ వెంటనంటఁ దాఁకోటయు
నాఁయడ బలభద్రుఁడను జన్మఁజూచి
"యీయింతియును నీవు యిందుండ నేల?
కొని వేగమరుగుమీకూటవ మూఁక
నణఁచి యేనునుఁగూడ నరుదెంతు" ననుచుఁ

—: బలరాముఁడు యుద్ధము చేయుట :—

గమలాక్షు ననిచి యక్కామపాలుండు
సమరసన్నద్ధుఁడై చతురత నిలిచి
యాదవనికరంబు యత్యుగ్రసింహ
నాదంబుతోఁ దూర్యనాద బులొలియఁ
దలకొని యొండొంటిఁదాఁకొని మంట
లొలుక కైదువల సముద్ధతిఁ జూపి
యరదంబునరదంబు నశ్వమశ్వంబు
కరిఁగరి కాల్వురుఁ గాల్వురుఁ దొడరి
యారసంబునముట్టి యిరువాఁగుగిట్టి
పోరాడ సురులకద్భుతముగా నిగుడి
విలుకాండ్లు గవిసి దోర్వీర్యయంబు మెఱసి
పలునారసములు నిర్భరముగా నేయ
నలువుర నేవుర నలినుచ్చిపారఁ

దలలొక్కఁ బెట్టు భూతలముల రాల్చి
రథములఁ జెక్కి సారథుల నుక్కడఁచి
రథరథ్యనివహంబు రణభూమిఁగూల్చి
కరులఁజెండాడి పుష్కరములఁదునిమి
హరుల విదారించి యాశ్వికోత్తములఁ
బ్రాణంబు లెడలించి బాణాసనములఁ
దూణీరములఁద్రుంచి దొరలఁగీటణఁచి,
వారు వీరన కెల్ల వారి కాయములఁ
దొరంపురుధిరంబుఁ దొఁగించిరంత ;
దొంకెనపోటులు దూరఁగానాటి
బింకంబులెడలక బెరయు వీరులును
గోరి పెక్కండ్రను గుదులుగాఁగ్రుచ్చి
పేరువారెడునట్టి బిరుదులువారు ;
తలద్రెవ్విపడియు ముండలుఁదమ్ముఁబొడుచు
బలియులనొప్పించి పడియెడువారు ;
శిరములు వగిలినఁజిందెలఁగట్టి
సరకుసేయకఁబోరుసల్పు లావరులు ;
దొఱసిన వేటాడితునుకలుగాఁగ
యఱిముఱిఁదెగవ్రేసి యార్చురాహుతులు ;
సామజంబులనడుము సరిగ్రుచ్చిపారఁ
దోమరంబులవ్రేసి త్రుళ్లు మావుతులు ;
లవణిసారించి పల్లమును గుజ్జమును
రవుతును జిదియ భోరన మ్రోచువారు ;
ఓలఁచు నెత్తురుఱొంపిలో మునిఁగి
కాలార్పనేరని కరితురంగములు ;

దారగండులు వడి ధరణిపై వ్రాలు
తేరులు వెసనొగ్గఁదెఱచు పీనుగలుఁ
జదిసిన కండలు జదుపంబులైన
మెదడు మిడమిడమని మిడుకు బొమ్మలును
నవ్వెడి మోములు నలినంగకములు
విఱిగినవిండ్లును విటతాటమైన
వుఱియలతో నొప్పు బొమిడికంబులును ;
కరవాలకంకణకలితమై పడిన
కరములుఁ తుమురైన కాండకుంతములు ;
పఱియలై కూలిన పలకలు నాజిఁ
దఱచుగాఁ దెగిపడ్డ ధవళచామరలు ;
నాడాడకుఁజింపులై దూరమెడలి
చూడనక్కజమైన జోడుపక్కెరలు ;
నెత్తురు నెఱచియు నెరి బొట్టకోలఁ
గుత్తుకబంటిగాఁగ్రోలు భూతములుఁ ;
గొడపంపుఁగంకాళి ఘోరనాటముల
వెడయాట లాడెడు వేతాళములును ;
వలనొప్పు భూతేశువటుంబు వోలె
లలితకపాలమాలాయుక్తమగుచు
సమధికదానధ్య సరసంబె వోలె
కమనీయమార్గణఘనఘోషమగుచుఁ
గలగొన వైశాఖకాలంబె వోలె
నలినొప్పు బాణాసనధ్వస్తమగుచు
విహితమహారణ్యవిభవంబె వోలె
బహుఖగనాగసంప్రస్థితంబగుచు

సరభసన్నద్ధాఘసమయంబె పోలె
సురుచిరవాహినీశోణితంబగుచు
మహనీయబాణరాసిమధ్యంబె పోలె
సహజశాడబఘోషసారథ్యమగుచు
నలమి బీభత్సభయానకరౌద్ర
కలితమై యొప్పారి కలనొప్పెఁజూడ ;
దట్టించెనంత యాదవసేనఁదఱచు
నెట్టన నాచైద్యనృపుసేన విఱిగె.
మగధసేనయుఁగూలె మఱి సైన్యదర్భ
జగతీశుసైన్యంబు సాల్వుఁడు విఱిగె

—: శిశుపాలుఁడు క్రోధముతో వార్కైపెఁ గవయుట :—

అంత నాశిశుపాలుఁడంతఱఁ జూచి
యంతయు దర్పించి యెలుఁగెత్తిపలికె.
"కడుఁగ్రొవ్వి గొల్లలుఁగానక నన్నుఁ
దొడరి నేనున్నచోఁ దొయ్యలినెత్తి
కొనిపోయిరిద్దఱు కూల్చెద నొండె
చనియాజి వారిచేఁ జచ్చెద నొండె
యిట్టిజీవమునొంది యింటికిఁబోవ
నట్లోర్తు? నాశౌర్యమెన్నటికింక !"
అనిపల్కి పేర్చి తానటు సేనఁదాఁకి
వనసమూహము నేర్చు వహ్నిచందమున
దరమిడి పటురథదంతియశ్వములఁ
బారిమార్పఁ దద్బలంబులు పెల్లగిల్లె.
బలము వీఁగుటఁ జూచి బలభద్రుఁడంత

హాలముసలోగ్ర బాహార్గళుఁడగుచు
యరదంబు డిగివచ్చి యాసాల్వు తేయు
నరదంబు నుగ్గుగా నడిచిన నతఁడు
గదపుచ్చుకొని సీరిఁ గదియ నాలోన
నదలించి మాగధుఁ డడ్డంబు దాఁకి
శరపరంపర లేయ, జడిసి మాగధుని
హారులను సారథి నవలీలఁ గూల్చి,
తేరిపై నురికి యుద్వృత్తిఁ గసమున
సిరంబుఁ దగిలించి చెచ్చెరఁ దిగిచి
రోఁకట నడపఁగ రుధిరంబుఁ గ్రక్కి
వీఁకరి మాగధవిభుఁడు మూర్ఛిల్లె;
నక్కజంబుగ వాని నరదంబు మీఁద
నెక్కించుకొని సాల్వుఁడేఁగె నాలోన
నతనితోడనే యఖిలసైన్యములు
నాతురఁబడి గుండెలవియంగ బఱచె.

—: రుక్మి కృష్ణుని తూలనాడుచుఁ గవియుట :—

అంతకుమును విదర్భాధీశతనయుఁ
డంతకసముఁడు క్రోధాత్ముఁడై రుక్మి
తనసేనతోడ ముందఱ నేఁగి కృష్ణుఁ
గనుఁగొని భీషణోగ్రస్ఫూర్తిఁ బలికె.
"ఓరి! గోపాధమ! ఓడక నన్నుఁ
జీరికిఁగొనక నాచెలియలిఁ బట్టి
కొనిపోయెదికఁ నెందుఁ గొనిపోయెదీవు?
నిను నాశరంబుల నీరుఁ గావింతు;"

నని గుణధ్వనిసేసి యాఱుబాణములఁ
దనువుపైఁ గీలింప దానవాంతకుఁడు
నల్లన నవ్వుచు నతనికేతనము
విల్లునుద్రుంచిన వేరొక్క ధనువుఁ
గొని బాణవర్షంబుఁ గురియఁగ శౌరి
కినిసి తేజుల గూలఁ గీటణఁగించి
దనువుఁ ద్రుంచుటయు, నతఁడు వమ్మునొక
ఘనమైన ఖేటకఖడ్గంబుఁ గొనుచు
హరితేరిప్రక్క రయంబునఁ గదిసి
కరవాలమున వ్రేయఁ గమలాక్షుఁడతని
పలుకయు వాలును బాణాష్టకమునఁ
దృణమాత్రముగఁ ద్రుంచి ధృతిమూర్ఛ వుచ్చి

—: శ్రీకృష్ణుఁడు రుక్మిని ధ్వజస్తంభమునకుఁగట్టి
తల గొరుఁగుట :—

తనపాఁగఁగొని ధ్వజస్తంభంబుతోడ
మెలిపట్టి మెడగట్టి మిడమిడఁ జూడ
నలుకమైఁ బేర్చి పెద్దమ్మన శిరముఁ
బలుకైన జుట్టును బాఱఁగ గొఱిగి
యునిచిన ఖేదంబు నుమ్మలికంబుఁ
జెనుపాటు గదుర నిర్విణ్ణుఁడై యున్న
యన్నను గనుగొని యడలు దీపింపఁ
గన్నుల నీరొల్క గద్గదమగుచు
మొగము వెల్వెలఁబార ముదమున సిగ్గు
వగయుఁ దోఁపఁగ నిల్చి వైదర్భి పలికె.

—: రుక్మిణి తనయన్నను విడిచిపుచ్చుమని శ్రీకృష్ణునిఁ బ్రార్థించుట.—

“ అక్కటా! ఈతఁడు నీయంతరంబెఱుఁగ
కిక్కడ నీచేత నిటుగట్టు వడియె
వెరఁగొప్ప నన్నుఁ దావిడిపింతు ననుచు
నరుదెంచినాఁడు నాయగ్రజుఁ డితఁడు
కలనిలోఁ బడువారిఁ గావక యిట్లు
పాఁడవసేతలు సేయఁ బోలునే యకట!
నన్ను మన్నించి క్రన్ననఁ బ్రాణమెత్తు
మిన్ని తప్పులుఁ గాచి యతనిఁ బోవిడువు; ”
మనిపల్కు నంతలో నడరి సీరియును
జనుదెంచె వైదర్భి సైన్యంబు బఱచి.
హరిఁగూడుకొని సీరి యరదంబు మీఁదఁ
దురపిల్లు రుక్మి నుదురుఁ జూచి పలికె.

—: బలరాముఁడు రుక్మిని విడిపించుట :—

“ తగువాఁడు వియ్యము ధరణీశసుతుఁడు
తగదిటుసేయ నితని వేగ విడువు
మనిపల్కి బోధించి యతని విడిపించి
మనసుక్లేశము మాన్పి మరి రుక్మి ననిపి
యారామఁ దోడ్కొని యనుజుండు దాను
ద్వారవతికి నేఁగెఁ దాలకేతనుఁడు
పౌరులెదుర్కొని పట్టణంబెల్లఁ
గోరిసింగారింప గురుమూహూర్తమున
రాముఁడు హరియుఁ బురప్రవేశంబుఁ

గావించి సేసిరి కడుసంతసమున.
గురులచేతన నసుజ్ఞఁ గొని శుభలగ్న
మరయించి పెండ్లికి నఖిల వస్తువులు
సమకూర్చి బాంధవసమితి రప్పించి

—: శ్రీరుక్మిణీదేవి వివాహము :—

విమలమణిస్తంభవివిధశిల్పముల 240
వెరవుగాఁ బెండ్లికి వేది దీర్పించి
పరవుగా ముత్యాలపందిలిఁ బెట్టి
ఘంటామృదంగమంగళతూర్యరవము
లింటింట మ్రోయఁగ నెల్ల వీథులను
కనకతోరణములుఁ గలువడంబులును
కనకకుంభంబులుఁ గర మొప్ప నెత్తి
కస్తూరిచందనగంధసారాది
వస్తువిస్తారధూపవాసనలొలయ
నండలంబులును నందండ పంపించి
నందాదిగోపబాంధవుల రప్పించి
దేవతాతిథిగృహదేవతార్చనలు
గావించి రేవతీకాంతయుఁ దాను
తరమిడి యయ్యశోదయును రోహిణియు
హరిపరిణయంబున కాత్మల నలర
శతకోటికందర్పసన్నిభమూర్తి
యతులితశృంగార మంగీకరించె.
కంతుబాణంబునఁ గడిగినభంగి
కాంతమైనార్పి సింగారించి తెచ్చి

తనరారు గృహదేవతలయొద్ద నిలిపి
యనుపమంబగులగ్న మాసన్నమైన
సాందీపనియమిత ద్విజోత్తములుఁ
జెంది పుణ్యాహంబు సేయించి రంత.
ఆనకదుందుభి హలపాణియుగ్ర
సేన నందాదులుఁ జెలులుఁ జుట్టములు
వలనొప్ప విప్రభూవర వైశ్యశూద్రు
లెలమి మహోత్సవం బేపారుచుండఁ
గొమరారు నప్పసిఁడికుడుక నక్షతలు
నమరంగఁ దలఁబ్రాలు నఖిలవస్తువులుఁ
బసిఁడిపళ్లెరముల బహుభంగిఁ బూనిఁ
రసికత మీరి పేరంటాండ్రు పాడ
నాలోన రుక్మిణి సంబుజోదరునిఁ
బ్రాలపోంగుల మీఁదఁ బరగంగ నుంచి
తెరవట్టి సౌభాగ్య దివ్యవస్తువులుఁ
గరముల నునిచి మంగళరావ మెలయు
నాయెడ ఘడియార మరసి దైవజ్ఞు
లాయతమాయత మని ప్రీతిఁ బలుక
శుభలగ్నమరుదేర సుముహూర్తమనుచు
నభినుతులొనరించె నమరసంఘంబు;
తెరయెత్త ముఖచంద్రదీప్తులు వొలయ
యిరువురు నొండొరులీక్షించి రంత;
హరిచూడ్కి సతిచెక్కుటద్దంబులందుఁ
గరమొప్పు పత్రరేఖలభంగి నమరె;
వనితచూపులు హరివక్షంబు మీఁదఁ

బెనుపార నీలాలపేరులట్లుండె ;
సురభూరుహము మీఁద సురవల్లి నిగుడి,
విరులు రాల్చినభంగి వెలఁదొప్ప నక్క
పరువడిచేఁ దలఁబ్రాలొప్ప బోసె ;
కరమర్థి హరి కరగ్రహణంబు సేయఁ
గలితమౌ వందిమాగధరావములును
జెలువారు సద్విజాశీర్వాదములును
మంగళపాఠకసహితవాక్యములుఁ
నింగి ముట్టగను ఘూర్ణిల్లె నంబుధులు.
అంతహోమాదికృత్యము లెల్లఁ దీర్చి
సంతోషచిత్తుఁడై శౌరి పెంపొందె.
అనుపమ భక్ష్యభోజ్యాన్నపానములఁ
దనిపి యందఱికిని దగకట్ట నిచ్చి
నందయశోదల నయవాక్యస్తు
సందోహములఁ బ్రీతి సలిపి వీడ్కొలిపె ;
శోభనదినములు సొంపార దీర్చి
యాభామినియుఁ దాను నంబుజోదరుఁడు
కేళిహర్మ్యములందుఁ గృతకాద్రులందు
శైలసానువులందు సరసులయందు
వైదర్భితో రతివల్లభకేళి
నాదట సుఖలీలలందె మురారి.

—: ప్రద్యుమ్నుని జననము :—

అటనొక్క యేడాది కబల రుక్మిణికిఁ
బటుతరంబైన గర్భశ్రీవహింప

మగువకు ఘృతకశీమంతోత్సవంబు
నెగడింపఁ దొమ్మిదినెలలు నిండుటయు;
హరఫాలనయనాగ్ని నడఁగిన మరుఁడు
హరికిని రుక్మిణియందు ప్రద్యుమ్నుఁ
డనుపేర హరి యవతారభేదమున
జనియించెనో యన! జన్మించె తనయుఁ
డాపుత్రుఁ గనుగొని యతిగౌరవమున
నేపార సంతోషమొసఁగి వర్తిల్ల;

—: పురిటింటిలోనుండి ప్రద్యుమ్నుని శంబరుఁడపహరించుట :—

" మువ్వంటుదినమయ్యె! ముద్దులపట్టి
నెవ్వఁడో కొనిపోయె నింటిలోనుండ!"
అని మహారోదన మటుసేయ శౌరి
విని సంభ్రమించి యవ్విధమెల్ల మున్నె
యెఱిఁగిన వాఁడయ్యు నెఱుఁగనియట్లు.
వెఱఁ గంది నలుగడ వెదకంగఁ బనిచె. 280
వదలకఁ దన పూర్వవైరంబుఁ దలఁచి
యదయుఁడై శంబరుండను దైత్యవరుఁడు
కొనిపోయి జలధి నక్కుమరుని వైచి
చనియె, నాశిశువు మత్స్యముమ్రింగె నంత.

— సముద్రములో వేయఁబడిన బాలకుని
మత్స్యమొకటి మ్రింగుట :—

ఆనావికులు వల నమ్మీను దిగిచి
కానుక యిచ్చినఁ గని శంబరుండు

యడబాల కొప్పింపుమని పంచె, వాఁడు
తడయక యమ్మీను దళనంబు సేయఁ
గడుపులోనున్న చక్కని కుమారకునిఁ
గడువేడ్క నాదైత్యకాంతకొప్పించె ;

—:మాయావతి ప్రద్యుమ్నకుమారుని మక్కువతోఁ బెంచుట:—

నంతమాయావతి యాపుత్రుఁ గాంచి
సంతసంబునఁ దేలి సౌమనస్యము
నాపుత్రు శుభ రేఖలంతరంగమున
నాపోకఁ గనుఁగొను నందంద సొక్కు
నక్కున నిడు ముద్దులాడుఁ న్నిచ్చ
జిక్కకౌఁగిటఁ జేర్చు చేష్టలు మఱచు
నిరీతిఁ బెంచగా నెలమి కందర్పుఁ
డారూఢయవ్వనుఁడై చూడ నొప్పె ;
ఆలోలమదనుని యాకారసరసి
నాలోలనయన మాయావతి మునిఁగి 290

— మాయావతి ఆరూఢయౌవనుఁడగు ప్రద్యుమ్నుని
గాంచి మోహించుట .—

రతికాస సేసి గౌరవము బోనాడి
చతురత గతులను సరసభావమున
నాపడఁతి యొకనాఁడతిరహస్యమున
పైపడి పట్టిన భావజుండలిగి
" కటకటా ! ఈపని గర్హణంబనక
నిటు సేయఁదగునమ్మ ! ఇందీవరాక్షి !
తల్లివి నీవు నీతనయుఁడ నేను

చెల్లునే పాపంబు సేయంగ నీకు?
ఎక్కడ వినఁజూడమిట్టి దుర్నీతి
నెక్కడఁగలిగె! నీవెవ్వతెవు" నుండు;
హరికిరుక్మిణికిని యవతరించుటయు
నెఱిఁగి శంబరుఁడు తానిందుఁ దెచ్చుటయు
జేరిన చందంబుఁ జెప్పి, వెండియును
నారామ భావజు నల్లన పలికె.
"రతినేను నాపుష్పరథుఁడవు నీవు
ప్రతిలే యాదిదంపతులము గాన
వీఁడొక గతిగాదు వీని జ్రించి
దండిమై మనము వోదము ద్వారవతికి.
ఇతఁడు మా[illegible] విధంబెఱుఁగు నీతనికిఁ
బ్రతిలేని విద్యలభ్యాసంబు సేయు;"
మనుచు మాయావతి యమ్మాయవిద్య
మనసిజునకు నిచ్చె మంత్రయుక్తముగ
ప్రద్యుమ్నుఁడంత నాపడఁతిచేఁ బెక్క
విద్యలు నేర్చి యావెలఁదియుఁ దాను
ధ్రుతిఁబూని వర్తింపఁ దెలిసి శంబరుఁడు

—: శంబరప్రద్యుమ్నుల యుద్ధము :—

నతివేగమునను మహాగ్ర[illegible]ంబొదవ
మదనుఁ దె[illegible]టార్ప మద[illegible]పచారించి
గదఁగొని లయకాలకాలుఁడోఁ యనఁగఁ
బఱతెంచి వైచిన భవజుండలిగి
యుఱక యాతని వక్షమురుముష్టిఁ బొడిచె;

వాఁడు మహాశక్తి వైచిన మరుఁడు
పొడిగాఁగ నడిద్రుంచెఁ బుడకచందమున.
యప్పుడయ్యసుర మహాబలంబొదవ
నుప్పరంబెగసి పైనురగమై పడిన
గరుడుఁడై యాపాము ఖండించెమరుఁడు ;
తిరుగక దనుజుఁడు గిరుఁడై పేర్చి
వనదమైఁ బాషాణవరుషంబుఁ గురియ
ననిలుఁడై విరియించె, నద్రియై పడిన
కులిశమై దునుమాడె, కొంకక వాఁడు
కలుషించి కేల ఖడ్గము నెత్తుకొనుచు
బలువిడిఁ గవిసిన భావసంభవుఁడు
తలఁ ద్రెవ్వవేసె నుద్ధతకోపుఁడగుచు,
దేవసంఘములార్చె దివిఁ బుష్పవర్ష
మావిష్ణుతనయుపై నందంద కురిసె.

—: ప్రద్యుమ్నుఁడు సతితోఁగూడ ద్వారవతికి వచ్చుట :—

అసుర నీగతిఁ దెగటార్చి, వానింటి
వసురత్నభూషణావళులెల్లఁ గొనుచు
నంతరిక్షంబున నాద్వారవతికిఁ
గాంతాసమేతుఁడై కంతుఁడేతెంచె.
అంతట బురజనులందఱుఁ జూడ
నతంత శౌరి గృహాంగణమున నిలువ
వైదర్భి దగ్గఱవచ్చి యీక్షించి
యాదవాన్వయజాతు నాజానుబాహు
నీలనీలాంగు నున్నిద్రాంబుజాక్షు

బాలభానుప్రభా ప్రతిమానవస్త్ర
హారకుండలకిరీటాకల్పకలితు
నారాయణాత్మజు నారీసమేతుఁ
గనుఁగొని కృష్ణుగానోవు ననుచు
ననుమానమునుఁబొంది యాకాంత పలికె.
"సుందరాంగుండేరి సుతుఁడకో! ఈతఁ
డెందుండి వచ్చెనో! ఎవ్వఁడో! ఇతని
నేయమ కనియెనో! ఈ కుమారకుని
యేయింతి నోచెనో! ఇతని కౌఁగిటికి!"
అనిపల్కి తనకన్న యర్భకుఁ దలఁచి
స్తనములఁ జేప బాష్పములుబ్బ నేలఁ
జెంద "నేఁ గాంచిన శిశువు ప్రాణంబు
లిందాక నుండిన నింతె కాకున్నె!"
హరియెడ నాతని యంగంబు సొబగు
మెరమెరఁదోఁప నర్మిలి పేర్మిమాన
డన వసుదేవుఁడు హరియును బలుఁడు
జనుదేర దేవకీసతులును దాను
మారుని యాకార మహిమ వీక్షింప;
నారదుండేతెంచి నలినాక్షుఁ గాంచి
యెసఁగ బాలుని పురిటింటిలోనుండి
యసురయెత్తుకఁబోయినది యాదిగాఁగ
చెప్పి నీపుత్రుఁడు చిత్తజుండితఁ
డిప్పొలంతుక కోడలది రతిదేవి
యనిచెప్పి నారదుండరుగ నందఱును
మనముల సంతోషమగ్నులైరంత.

కడు వేడ్క రుక్మిణి కదియంగ వచ్చి
కొడుకుఁ గోడలి నెత్తుకొని కౌఁగిలించి
వసుదేవ దేవకీవనజాక్షహలుల
కొసలార మ్రొక్కించి యింపులఁ బొదలె.
పురిటింటఁ జెయిదప్పి పోయిన కొడుకు
మరలి యిన్నేండ్లకు మగువఁడై దాను
నేతెంచె హరిభాగ్య మెట్టిదో! యనఁగఁ
జాతుర్య సుఖలీల సలిపె మురారి.

—: సత్రాజిత్తుని వృత్తాంతము :—

అంత సత్రాజిత్తుఁడను రాజవృషభుఁ
డెంతయు భయమంది యిందిరా విభుని
కాస్యమంతకముతో నమృతాంశుమండ
లాస్యక నిచ్చెదమని చెప్పుటయును
వెఱఁగొంది యారాజు వెన్నుని కేల
వెఱచి యన్మణితోడ వెలఁది నట్లిచ్చె
నాకథఁ జెప్పవేయని వేఁడ శుకుండు
ప్రాకటంబుగఁ గురుప్రవరుతో ననియె.
అనఘ! సత్రాజిత్తుఁడను ధరాధీశుఁ
డినుఁగూర్చి తపమాచరింప నాతనికి
మెచ్చి వరంబిచ్చె మిహిరుండు వేఁడ
నిచ్చె స్యమంతాఖ్య నెసఁగు రత్నంబు
నామణి వక్షంబునం దొప్పఁ దాల్చి
తామరసాప్తుఁడితండకో! యనఁగ
ధరణి నేలుచునుండి ద్వారకాపురికి

నరుదెంచి యొకనాఁడు హరిఁజూచు వేడ్క
సరసిజసఖుఁ డేల చనుదెంచె! ననుచుఁ
బురము వారెల్ల నద్భుతమంది చూడ
శౌరిగేహమునకుఁ జనుదేర, కృష్ణుఁ
డారాజు మన్నించి యర్థిఁ బూజించి
యొకకొన్ని నెలలుండి యొక్కనాఁడతని

—: శ్రీకృష్ణుఁడు సత్రాజిత్తుని స్యమంతకమణిని యాచించుట :—

నకుటిలచిత్తుఁడై యబ్జాక్షుఁడనియె;
"ఈ రత్న మిమ్ము నీకేవస్తువైనఁ
గోర నీకిచ్చెదఁ గొనుమన్న" నృపతి
"కనకంపుమాడలుఁ గడఁగి నిచ్చలును
ననిమిది బారువులిచ్చు నీరత్న
మెవ్వరిచే నున్న [1]నీతిబాధలును,
జివ్వాయు దురితముల్ [2]సంశవు నరుల
నినదత్తమీరత్న మీనోప" ననుచు
ధనలోభమున బత్తెఁ దగువాఁడు దన్ను
నడిగిన వస్తువు నడఁచి యీనేర
కడలిన దుఃఖార్తులగుటెందు నరుద!

—: సత్రాజిత్తు ప్రసేనునకు మణినిచ్చుటయు, వాఁడు వేటకుఁ బోవుటయు: —

వనజాక్షునకు నీక వంచించి రత్న
మనుజునికిచ్చిన నాప్రసేనుండు 350

---

[1] నీతిబాధలుండుగు [2] దురితంబు

నామణి ధరియించి యశ్వంబునెక్కి
కామించి యడవి కొక్కఁడు వేఁట వెడలి
మృగముల నొంప నమ్మేదినీవరుని
మృగరాజు చంపి యామిషశంక నతని
మెడనున్న రత్నమర్మిలిఁ గొంచు కొండ
పడలోని కరుగంగ భల్లూకవిభుఁడు
యాకేసరినిఁ ద్రుంచి యామణిఁ గొంచుఁ
బ్రాకటంబుగ మహాభవనంబు సొచ్చె.
అంత సత్రాజిత్తుఁ డనుజుఁడు రామి
కెంతయుఁ జింతించి యిచ్చలో వగచె.

—: సత్రాజిత్తు శ్రీకృష్ణుడు మణి నపహరించెనని సందేహించుట :—

"కటకటా! అడవి కొక్కరుఁడునుఁ బోయెఁ
గుటిలత నెవ్వరు గూల్చిరో గాక!
తనకు నమ్మణి యీని తెవ్వన శౌరి
మనప్రసేనుఁ బట్టి మడియింపఁబోలు!
అతఁడేల లోబడు నన్యులచేత!
ఇతరులీసాహసం బేల కావింత్రు?
అడిగిన యీనేరక నుజన్ముఁ గోలు
పడితినక్కట!" అని పలవింపుచుండ
విని పౌరులెల్లను విష్ణుని దలఁచి
యనుమానపడుచుండె నామాటలెఱిఁగి
యపరిమితజ్ఞాని యగు శౌరి యట్టి
యపకీర్తి నెబ్భంగి నడఁగింతు ననుచు

నడవికిఁ దను బౌరులందఱుఁ గొలువఁ

—: శ్రీకృష్ణుడపవాదమును సహింపక మణిని వెతుకుటకై యడవికిఁ బోవుట :—

కడువేగ నరిగి సింగముచేతఁ బడిన
హయముఁ బ్రసేనుని యచ్చోటఁ గాంచి
రయమున సింహనిర్గమనమార్గమునఁ
జని ఋక్షవిభుచేతఁ జచ్చినసింహ
మును గాంచి పురజనంబుల కెల్లఁ జూపి
యాగుహావాకిట నందఱ నునిచి
వేగ శ్రీకృష్ణుఁడా వివరంబు సొచ్చి

—: శ్రీకృష్ణజాంబవంతుల సమావేశము. —

చనె; జాంబవంతుని సదనంబు నందుఁ
దనరారు సఖి నునుతల్పంబు మీఁదఁ
దనయ నందిడి దాది దానికి రత్న
మును నయంబునఁ జూపి యాడింప, కృష్ణుఁ
డరుదేరఁ బొడగాంచి యదరి యేడ్చుటయుఁ
బరుసత భల్లూకపతి యేఁగుదెంచి

—: శ్రీకృష్ణజాంబవంతుల యుద్ధము :—

యట్టహాసము సేసి హరిఁ గిట్టి ముష్టి
ఘట్టనంబులఁ బాదఘాతల నొంపఁ
గడఁగి మాధవుఁడు నిర్ఘాతంబు వోని
పిడికిటఁ బొడిచిన బెదరక జాంబ

వంతుఁడు మురవైరివక్షంబుఁ బొడువ
నంతకాకారుఁడై హరివానిఁ దాఁకె.
ఇరువురు నీరీతి నిరువదిదినము
లురువడిఁ బోరాడి యొగి కైటభారి
భల్లూకపతిగుండెఁ బగులంగఁ బొడువ
నొల్లనొల్లన వ్రాయి యురుమూర్ఛఁ దెలిసి
యేయుగంబులయందు నీరీతిఁ బోడరి
యకిర్వదినాళ్లు బవరంబు సేయ
నెవ్వరునకుఁ జెల్లు తఁగింత సేసె
నెవ్వరొకో! అని యుచ్చలోఁ దలఁచి
యంబుజోదరు నట నాత్మలోఁ దెలిసి
జాంబవంతుఁడు భక్తి సాష్టాంగ మెఱఁగి
చేతులు మొగిడించి శిరసునఁ దాల్చి
యాంతరప్రీతి నిట్లని సన్నుతించె.
"దేవ! జగన్నాథ! దేవేంద్రవంద్య!
గోవింద! కృష్ణ! ముకుంద! సర్వేశ!
నీవాదిమూర్తివి నిగమార్థవిదులు
భావించి కనియెడి పరమాత్మవీవ!
పొరిపొరి బ్రహ్మవై పుట్టింతు జగము!
హరిమూర్తివై నీవ యనిశంబు బ్రోతు!
హరుఁడవై యడగింతు వఖిలభూతములఁ
బరమాత్మ! నీలీలఁ బ్రణుతింప వశమె?
దశరథాత్మజుఁడవై ధరణిఁ బాలించి
దశకంఠు గెలిచి సీతాదేవిఁ దెచ్చు
శ్రీరాముఁడవు నిన్నుఁ జింతింప మఱచి

వైరంబు గొని పోరి వంచితు నైతి
నాతప్పు సైరించి నన్ను మన్నించు
నీ తత్త్వ మెఱుఁగంగ నేర్తునే" యనిన
"నాతోడ నిరువది నాళ్లు పోరాడ
భూతేశునకునైనఁ బోలునే యందుఁ
బెద్దవు నీవు నాపిడికిళ్లు దాఁకి

—: శ్రీకృష్ణుఁడు జాంబవతీకన్యను బరిగ్రహించుట :—

తద్దయు నొచ్చె నీ తనువంచుఁ" బలుక
[1]సరసిజోదరుఁడు ఋక్షునకిట్లనియె.
"ధరణిపై నిస్యమంతక నిమిత్తమునఁ
బరపైన యపకీర్తి పాటిల్లె నాకు;
నేపార నీరత్నమిచ్చి సంప్రీతి
వేపంపు" మనుటయు విని భల్లుకేశుఁ
నామణి నర్పించి యాత్మసంజాత
వామలోచన జాంబవతినిచ్చి హరికిఁ
బ్రణమిల్లి "ఈకన్యఁ బత్నిగా నేలు
ప్రణవాత్మ!" అనిపల్క పద్మాక్షుఁడతని
మన్నించి కన్యకామణితోడ మణిఁ
గ్రన్ననఁ గైకొని కదలి యేతెంచె.

—: బిలద్వారమందుండిన పౌరులు పురమును జేరి
శ్రీకృష్ణుఁడు మడిసెనని చెప్పుట :—

చెన్నార వెన్నుని సేవించి వచ్చి

---

1 ఒకేపాద మున్నది.

మున్ను బిలద్వారమున నున్న పౌరు
లాకంజలోచనుఁడా పెక నడఁగి
రాఁగన్న బెగడి పురంబున కరిగి
యా త్ర నెఱిఁగింప నఖిలబాంధవులు
దేవకియును వసుదేవుఁడుఁ గలఁగి
దేవతాగణముల ద్విజలోకతృప్తిఁ
గావించిరంత; లోకముల లోచనుఁడు
ద్వారకాపురి సొచ్చి తన నుగ్రసేను
నారూఢగతిఁ గాంచి యంతయుఁ జూడఁ
బ్రీతి సత్రాజిత్తుఁ బిలిచి ప్రసేనుఁ
డాతల వని మృతుఁడైన చందంబు
మఱి జాంబవంతుఁడు మణి హరించుటయు
నఱియ నాతఁడు కయ్యమాడిన తెఱఁగు
నచ్చుగా నెఱిఁగించి యతనికారత్న
మిచ్చి మనోవ్యథ నెడలె మురారి.
ఉత్తములగు వారికొక నింద వొడమ
నుత్తలపడి తీర్ప కోర్తురే కలుష!
అంత సత్రాజిత్తుఁ డమ్మణి దాన
వాంతకుచేఁ గొని యంతరంగమున
సిగ్గును దుఃఖంబుఁ జిడిముడిపాటు
నగ్గలంబొదవ నిట్లని విచారించె.
“ అక్కటా! శ్రీనాథు నఖిలలోకేశు
నక్కటి నిందించి నృపకోటిలోనఁ
బాపంబు సేసితిఁ బద్మాక్షుచిత్త
మేపాటి నొచ్చెనో యేమిగాఁగలదో!

హరిమానసము రోషమడఁగెడు నట్టి
వెర వేదియో యని విన్నఁబాటు నొంది

—. సత్రాజిత్తు సత్యభామను శ్రీకృష్ణునకు భార్యగా నర్పించుట :—

తనకూఁతు సత్య నుత్తమగుణాభరణఁ
దనరార గై సేసి తనవారుఁ దాను
మణితోడఁ గానుకనీమణి నొప్పు నిచ్చి
యణిమాదిగుణపూర్ణుఁడగు హరి కనియె.
"పరమేశ! నాకూర్మిపట్టి యీకన్యఁ
బరిణయంబై రవిప్రభ నొప్పుమణియు
ధరియింపు" మన్న మాధవుఁడా నరేంద్రుఁ
గరుణించి నెమ్మోముఁ గనుఁగొని పలికె. 410
"అరులు మిత్రులు నాకు నరయంగ లేరు
పరమాప్తుఁడవు మాకుఁ బావనచరిత!
ఈనాతి నిమ్ము నాకిమ్మహారత్న
మేకొల్ల నేనీకు నిచ్చితి" ననుచు
నాతని కర్పించి యాసత్యభామఁ
బ్రీతిని బెండ్లాడె పీతాంబరుండు.
సత్యభామయుఁ దాను సంప్రీతితోడ
నత్యుదాత్తసుఖంబు లందె మురారి.

—: శ్రీకృష్ణబలభద్రులు కరిపురంబునకు వెడలుట .—

ఆలోనఁ బాండవులట లక్కయింటఁ
గాలి చచ్చుట విని కాలక నుంట

తెలిసిన వాఁడయ్యుఁ దెలియని యట్లు
బలభద్రుఁడును దాను బయనమై కదలి
కరిపురంబున కేఁగి గాంగేయ విదుర
కురుపుంగవులఁ గనుగొని పాండు సుతులఁ
దలఁచి దుఃఖించి బాంధవులును దాను
కలిసి వర్తింప; నక్కడ నొంటియైన

—: శతధన్వుఁడు సత్రాజిత్తుని వధించి మణిని హరించుట :—

యక్రూరకృతవర్మలా కృష్ణుతోడ
నక్రుడౌ శతధన్వు వడిఁ జూచి పలికి
"రడరుచు సత్రాజితను వాఁడు నీకుఁ
గడఁగుచు యీనున్న కన్యయు హరికి
నిచ్చె నాతని రత్న మేవెంటనైన
పుచ్చుకొమ్మ" నుటయుఁ బోరి నొక్కరాత్రి
తనయింట నున్న సత్రాజిత్తు నిద్ర
దనిసి యుండఁగ మెడఁ దఱిగి వధించె.
తరుణులందఱు నేడ్వఁ దనరి యామణిని
హరియించె శతధన్వుఁ డట యింతలేక
సత్యభామయుఁ దండ్రి చావున కడలి
యత్యంతశోకాన నతని కాయంబుఁ
దైల పక్వముఁ జేసి తగుచోట నునిచి
యాలేమ కరిపురి కరుదెంచె నంత.

—: శ్రీకృష్ణుఁడు శతధన్వునిఁ జంపుట :—

ఆమాట విని కృష్ణుఁ డబల నూరార్చి

రాముఁడుఁ దానును రథ మెక్కి కదలి
నిరలాక్షిఁ దోడ్కొని ద్వారకాపురికి
నరుదేర శతధన్వుఁ డాస్యమంతకము
నక్రూరునకు నిచ్చి యతిజవాశ్వంబు
విక్రమంబున నెక్కి, హలియును దాను
పటురయంబున వానిపజ్జఁ దాఁకుటయుఁ
జటులత వాని యశ్వము జవం బెడలి
భరమోర్వకను బడి ప్రాణముల్ విడిచె
తురగంబు కూలినఁ దోరంపు భీతి
నాతఁడు కాల్నడ నరుగుటఁ జూచి
యాతతరయమున నరదంబు ద్రోలి
ఘనచక్రధారచేఁ గంఠంబు నఱికి
తనువెల్ల నరసి రత్నముఁ గాన లేక
"శతధన్వు నూరకే చంపితి మకట!
ఇతడు మహామణి నెందుంచినాఁడొ?
అరసికొందము గాక" యనిరథంబెక్కి
యరుదేర హలపాణి హరికిట్లులనియె

—: బలరాముఁడు మిథిలానగరమునకు వెళ్లుట ;
అచ్చట దుర్యోధనుఁడతని యొద్ద గదాయుద్ధ మభ్యసించుట :—

"ఈ మిథిలాధీశుఁడితఁడు నాసఖుఁడు
కామించి యారాజుఁ గాంచి వచ్చెదను
నీవు పొమ్మని" పల్కి నీలాంబరుండుఁ
వేవేగ మిథిలకు విచ్చేయ నతఁడు
యెదురేఁగి సీరికి నెంతయు వేడ్కఁ

జదురొప్ప దేవోపచారసత్క్రియలు
నతిభక్తిఁ బూజింప నతనిగేహమునఁ
జతురత నొకకొన్ని సంవత్సరములు
కలసి వర్తింప నక్కడ సుయోధనుఁడు
హలికడఁ బటుగదాభ్యాసంబు సేసె.

—: అక్రూరుని వృత్తాంతము :—

వనజాక్షుఁడును ద్వారవతికి నేతెంచి
తనరాదు మణి శతధన్వుని వద్దఁ 440
గానక యుండుటఁ గాంతకుఁ జెప్పి
పూని సత్రాజిత్తు భూమివర్యునకుఁ
బరలౌకికంబులు భక్తిఁ జేయించె.
అరయ నారత్నంబు యక్రూరుఁడెత్తి
కొనిపోయి వనభూమి కుశలియై యుండె.
అనఘమానసుఁడైన యక్రూరుఁ డరుగ
నాపట్టణంబున నఖిలమంత్రులకు
దూపిల్లె భయకష్టదుష్టరోగములు.
అని చెప్పుటయు విని యక్రూరుఁడెట్లు
ఘనపుణ్యుఁడయ్యె నకథఁ జెప్పుమనుఁడు ;
మున్నశ్వపాలుఁడు మొగి ననావృష్టి
ఖిన్నుఁడై కాశి కేఁగినఁ గాశిరాజు
హరువరంబునఁ గనె యమ్మృగాంశువదనఁ
దరలాక్షి కాందిని తన కూర్మిపుత్రి ;
ఈకన్నచే నన్ని(యూరి)బాధలును
శోకరోగాదులు సోఁకక యడఁగు ;

ఆకన్యఁ బ్రీతిమై యశ్వపాలునకుఁ
జేకొని వడిఁ బెండ్లి సేసి పంపుటయు
నానాతి వరియించి యఖిలదుఃఖములు
మాని సుఖించె నమ్మనుజవల్లభుఁడు.
ఆయింతి సుతుఁడైన యక్రూరుఁ డలిగి
పోయినకతమునఁ బుట్టె నీపాప

—: అక్రూరుని శ్రీకృష్ణుఁడు పిలిపించి బుద్ధులు చెప్పి మఱల వానికే మణిని ప్రసాదించుట :—

మనిచూచి శౌరి యా నక్రూరుఁ బ్రేమఁ
బనివడి దూతలఁ బంచి రప్పించి
యతనితో నొక్కనాఁ డతిరహస్యమున
శతదళనేత్రుఁడు చతురుఁడై పలికె.
"అడరి సత్రాజిత్తు నడఁచి మాణిక్య
మురవడిఁ గొంపోవ నొగి వెంటఁ దగిలి
శతధన్వు నూరకె చంపితి గాని
యతులితంబగు రత్నమణిని చేఁగాన
మక్కటా! శ్రీధనంబది పాడిగాదు
యిక్కువ జ్ఞాతులకిది యహితంబు
నీయింట నతని మానికముండ గాన
యీయధ్వరములు నీకిటు సేయఁగల్గె
నిది నాకుఁ బ్రియమన్న" నిందిరావిభుని
పదపంకజములకుఁ బ్రణమిల్లి యతఁడు
"గోవింద! కృష్ణ! ముకుంద! మురారి!
పావనగుణపూర్ణ! పద్మాయతాక్ష!

సర్వాత్మలందును జరియించు నిన్ను
సర్వేశ! యెఱుఁగంగఁ జనునయ్య నాకు"
అని పల్కి హరిచేతి కక్రూరుఁ డెలమి
తనరార నాస్యమంతక మిచ్చి మ్రొక్క.
శౌరి సంతసమంది జ్ఞాతులు చూడఁ
గోరి యారత్న మక్రూరున కిచ్చె!
"ఈకథవిన్న వారికీప్సితార్థములు
ప్రాకటంబుగ నిచ్చు భవబాధలుడుగు
నపకీర్తులడగించు నఘములఁ జెఱచుఁ
గపటంబులెడలు మంగళములు నిచ్చు"
నని చెప్పి మరియును నంబుజోదరుఁడు

—: శ్రీకృష్ణుఁడు ఇంద్రప్రస్థపురమునకు వెడలుట :—

తనరంగ నింద్రప్రస్థంబున కరిగె.
అఖిలలోకారాధ్యుఁడగు విశ్వగురుఁడు
సుఖతరంబుగఁ బాండుసుతుల నీక్షించి
సుదతి గొంతికి ధర్మసుతునకు మ్రొక్కి
కదియంగ భీమునిఁ గౌఁగిటఁ జేర్చి
నవ్వుచుఁ దనమ్రోల నమ్రులై యున్న
కవ్వడికవల నొక్కట నెత్తి ప్రేమ
నందఱి సేమంబులడుగంగ వార
లందఱుఁ బూజింప నానందమంది
గొంతియుఁ గృష్ణు నక్కునఁ జేర్చి దుఃఖ
మంతకంతకుఁ బేర్చి యార్తమై నేడ్వఁ
గరపల్లవంబునఁ గన్నీరుఁ దుడిచి
నరుడండఁ దన మేనయత్త నూరార్చి

ధర్మనందను గేలు తన కేలఁ బట్టి
యర్మిలి నిగుడ నిట్లనియె నాశౌరి.

—: శ్రీకృష్ణుఁడు పాండవుల క్షేమవార్తల నరయుట :—

"అక్కటా! దుర్మదులగు శత్రువులు
పెక్కుపాట్ల మిమ్ముఁ బెట్టంగ వినుచు
నొప్పగించిన యట్టులుంటిమి గాని
యప్పటప్పటికి మిమ్మరయంగ లేక
దైవంబుకతన నింతటి బాధలుడిగి
నేవిధంబునఁ బుణ్యలీలలోకములను;"
అనవుఁడు ధర్మరాజా కృష్ణుఁ జూచి
వినయబాంధవములు వెలయ నిట్లనియె.
"అనఘాత్మ! నీ మర్మమరయక యున్న
మనసేర్తుమే మేము మర్త్యులలోన?
తల్లియుఁ దండ్రియు దైవంబు గురుఁడు
నెల్ల బాంధవులును నల నీవె మాకు!
ఈలోద్దిపాక్కల నిహపరంబులకు
మాకెవ్వరున్నరు? సాధుకైటభారి!"
అనుచు మజ్జనభోజనాది సత్కార
వినయోపచారాది విధులఁ బూజింప
హరియుఁ బాండవులును నన్యోన్యమైత్రి
నురుతరంబుగ నుండ నొకయేఁడు చనియె.

—: శ్రీకృష్ణుఁడును పార్థుఁడును వేటకై వెడలుట :—

అత్తరి నొకనాఁడు హరియుఁ బార్థుఁడును

చిత్తాబ్జముల వేడ్క చిగురులు వొడమ
వాయువేగములైన వాజులఁ బూని
యాయుధపూర్ణమగు రథంబెక్కి
యగణితసారమేయావళితోడ
మృగయులాయుధశక్తి మెఱసి తోనడువఁ
గాకోలభీకరకాకోదరంబుఁ
గాకఝిల్లికము భీకర వకులము
నపరిమితాభీలహర్యక్షకులము
కుపితగోలాంగూల లా లంబు
కరితుండఖండితఘనపిప్పలంబు
వరతపఃపరికీర్ణపల్లవస్థలము
ప్రకటితకుంజరవ్రాతకంటకము
వికృతభల్లవ్యాఘ్రవృకసమూహంబు
నగు మహారణ్యంబు నందంద చొచ్చి
మృగయానురక్తులై మెలఁగి యాలోన
వలలొగ్గి తెరలొత్తి వరభటోత్తములు
బలిసి కొమ్ములనుండి పదిలమై నూఁద
కురఁగఁ గిటివ్యాఘ్రభల్లసారంగ
కరిసింహశరభఖడ్గకలులాయములు
గండభేరుండాది ఘనమృగాదులును
దండిమైఁ బరవర్వఁ, దగిలి యుచును
గుక్కలవిడుచుచుఁ గో పెన్వాలలు
నెక్కునఁ జుట్టియు నిబిడాస్త్రసమితిఁ
బొలియించియును మృగంబులఁ గీటణంచి
యలసికృష్ణార్జును లర్కకన్యకకుఁ

జనుదెంచి శీతలజలమాని తీర
మునఁ దరుచ్ఛాయ నిమ్ముల విశ్రమింప;

—: కాళిందీపరిణయము :—

రక్తాబ్జపదతలరాజీవవదన
మౌక్తికమణిదంత ఘన నవయన
పులిననితంబ కంబుసమానకంఠ
యావర్తనాభ రథాంగవక్షోజ
శైవాలరోమసంచయ బిసపాణి
యననొప్పు కాళిందియను వరారోహ
చనుదెంచి కృష్ణుని సన్నిధి నిలువ;
వనితసౌభాగ్యలావణ్యచాతుర్య
మనిమిషనేత్రుఁడై హరిచూచెనంత,
నరుఁడింతిఁ గనుఁగొని "వనజాక్షి! ఏఁటి
కరుదెంచితీ వెవ్వాని పల్కుటయును,
మురిపెంపు సిగ్గును మోమున బెరయఁ
దరలాక్షిగోచులు దనర నిట్లనియె.
"కాలాత్ముఁడగు సూర్యకన్యక నేను
కాళిందియనుదానఁ గమలాక్షుఁ గూర్చి
తపమాచరింతు నీతటమున, వేఁట
నెపమున(నేతెంచు) నీరజోదరుని
కామించి వచ్చిన కార్యమంచనిన;
ఆమెను మన్నించి హరి తోడుకొనుచు
శరిపురి కేతెంచి కాళిందికన్యఁ
బరిణయంబై యొప్పెఁ బద్మలోచనుఁడు.

అర్జును రథసూతుండై తోడువచ్చి
నిర్జరాధిపునాజ్ఞ నెదరి ఖాండవము
హుతవాహునికి నాహుతిగా నొనర్చి
యతనిచే గాండీవమనుపేరి ధనువుఁ
దఱుగని యమ్ములుఁ దరుచరధ్వజము
వఱలెడు రథమును వాజులుఁ దెచ్చి
నరునకు నిచ్చె; నానరుచేత మయుఁడు
దరికొను ఖాండవదహనంబుఁ బాసి 50
బ్రదికి సభామంటపంబును గట్టి
గదయు శంఖమునిచ్చి కడుభక్తి నరిగె.
హరియును రథమెక్కి యతివయుఁ దాను
దరమిడి చనుదెంచె ద్వారకాపురికి;
సాత్యకి నరుతోడ శస్త్రాస్త్రవిద్య
నత్యుదాత్తత నేర్చి హరిఁ గొల్వవచ్చె;
హరియుఁ గాళిందియు నసమాస్త్రకేళి
సరససౌఖ్యక్రీడ సలిపిరింపొంద.

—: మిత్రవిందాపరిణయము :—

వారక నాలో నవంతిభూపతులు
వీరులు విందానువిందులు ప్రేమఁ
దమ ముద్దుచెలియలి ధవళాయతాక్షి
విమలేందువదన సంవ్రీడనిదాన
నారూఢలీల స్వయంవరోత్సవము
గారవంబునఁ జేయగాఁ గృష్ణుఁ డెఱిఁగి
చని భూపతులనెల్ల జడిసిపోఁద్రోలి

వనితఁ దోడ్కొని వచ్చె ద్వారకాపురికి

—: సత్యాపరిణయము :—

అగ్నిజిత్తుండను నారాజుతనయ
నగ్నిజిత్తాఖ్య నాయబ్జ చనుఁడు
కడువేడ్కతోఁ బెండ్లి గానిచ్చఁ గోరి
కడఁకఁ గోసలపతికడ కేఁగె నతఁడు.
కొనకొని హరి నెదుర్కొని తోడుకొనుచుఁ
జని యిష్టపూజల సంప్రీతుఁ జేసి
"కారుణ్యగుణపూర్ణ! కల్యాణశీల!
వారిజోదర! లోకవంద్య! శ్రీకృష్ణ!
నాయింటి కరుదెంచి న్నున్నించి
తే. యుగంబులయందు నేఁ గృతార్థుండ
నేఁటివిచ్చేసితి రెరిగింపు" మనినఁ
దామరసాక్షుఁడాతనికిట్లు జెప్పె.
"నీకూఁతు సత్య నున్నిద్రాంబుజాక్షి
మాకు నిమ్మ"నిన నమ్మనుజేంద్రుఁ డనియె.
"శౌరి! నీవు మాయింటి యల్లుండవౌట
పరమకౌతుకము మాబంధులకెల్ల
నీపట్టణంబున నేడు శాశ్వతము
నేపారు నురు వృషభేంద్రంబు లిట్లు
శాతశృంగోత్తుంగ చటులసత్త్వమున
భూతలాధీశులఁ బొలియించుచుండు
వాని నేడింటిని వసుధపైఁ గూల్చు
వానికిఁ గాని యీవనిత నీననుచు

కాక వెఱ్ఱితనమున నున్నాఁడ గాక
యకలంక! నీకంటె నధికులు గలరె?
ఈకొని యుంకువ యిడ్డి యొంటొల్ల
నీకసాధ్యంబేది? నీరజోదరుఁడ!
అసిలోన నాఁబోతు లన్నింటి నడఁచి
పినుపార "కన్యఁ బెండ్లిఁగమ్మ"నిన;
వారి యేడురూపుల నాఁబోతుఁ గమిసి
పరువడి లేఁద్రాటఁ బట్టి బంధించి
ధరఁ గూల్చి పేర్చిన దైత్యారిఁ జూచి
పురజనులద్భుతంబును బొంది చూడ
నాపౌర నులంబుజోదరుని
నాపుచెంగలవ సాటిదిఁ బూజి ప
నీకృష్ణుఁ డిట దాని నేతెంచి పొందు
నీకన్యసౌభాగ్య మెట్టిదో యనఁగ!
శుభలగ్నమునఁ దేర సుందరీతిలక
నభినవంబుగఁ బెండ్లియయ్యె మురారి.
అతిసంభ్రమంబున నాకోసలేంద్రుఁ
డతిశయంబుగఁ గన్యకరణంబు గాఁగఁ
బదివేలు గోవులఁ బదివేలు కరుల
విదితంబుగా మూఁడువేల యింతులను
జటులవాహముల వింశతిసహస్రముల
పటుశతాంగంబులు పదివేలనిచ్చి
యనిచి పుత్త్రికఁగ నంబుజోదరుఁడు
వనితఁ దోడ్కొని ద్వారవతికేఁగుదెంచి
సత్యయుఁ దానును సౌభాగ్యలీల

సత్యాద్యష్ట సుఖంబందె మురారి

—: శ్రీకృష్ణుఁడు భద్రనులక్షణను వివాహమాడుట :—

ఘాని కేకయరాజపుత్రిని భద్ర
మేనత్తకూఁతు నర్మిలిఁ బెండ్లియయ్యె.
మరి స్వయంవరమున మద్రదేశతనయ
నరమి లక్షణఁ బెండ్లియయ్యె మురారి.
వఱలు రుక్మిణి జాంబవతి సత్యభామ
మెఱయు కాళిందియు మిత్రవిందయును
సత్యయు భద్రలక్షణయును ననఁగ
సత్యాద్యష్ట భామలయ్యెనమండ్రు
పట్టపుదేవులై భాసిల్లుచుండ
నెట్టన నరకుని నిర్జించి శౌరి
నెలఁతల పదియాఱువేలను దెచ్చి
యెలమిఁ బెండ్లయ్యె నంచిట్లు సెప్పఁగయు;
నరకుఁడెవ్వఁడు? వానినలినాక్షుఁడేలఁ
బరిమార్చె? నెక్కడి కడఁతులు వారు?
ఈకథ నెఱుఁగింపుమని వేఁడుటయును
జేకొని శుకయోగి చెప్పంగఁ దొడఁగె.

—: నరకాసురుని వృత్తాంతము —

ధరణీసుతుఁడు నుద్ధతబాహుబలుఁడు
నరకాహ్వయుండను దానవకులేశ్వరుఁడు
వరశక్తిమహిమ దుర్వారసత్వమున
ధరణిపైఁ గలరాజతతి నెల్ల నోర్చి

తనశాసనంబులఁ దగనిల్పి యంతఁ
దనివోక యతిలోకద్రోహుఁడై నడచి
యమరాధిపతిఁ గెల్చి యగ్ని నోడించి
శమనుని గెల్చి రాక్షసుఁ బారద్రోలి
వరుణుగర్వము మాన్పి వాయువుఁ బఱపి
పోరి కుబేరుని ద్రోలి భూతేశుఁ గిట్టి
వనధీశుపాశంబు వజ్రివజ్రంబు
ధనదుని పెన్నిధుల్ తనసొమ్ముగాఁగ
నదితికుండలములు హరియించి యెందు
నెదురెవ్వరును లేక యేపు దీపించి
ప్రాగ్జ్యోతిషంబుగాఁ బరఁగు (దుర్గాన)
దిగ్జేయశక్తి వర్తింపుచో నంత;

—. దేవేంద్రాదులచేఁ బ్రార్థింపఁబడి శ్రీకృష్ణుఁడు నరకునిపై దండెత్తుట :—

దేవేంద్రుఁడును సర్వదిక్పాలకులును
గోవిందుతో నర్థిఁ గూడి చెప్పుటయు
విని సత్యభామతో విహగంబు నెక్కి
చనుదెంచి ప్రాగ్జ్యోతిషము మీఁద శౌరి
గిరిదుర్గమంబు నగ్నిపరీతమగుచు
మురమంత్రబహుపాశములఁ జుట్టివచ్చి
పరులకభేద్యమై బరగు నప్పురికి
నరుదెంచి పాంచజన్యధ్వాన మెసఁగ
నార్చిన నతిభీమనార్చులు నిగుడ
పేర్చి మిన్నందిన భేదింపరాక

హరి శార్ఙ్గమెక్కిడి యయ్యగ్నిఁ జల్లార్చి
కులిశబాణంబునఁ గోటలుఁ గూల్చి
బలువిడి మురయంత్రపాశంబులడఁచి
దానవసేనలు దఱిమి పైనడవ
నానాస్త్రములఁ ద్రుంచె నలినాక్షుఁడంత;

—: మురాసురసంహారము :—

అంతయుఁ గని మురుఁడతిరౌద్రమెసఁగ
నంతకాకారుఁడై యైదుమోములను
ఘనరోషవిస్ఫులింగములుప్పతిల్ల
సునిశిత కీలాగ్రశూలంబుఁ గ్రాలఁ
గలుషించి జగములొక్కట మ్రింగఁజూచు
ప్రళయకాలమునాటి ఫాలాక్షుఁడనఁగ
దట్టించి హుంకారధ్వని దిక్కులగల
నట్టహాసము సేసి హరిమీఁదఁ గవిసె. 570
జ్వాలాకరాళజిహ్వమగుశూలాన
వ్యాళాహితమను వైచె తాఁగదిసి
కడుఁ బేర్చి నిసితమార్గణములు మూఁడు
తొడిగి శూలంబుఁ దుత్తునియలు చేసె.
నురుశరాష్టకమున నురమాడ నేయఁ
దిరుగక దైత్యుఁడు తీవ్రకోపమున
హరిపై మహాశక్తి నదరింప శౌరి
శరములు మూఁట జర్ఝరితంబు సేయ
గడఁగొని లయకాలకాలుఁడు వోలె
చదియఁ బక్షీంద్రు వక్షము వ్రేయుటయును

హరి నందకంబెత్తి యమ్మురాసురుని
కరమును గదయును ఖండించివైచె.
యాదవోత్తముఁడు చక్రాభీలధార
నైదు శిరంబుల నవలీలఁ దునుము
బలభేదిచేఁ గూలు పర్వతంబనఁగ
నలవరి మురదైత్యుఁడవనిపైఁగూలె.

—: మురాసురుని పుత్రులు తామ్రాదుల యుద్ధము :—

ఆమురాసురపుత్రులైన తామ్రాదు
లాముకుందుని మీఁద నందంద కవిసి
కరవాలముసలముద్గరభిండివాల
పరశుతోమరగదాపాశశక్తులను 580
బలములఁ దారును బాణజాలముల
బలువిడి గురి యించి పక్షీంద్రుమేను
హరిమేను నొ (ప్పింపహరియుఁగోపించి)
కరములఁ ద్రెవ్వ యంగంబులఁ దునిమి
బరులు ప్రక్కలు వాపి పథములు మురిసి
శిరములు...............వగిలి
యెమ్ములు చిద్రుపలై యెఱచులు చదిపి
యమ్ములు పొడిపొడియై జోళ్లు విఱిచి
కరుల.............. ......
............రవరలై ధాత్రిదొరగ
యందంద మేనులు నన్నిచందములఁ
జిందువందై హతశేషులు వఱవ

—: నరకాసురుని యుద్ధము :—

......చ్చి నరకుఁడు గ్రన్నొత్తిదనర
మకుటకు డలదీప్తి మలయుచు నిగుడ
నగణితకటకహారాది............
...రుకేత : కాంతి దళదళ వెలుఁగ
చరమాద్రిపైఁ గ్రాల్చు సప్తాశ్వుఁడనఁగ
యరదంబు.................
................రాక్షసు మాఁడ్కి
హరిఁదాకి పెల్లేసె నమరులు దలఁక
శౌరియాతని యంపజడి మాన్పి రెండు
నా.....................
....డిసోలి గొబ్బున లేచి
యార్చి మహాశూలమంకించి వైవ
నెదువంశవల్లభుఁడాలు బాణముల
న...............లుగమ్ములు జొనిపె
గరుడుని రెక్కలు కసరంద నేయ
నురగారి పటునఖోద్ధూతఘట్టనలఁ
(గదియుచు) నదియును ఖండించె; శౌరి
త్రిదశులు భీతిల్ల దిక్కులల్లాడ
ప్రళయభానుప్రభాపావకశిఖల
.......................,
(దను) జాధిపుని మేను దారించి శిరము
ఘనతీవ్రధారను ఖండించుటయును
మండితమణిదీప్తి మకు.........,
........................,

(క్రూ)రాత్ముఁడగు నరకుఁడు గూలుటయును
బోరన మందారపుష్పవర్షములు
దివిజులు..................,
..............వినువీధిఁ బొలిచె. 600

—: భూదేవి తనకుమారుఁడు నరకుని చావునకై దుః
ఖించుట :—

తనయుఁడు గూలిన ధారుణి దుఃఖ
వనరాశిలో మున్గి వనమాలి ప్రోల
కటక తాటంకకంకణచారుహార
పటురత్నభూషణప్రభలు శోభిల్ల
వరుణాతపత్రంబు వాసవజనని
యురుతరకుండలయుగళంబుఁ దెచ్చి
హరికి సమర్పించి............,
పరమానురక్తిమైఁ బ్రార్థింపఁ దొడఁగె

—: భూదేవి శ్రీకృష్ణుని ప్రార్థించుట :—

శ్రీనాథ! గోవింద! శ్రీవత్సచిహ్న!
భానువత్సంకాశ! భక్తలోకేశ!
కంబుచక్రగదాశిఖునశార్ఙ్గహస్త!
అంబుజనాభ! పీతాంబరాభరణ!
విశ్వవిశ్వంభర! విశ్వైకజనక!
శాశ్వత! సర్వజ్ఞ! సర్వలోకేశ!
[1]నీలామనోనాథ! నిఖిలాండనాథ!

1. పాదమున్నది.

ఉరురజోరూపువై బుట్టింతు జగముఁ
బరమ! సత్వస్థితిఁ బాలింతు వీవ
తామసరూపువై దండింతు వీవ
నీమేన జనియించు నిఖిలభూతములు
నవని యప్పులునభ మగ్ని వాయువులు
రవిసుధాకరులాత్మ జీవభవులు
సకలేంద్రియంబులు సకలశక్తులును
సకలంబు నీరూపు చర్చించి చూడ!
పూర్ణాత్మ! శ్రీకృష్ణ! పురుహూతవంద్య!
నీతత్వ మెఱుఁగంగ నే నెంతదాన?
నరకుండు నీదయ నాకుద్భవించు
వరపుత్రుఁడీతఁడు వరశక్తి పేర్చి
దేవతాద్రోహియై తెగియె నీచేత
దైవీక మెవరికిఁ దప్పింపరాదు!
కావున నితనికి గలిగె నీలోక
మేవిధంబున ధన్యుఁడిది లెస్సయయ్యె!
దురితారి! వానిపుత్రుఁడు భగదత్తుఁ
గరుణించి నీవ యిక్కడ బ్రతిష్ఠింపు".
మని మ్రొక్కి ధరణి జయాంకమై బఱఁగు
వనమాల మురవైరి వక్షంబునందు
పూజించి వీడ్కొని భూదేవి చనియె.

—: పదియాఱువేల గోపికలను శ్రీకృష్ణుఁడు
పెండ్లియాడుట :—

రాజీవనేత్రుఁడు రమణీయమూర్తి

నరకునింటికి నేఁగి నరసిద్ధసాధ్య
సురయక్షగంధర్వసుదతులఁ దెచ్చి
యతఁడొకపరి పెండ్లియాడెడు వేడ్క
జతనంబు నేసిన జలజాతముఖుల
వెలఁదులఁ బదియాఱువేలనూఱ్వురను
జలజోదరుఁడు జూచి సంతసంబొందె.
ఆకన్యకలచూపు లబ్జాక్షుమేన
దాఁకొని చెంగల్వదండలై యొప్పె;
జలజాక్షురూప మాజలజాతముఖులు
తలయెత్తి యందంద తమకించి చూడ
దినకరోదయబింబదీప్తమౌ కంజ
వనము చందంబున వదనంబులొప్పె;
పొలఁతుల నందలంబులఁ బెట్టి శౌరి
పొలుపార ద్వారకాపురికిఁ బుత్తెంచె.
వరుణుని ఛత్రంబు వరుణునికిచ్చె;
సురదంతి హయమును సురపతికిచ్చె;
ధనపతి నిధుల నాతనికిచ్చి పుచ్చె;
వనజోదరుఁడు భక్తవత్సలుఁ డంత
నగణితప్రీతిమై నభయంబు లిచ్చి
భగదత్తు నప్పురి పట్టంబుగట్టి

—: శ్రీకృష్ణుని యమరావతీప్రవేశము :—

ప్రమదంబుతో సత్యభామయుఁ దాను
నమరావతికి వచ్చె నమరారివైరి.
హరిఁజూచు వేడుక నా పట్టణంపు

తరుణు లొందఱులకుఁ దమకంబు లొదవ
పలకారిచూపు నీవాళ్లుగాఁ జేసి
యాలోకగురుఁ జూచి రందంద వచ్చి;
పాలఁతుల చూపు లప్పురవీథులందుఁ
గలువతోరణములు గట్టినట్లొప్ప;
భామల కన్నులపండువై సత్య
భామయుఁ దానును బక్షీంద్రు నెక్కి
యేతేర నింద్రుఁడు నెదురేఁగి శౌరిఁ
దోతెంచి పూజలఁ దృప్తిగావించె;
హరి కుండలంబులయ్యదితికి నిచ్చి
పరమానురక్తి సంభావించి మ్రొక్క;
నా దేవమాతయు నంబుజోదరుని
నాదట దీవించి యక్కునఁ జేర్చె
శచియు నింద్రాఁడు పరిచర్యలు సేయ
నచలితసౌఖ్యాత్ముఁడై యుండె నంత.

—ః పారిజాతాపహరణము ః—

సత్యభామయుఁ బారిజాతంబుఁ జూచి
నత్యుదాత్తతఁ బ్రీతి హరి వేఁడుటయును;
వేగంబె శౌరి యావృక్షంబుఁ బెఱికి
నాగారిపై నిడి నాతియుఁ దాను
ద్వారకాపురికేఁగ వాసవుఁ డెఱిఁగి
యైరావతారూఢుఁడై దేవకోటి
గొలువంగ వలచేతఁ గులిశంబుఁ దాల్చి
బలువిడి నార్చుచుఁ బద్మాక్షుఁ దాఁకె.

—: ఇంద్రుఁడు శ్రీకృష్ణునితో యుద్ధముఁ జేయుట :—

అనలకృతాంతదైత్యాధీశవరుణ
యనిలకుబేరభూతాధీశవరులు
తమవాహనముల నుద్ధతి నెక్కి పేర్చి
కమలాక్షుఁ దాఁకిరి కరముగ్రవృత్తి;
నార్పుల బొబ్బల నట్టహాసముల
దర్పించి కవిసి రాదనుజారి మీఁద
వ్రేసియుఁ బొడిచియు వివిధబాణముల
నేసియు నొప్పింప నిందిరావిభుఁడు
పారిజాతముతోడఁ బక్షీంద్రు తోడ
వారిజాననతోడ వరశక్తి దిరిగి
పటుశార్ఙ్గనిర్ముక్తబాణజాలముల
చటులతఁ జూపి నిర్జరసేనఁ బఱపి
యమరాధిపతి నొంచి యనలుఁ జల్లార్చి
సమవర్తి గెలిచి రాక్షసుని నిర్జించి
వరుణుబీరము మాన్పి వాయువుఁ బఱపి
నరవాహు గెలిచి పినాకి స్రుక్కించి
బృందారకశ్రేణిఁ బెటికి యందంద
యందఱి గెలిచి తా రేఁగె ద్వారకకు.
పారిజాతము సత్యభామ గేహమున
నారూఢగతి నిల్పి యతిసౌఖ్యమైన
శుభముహూర్తమున భూసురులు దీవింప
నభినుతులొనరింప నంభోజోదరుఁడు
పదియాఱువేవురు పంకజాననల
వదలని వేడ్క వివాహమై పేర్చి

యందఱకును నిండ్లు నారామములును
జెందిన దాసదాసీజనంబులను
గంధమాల్యాంబరఘనభూషణములు
బంధురమైన సంపదలును నొసఁగి

—ః శ్రీకృష్ణునిలీలావిహారములు ః—

హరి పెక్కురూపబులై సౌఖ్యలీల
పరిణమింపఁగఁ జేసి పడఁతుల నెల్ల
నేయింటఁ జూచిన నిందిరాధీశుఁ
డాయింటి రమణిని నసఁగి వర్తింప
పడఁతులు కృష్ణుతోఁ బాయని వేడ్క
నడరి వర్తింపుదు రహమును రేయి.
హరియోగవిద్యామహాత్వకౌశలము
సరసిజాసనుఁడైనఁ జర్చింపఁగలఁడె! 660

—: రుక్మిణీదేవి సౌధవర్ణనము :—

ఈభంగి నొకనాఁడు యిందిరావిభుఁడు
సౌభాగ్యరుక్మిణీసదనంబు సొరఁ
జూపట్టు వైడూర్యసోపానములును
నేపార నీలాలనెనయు రుంగుఁ
బసిఁడికంభంబులపట్టుపుసాల
లసమానబహుదీప్తి నవకపు ప్రాఖులు
మరకతరుచిఁ బొల్చు మదురుల నొప్పు
సిరిఁ బటుగచ్చుసేసిన కుడ్యములును
గరమొప్పు నవచంద్రకాంతజాలములు

కరిదంతముల నవరత్నంబైన తలుపు
పగడంపు గడపలు పసిఁడిబోదెలును
నిగిడిన వజ్రాల నెగడిన గడియ
మేలైనకెంబట్టు మేల్కట్టు మెఱుఁగు
నాఁ వట్టంబును నడపసంబెళియుఁ
గస్తూరిగంధమంగళధూపములును
కస్తూరి తగు మల్లసాలలు నొప్పె.

—: శ్రీకృష్ణునికి రుక్మిణి రాజోపచారములు గావించుట :—

సంసారసౌఖ్యరసాయనంబైన
హంసతూలికపాన్పునందున్నయట్టి
శౌరికి రాజోపచారకృత్యములు
వారకఁ గావించి వైదర్భి వేడ్క. 670
కర్పూరమిశ్రితక్రముకభాగముల
నేర్పార వాసించి నిండారువేడ్క
కకణస్వనములు గలయంగఁ గులికి
యంకించి చేచాఁచి యఱచేతికిచ్చి
ధవళతాంబూలపత్రముఁ గొనగోర
నవరించి చూర్ణమిశ్రము సేసి మడిచి
చిటపొట మేళంబుసేసి యొప్పుచును
జిటికె వెట్టినమాత్రఁ జేతికందించు;
స్తనకుంభములను మాధవు పాదతలముఁ
దనకారనొత్తు మెత్తని కేల లీలఁ
గరకంకణంబులు ఘల్లుఘల్లనఁగఁ

గరమూలరుచులు దగద్ధగ మెఱయ
గుఱుకుచములు రాయఁ గురులు ఫాలమున
నొరయ హారావలులుయ్యాలలూఁగ
పయ్యెద వడిజారఁ బాలిండ్లు తళుకు
లెయ్యెడఁ దామెయై యిరుసంకఁబొడమ
కన్నులమెఱుఁగు లక్కజముగాఁ బొలయ
చిన్నిచెక్కులచెంతఁ జెమటలు వొడమ
దంతమరీచులందఱమిల్లు నవ్వు
వింతయై మోమున వెన్నలఁగాయ
లీలఁ దాటంకపాళికి వెల్లఁకదియ
తాలవృంతంబు మోత్తిని కేల బూని
యల్లల్లఁజూచుచు హరిచూపుగముల

—: శ్రీకృష్ణుఁడు రుక్మిణిచిత్తమును శోధించుట :—

కెల్ల నింపొదవించు నింతి నెమ్మనముఁ
గనుఁగొను వేడుకఁ గలుషించినట్లు
వనజాతనేత్రుఁ డవ్వనిత కిట్లనియె.
“ రాజన్యుని విదర్భరాజు కూఁతురవు!
భూజనులెల్లర పొగడొందునట్టి
లావణ్యభాగ్యవిలాసచాతుర్య
వీ వసుంధర నీకు నీడు లేదెందు!
పరగు మాగధచైద్యపౌండ్రాదినృపులు
వరరూపభాగ్యలావణ్యసంపన్ను
లారూఢసామ్రాజ్యలతులవిక్రములు
వారలు నినుఁగోరి వచ్చిన చోట

నందఱు నొల్లక యతిహీనకులుని
మందలోఁ బెఱిగిన మలినాంగు భీరు
నాచారదూరుని ననృతవర్తనుని
యేచూపుఁ జూచి నన్నేల కామించి
తాదిగర్భేశ్వరి వక్కటా! పుట్టు
బీదను! ననునీవు పెండ్లిగాఁ దగునె?
మీయన్న రుక్మి మామీఁది క్రౌర్యంబుఁ
బాయఁడు; మీ తండ్రి పగవాఁడు నాకు;
నీవును నామీఁద నెయ్యంబు లేవు
కావున నీయింటి కడకు నీ వరిగి
వలనొప్పఁ గన్నిచ్చు వచ్చినవారిఁ
గలసి భోగించుము కమలాస్య!'' అనిన
నామాఁట తనకు నమ్మె తాఁకుటయును
భామినీమణి డిల్లపడి మూర్ఛ మునిఁగె!
సుడివడి చేనున్న సురటల్ల జాఱఁ
దొడిగిన సొమ్ములు తొడుసూడి పడఁగఁ
దన్ను దానెఱుఁగక ధర వ్రాలియున్న

—: మూర్ఛపోయిన రుక్మిణిని శ్రీకృష్ణుఁడోదార్చుట :—

యన్నాతిఁగను గొని యంబుజోదరుఁడు
సరభసంబున లేచి సతినల్లనెత్తి
కరముఁ గౌఁగిటఁ జేర్చి కన్నీరుఁ దుడిచి
చెక్కిలి నొక్కొత్తి చికురముల్ దుఱిమి
యక్కటికముతో నక్కాంత కనియె.
''నవ్వుటాలకు నన్న నామాట కింత

నివ్వెరపడి వ్రాల నీకేల యింతి?
ఎలనాగ! నీచిత్త మెఱిఁగెడి కొఱకు
పలికితిగాని నాప్రాణంబు నీవ!
పరమసాధ్వివి నీవు భయభక్తులందు
నెరసులేకున్కి నే (నతిభాగ్యశాలి)
ఇమ్ముల ననుఁ బాయ కేప్రొద్దు నుండు
నమ్మహాలక్ష్మి నీవంభోజనయన!
అని పర్యంకశయ్యపై నల్లనఁ జేర్చి
యనునయంబున దేర్చి యబలకుఁ దార్చి
సరసరతిక్రీడ సంతుష్టుఁ జేసి
పరమపావనమూర్తి పంకజోదరుఁడు
కందర్పకోటి సంకాశలావణ్యుఁ
డిందిరావిభుఁడు లోకైకశరణ్యుఁ
డారసి యందఱి కన్నిరూపముల
సౌరతిక్రీడల సతతంబుఁ దేల్చె.

—ప్రద్యుమ్నాదికుమారజననవృత్తాంతము :—

హరికి రుక్మిణికిని నగ్రనందనుఁడు
పరమానురక్తుఁడై ప్రద్యుమ్నుఁ డట్టి
వీరుఁడు మొదలుగా వినుతసుదేష్ణుఁడును
చారుదేష్ణుండును చారుదేహుండు
చారుగుప్తుండును చారుచంద్రుండు
చారుహస్తుండును చారువీర్యుండు
[1] చారుధీమణి విచారుఁడు బదురు;

1 ఒకపాదమున్నది

జాంబవతీకాంత చతురతఁ గాంచె
సాంబాది దశకంబు సత్పుత్త్రవరుల;
భానుమంతాదులఁ బదురు కుమాళ్ల
మానుగా సత్యభామకుఁ బుట్టిరెలమి;
భానుచంద్రాదులు పదురు కుమాళ్లు
శ్రీనిత్యయగు నాగ్నజితి కుద్భవిలిరి;
మిత్రవిందకు ప్రభామిత్రులు సుతులు
గాత్రవంతాదులు గలిగిరి పదురు;
కాళిందకామిని కనియెఁ బెంపొంద
బాలగ్రసుతాదులఁ బుత్రులఁ బదుర;
భద్రకుఁ బుట్టిరి భద్రాంగసుతులు
భద్రమూర్తులు సుహాసాంగులు పదురు;
సత్యభాషిణి గాంచె సంతతిఁ బదుర
సాత్యకి మొదలైన సత్పుత్త్ర వరుల;
వెలఁదులు పదియాఱు వేలునూర్వురును
తలతలఁ బదిరోసి తనయులఁ గనిరి.
వినుతింపఁ బదియాఱు వేలును నూట
యెనమండ్రుభార్యలు నేపారుపుత్త్రు
లాయెడ లక్షయు నఱువదియొక్క
వేయును నెనమండ్రు విష్ణునందనులు.
కన్యలు నండఱు గల్యాణమతులు
ధన్యమై కృష్ణు సంతానంబు నిగుడ
వారలసుతపౌత్రవర్గంబు సంఖ్య
వారిజాసనుఁడైన వర్ణింపనేర
డట రుక్మపుత్రిక యగు రుక్మవతికిఁ

బటుతరంబగు వేడ్క బ్రద్యుమ్నువలన
ననిరుద్ధుఁడుదయించె నని చెప్పుటయును
మునినాథ! ఈరుక్మి మురవైరితోడ
వైరంబు మానఁడు వరపుత్త్రి నెట్లు
శౌరిపుత్త్రునకిచ్చి సాజన్యుఁడయ్యె?
నీవెఱుఁగనిదేమి? నిఖిల లోకముల
లే వెతింగింపు లాలితపుణ్య యనుఁడు;
శుకుఁడు పరీక్షిత్తుఁజూచి యీయర్థ
మకలంకగతి వినుమని చెప్పఁదొడఁగె.
ఆకృష్ణుతో వైరమయ్యును రుక్మి
తూఁగొని చెలియలితోడి నెయ్యమున

—: అనిరుద్ధుని వివాహము - కలహము :—

మేనల్లుఁడనుచు నర్మిలి కూఁతు నిచ్చె
గాని నెమ్మనములు గలయవెన్నండు;
ఆరామనందను కనిరుద్ధునకును
నారూఢిఁ దన పౌత్త్రి నగు లోలనేత్రి
లోచనయను కన్య రుక్మి యిచ్చుటయు;
ఆచెలి పెండ్లికై విదర్భకును
యానకదుందుభిహలికృష్ణమదన
సైనేయకృతవర్మసాంబాదులైన
బంధులతో వచ్చి బహువైభవమున
బంధురశ్రీఁ శోభన మొప్పఁజేసె.
కుడిచి కూర్చుండి పెక్కులు వినోదములు
గడువేడ్క జూచుచోఁ గాళిందివిభుఁడు

నారుక్మియును గూడ హలపాణితోడఁ
గోరి జూజము సమకొలిపి యాడించి
భాగంబు దానయై పణముగా నొడ్డి
వేగంబె మాడలు వేయేసి గెలిచి
కైలాటములు జేసి కల్లంబు వెనచి
తాలాంకుఁ గెలిచిరం డఱుఁ దచ్చు సేసి.
ఓడియు బలభద్రుఁ డుడుగక లక్ష
మాడలు పణమొడ్డి మరిగెల్చుటయును;
అవిధర్ముఁడు గెల్చె ననుచు నొండొరులు
చేవేసి నవ్వుచు సీరి నీక్షింపఁ
దాలాంకుఁ డదరి యుత్తాలరోషమునఁ
గాళిందిపతి మోముఁ గనుఁగొని పలికె
"పాపాత్ములార! ఈపలుక నాగెలుపా?
ఏపార నైదుర్మ్యుఁ డిటు గెల్చినాఁడో?
ఉన్న రూపెఱుఁగింపు డోక పక్ష మేల?"
అన్న బ్రలంభారి కనియె నారుక్మి.
"గోపాలకులు మీరు! గొల్ల జూదములు
నేపార నొండురు లెగ్గులాడుటయుఁ
గాక! ఈరాచ యోగ్యంబైన యాట
మీకేల? వడిలేచి మిన్నక పొమ్ము!
మాడలోడితిమని మాటిమాటికిని
గాడఁ నాడిన నీకుఁ గలదయ్య గెలుపు?
కడపి యాడుటగాదు కాక యేమేని
నడుగరాదే మమ్ము నక్కఱయేని?"

—: బలరాముఁడు రుక్మిని జూదపుపలకనెత్తి కొట్టి చంపుట :—

అనిపల్కి ప్రహసించి యార్చువైదర్భుఁ
గని సీరి మిడుగులు కన్నులఁదొలుఁకఁ
బటురోషమున నెత్తి పలక వేత్రిప్పి
నిటలంబు వ్రేయఁ బెన్నెత్తురు దొఱఁగి
వెడవెడ మిడిగ్రుడ్లు వెడలి రోఁజుచును
పడితన్నుకొని రుక్మి ప్రాణంబు విడిచె!
కాళింగుఁ జంపి యక్కడి ధూర్తసమితిఁ
ద్రోలిన నందఱుఁ దుప్పలఁ దూలి
పులిగన్నపసులను బోలి వైదర్భ
బలము భీతిల్ల సంభ్రమమేచఁ బఱచె;
హరివచ్చి దేమి దేమని చూచుచుండ
నరదంబు వెసనెక్కి హలధరుఁడంత
లోచనతో ననిరుద్ధు నెక్కించి
వేచని యావురి వెలవెల నున్న
నారుక్మి మడియుట నెంతయు నెఱిఁగి
శౌరి సీరినిగూడి చనియె ద్వారకకు;
అరసి దుఃఖాక్రాంతయైన రుక్మిణిని
గరమర్థిఁ గుందార్చెఁ గమలలోచనుఁడు.

—: బాణాసురవృత్తాంతము :—

ఆలోన బలిదానవాధీశసుతుఁడు
వ్యాళేంద్రసదృశుఁడు వేచేతివాఁడు
నారూఢజయశాలి యరిశైలవజ్రి

భూరిప్రతాపుఁడద్భుత బలోన్నతుఁడు
బాణాసురుఁడు తపోబలముల పేర్మి
స్థాణుని మెప్పించి తనపురంబునకుఁ
దననివాసమున కాతని రక్షసేసి
యనుపమజయకీర్తులంది పెంపొందె.

—: బాణాసురుఁడు శ్రీశంకరునికిఁ దనయుద్ధకాంక్షఁ దెలిపి ప్రార్థించుట :—

ఆతఁడు గర్వాంధుఁడై యొక్కనాఁడు
భూతేశుపాదాబ్జముల మీఁద వ్రాలి
వినతుఁడై చేతులు వేయును మొగిచి
యనుకంపఁ దోఁప నిట్లని విన్నవించె.
" దేవ! మహాదేవ! దేవతారాధ్య!
భావజసంహార! భక్తమందార!
నీవు ప్రసాదింప నిఖిలరాజ్యములు
నీ వేయిచేతులు నివినాకుఁగలిగె!
అవనిలో నాకంటె నధికుఁడు లేమి
నివి వృథాకథలయ్యె నిభచర్మవసన!
తురగఖురోద్ధూతధూళి పెల్లగయు
దురములోఁ దూరగంబుఁ ద్రోలంగ లేదు;
మండితదోర్దండమండలాగ్రమునఁ
జెండాడి పగతులఁ జిక్కింప లేదు;
చటులకార్ముకముక్తశరపరంపరలఁ
బటుమాంస మూర్వికి బలిసేయ లేదు;
దంతిశోతండ! గదాతాటనముల

దంతికుంభముల విదారింపలేదు ;
నీరరక్తంబుల వేతాళసమితి
నారూఢగతి నోలలాడింపలేదు ;
యొఱపైన నృపలోకమురుశరీరముల
మెఱసి ఢాకినులకు మేపఁగలేదు ;
నీయాన! రణకేళి నెరపంగలేదు!
వేయిచేతులుమోవ విసమయ్యెనాకు
కలన మీరెడుశక్తి కలిగియు లేని
ఫలమయ్యె ముచ్చటబాపవే తండ్రి!"
అని గబ్బుమైనాడ నసురమాటలకుఁ
గినిసి యల్లనవ్వి గిరిజేశుఁడనియె.
"నీవేమిసేయుదు నీపాలిదైవ
మీవిధిఁ బ్రేరింప నిట్లుంటిగాక!
దురములోపల నిన్నుఁదొడరి నీవేయి
కరముల వ్రేఁగు నొక్కట మాన్పనోపు
అలఘువిక్రమశౌరి యే తేరగలఁడు ;
తలఁచిన నీకోర్కి తలకూడగలదు.
తప్పక నీకేతుదండంబు విఱిగి
యెప్పుడు ధరఁగూలు నెఱుఁగు మద్దినము
ననుమోచునట్టి రణంబుగాఁగలదు.
మనములో నెఱిఁగి యేమరక వర్తింపు"
మని వీడుకొలిపిన హరునకు మ్రొక్కి
చని సంగరోద్యోగచతురుఁడై యుండె.

—: బాణాసురపుత్రి ఉషాకన్య స్వప్నములో ననిరుద్ధునిఁ గూడుట :—

ఆబాణనందన యతిరూప హారిణ
శాబాక్షి కలకంఠి సమదేభగమన
కమలకోమలనేత్రి కరివైరి మధ్య
భ్రమరసన్నిభవేణి పంకేరుహాస్య
కంబుకంధర మౌక్తికకుందదంత
బింబఫలాధరి బిసలతాపాణి
యనఁనొప్పి కందర్పునసిపుత్రివోలె
తనరు యుషాకన్య దానొక్కనాఁడు
పాలుపారు మేడపై పువ్వుపానుపున
నలవడి నిద్రితయై యున్నచోట ;
కలలోన నొక్కచక్కని రాచకొడుకు
జలజాతనేత్రుఁడు సౌభాగ్యమూర్తి
తను డాయవచ్చి మెత్తని కేలుఁగేల
ననువొప్పఁ గీలించి యంగంబు నిమిరి
యల్లనఁ గౌఁగిట నందందచేర్చి
యుల్లాసరసవార్ధి నోలలాడింప
నంతట మేల్కాంచి యబలచిత్తమున
సంతోషమును సిగ్గు జళుకను బొడమ ;

—: ఉషాకన్య విరహము :—

కలలోని సేఁత నిక్కముగాఁగ దలఁచి
కళవళపడు మేను గరుపార నిలుచు ;

దిక్కులుపరికించుఁ దెసిలియారూప
మెక్కడఁబొడగాన కెంతయు వగచి ;
కొలఁదినై ప్రహ్లాదకులపయోరాసి
కలఁపఁగాఁబుట్టిన కట్టడినైతి ;
ఏమని యెఱిఁగింతు నీమాటలోరుల
కేమిగాఁగలదకో : ఇటమీఁద’’ననుచుఁ
గలఁగుఁ జేట్పాటున కడు చిన్నబోవు ;
పలుకనేరక డిల్లపడు ; మారుమాటఁ
బొరిపొరి నాలించుఁ బువ్వుపాన్పునను
బొరలు గ్రమ్మఱ నిద్రవోఁచూచు లేచు ;
ఎలుఁగెత్తి యిందురావే యని పిలుచు ;
తలుపులోనున్న యాతని రమ్యమూర్తిఁ
దలపోయుఁ దలయూఁచుఁ దన్నుఁదా మఱచు ;
వలరాజుచెలిమికి వంతలోఁగుందుఁ
జెక్కునఁజెయిఁజేర్చి చింతించునంత
నెక్కొన్నఁదగవేఁడి నిట్టూర్పు వుచ్చు;
నొగలు ; హాయనుచుఁ గన్నుల నీరునించు ;
మొగమెత్తకంగుటంబున నేలవ్రాయు ;
పులకించు ; చమరించుఁ బొరిమూర్ఛఁబోవు ;
అలుగు ; నాతని యొప్పు నంతంత పొగడు ;
పొరి కాముఁడాడించు బొమ్మచందమునఁ
బరవశయై పంచబాణాగ్నిశిఖల
కగ్గమై యందంద యాఱడిపొందు ;
దిగ్గనలేచి భీతిల్లి శయ్యవ్రాలు ;
గోరికలాతనిఁ గోరి రేకెత్తఁ

గూరుకుఁ గానక కొండలమందు.
ఈభంగి మదనాగ్ని నెరియుచు నున్న
నాభామ చెలియ కుంభాండునిపుత్రి
చిత్రరేఖనుపేరఁ జెన్నారు లేమ
మైత్రివాటించి యమ్మగువకిట్లనియె.

—: చిత్రరేఖ ఉషాకన్యను నూరార్చుట :—

“ ఇదియేమి నీచంద మెలదీగబోఁడి ?
మదిలోన నీకింత మరుఁగనేమిటికి?
ఏల చింతించెదవేల మూర్ఛిల్లి
యేలనారటఁ బొందెదిభరాజగమన ?
పురుషుఁడు నీతోడ భోగించినట్టి
మురిపంబుదోఁచె నీమోముదామెరను
బొరిఁ బోతుటీఁగకుఁ బొలియంగ రాని
వరహర్మ్యమునకు నెవ్వఁడు వచ్చెనబల ?
పడుచుకూఁతుర ! ఇట్టిపని యెట్లుపుట్టె ?
ఎడసేసి నాకేల యెఱిఁగింపవైతి ?
ఎవ్వనిఁగనుఁగొంటి వెవ్వనిఁబొంది
తెవ్వఁడు చేసె నేఁడీసాహసంబు!
వనిత ! నీమదిలోని వగపెల్లఁదీర్తు
నను వింతసేయక నాకెఱిఁగింపు
మనిన నెచ్చెలిఁజూచి హరుషంబు సిగ్గు
ననుకంపయును దోప నయ్యింతిపలికె.

—: ఉషాకన్య చిత్రరేఖతోఁ దనస్వప్న వృత్తాంతముఁ జెప్పుట :—

" ఈమేడపై నుండి యేనిద్రవోవ
నేమి చెప్పుదు నీకు నిగురాకుఁబోఁడి !
నీలవర్ణమువాఁడు నిడు గేలువాఁడు
వాలారు చూపుల వలనొప్పువాఁడు
రతినాయకునకు నౌరసపుత్రుఁడోకొ !
ఇతఁడు నాసౌభాగ్య మేపారుఁవాఁడు
కలలోన నేతెంచి కౌఁగిటఁజేర్చి
చెలఁగి చిత్తజుకేళిఁ జిక్కించె నన్ను !
ఇతనితోఁ గలసి పేరడిగి మాటాడు
తతి పాపి నాసిగ్గు దాఁపురంబయ్యె
నంత మేల్కొంటిని యతఁడంతఁ బోక
నంతరంగములోన నడఁగి యున్నాఁడు ;
కూడిపాయుట సమకొనిగాని వానిఁ
గూర్చియుండెడు వేడ్క కొనసాగదయ్యె ;
నతనిఁ దోతేకున్న నంగజాస్త్రముల
ధృతిదూలి ప్రాణంబు తెగిపోవఁ గలదు
యేమిసేయుదు " నని యిలవ్రాలి యున్న
యామెలంతనుగని యానాతి పలికె.

—: చిత్రరేఖ చిత్రపటము వ్రాసి ఉషాకన్యకకుఁ జూపుట :—

కటకటా! కలలోనగన్న రాకొమరు
నెటుపట్టి తేవచ్చునే ముద్దరాల !

ఏతరుణులయందు నీకువంటి తలఁపు
యేతెఱంగునఁజూచి యెఱుఁగము వినము,
నీకేల ముచ్చట? నీకేల బెగడ?
నీకేల వెనుఁబడ నీరజవదన?
మూఁడు లోకంబుల నుదితయేఁ దొల్లి
వాడిగా నెఱుఁగని పురుషులు లేరు;
నాకౌసలంబున నరవరోత్తముల
నీకుఁ జూపెదఁ జూడు నిఖిలలోకాన!
వచ్చి పొందిన భూపవరుని నీమ్రోలఁ
దెచ్చి పెట్టెద నింత ధృతిఁ జిక్కఁ బట్టు"
మనిపల్కి నవ్వుచు నాచిత్రరేఖ
పనుపడ నొక చిత్రపటము సంధించి
సకలలోకంబుల జననాథసుతుల
సకలంకమతి వ్రాసి సుబలతో ననియె.
నీతలఁపుననున్న నృపకులోత్తంసుఁ
డేతెఱంగో వ్రాసితిఁ జూడు మనుచు; 830
పాతాళవాసులఁ బన్నగాధిపులఁ
జాతుర్యగుణుల రాక్షసకుమారకుల
నలకూబరాది యున్నతయక్షవరుల
నల జయంతాదుల నసురాధిపుల
గరుడఖేచరసిద్ధగంధర్వవరుల
వరుసతో వేర్వేర వనితకుఁ జూపి;
భూలోకమున రాజపుత్రులఁ జూపి;
ఆలోనఁ గురుపాండవాదులఁ జూపి;
యాదవవీరుల నందఱఁ జూపి;

ఆదినారాయణుఁడగు కృష్ణుఁ జూపి;
అనుమానపడి చూడ నంత ప్రద్యుమ్నుఁ
గని యాతఁ డాతఁడే కాఁబోలు ననుచు
మనములో శంకించి మరియనిరుద్ధుఁ
దనుకాంతి రూపంబుఁ దప్పకఁ జూచి
తలఁపులోపలి కూర్మి తట్టుముట్టాడఁ
బులకించి తిలకించి పూఁబోఁడి పలికె.
"కలలోనఁ గన్న చక్కని వాఁడె వీఁడు!
కలయల్ల నాకు నిక్కువమయ్యె నేఁడు!
నీ కౌశలంబును నీ దయాగుణము
నీ కూర్మి పెంపును నీ వచోరతియు
నాకంజసూతికి నలవియే పొగడ?
నాకెవ్వరిక దిక్కు నలినాయతాక్షి!"
అని పల్కి యంతంత యతిశయంబైన
మనసిజానలము పైమలసి మట్టాడఁ
దన్ను దానెఱుఁగక ధరవ్రాలియున్న
యన్నాతి బోధించి యల్లన నెత్తి
కన్నీరు దుడిచి యంగంబెల్ల నిమిరి
చెన్నార నెయ్యంబుఁ జిలుక నిట్లనియె.

—: చిత్రరేఖ తనమాయచే ననిరుద్ధుని యపహరించుట :—

"పైదలి! నీదైన భాగ్యంబు కతన
యాదవోత్తముఁడైన హరిపౌత్రుఁడబ్బె!
ఆ సుందరాకారు నర్మిలిఁ దెచ్చి
నీ సమ్ముఖమువేసి నెమ్మివాటింతు

వెఱవా యు''మనిపల్కి వెలఁది బోధించి
తెఱవ మాయాగతి దివమున కెగసి
రాజీవనేత్రి సురక్షితంబగుచు
రాజితంబైన ద్వారకకేఁగి యందు
యువిదలతోఁగూడి యుద్యానభూమిఁ
దవిలి రతిక్రీడఁ దనిసి నిద్రించు
యనిరుద్ధుఁ గాంచి మాయలుఁ గొల్పి యెత్తు
కొని వియద్గతి వచ్చి కోర్కులు బొదల
బాణతనూజ మంచముక్రేవఁ బంచ

—: అనిరుద్ధుఁడు ఉషాకన్యతోఁ గ్రీడించుట :—

బాణునందను నుంచి పడుతుక చనియె.
అనిరుద్ధుఁ డంత మాయానిద్రఁ దెలిసి
కనువిచ్చి పరికించి కనకతల్పమునఁ
దనకు బాహులతఁ దలయాపు సేసి
కనుమోడ్చి ముఖచంద్రకాంతులు వొలయ
జక్కవ కవఁగప్పు జలజమో యనఁగ
నొక్కకేలున నురోజంబు లదిమి
కలయఁ గంకణమణిగణమరీచికల
మలయుచు దినద్యుతి మాయంగఁ జేయఁ
దనబోఁటి మాటలఁ దాపంబుఁ దీరి
మనమూరడిలి యాదమఱచి నిద్రించు
నయ్యుషాసతిఁ గాంచి యంతరంగమున
నెయ్యంపురసముబ్బి సీటులు వొడమ
నంతంత కనుఁగొని యంగజాస్త్రములఁ

గంది నెమ్మదిఁ దమకంబగ్గలింపఁ
గదిసి కేలును గేలుఁ గదియించుటయును;
అదరి మేల్కని లేచి యంగంబు వణఁకఁ
గుచభార మొడలంగఁ గౌనసియాడఁ
గుచకుంభములఁ జేలకొంగున నదిమి
లక్ష్మీసుతుని రాజ్యలక్ష్మియో యనఁగ
పక్ష్మలలోచన ప్రభలుప్పతిలఁగ
శయ్యపై డిగి నిల్చి జలజాతనేత్రు
నయ్యాదవోత్తము నర్థి నీక్షించె.
ఇరువుర చూపులే యొప్పారఁ దమకు
శరములు గాఁ బంచశరుఁడేయఁ జొచ్చె!
ఆలోన ననిరుద్ధుఁడా లోలనయనఁ
గేలుఁ గేలునఁ బట్టి గిలిగింత వుచ్చి
చెక్కులు బుడుకుచు సిగ్గుఁ బోగొట్టి
గ్రక్కున నందంద కౌఁగిటఁ జేర్చి
మాటల మఱిగించి మక్కువఁ బెంచి
కూటంబుఁ జవిఁ జూపి కోర్కులు నించి
యిదిరాత్రి యిదిపగలివి సంధ్యప్రొద్దు
లిది వింతతావని యెఱుఁగంగ రాక
యకుటిలక్రీడల నఖిలభోగముల
నొకనాల్గు నెలలుండ నొక్కనాఁ డెఱిఁగి

—: అంతఃపురవాసులు బాణాసురునకు ననిరుద్ధుని గుఱించి తెలియపర్చుట :—

యంతఃపురజనాళి యరిగి బాణునకు

నంతయు నెఱిఁగింప నతఁడు గోపించి
చనుదెంచుచో లీల సౌధంబు మీఁదఁ
దనకూఁతుతోఁ డ నాడట జూద మాడు
వనజాతనేత్రుని వనమాలిపౌత్రు
ననిరుద్ధు విక్రమయనిరుద్ధు గాంచి;
తన కెలంకుల నున్న దనుజులఁ జూచి
"చని యాదురాత్మునిఁ జంపి రండనిన"
వారలు చనుదెంచి వనజాతనేత్రు
నీరసంబునఁ బట్ట నెంతయు నలిగి
పరిఘుంబుఁ ద్రిప్పి యప్పగతుల నెల్ల
ధరణిఁ గూల్చుటయు నుద్ధత బాణుఁడలిగి

—: అనిరుద్ధుని నాగపాశములచే బాణాసురుఁడు బంధించుట :—

యనిరుద్ధు నాగపాశావళిఁ గట్టి
పెనుపరి చెఱసాలఁ బెట్టంగఁ బనిచె.
అనిరుద్ధుఁ డని రుద్ధుఁడై యున్న భంగిఁ
గని యుషాకన్యక కడుఁ జిన్నబోయి
యతిదుఃఖపరవశయై రేయుఁబగలు
నతనితోఁడిదె లోకమై యుండె నంత.

— నారదునిచే ననిరుద్ధుని యునికిఁ దెలిసి శ్రీకృష్ణుఁడు సైన్యముతో శోణితపురిని చుట్టుముట్టుట :—

అక్కడ ననిరుద్ధు నాతోఁటలోన
నెక్కడ పోకయు నెఱుఁగంగ లేక
బలభద్రముర హరిప్రద్యుమ్నముఖ్య

లలమి దిక్కులనెల్ల నందంద వెదకి
కానక యెంతయుఁ గళవళంబంది
మానసంబుల దుఃఖమగ్నులై యుండ;
శౌరి కైలాటంబుఁ గూడుగా మెలఁగు
సూరివంద్యుఁడు బ్రహ్మసుతుఁడు నారదుఁడు
హరి సన్నిధికి వచ్చి యనిరుద్ధు వార్తఁ
గరతలామలకంబుగాఁ జెప్ప శౌరిఁ
విని వృష్టిభోజాంధవీరులతోడ
ఘనయోధరథవాజికరులతోడుతను
బలభద్రసాత్యకిప్రద్యుమ్నసాంబ
[1]జలసత్యకృతవర్మసారణులాది
ద్వాదశాక్షౌహిణీ దళసంఖ్యతోడ
యాదవరత్నంబు హరి దండువెడలె.
దళములు నడువంగ ధారుణి వడఁకె!
జలధులు కలఁగె నాశాచక్రమగలె!
హరియును నిట్లు నిత్యప్రయాణముల
నరుదెంచి రజతాద్రి యుత్తరభూమి
స్థాణునిచే రక్షితంబై వెలుంగు
శోణితపురము ముచ్చుటు విడియించి
యుపవనంబులు రాల్చి యూళ్లను గాల్చి
చపలత బహుజలాశయములఁ జెఱచి
పెరయాఁగ నందంద పేర్చినపగిది
పురికోటలగ్గలద్భుతముగాఁ బట్టి

---

1 "జలసత్య" అర్థము విచార్యము. పేరై యుండు నేమో?

వీరును వారును వెసఁబోరఁజూచి
పౌరులందఱు భయభ్రాంతులై నిలువ

—: దొమ్మియుద్ధము :—

పనిగొని రుద్రుడు "బాణుని వీడు
గొనగొని నేఁగాచికొనియుండ నిట్లు
పగతురచే బాధపడుటెట్లు జూతు
నిగిడి సైన్యంబుల నీరుగావింతు"
ననిపల్కి పటహామహారావ మొలయ
వినుతలీలల మహావృషభంబు నెక్కి
శూలపినాకాదిసునిసితాయుధము
లాలోన భయదనలార్చులుఁ బర్వ
జ్వాలకరాళవిశాలరావముల
ఫాలనేత్రుఁడు మహాప్రమథులుఁ గొలువ
బహుభూతభేతాళపైశాచకోట్లు
నహితభీకరలీల నలమిఁతోనడువ
గినిసి ముందఱఁ గార్తికేయుఁడే తేరఁ
జనుదెంచి యాదవసైన్యంబుఁ దాకె.
సాత్యకి బాణుతో సమరంబు సేసె;
నత్యుదగ్రత వీరులందఱు దొరసి
వారువీరన కెల్లవారునుఁ బేర్చి
పోరాడిరమరులద్భుతమంది చూడ
నప్పుడు బహ్మాదులంతరిక్షమునఁ
దప్పక నిల్చి యుద్ధముఁ జూచుచుండ
పరశుతోమరగదాపట్టిసముసల

పరిఘముద్గరశరప్రాశఖడ్గముల
ఘనరోషములతోడ గదిలిశాత్రవులఁ
దునిమియు నలిచియు దూరనేయుచును
బటురౌద్రయోగనిర్భరలీల మెఱయఁ
జటులత నిరుపాగు సరియకాఁబోర
సడలెను హయములు సామజంబులును
పడియె తేరులు వీరభటకోటి గడసె.
కాలువలైన రక్తప్రవాహములఁ
గీలాలములఁ గన్నుగిలుపుచు నవ్వ
తలలు తామరలు ; నుద్ధతమాంసమదుసు ;
తలమెదళ్లు[1] పులినతట ప్రదేశములు ;
పెనుపారఁ బ్రేవులు బిససమూహములు ;
తనరారు కేశసంతతిశైవలంబు ;
లినమణికోటి రక్తోత్పలంబు ;
నీలాబ్జసరములు నెలకొన్న తెంప్లు ;
ఘనరథాంగంబులు కనుతసంఘములు ;
ఒనరు వింజామరలాగి మరాళములు ; 910
తలకొన్న భూతభేతాళవర్గంబు
జలపక్షి నివహమై జలకేళిఁదేలి
కొలను చందంబునఁ గొమరగ్గలించి
కలను జూడగ భయంకరమయ్యె నపుడు !
ప్రమదబలంబులు పటుశక్తి మెఱసి
కమలనాభుని సేనఁగారింపఁదొడఁగె

[1] తల మెదడు పెండెలు గట్టుపులిన దేశములు

విద్యుత్ప్రభాభాస వివిధబాణములు

—: ప్రద్యుమ్నగుహుల ద్వంద్వయుద్ధము :—

ప్రద్యుమ్నుఁడాగుహుపై నాటనేసె ;
ఆతఁడు కోపించి హరితనూభవుని
కేతుదండము విల్లు గృత్తము సేయ
వేఱొక్కవిలుగొని విష్ణునందనుఁడు
నూఱుబాణంబులు నొప్పింప గుహుఁడు
ఘనశక్తివైవ నిర్ఘాతశతంబు
చనుదెంచుగతి వచ్చుచటులతఁ జూచి
యరదంబు దిగినిల్వనాతని శక్తి
హరుల సూతుని తేరు నడగించి చనియె ;
రతిపతి యొండొక్క రథమెక్కి గుహుని
శితశరంబున నేయ శిరమును నురముఁ
బగిలి నెత్తురు గ్రమ్మఁ బ్రబలగాత్రంబు
చిగురొత్తు కింశుకచెల్వు వహించె ; 920
సేనాని పఱచుండఁ జేరి యాప్రమథ
సేన ప్రద్యుమ్నుడు చెండాడఁదొడఁగె ;

—: హాలిపుష్పదత్తుల ద్వంద్వయుద్ధము :—

హాలి పుష్పదత్తుని నాఱుబాణముల
చెలఁగియేయఁగ వాఁడు చేయార్చి పేర్చి
యిరువది బాణంబులేసి నొప్పింప
పరుషతకోర్చి యాబలభద్రుఁ డలిగి

[1]మేటితూపులు నూఱు మేన గ్రుచ్చుటయు
నాతఁడు గదఁగొని యవనికి దాఁటి
సూతాశ్వరథమును జూర్ణంబు సేసి
తలవ్రేయ నడువను ధాత్రిపై వ్రాలె
కులిశంబుఁ దాఁకిన కొండ చందమున ;

—: బాణపుత్రుఁడు సాంబునిపైఁ గదియుట :—

బాణపుత్రుఁడు సాంబుపై నార్చియేడు
బాణంబులేసిన బద్మాక్షుసూనుఁ
డాతనిమీఁదఁ బదాఱుబాణంబు
లాతతంబుగ నేయ నతఁడు కోపించి ;
హరుల నాల్గిటిఁజంపి యాఱుబాణముల
నరదంబు సూతుని యవలీలఁగూల్చె.
విలుద్రుంచుటయుఁ బెంపు విడువక వ్రాలుఁ
బలుకయుఁ గొని మీఁదఁ బారుతెంచుటయుఁ 930
గని బాణసూనుఁడు కంపించి తేరి
వెనకకు జాఱియుద్వేగుఁడై పఱచె ;
బాణుఁడు సాత్యకిపై నార్చి వేయి
బాణంబులడరింపఁ బటుశక్తి నతఁడు
కినిసి తచ్ఛరములఁ గృంతముఁజేసి
ఘనశరంబుల మోము గాడంగనేయ
మానిన ఖిన్నుడై యొకసాయకమున
సైనేయు స్రుక్కించి శౌరిపై నడచె ;

---

[1] ఒకేపాదముకన్పడుచున్నది.

—: శ్రీకృష్ణబాణాసురల ద్వంద్వయుద్ధము :—

చండాంశుదశకరచటులంబులగుచు
మండితదోర్దండమహిమ దీపింప
శ్రీరమ్యతర మేరుశిఖరమో యనఁగ
చారుకిరీటనిశ్చలకాంతి నిగుడ
లలితాంబుధరతటిల్లతికలో యనఁగ
బలిసి యుగ్రాయుధప్రభలుప్పతిలఁగఁ
దాఁకునఁబూర్ణ సుధాంశుచేనైన
ప్రాకటముక్తాతపత్రంబు వెలుఁగఁ
బ్రథమాద్రిఁ దోఁతెంచు భానుఁడో యనఁగ
రథమెక్కి గర్వదుర్వార వేగమున
హరిమీఁద జనుదేర నతని కేతనము
మురిసి కూలుటయును ముదమంది(మదిని) 940
"కలిగెఁ గదా! నాకుఁ గదనరంగమునఁ
గలుషంబుతోఁ జేతిగమి తీఁటమాన్ప"
నని మురారాతిపై నంబకాష్టకముఁ
జొనుపుటయును శౌరిచూచి కోపించి
పటుశార్ఙ్గనిర్ముక్తబాణజాలముల
విటతాటముగ దైత్యవిభునేయ నతఁడు;
యేనూఱు చేతుల నేనూఱు విండ్లు
బూని నానాస్త్రముల్ పోరినేర్చి నారిఁ
దొడిగి పల్లేసినఁ దొలఁగక వాని
నడుమనే తునుమాడె నలినలోచనుఁడు
తొడిబడ విండ్లన్ని దునిమి రథములఁ
బొడిసేసి సారథిఁ బొడవడఁగించి

యరదంబుఁ దునుమాడి యార్చియా శౌరి
శరముల మేను ఝర్ఝరితము చేసె;
కడుఁదుర్లు గుట్టినకరణి మేనెరియ
నొడలు పెన్నెత్తురు లొలుక నయ్యసుర
మరలిచూడక పార మదనారి యంత

—: పినాకి కృష్ణునితోఁ బోరాడుట :—

హరుఁ దాఁకె బహుపిశాచావళితోడ
యాదవవీరులు నసురవీరులును
నాదటఁ బోరాడ నతిభీషణముగఁ
గమలాక్షుసేనలుగ్గలికమై తరుమఁ
బ్రమథసేనలు భూతబలమును దిరిగి
జడలు వీడఁగ మేను జళుకంద కాళ్లు
వడవడ వణఁకంగ వాతెరలెండఁ
బెదవులు దడపుచు భీతిఁ బెల్లుఱికి
యదవద పఱచె నాహరుఁడున్న కడకు;
పఱతెంచు సేనల భర్గుఁడు జూచి
వెఱవకుండని నిల్పి వృషభంబు నెక్కె;
గరుడవాహన యక్షగణముల కంత
సరభసంబున మహాసంగ్రామ మయ్యె!
దిక్కులొక్కట మ్రోసె దిగిభంబు లొరలె;
చుక్క లెల్లడ రాలె సురకోటి వెఱచె;
బ్రహ్మాదిసంయమిప్రతతి భీతిల్లె;
బ్రహ్మాండభాండంబు పగిలినట్లయ్యె!
హరుఁడు పినాకమునందేనుశరము

ఉరుముష్టి సంధించి యురమూఁడ నేయ
హరిశార్ఙ్గ నిర్ముక్తమగు శరాష్టకము
హరుమీఁద వెసనేసి యార్చిన గిరిసి
పాశుపతాస్త్రంబుఁ బశుపతి ప్రేయ
నాశౌరి యేసె నారాయణాస్త్రంబు. 960
ఇరువుర శరములు నెలమి నొండొండఁ
బరుషమై రవికోటి పడినచందమున
డాయచుఁ బేర్చి మంటలు మింట నంట
మ్రోయుచు రెండస్త్రములు శాంతమయ్యె.
బ్రహ్మాస్త్రమడరింపఁ బంకజోదరుఁడు
బ్రహ్మాస్త్రమున శాంతపఱచె నాహరుఁడు.
ఆరూఢగతి హరుఁడనలాస్త్రమేయ
వారుణాస్త్రంబున వారించె శౌరి.
జలదబాణమునఁ బాషాణవర్షంబు
గలగొని యడరింపఁగాఁ గృష్ణుఁ డలిగి
యురగబాణంబేయ నురక మురారి
గరుడాస్త్రమున దానిఖండించివైచె.
వారక జ్వాలబాణవహనసత్వమున
నారుద్రుఁడడరింప నద్రులఁ బగిది
దారుణంబుగ మత్తదంతులు గవియ
నారసింహాస్త్ర మున్నతిఁ బ్రయోగించి
ఘోరకంఠీరవకోటులచేతఁ
గోరి యాకరికోటిఁ గూల్చె నాశౌరి.
అంతట హరుఁడు కాలాంతకమూర్తి
యెంతయు హరిఁజూచి యెసఁగు రోషమున 970

దాపజ్వరంబు నుద్ధతిఁ గూర్చి యేయ
నేపార నదిసేన నెరియింపఁ జొచ్చె.
ఉష్ణజ్వరమువచ్చు నుడువడిఁ జూచి
వైష్ణవాస్త్రముఁదొడ్గి వారిజోదరుఁడు

—: శీతజ్వరపీడితమై తాపజ్వరము శ్రీకృష్ణుని శరణు వేఁడుట :—

శీతజ్వరంబుఁ జెచ్చెర నేయుటయును
భూతకోటులు భయభ్రాంతిఁ గంపింప
తాపజ్వరంబు మేనుఁదప్పక కదియ
వాపోవుచును వచ్చి వారిజోదరుని
బదములపై వ్రాలి ప్రణుతింపఁ దొడఁగె.
"యదువంశవల్లభ! అఖిలలోకేశ!
కారుణ్యమూర్తివి కంజాతనేత్ర!
వారిజోదర! భక్తవత్సల! కృష్ణ!
నెట్టన నీశక్తి నిఖిలజంతువులఁ
బుట్టింతు రక్షింతు పొలియింతు వీవ!
ప్రకృతియుఁ బురుషుఁడు పరమశాంతియును
వికృతులనానీవ విశ్వలోకేశ!"
అని సన్నుతించెడు నమ్మహాజ్వరముఁ
గనుఁగొని పలికె నాకమలనాభుండు.
"నీవేల వెఱచెదు? నీ వున్న యెడల
సేవ నపథ్యంబు సేసిన వారిఁ
గారింపు మర్థి నీకథ విన్నయట్టి
వారిఁ బొందక నీవు వర్తింపుచుండు."
శీతజ్వరంబంత శివు మేను సోఁకి

యాతతజాడ్యంబు నావలింతయును
ఘనమైన యాతన గంపంబుఁ గదిసి
కనుమోడ్చి నిద్రించుగతి నుండె నంత;

—: అంబిక శ్రీకృష్ణునిఁ బ్రార్థించుట :—

అంబరకేశాంగమర్థంబుఁ గొన్న
యంబరాంబర జగదంబ యేతెంచి
కరకరిఁ బోరు శంకరశార్ఙ్గధరుల
నిరుపురకడఁజొచ్చి యేపార నిలిచి
హరిమోముఁజూచి యిట్లని నుతియించె.
"వరద! జగన్నాథ! వసుదేవపుత్ర!
దేవదేవారాధ్య! దివ్యస్వరూప!
గోవింద! మధువైరి! గోపాలవంద్య!
నీవు మేల్కని చూడ నిఖిలంబుఁ బుట్టు
నీవు నిద్రించిన నిఖిలంబు నడఁగు!
మాయచే నఖిలంబు మాయగావించు
మాయస్వరూప! చిన్మయ! హృషీకేశ!
మూఁడుమూర్తులు నీవ మొగివానిమీఁద
పోఁడిగాఁ బెరిగెడి పొడవవు నీవ 990
బాణుఁడు తనకు సద్భక్తుఁడుగాన
స్థాణుఁడాతనికినై సమరంబు సేసె;
భక్తవత్సలుఁడగు పరమాత్మ నీకు
భక్తుఁడుగాని నీపగవాఁడు గాఁడు.
ఇతనికి నీకును నేమి భేదంబు?
హితమతిఁ దలపోయ నేకరూపంబు!

నీనామమే ప్రొద్దు నిష్ఠతో జపము
పూని యనుష్ఠింతుఁ బుండరీకాక్ష!
నను జూచి యైనను నాగకంకణుని
ననుకంప వీక్షింపు" మని సన్నుతింప
నాతతజయశాలి యైన కృష్ణుండు
శీతజ్వరము మాన్చెఁ జెచ్చెర నంత.

—: బాణుని రెండవ యుద్ధము :—

అంతయుఁ గని బాణుఁడట రథం బెక్కి
యంతకాకారుఁడై హరిమీఁదఁ గవిసి
యురుతరకనకపుంఖోజ్జ్వలంబైన
శరపరంపరలు భీషణముగాఁ జొనుప
హరి వాని బాణంబులవలీలఁ దునిమి
యురుబాణ మొక్కటి నురమేయుటయును;
క్రమ్మర మూర్ఛిల్లి క్రన్నన దెలిసి
యమ్మురారాతిఁ బెక్కమ్ముల నొంచి
భల్ల మొక్కటి వామభాగంబు నొంప
విల్లూడి పడుటయు విష్ణుఁడు కనలి
ధారుణి వడఁక పాతాళంబు బదర
వారాసి కలఁగ దిగ్వలయంబు పగులఁ
దారలు డుల్ల నుత్తానచక్రంబు
దారుణశక్తిచే దనుజుని వైచె!
అరమంట లందంద యెగసి మిన్నంద
నురుము చందంబున నురుఘోష మెసఁగ
గుటి మానికొమ్మలు కుప్పలై పడఁగ

సటికినక్రియ భీషణ స్ఫూర్తి మెఱయఁ
గటక కేయూరకంకణ హేతిరుచులఁ
బటుతరంబుగ బాణుబాహులు నఱుకఁ
గని నీలకంఠుఁడు కమలాక్షు కడకుఁ
జనుదెంచి భక్తవాత్సల్యతఁ బలికె
"విశ్వజగన్నాథ! విశ్వరూపాఖ్య!
విశ్వవిశ్వంభర! విశ్వసంహార!
వేదాంగవాహన! వేదాంతవేద్య!
వేదగోచర! సర్వ వేదాంతకృష్ణ!
అవని భారముమాన్ప నసురాళిఁ దునుమ
నవతరించినవాఁడ వంభోజనయన!
నీవాదిమూర్తివి నిఖిలమూర్తులును
నీవే కాకొండక నెఱిఁజూప గలఁడె?
బాణాసురుఁడు నాకు భక్తుఁడు వీని
బాహులన్నియుఁ ద్రుంపఁ బంతంబుగాదు.
ననుగృపఁ జూచి మన్నన నాల్గుచేతు
లునుపవే యనుటయు నుగ్రాక్షుఁ జూచి
గరుడుని డిగి వచ్చి కరకంజకేలుఁ
గరములఁ గీలించి కమలాక్షుఁ డనియె.
"నీ భక్తుఁడన నేల? నిగిడిన ప్రొద్దు
మాభక్తుఁ డీతఁడు మాప్రాఁతవాఁడు
మాన్యుఁడు ప్రహ్లాదు మనుమని కొడుకు
ధన్యాత్ముఁడగు బలితనయుఁడు గాన
నీతని కరుణించి యిచ్చితినాల్గు
చేతులు, నినుపూజ సేసెడికొఱకు

నీ భక్తులగు వారు నెఱి మాకుఁ బ్రియులు
మా భక్తులగువారు మఱి నీకుఁ బ్రియులు
గాక యెందును వేరు గలదయ్య మనకు?
శ్రీకంఠ!'' అని పల్కి శివుని వీడ్కొలిపి
చెలువార నాలుగు చేతులుఁ దక్క
బలితనూభవు వేయి బాహువుల్ ద్రుంచి
వేచి నెత్తురు గ్రమ్మ నేపార మేను
పూచిన మోదుగుఁ బోలుపారు నతఁడు
హరిపాదాంబుజముల కండండ మ్రొక్కి
పరమసదానందభరితుఁడై పలికె
" ఆదినారాయణ! అఖిలసన్మునులు
వేదాంత విదులును వెదకంగ లేని
భవదీయ శ్రీపాదపద్మయుగ్మంబుఁ
దవిలి కొలువఁగఁగంటి ధన్యుఁడనైతి!
అన్ని చేతులు నేల యీశానుపూజ
కున్న చేతులె చాలుఁ సురేంద్రశయన!''
అని పల్క విని బాణు హరి డాయఁబిలిచి
తనువెల్ల నిమిరి ఖేదంబెల్ల మాన్పి
యమరత్వమును బ్రమథాధిపత్యమును
గమలాక్షుఁ డిచ్చిన గడుసంతసిల్లె.

—: ఉషాకల్యాణము :—

బలిపుత్రుఁడును నాత్మభవనంబునకును
బలకృష్ణ సాత్యకి ప్రద్యుమ్నముఖులఁ
గొనిపోయి పూజించి కొమరారు వేడ్క

ననుపమ మణి భూషణాదు లర్పించి
యయ్యుషాంగనతోడ ననిరుద్ధుఁ దెచ్చి
యయ్యాదవాధ్యుల కర్థి మ్రొక్కించి
సకలవస్తువులును సమకూర్చి తెచ్చి
ప్రకట మంగళమైన బలుమూహూర్తమున
ననిరుద్ధయుషలకల్యాణవైభవముఁ
బెనుపారఁ జేయించి పెండ్లింటిలోన
నందఱు భక్ష్యభోజ్యాది వస్తువుల
నందంద తనిపి యాయసురాధిపుండు
వేయురథంబులు వేయుమేనుఁగులు
వేయువాజులఁ బదివేలు ధేనువుల
బహురత్నభూషణప్రముఖాంబరముల
బహుళదాసీజనప్రముఖసంపదల
నల్లుని కింపార నరణంబు లిచ్చి
యుల్లముల్ చిగురొత్త యొప్పారు వేళ
ననిపిపుత్తెర నాయాదవోత్తముఁడు;
అనుకంపబాణుఁ గృతార్థునిఁ జేసి
మన్నించివీడ్కొల్పి మహితసంపదల
నన్నయుఁ దానును నరిగె ద్వారకకు.
అనిరుద్ధుఁడునుషయు నిత్యానందలీల
మనసిజక్రీడ నెమ్మది నోలలాడి
రీపుణ్యకథవిన్న నిష్టసౌఖ్యములుఁ
బ్రాపించు భవరోగబాధలు మాను
ధనధాన్యబహుపుత్రదారాభివృద్ధిఁ
ఘనరారకృష్ణుఁడు ఘనలోకమిచ్చు

నని చెప్పుటయు విని యభిమన్యసుతుఁడు
వినుతుఁడై శుకయోగివిభున కిట్లనియె.
"ఘనపుణ్యుఁడగు హరి కల్యాణకథలు
విని కృతార్థుఁడనైతి విష్ణుఁడు మరియు
ధారుణి పాలించి ధర్మవర్తనల
నేరీతి విహరించె? నెఱిఁగింపుఁడ" నిన
మధువైరికథలవాఙ్మనసగోచరము
లధిప! యేర్పడ వినుమని చెప్పఁదొడఁగె.
అని యిట్లు నిత్యధర్మారంభు పేర
జనలోకనవపారిజాతంబు పేరఁ
జతురకళాపూర్ణచంద్రుని పేర
నతులనైభవనిర్జరాధీశు పేర
శోభితనవరూపసూనాస్త్రు పేర
నాభళమంత్రికందామాత్యు పేరఁ
గోరి భరధ్వాజగోత్రసంజాతు
డారూఢమతి నయ్యలార్యనందనుఁడు
శృంగారరసకళాశ్రితవచోధనుఁడు
సింగనామాత్యుఁడు చెలువగ్గలింప 1050
సలలితరసభావశబ్దగుంభనల
వలనొప్ప శ్రీభాగవతపురాణమున
మహనీయమగు దశమస్కంధసరణి
విహితలీలలనొప్పు విష్ణుచారిత్ర
మారూఢభక్తి కల్యాణకాండంబు
నారవితారార్కమై యుండఁ జెప్పె. 1053

కల్యాణకాండము సమాప్తము.

శ్రీరస్తు.

శుభమస్తు.

ద్విపదభాగవతము.

జగదభిరక్షకాండము.

శ్రీరమ్యుఁడగు పుండరీకలోచనుఁడు
ద్వారకాపురినున్న తఱినొక్కనాఁడు

—: నృగుని శాపవృత్తాంతము :—

సాంబుఁడులోనుగా సకలకుమాళ్లు
నంబుధితీరవిహారణ్యభూమి
మృగయానురక్తులై మెలఁగుచుఁ దప్పి
తగ నిట్రికందువఁ దడయక వెదకి
యొకనూతిలో నొక్కయూసరవల్లి
వికలమైపడియుండ వెఱఁగంది చూచి
"యెన్నడుపొడగానమిట్టిగాత్రంబు
నిన్ని వన్నెలుగల యూసరటంబు
కటకటా! ఈ కూపగతమైనదనుచుఁ
బటుశక్తి నందఱుబట్టి యీడ్వఁగను
వెడలకయుండిన వెన్నునితోడ

కడువేగఁ జెప్ప నక్కడికేఁగుదెంచి
కూపగతంబైన కృకలాసకంబు
శ్రీపతి వీక్షించి చేతను దివియ
నది దివ్యపురుషుఁడై నంబుజోదరుని
పదపంకజములకు భక్తిమ్రొక్కుటయు
హరిజూచిపలికె "పుణ్యాత్మనీకిట్టి
నరటజన్మంబేల సమకూరె"? అనుఁడు
"అనఘాత్మ! నృగుఁడ నిక్ష్వాకువంశజుఁడ
బెనుపడ సంపదఁ బేర్చినవాఁడఁ
దారకంబులు వృష్టిధారలు నిసుక
వారాసితరగలు వడినెన్న వచ్చు
గాని నే విప్రసంఘములకు నిచ్చు
ధేనుసంఖ్యలు గణింపఁగఁజాల
నొకపుణ్యదినమున నొకవిప్రవరున
కొకగోవునిచ్చిన యరక యాకుట్టి
క్రమ్మర నామంద గలసిన నెఱుఁగ
కమ్మిత నొక బ్రాహ్మణాధ్యుని కొసఁగ
మును ధారకొన్న యాముసలి బ్రాహ్మణుఁడు
తనకుట్టి తప్పినఁ దడవుచు వచ్చి
యా విప్రునింటిలో నేపారుచున్న
గోవును గొనిపట్టుకొనిపోవ నాపి
"యేమి రాజులు చెప్పెదీ కుట్టినాకు
భూమీశ్వరుఁడు ధారపోసినవాఁడు
రాజుచే మును పరిగ్రహముఁగన్నాఁడ
యాజగంబెఱుఁగు నాయిది కుట్టియగుట

ధరణీశుకడకుఁ బోదము రమ్మటంచు ;"
"నిరుపురు నాకడకేతెంచి నన్ను
దీవించి యిద్దఱుఁ దెఱఁగెల్లఁ జెప్ప
భావించి రెండవ బ్రహ్మణుఁజూచి
వేవిరప ! మీకు వివరింపనేల
యీవిప్రునకు మున్ను యిచ్చిన కుఱ్ఱి
తోఱఁగంది వచ్చినా దొడ్డిలోనున్న
యెఱుఁగక నిచ్చితి యీప్పొసైచి
వెలయ నీకుఱ్ఱి యీ విప్రునకిమ్ము
నలియకఁ గొనిపొమ్ము నూఱు ధేనువుల"
ననవుఁడు నవ్విప్రుఁడనలంబువోలెఁ
గనలచుఁ బరుషవాక్యముల నిట్లనియె
"ద్విజునకిచ్చిన సొమ్ము వీడ్పడ నిచ్చు
కుజనుండు దుర్గతిఁ గూలు పెక్కేండ్లు
దరఁ బ్రతిగ్రహధనత్యాగి దుర్ఘటము ;
పరగంగ ధపమీని పతి జంబుకంబు
నగుదురిట్లెఱిఁగియు నన్యాయమాడఁ
దగదయ్య నాకిచ్చి ధర్మచారిత్ర !"
ఎన్ని చెప్పిన కుఱ్ఱి నీనంచు నతఁడు
గ్రన్నన దనయింటికడుకఁ గొంపోవ
యీవిప్రవరుఁజూచి యిట్లంటి "నీకు
యీవట్టి మొడవేల ? ఇదె నీకు లక్ష
గోవుల నిచ్చెదఁగొని నీవు కరుణ
కావవే నన్ను దుర్గతిఁద్రోయ" కనుఁడు
"ధారుణీశ్వర ! నాకుఁ దగ దొంగటాలు

[1]ధారవోసెద వేట దానంబు నీవు
కుఱుమట్టు పొడవును కొమ్ములుగలిగి
తెఱగగు చన్నులు తీర్చైన తోcక
చక్కదనము నొక్కచక్క మేయుటయుc
నెక్కడ విడిచిన నిల్లుచేరుటయుc
గ్రేపులు బిలుచునర్మిని మాశిసువు
తేప్రొద్దు నేడిన నీడనిచ్చుటయు
కడుసాదునై లక్ష్మిగతి నింటిలోన
నుడుగక నీధేనువుండిన జాలు;
యిదిదప్పిపోయిన నింటివారెల్ల
మదిలోన మలమల మఱుcగుచున్నారు;
యీకుత్తినాకు నీ వీవోవలేని
రోశాఱులుమ జెప్ప కిట్లొండు మాట
నాడితి కృకలాసమైయుండు" మనుచు
నాడి బ్రాహ్మణుcడు శాపంబిచ్చె నంత.
వడవడ వణకుచు వసినేcగి యతని
యడుగులపైcబడి యతనితోనంటి
"నీకష్టజన్మంబు నేనోర్వజాలc
జేకొని నన్ను రక్షింపవే" యనిన
"హరి లోకరక్షార్థమై కృష్ణుcడనcగc
బరగు నాతని కరస్పర్శమాత్రమున
నీకష్ట శాపంబు నీcగి నీపుణ్య
లోకంబు నొందు సుశ్లోక! పొమ్మనిన"

---

[1] ధారవోసెదవు+ఏట. ఏట=పక్షపాతము.

తడయక యీకష్టతను బొంది యిందుఁ
బడనిపాటులఁబడి పద్మాయతాక్ష!
వేదాంతవేద్యులు వెదుకంగలేని
నీదివ్యచరణ సన్నిధిగంటి మంటి
పనివినియెదనో కృపారసపూర్ణ!
అనిచెప్పి కృష్ణున కందంద మ్రొక్కి
కనకవిమాన సంకలితుఁడై నృగుఁడు
చనియె దివ్యులుగొల్వ జంభారిపురికి
అతఁడు వోయినఁజూచి యద్భుతంబంది
శతదళనేత్రుఁడచ్చటివారి కనియె.
"హాలాహలాభీలమగు వహ్నికంటెఁ
గ్రాలును విప్రవర్గపుకోపవహ్ని
వారల సొమ్ములెవ్వరు హరించినను,
దారుణలీల బాధలఁ బెద్దగాల
మలమటఁబొంది కీటాదులై పుట్టి
పొలిసిపోదురు కులంబునుఁ గూలు
నదిగాన విప్రుల యర్థమీభంగి
మదిఁ జూడవలయు నెమ్మదిఁ గోరువారు"
అనుచు పుత్రులు దాను నరిగి మురారి
తనమందిరమున సంతసలీల నుండె.

—: వసంతఋతువర్ణనము :—

అంతట సకలలోకానందమగుచుఁ
గంతుని సామ్రాజ్యఘనలక్ష్మి యనఁగ
పరమానురాగసంపన్నకారణము

విరహిమానసమహావిద్వేషణంబు
శుకకోకిలాలాపసుస్వరప్రదము
ప్రకటితదంపతిప్రాణవల్లభము
మధుపకుటుంబికామందిరాంగణము
మధురసౌరభశైత్యమాంద్యకారణము
[1]ప్రాలేయకులవార్ధిబడబానలంబు
నానొప్పి వనముల నవకంబులెక్క
మానుగానేతెంచె మధుమాసలక్ష్మి.
తరులతావలులకుఁ దమకంబులెక్క
పరిమళంబై మందపవనుఁడు వీచె;
గుములెక్క తరులెల్లఁ గొనచిగురాకు
గములు క్రొన్నన నవకపు మొగ్గ మ్రొగ్గ
వలిమొగ్గ క్రొవ్విరి వలపులు గులుక
వెలిపూవు నూనూఁగు పిందెలుగాయ
కసుగాయ పులికాయ కడునొప్పు దోర
పసనుపండులు పనిపండులు గలిగి
తరువు లెల్లను గల్పతరువుల భంగి
పరువమై చూపట్టు పరిమళశ్రీల!
వారంతి వనములు వారనగలిగి
వాసికినెక్కె చామంతులు పూచె;
గొజ్జంగలలరుల గొమరారు మరుని
సజ్జపట్టులభంగి సౌరభంబొలసె;
కందర్పుటమ్ముల కరణిం వెడలి

1 ఒకపాదము కనపట్టుచున్నది.

సింధువారంబులు చెన్నారఁ బూచె ;
మగువలగండూష మధుకేళిఁ దేలి
పొగడలామని వేళఁ బొగడొందఁ బూచె ;
తన్నాసపడి చూడఁ దరుణీజనంబు
తన్నాసపడి పూచె దగ నశోకంబు ;
తన్నిన నలరుటే తగ వంచు సతుల
కన్నుసన్నలఁ దిలకంబు చూపట్టె ;
సుదతుల కౌఁగిళ్ల జొక్కులఁ జొక్కి
ముదమంది కురవకంబులు మ్రానుపడియె ;
పాటలు చెవివిని పాటలీతరులు
పాటిల్లె సతుల యాపాటల నలరి ;
సంపంగిపూదేనె చవిఁ జొక్కి క్రింద
గుంపులై యలరెడు గొదమతుమ్మెదల
పానాభిరతిఁ జొక్కి పతులును సతులు
గానంబు లొనరించు గతిని జూపట్టె ;
కాయజుఁడదె దండు గదలి యేతెంచె
రాయడి యడలి జోరన గూడుఁ డనుచుఁ
గోయని యెలమావి కొమ్మల మీఁదఁ
గోయిల లెలిగించె కొమరగ్గలింప;
భావజు త్రైలోక్యపట్టంబుగట్ట
దీవించఁ జనుదెంచు ద్విజులచందమునఁ
జెలరేఁగి యెల్లెడఁ జిలుకలు మ్రోసె ;
వెలుఁగొందు చద్రుఁడు వెన్నెలతేట
పరువంపు చిన్నిపూపాటన నమర
మురిపెంపు నవ్వు కెమ్మోవులఁ దనరఁ

దిలకించు చందన తిలకంబు లలర
కలికెలు మేన సత్కలికలై తనర
వనములు నిత్యయౌవనలక్ష్మిఁ జెంది
వనితలచందమై వలనొప్పఁ జూడ
ఈభంగి నామని యేపార సీరి
యాభీరుకాంతల నాత్మలోఁ దలఁచి ;

—: బలరాముఁడు వ్రేపల్లెకు నరుదెంచుట :—

హరికి నెఱిఁగించి యట రథం బెక్కి
యరుదెంచె వ్రేపల్లె కాప్రొద్దె కదలి.
ఏపారఁ జనుదేర నెదురేఁగి యంత
గోపయశోద లక్కునఁ జక్కఁజేర్చి
" నాతండ్రి ! నాయన ! నాముద్దుకూన !
ఏతెంచితే మమ్ము నిందఱుఁ జూడ
దేవకియును వసుదేవుఁడు హరియు
నీవు రోహిణి నెమ్మి నెలతలు సుఖులె ? "
అని ప్రేమ నడుగుచు నర్మిలి పుత్రుఁ
గనుఁగొని హర్షాశ్రుకణములు దొరఁగ
సంతసింపుచునుండ సకలగోపికలు
నంతలో నరుదెంచి హలపాణిఁ గాంచి
సేమంబుఁ జెప్పి తత్సేమంబు లడిగి
యామోహరసవార్ధి నండండ తేలి
హలియు మజ్జనఁ భోజనాది కృత్యములు
సలిపి వారునుఁ దాను సంతోషలీలఁ
గలసి వినోదించి కాళిందితీర

ములను బృందావనంబునఁ గ్రీడగలిపె.

—: బలరాముఁడు వ్రేతలతో నెమునాతీరమందుఁ గ్రీడించుట :—

తాను గోపికలును దనపిన్నవాఁడు
పూని క్రీడించుచాడ్పునఁ గ్రీడగలిపి;
పసిఁడి కోరల నుంచి పడతులు సీధు
వసలారఁ దనియంగ నందఱుఁ గ్రోలి;
తనివోక కాళిందితటతరుశ్రేణి
తనరారు నీడలఁ దగ విశ్రమించి;
వరుణసంభవయైన వారుణిఁదేలి
తరమిడి బలభద్రుఁ దలపెల్ల నెఱిఁగి
పరిమళమాధుర్యఁ భరితమై నిండఁ
తరుకోటరమున నుద్భవమొంది నిగుడఁ
గని ప్రలంబారి యక్కాంతలుఁదాను
దనుపారియున్న కాదంబరిఁ గ్రోలి
మానినిగండూషమదిరారసంబు
లాని మన్మథ కేళి నందంద తేలి
మదమత్తి తన్ను దామఱచి గోపాల
సుదతులింపు నడిమి నూరెల నిలువ
ఘనకరిణులలోని గజము చందమున
ననువార నందవిహారంబు సలుపఁ
జెన్నారు మోవులజిగి జేగుఱింపఁ
జన్నుల కొంగులు జార పయింట
వెన్నులపై నీలవేణులు నెఱయఁ
గన్నులందును సోయగములు ప్రమాన్పడఁగఁ

గానులు నులియంగఁ గరతాళగతుల
సానురాగంబుల శౌరిఁ బాడుచును
సన్నులహాయులఁ జతురులాడుచును
నన్నులన్నుల వెడ యాటలాడుచును
సీరితోఁ బలుమారు చెనకి నవ్వుచును
మేరలు మీఱి సమేళంబు లాడి
కలసి వినోదింపగా సీరపాణి
యలసి యంగము సోల నందంద సొక్కి
వెలసిన నెరివేణి వ్రేలాడ చమట
కలసి కస్తూరి మెక్కి వలువ లెల్ల
గటకాంగుళీయకగ్రైవేయహార
పటుకిరీటప్రభాపటలి శోభిల్ల
మదియించు దివిజసామజము చందమున
నెదురెవ్వరును లేక యేపు దీపింప
తరుణులఁ దనుగొల్వఁ దరులతావలులఁ
బరికించి చిత్తవిభ్రాంతిమై పలుకు;
"ఏలకో! ననుజూచి యీరాజశుకము
శీలించి మొగమెత్తి నేయుచున్నదియ!
నాయంబరంబుల నలుపెల్లఁగొన్న
దీయలి!" అని కన్ను లెత్తిజేయుచును
దరువులెల్లను నేడుఁ దనుజూచి నవ్వ;
"నరుణించె కింశుకంబది యేమి!" అనుచు
వదనంబు వలువట్లు వట్టి మైదప్పి
గదిమి దిగ్గనలేచి కాళిందిఁ జూచి

—: బలరాముఁడు యమునను నాగలిచే నెత్తుట :—

"ఓ సూర్యకన్యక! ఓ లోకమాత!
ఓసారసల్లాప! ఓసారసాక్షి!
నీరువట్టుము లేక నిలువంగజాల
బోరన నుదకంబుఁ బోయవే!" అనుచుఁ
బలుమారు పిలిచినఁ బలుకక యున్నఁ
గలుషించి పరుషవాక్యముల నిట్లనియె.
"పిలిచిన నామాట పెడచెవిఁ బెట్టి
పలుకవు మదిలోన భయమంది రావు!
మలినాంగి! నీమేని మదమెల్ల నడఁచి
దళనంబు సేసి యుద్ధతమాన్తు" ననుచు
నదలించి హలమున నమ్మహాతటము
విదళించి తివిసిన వెఱఁగొంది యమున

—: యమున బలరామునిఁ బ్రార్థించుట :—

వడవడ వడఁకుచు వచ్చి తాలాంకు
నడుగులపై వ్రాలి యరుదొందఁ బలికె.
"ఓ సర్వలోకేశ! ఓ సుప్రకాశ!
ఓ సౌమ్యహృద్గేయ! ఓరౌహిణేయ!
ధరణిభారముఁ బాప దనుజుల నడఁపఁ
గరమర్థి దేవకీగర్భంబునందుఁ
జెలువారఁ బుట్టిన చెలువుఁడ వీవ!
బలభద్ర! బలప్రలంభధ్వంసరామ!
జడసంగతి బలచంచలచిత్తమలినఁ

దడయక నీ మహాత్మ్యముఁ గానఁ గలనె?
నెలతలు సేసిన నేర్పు నేరములుఁ
దలఁకక లోకేంద్రు ధన్యులే ప్రొద్దు"
అని వేడుకొనుచున్న యమున మన్నించి
ఘనదయామతి హలకర్షంబు విడిచె.
ప్రీతిఁ గాళింది విభేదనుండనుచు
నాతని దీవించి రమరసంఘములు!
బలుఁడు నాఁగట గొల్వ వాపినచోటు
బలతీర్థ మన ధాత్రిఁ బ్రఖ్యాతమయ్యె.
అచట కృతస్నాతులైన మానవుల
కచలిత విష్ణులోకానంద మొదవు!
ఈ భంగి బలభద్రుఁ డెంతయు వేడ్క-
యాభీరు సతులతో నెమునఁ గ్రీడించి
యేపారు నిబ్బంగి నీయాఱు నెలలు
వ్రేపల్లెలోపల వేడ్కలు సలిపి
హరిఁ జూచు తలఁపున నట ద్వారవతికి
నరుదెంచెఁ బ్రజబాలలర్థిఁ దన్నునుప

—: పౌండ్రక వాసుదేవుని వృత్తాంతము :—

నాలోన గర్గదేశాధినాయకుఁడు
పాలసచిత్తుఁడు పౌండ్రభూవిభుఁడు
హరితో విరోధియై యతని చిహ్నములు
తరమిడి ధరియించి తానంతఁ బోక
వాసుదేవుండను వలనొప్పఁ బేరు
భాసురంబుగఁ దాల్చి పటుశక్తి మెఱసి

యక్షౌహిణీద్వితయము తన్నుఁ గొలువ
నతులితబలశాలియై దండు వెడలె.
ఆరాజునకు మిత్రుఁడై కాశిరాజు
ధీరుఁడక్షౌహిణీ త్రితయంబుతోడఁ
బటుశక్తి నతనికి బాసట యగుచు
భటదంతిహయరథప్రతతితో నడువ
నీరసంబునఁ బౌండ్రుఁడే తెంచి పేర్మి
ద్వారకానగర ముద్దతి డాయవిడిసి

—: పౌండ్రుఁడు దూతను శ్రీకృష్ణుని వద్దకుఁ బనుచుట :—

హరి సన్నిధికిఁ దక్షుఁడను దూతఁబనుప
నరుదెంచి తగ సుధర్మాభ్యంతరమున
వృష్ణిభోజాంధక వీరులు గొలువ
నిష్టవర్తన నున్న యిందిరారమణుఁ
గనిమ్రొక్కి తనవచ్చు కార్యమంతయును
వినుపించఁ జొచ్చెను వెఱపింత లేక.
"ఆ పౌండ్ర నృపతి యాహవదండపాణి
భూపాలతిలకంబు పుత్తెంచె నన్ను.
ఆతఁడు నీతోడ ననుమన్న మాట
లాతతంబుగ విను మంభోజనయన!
వసుధ భారము మాన్ప వైరుల నడఁప
దెసలఁ బెంపఁగ వాసుదేవుఁడ నేను
నాచిహ్నములుఁ దాల్చి నా పేరుఁ దాల్చి
యీచావుఁ దెచ్చుకో నేఁటికి నీకు?
ఘనగదాశంఖచక్రమును శార్ఙ్గమును

గనకాంబరంబును గరుడకేతనము
మకరకుండలములు మణికిరీటంబుఁ
బ్రకటంబగుజలసత్ప్రసవమాలికయు
నివినాకు వేవేగ నిచ్చి ప్రాణముల
సవరించుకొని నన్ను శరణంబుఁ జొరుము;
కాదేని నాతోడ కదనంబు సేయ
నాటఁ బేర్చి రమ్మని చెప్పు'' మనుఁడు;
విని జనులందఱు వికవిక నగఁగ
ఘనుఁడు కృష్ణుఁడు వానిఁ గనుఁగొని పలికె.
"కండక్రొవ్వునఁ గన్నుఁ గానకఁ బెక్కు-
దుండగంబులు ప్రేలి త్రుళ్లుగాకేమి!
భండన భూమిలోఁ బరిమార్చి వాని
కండలు భేతాళగణముల కిత్తు."
అని పల్కి దూతకు నర్ఘ్యవస్తువులఁ
దనిపి వీడ్కొలుప నాతఁడు పౌండ్రుతోడ
హరి వాక్యములు జెప్ప నతఁడు కోపించి
దురమునకేతెంచె దోర్గర్వ మెసఁగ.

—: పౌండ్రుఁడు హరినిఁ దాఁకుట :—

బహుదళంబులతోడఁ బౌండ్రుఁ డేతేర
నహిమాంశు సమతేజుఁడగు వెన్నుఁడెఱిఁగి
పరఁగు సారథ్యదర్పంబు మెఱయఁ
దేరెక్కి శస్త్రాస్త్రదీప్తులు నొలయఁ
బాంచజన్యధ్వని పరిపంథి సేనఁ
జంచలించఁగ వచ్చు శౌరిపై నడరి

పరిఘతోమరగదాప్రాసచక్రములుఁ
గురిసిన, మురవైరి క్రూరబాణములు
నడవుల కేర్చు కాలాగ్ని చందమునఁ
దొడరి సేనలనెల్ల ద్రుంచివైచుటయుఁ
గనుఁగవ కెంపొందఁ గడఁగి పౌండ్రుండు
తనసేనఁబురికొల్పి దళములఁ దాకె.
కృత్రిమ చక్రంబుఁ గినిసి వైచుటయుఁ
శత్రుఁడు బెగడ నాచక్రంబు నఱకె;
గదయును విల్లును ఖండించి తేరు
చిదురుపలుగఁ జేసి సిడముఁద్రుంచుటయు
బఱిగొని వాలును బలుకయుఁ గొనుచు
నఱిముఱి నార్చుచు నరుదేరఁజూచి
హరి శార్ఙ్గమున భల్లమరివోసి కంఠ
మరుదార లక్షించి యార్చి వైచుటయు
మకరకుండలరత్నమకుటంబు తోడఁ
బ్రకటోల్ముఖము భంగి పడియె తచ్ఛిరము.
కూలిన పౌండ్రుఁ గన్గొని సేనలెల్ల
నాలచందంబున నందంద పఱచె.

—: పౌండ్రుని మరణమునుగాంచి కాశిరాజు శ్రీకృష్ణునిపై గవిసి మడియుట :—

కని కాశిరాజు "నేఁగలుగంగ నేలఁ"
గనుకని పార" నొక్కట నిల్వఁడనుచు
దళములఁ బురికొల్పి దైత్యారితోడఁ
దలపడి బహుబాణతతుల నొప్పింపఁ

గోలవ్రేసిన ప్రోఁగు కోల్పులిభంగి
వాలమ్ములురమున వడిఁగీలు కొలుపఁ
[1]గాలాగ్నిసదృశభీకరచక్రనిహతి
ముడివడు బొమలతోఁ బొలుచు మస్తకముఁ
బడవైచి యార్చె; నీ భంగి శాత్రవుల
నిరువురఁ బొలియించి యిందిరాధీశుఁ
డరుదెంచె ద్వారక కమరాలి పొగడ.

—: కాశిరాజు కుమారుఁడు రుద్రుని వరమును బొంది కృత్తిని బుట్టించుట :—

కాశీశ్వరుని తల ఘనచక్రనిహతిఁ
గాశిగాఁగూలినఁ గని పౌరులెల్ల
నడరి సోద్యంబంద యాయొక్క శిరము
పడియె కుండలమణిప్రభలతో నపుడు.
అతివలు దుఃఖంప నతని నందనుఁడు
సితకీర్తియగు సుదక్షిణుఁడను వాఁడు
తన తండ్రి తల యాటఁదా నిశ్చయించి
ఘనభక్తి నగ్నిసంస్కారంబు సేసి
యతుల సమాధి నిష్ఠాత్ముఁడై ప్రమథ
పతినాత్మ నిలిపి తపంబాచరింప;
హరుఁడు ప్రత్యక్షమై "యడుగుము నీకు
వరమిత్తు" ననుటయు వాఁడు "మజ్జనకుఁ
జంపిన పాపాత్ము సమయించు నట్టి

[1]ఒకేపాదమున్నది

పెంపు ప్రసాధింపు భీమాక్ష! అనుఁడు
ఆ దేవుఁడును "దక్షిణాగ్ని గుండమున
నాదరంబున విప్రులాభిచారాఖ్య
హోమంబు సేయఁగ నొకకృత్తి పుట్టి
పోమిచ్చి నీ శత్రుఁ జఱుపుచ్చు" ననుచు
మాఱఁడదృశ్యుండయ్యె నంత ఋత్విజుల
నరుదార వేల్పింప నాయగ్ని వలన

—: అగ్నిలో నుండి పుట్టిన కృత్తి శ్రీకృష్ణునిపై వెడలుట :—

నాలోన భయదజిహ్వాలవక్త్రంబు
ఫాలనేత్రంబును బాహాశతంబు
శూలతోమరగదాక్షురికాదిభిండి
వాలచక్రములు దుర్వారాయుధములు
చటులకఠోరదంష్ట్రలు తాడనములు
కుటిలపు బొమ్మలు క్రూరద్రుష్టులును
దీర్ఘతాభీలత తీవ్రాట్టహాస
గర్ఘరస్వరములు ఘనశరీరంబు
నడర లోకములెల్ల హాఁడొక్కవేట
మడియింపఁ బుట్టిన మాడ్కియో యనఁగఁ
బదతాడనముల భూభాగంబు వగుల
నదరి [1]లోహితవర్ణ మదరి యందంద 190
"ఎవ్వని బఢిమార్తు నిట పంపు మనుఁడు"
నవ్వాసుదేవుని నడచిరమ్ము" నిన

---

[1] అర్థము చింత్యము

బహుభూతఢాకినీప్రతతితోడ వచ్చి
దహనార్చు లాలయ నాద్వారకఁ జొరఁగ
కారగ్ని దరికొన్న ఘనసత్వచయము
పారెడుగతి జనప్రతతి రేఁపఱచి
యతివలతో జూదమాడుచు నున్న
శతదళాయతనేత్రు సన్నిధి నిల్చి
"ఇదె యొక్క కృత్తి యహీనాగ్ని శిఖలఁ
గదిసి పట్టణమెల్లఁ గాల్చుచు వచ్చె
నిక్కడ దిక్కు లేదీశారిఁ గడపి
గ్రక్కున మమ్ములఁ గావవే కృష్ణ!"
అని యార్తులై పలుక నాపౌరజనులఁ
గని కేల వారించి కడకంట నగుచు
నది మహేశ్వరకృతియా కృత్తి యగుట
మదిలోన నెఱిఁగి సౌమ్యజ్ఞాన విభుఁడు;

—: శ్రీకృష్ణుఁడు సుదర్శనమును గృత్తిపై పనుచుట :—

తనుగొల్చియున్న సుదర్శన పురుషుఁ
గని నల్ల నవ్వుచు కనుసన్నఁ బనుప
నమ్మహాచక్రంబు హరి యాజ్ఞఁ బూని
క్రమ్మన నేతెంచి కాలాగ్ని వోలె
శతయోజనోత్తాల చటుల విగ్రహము
శతభుజ మహోగ్రశస్త్రాస్త్రములును
ఘనసహస్రార్కనిర్గతతీవ్రరుచులఁ
బెనుమంటలెగయ నాభీలమై పేర్చి
హరి చక్రమేతెంచు టాలించి కృత్తి

మఱలె బిట్టొఱలుచు మది విహ్వలింప
పఱగంగ నయ్యేదుప్రవరసాధనము
యఱిముఱి వెనుకొన నదికాశిఁ జొచ్చె.
చొచ్చిన నిట్టట్టు సురగంగ నీక
నచ్చక్ర మడరి ఘోరానలశిఖల
నాఋత్విజులతోడ నాకృత్తితోడ
నారాజుతోడ జనావళితోడ
ఘనశతాంగక వాజి గజశాలతోడ
ధనధాన్య వస్తు సంతానంబుతోడఁ
[1]బాలుపారుసౌధగోపురములతోడఁ
గాశీపురము చక్కగాఁ జేసి కాల్చి
యీశేషి హరి పాలికేతెంచి మ్రొక్కె.
నీకథావర్ణన మెల్ల వారలకు
ప్రాకటకృత్యముల్ బాధలు నడఁగు
పుత్రసంపదలును భోగసంపదలు
శత్రుక్షయంబు మోక్షము నిచ్చుచుండు.
అని చెప్పటయువిని యభిమన్యసుతుఁడు
వినతుఁడై శుకయోగివిభునకిట్లనియె.
"ఆ మందలో నుండి యరుదెంచి యచట
కామపాలుండే మిగతి విశ్రమించె?
ఆతని చరిత్రంబు ననిశంబు వినఁగఁ
గౌతుకం బయ్యె నాకథఁ జెప్పు" మనిన

[1]ఒకే పాదము కన్పట్టు చున్నది

—: ద్వివిదుఁడను వానరుఁడు తన చెలికాఁడగు నరకుని
జంపినందులకుఁ బగఁబూని చెలరేఁగుట :—

వినవయ్య కురునాథ! ద్వివిదుండనంగ
వనరాశి మైందుని తమ్ముఁడు ఘనుఁడు
గిరిచరాధిపుఁడు సుగ్రీవుని మఱఁది
నరకుని చెలి మహోన్నత బలాధిపుఁడు
నారాయణునిచేత నరకుఁడు ద్రెగినఁ
గ్రూరవార్తకు మదిఁ గుమిలి మర్కటుఁడు
హరి నడఁచెదనని యద్దేవుఁ డేలు
పురములు నూళ్లును బొరి చిచ్చులిడుచు
కొండలు బెఱికి యుక్కున నూళ్ల మీఁద
మెండుగా వైచి భూమిని పాడుసేయ
వనితలఁ బతులను వడివెంట బెట్టి
కొనిపోయి పర్వత గుహలలో డాఁచు
కీర్తి నుండగ నెఱిఁగి యాశౌరి
యూరకనుండఁగ నొక్కనాడంత;
వారాసి దాఁటి దైవతకందరమున
కారూఢగతివచ్చి యగచరాధిపుఁడు
మానినీమంజుళమధురగానముల
వీనులకింపార విని యల్లనచట
కరిగి చేరువ నొక్క యువనిజ మెక్కి
పరికింపుచున్నచోఁ బడఁతుల నడుమ
నారుణితాక్షుఁడై యాసవక్రీడ
నారామలును దాను నలరి పాడుచును
గోవులలోనున్న గోరాజుభంగి

దా వేడ్క విహరించు తాలాంకుఁ జూచి
హరియుకాఁ దలపోసి యాకీశవరుఁడు
తరులెక్కి కిలకిల ధ్వనులు సేయుటయు
తరుణులు నవ్వుచుఁ దను చూడ మేను
దరపి ఝుంకించుచుఁ బండ్లిగిల్చుచును
బామలార్చి చూచుఁ బోరి మీఁదఁ బోలయు
భ్రమరాళిఁ గని యుల్కిపడి పట్టుకొనుచు
వలికిలవడి యాడి వెక్కిరింపుచును
వెలఁదులఁ గని వంగి వెనుకఁ జూపుచును
గోడిగంబులు సేయుఁ గ్రోతి సేఁతలకుఁ
జేడియలందఱుఁ జెలరేఁగి నవ్వ ;

—బలరామ ద్వివిదుల ద్వంద్వయుద్ధము :—

తాలాంకుఁ డొకరాత దర్పించి పైన
నాలోనఁ గోపించి యతనిపై కుటికి
చీరలు జించి యాసీధుభాండంబు
బోరనఁ బగులంగఁ బొడిచి దాఁటుటయు ;
రామపాలుఁడు వానిఁ గడకతోఁ బట్టి
వేముష్టిఁ బొడిచిన వికవిక నవ్వి
ప్రళయకాలోత్తాలభైరవుభంగి
బలియుఁడై మైవచ్చి బలున కిట్లనియె.
" నలినాక్ష! యేరీతి నాఁడు నామిత్రుఁ
దలమీఁరి నరకు నుద్దండతఁ జంపి
వచ్చితి నేనేఁడు వచ్చిన వాఁడఁ
జెచ్చెర నమరంబు సేయు నాతోడ!

తనరార మైందుని తమ్ముఁడ ద్వివిదుఁ
డనువాఁడ ఘోరుఁడ నర్కజు మంత్రి
రామునకై పూని రావణుతోడ
భీమాహవము సేసి పేర్చినవాఁడ
నెలకొన్న రణవీధిని ద్రుంచి వైవఁ
గెలసి నాచెలికాని కెలసంబుఁ దీర్తు."
అని పల్కి యార్చి మహాశూలమెత్తి
కొని వైచుటయు సీరి గ్రుంకి మైఁదప్పి
ముసలంబుఁగొని బెట్టు మోదిన వాఁడు
వెస మహాతరువెత్తి వేసి యార్చుటయుఁ
దప్పించుకొని సీరి తరుచరుమీఁద
గుప్పించి యుఱికి ముక్కున ముష్టిఁ బొడువ
తెరలక వానరాధిపుఁ డొక్కపెట్టు
తరుణులు బెగ్గిలఁ దరువృష్టిఁ గురిసె
లాంగూలమున వ్రేసి లలి నఖాగ్రమున
నంగంబుఁ జీరి మేనందంద కఱచి
పిడికిటఁ బొడిచినఁ బెనుమూర్ఛ నొంది
పడిలేచి యాబలభద్రుఁ డాతనిని
గళమున జిక్క నాగలి దగిలించి
యలుకమై రోఁకట నందంద పొడువ
హనువులు పగిలి మైయదరెల్లఁ బొలిసి
కనుమూసి నెత్తురు గ్రక్కి రోఁజుచును
బవిదాఁకి కూలిన పర్వతంబనఁగఁ
బ్లవగేంద్రుఁ డిలఁగూలి ప్రాణంబు విడిచె.
ఉవిదలందఱు వెఱఁగంది కీర్తింప

దివిజసంఘము రాము దీవించిరంత
నలిననేత్రుండున్న నగరికేతెంచి
హలి కృష్ణుతోడ నయ్యాగచరువార్త
వినుపింప శౌరియు వివిధబాంధవులు
వినుతు లొనర్చిరి వెసరామునంత

—: సాంబుఁడు ధుర్యోధనుని కుమార్తె లక్షణ నపహరించుట :—

అంబుజోదరపుత్రుఁ డతిరథోత్తముఁడు
జాంబవతేయుండు సాంబుఁడు ఘనుఁడు
కోరి ధుర్యోధను కూఁతు లక్షణను
వారణపురి స్వయంవరమునందునను
వరియించి కొనిపోవ వారలందఱును
కురుపతి కెఱిఁగింపఁ గోపించి యతఁడు
" ఏమేమిరా! సాంబుఁడే నాతనూజ
నేమని కొనిపోయె నెట్లు జూచితిరి ?
కురువంశజులతోడఁ గూడి యాదవులు
పరిణయప్రాప్తులే పరికించి చూడ ?
వడుచువాఁడీకన్య బలిమిఁ గొంపోవఁ
దడయకఁ జూచుట తగవుగాదతని
బట్టి తెత్తమటంచు బలములతోడ
దట్టుఁడై వడి సుయోధనుఁ డుగ్రవృత్తి
విడలి యార్పుచుఁ దాఁకి విష్ణునందనుని
దడయక శస్త్రాస్త్రతతుల నొప్పింపఁ
గనిపోయి తిరిగి యగ్గలికమై వేఁచి
తన రథంబుఖలవర్తనలఁ గ్రీడింపఁ

బడియార్చి విలుగుణధ్వని చేసి శరము
లడరింపఁ గురుసేన నందొక్కపెట్ట
మురిసె రథంబు లమ్ముల గీటణంగెఁ
గరులు రోఁజుచుఁగూలెఁ గాల్బలం బణఁగెఁ
దరమిడి సాంబు కోల్తల కోహటించి
తిరిగి సేనలు రాజుదిక్కున కోదుఁగ
గినిసి యాతని శల్యకేతుఁడు దాఁకఁ
గని రాజుతమ్ముఁడు కర్ణ సౌబలులు
వెనుఁబ్రాపుగా బాణవృష్టి వేల్పుటయు
ధనువుసారించి యాద్దైత్యారి సుతుఁడు
కాఁడగ నేడు మార్గణముల నేసి
యేడు బాణముల మహీశు నొప్పించి
యతని తమ్ముని నాల్గుటమ్ములఁ గ్రుచ్చి
శతసాయకంబులు శకునిపైఁ గప్పి
తొలఁగక శల్యకేతుని విల్లుఁ దునిమి
బలముల శరపరంపరలఁ గూల్చుటయు
నతని విక్రమకేళి కచ్చెరు వంది
యతులితంబగు యోధులందఱుఁ గూడి

—: కురువీరులందఱుఁ గూడి సాంబుని విరథునిగాఁ జేసి పట్టుకొనుట :—

కురుపతి విలుద్రుంచెఁ గొసరేది కర్ణుఁ
డరదంబు నుగ్గాడె హరుల గీటణఁచె;
విరథునిగాఁజేసి వెలఁదుకతోన
యరదంబుపైనిడి యతనిఁ దోతెంచె.

నాకన్య జెగడొంద నాకుమారకునిఁ
జేకొని బంధించి చెరఁబెట్టిరంత'

—: బలరాముఁడు యాదవుల కోపమును జల్లార్చి స్వయముగా హస్తినాపురికి వెడలుట :—

కరిఘోటరథభటోత్కరములతోడఁ
గరిపురిపై దండుగదలుటఁ జూచి
బలభద్రుఁ డది "యెంతపని మీర లేమి
తలఁచి కౌరవులపై దండుపోయెదరు?
యాదవులందు నెన్నఁడు కౌరవులకు
భేదంబు లేనిచోఁ బ్రీతి నందెఱిఁగి
యేమిసేసిన వార లేమన్న వారొ!
ఆమార్గ మెల్లను నఱసి సామమునఁ
దెలిసి సాంబునిఁ దోడి తెచ్చెదఁగాని
కలహంబునకుఁ బోవ కారణం బేమి?"
అని వారి వారించి యట రథం బెక్కి
చనియె నుద్ధవుఁడు తోఁజను దేర సీరి.
అరిగి వారణపురోద్యానంబులందు
కర మొప్ప విడిసి యక్కామపాలుండు
దనరాకఁ జెప్పి యుద్ధవుఁ బంపుటయును
జని యమ్మహాత్ముఁ డాస్థానంబు నందుఁ
గురురాజు సచివు శకుని దుస్ససేనుఁ
గురుభీష్మకృపబాహ్లీకులు గొలువంగఁ
గొలువున్న యతనిఁ గన్గొని పొడచూపి
బలభద్రురాక నేర్పడ జెప్పుటయును;

వతిసంభ్రమంబున నంతయుఁగూడి
యతని సన్నిధి కేఁగి యర్థిఁబూజించి
నేమంబులడిగి యాసీరి వీక్షించి
" యేమివిచ్చేసితి రిటఁగింపుఁడనిన "
ధార్తరాష్ట్రులును బాంధవులును వినఁగ
నార్తరక్షణశీలి హలపాణి పలికె.
" కోరి మామేనత్త కొడుకులు మీరు.
ఆరూఢి మీకు మేనల్లుఁడుగానఁ
దన మేనమఱఁదలిఁ దరళాయతాక్షిఁ
జనవునఁ గొనిపోయె సాంబుఁడు దీనఁ
గలఁగి విరోధింపుట ర్వాంబుగాదు
వెలఁదితో నాతని విడిచి తెండ" నన.
అల్లన నవ్వుచు నాసుయోధనుఁడు
ప్రల్లదంబున బలభద్రుతో ననియె.

—: హేళనచేయు సుయోధనునిపై నాగ్రహముచే సీరి హస్తినాపురిని నాగలిమొనచే లేవనెత్తుట :—

" అకట! గురుస్థానమని నిన్నుఁజూడ
మెకమెకపడు మందమేళముల్ తగునె!
[1]ఒకనిఁ గొల్చిన వారలుర్విలో మీరు!
ఆదిగర్భేశ్వరులగు కౌరవులకు
యాదవులకు వియ్యమందఁగఁ దగునె?
మిమ్మేలురాజును మీరును నాకు

---

1 ఒకపాదమున్నది.

నెమ్మి యీడోనరింప నెంతటి వారు!
హరి మంచితనమున నన్నియు నొప్ప
జరగుట సల్లాపసహజభోజనము
సలిపి మన్నించినఁ జనవున మీరు
కలసి వర్తింతురుగాక యేనాట
నెక్కడి బాంధవంబికఁ! మాకు మీకు
ఫక్కి వోనాడఁగఁ బని లేదు వేగ
విచ్చేయుమను కురువిభుఁ జూచి సీరి
చిచ్చులో నెయ్యిఁబోసిన భంగి మండి!
"కాలుఁడు ప్రేరేపఁ గానక యిట్లు
ప్రేలెదవేల! నీపెంపెల్లఁ బోలియ
వరుస నెఱుఁగక వదరెదుగాక
హరికి నీకును నేది యంతర మోరి!
ఎవ్వరు నాకుమీ రెందఱున్నారు?
ఎవ్వరుగలరు నీకీబారి గడప!
నీబలంబులు నిన్ను నీపట్టణంబు
నాబాలవృద్ధమై యమునలో వైతు!"
అనిపేర్చి దర్పించి హలదండమెత్తి
ఘనరౌద్రలయకాలకాలుఁడో యనఁగ
కరిపురికోట నాఁగటి వాతఁగ్రుచ్చి
భరమున నుంకించి పటుశక్తిఁ దివియ;
నదియొడ్డగిలి పడ నఖిలమానవులు
బెదరి నిల్వఁగలేకఁ పృథివిపై వ్రాల
భీతిల్లి సంధులు పృథివి వేచఱువ
నాతురారావంబు నందంద చెలఁగ

నాంబికేయుఁడు విని హలిచంద మెఱిఁగి
సాంబుని విడిచి లక్షణసమేతముగఁ
దోకొని సకలబంధులుఁ దన్ను గొలువ
నాకౌరవేశ్వరుఁ డాపగాతనయు
విదురుల మాట నిర్విణ్ణుఁడై వినుచు
బదరుచు నేతెంచి బలభద్రుఁగాంచి

—: కురుపతి బలరాముని బ్రార్థించుట :—

ముదము తత్తరపాటు మొలవంగ నతని
పదపంకజములకుఁ బ్రణమిల్లి నిల్చి
యాతనిదెస మొగంబై కేలుమొగిచి
యాతురభణితి నిట్లని విన్నవించె.
“దేవదేవారాధ్య! దివ్యావతార!
భావగమ్యాకార! భక్తలోకేశ!
శ్రీధరణీధర! శేషావతార!
మాధవ! నిగమవాఙ్మయ నిర్వికార!
వెయ్యిపాదంబులు వెయ్యిచేతులను
వెయ్యితలల్ రెండువేలుజిహ్వలును
గలిగి యుండొక ఫణాగ్రమున నిజగతిఁ
గొలఁది నిలముభంగిఁగొని తాల్చునీవు
భూతాళి బుట్టింప బ్రోవ శిక్షింప
చాతుర్యుఁడవు నీవు సకలలోకేశ!
నీతత్వమెఱుఁగంగ నేరక క్రొవ్వి
యీతఁడాడిన మాటలెల్లను సైఁచు!
రక్షించు! మాయుపద్రవము వారించు!

అక్షయబలరామ !" అనిసంస్తుతింప
ఘనప్రసన్నాత్ముఁడై కామపాలుండు
తనరార నంబికాతనయు మన్నించి
హాలముఖ మొడలించె నప్పరికోట
బలరాముచే బాధపడి కొంత యెత్తి
నేఁడును జూపట్టె నెటి రాము మహిమ !
పోఁడిగా వినుతింపఁ బోలదెవ్వరికి
కురుపతి యల్లునిఁగూతును ననిచి
యరణంబు పదివేలు హరులును గరులు
మూఁడు వేల్రథములు మొగినాల్గువేలు
పోఁడిగా నిచ్చి యప్పుడు దోడుకొనుచు
ద్వారకకేతెంచెఁ దాలాంకుఁడంత ;
శౌరి యంతయు విని సంతోషమందె.
అనిచెప్పుటయు రామునతుల విక్రమము
విని కురుప్రవరుండు విస్మయుంబంది
పరమయోగీశ్వర ! బలభద్రు మహిమ
సరసిజాసనుకైనఁ జర్చింపరాదు
హరియెట్లు విహరించె నటమీఁది కథలు
పరిపాటి నాకు నేర్పడఁ జెప్పుఁడనిన "
బాదరాయణియు నప్పద్మాక్షు మహిమ
నాదరంబున వినుమని చెప్పఁ దొడఁగె.
నరకునిద్రుంచి యానలిన ఁ చనుల
వెరవార పదియాఱువేలనూఱ్వురను
పరిణయఁబయ్యె నాపంకజోదరుఁడు
పరపేది యుండఱుఁ బొందనా ! ఒకతె

—: నారదుఁడు శ్రీకృష్ణుని లీలలను జూడ నేతెంచుట :—

మఱిగివర్తించునో ! మరి నేర్పుకొలఁది
యరసివచ్చెదఁగాక యనుచు నారదుఁడు
వరభక్తి నేతెంచె వడి ద్వారవతికి.
చనుదెంచుచో సత్య సదనంబునందుఁ
దనుపారుఁ బారిజాతమునీడ నొప్పు
విరులచప్పరములో విశదమై పొలుచు
పరువంపు పువ్వులపానుపు మీఁద
పల్లవశ్రీమించి పరగుకెంగేల
నల్లన రుక్మిణి యడుగులొత్తుచును
కాళిందిసతియు [1]లక్షణయును నిలిచి
తాలవృంతంబులు దనుపార వీవ;
తమ్ములమీయంగఁదగ మిత్రవింద ;
అమ్ముకుందునకు నానందమొదింప
శంబరాంతకు మూలశక్తియోయనఁగఁ
బంబినరాగసంభ్రమచిత్త యగుచు
జాంబవతీదేవి చందనంబలఁద ;
కంబుకంఠలు మదిఁగరము సంతసము
నలి సత్యభామయు నాగ్నజిత్తియును
సలలితంబైన వింజామర లిడఁగఁ;
కెంగేలఁ గేలును గీలించి భద్ర
యంగుళాగ్రములొత్తి యందంద తివియ ;
లాలితమంగళాలాపంబులొలయఁ

[1] ఒకేపాదమున్నది.

గెల్చిమై నింతులు కెలఁకులఁ గొలువ ;
మండితకోటీరమణికాంతి నిగుడ
కుండలరుచులు చెక్కుల నవ్వులొలయఁ ;
చెనకికౌస్తుభమణి శ్రీవత్సరుచుల
వనమాల యురమున వాసనఁ జూప ;
ఆయత శంఖచక్రాది చిహ్నములఁ
గేయూరకంకణాంకిత బాహు లొలయ ;
హాటకరుచిర చేలాంచలద్యుతులఁ
బాటిల్లి బాలాతపస్ఫూర్తి నిగుడ ,
తెల్లదామరమీఁది తేఁటి చందమున
నల్లని మేను నున్నతశయ్యఁ జేర్చి
[1]సుదతులతోఁగూడి సుఖగోష్ఠినున్న
యారూఢయావను నంభోజనయను
నారాయణుని సచ్చిదానందుఁగాంచి
మఱుఁగున నిలుచుండి మహతి మీటుటయు ;
నెఱిఁగి దిగ్గనలేచి యెదురేఁగి మ్రొక్కి-
యమ్మునిఁ దోతెంచి యర్ఘ్యఁ బూజించి
క్రమ్మన నెమ్మోముఁ గనుఁగొని పలికె.
“ ఓమునీశ్వరచంద్ర ! యోగీంద్రవంద్య !
నేమమేనీకు ? నీశిష్యులు సుఖులె ?
మామీఁదకృపఁగల్గి మమ్ము మన్నించి
యేమివిచ్చేసితి రెఱిఁగింపు ” మనిన
నల్లననవ్వుచు హరి కేలుపాణి
పల్లవంబులఁ బట్టి పలికె నమ్ముని.

[1]ఒకపాఠమున్నది.

" ఆదినారాయణ! అఖిలాండనిలయ!
వేదాంగవాహన! విశ్వప్రకాశ!
విశ్వంభరాంబర! విశ్వంభరాఖ్య!
విశ్వాత్మ! నిత్య! సువిజ్ఞానరూప!
నీపేరు భవదుఃఖనీరధితేప!
నీపాదములఁ బుట్టె నిఖిలతీర్థములు
తీర్థపూతుఁడవీవ తీర్థంబు నీవ
తీర్థఫలంబిచ్చు దేవుఁడ వీవ
నీరజభవుఁడును నీతత్త్వమెఱుఁగ
నేరఁడు నన్నుఁబోఁటి నేర్చునే కృష్ణ!
నిన్నుఁజూడఁగలేని నీరసాత్మకులఁ
గన్నులు కన్నులే కమలాభిరామ!
జలజాక్ష! నీపాదజలజాతయుగముఁ
దలఁపనేరని దుష్టతముల నేమందు!
తప్పక నీమూర్తి దర్శించి మ్రొక్కి
యిప్పుడే పనివింటి నిందిరారమణ!
కన్నులఁ జల్లగాఁ గనుఁగొంటి మంటి
నన్నిచందంబుల నేకృతార్థుఁడను!"
అనిపల్కి కృష్ణున కందంద మ్రొక్కి
చనియె నారదుఁ డొండు సదనంబు లోని

—: శ్రీకృష్ణలీలలు :—

కక్కడ హరి యుద్ధవాచార్యుల తోడ
నక్కజంబుగ జూడమాడఁగఁ జూచి
యతనిచేఁ బూజితుఁడై వారి యొక్క

సతియింటి కరుగుచో శస్త్రాస్త్రలీల
లభ్యసింపుచునున్న హరిఁగాంచి మ్రొక్క
యభ్యుదయంబని యటవోయి చూడఁ
చిన్నిపాపల బొమ్మపెండ్లిండ్లు సేయు
చున్న వెన్నునిఁగాంచి యుల్లంబులోన
సంతసిల్లుచునుండి మంత్రులుఁదానుఁ
దగుకార్య మూహింప దైత్యారిచేత
నగణితంబుగఁ బూజలంది యావాని
యటపోయి చూచుచో నశ్వరత్నంబుఁ
జటులత నెక్కి బజ్జళ్లఁ ద్రొక్కించు ;
మరియొక్క యింటిలో మగువలు దాను
నరమి దాఁగలి మూఁత లాడంగఁజూచి
యాదట నొకయింట నమలధేనువులు
భూదేవులకు ధారఁబోయఁగఁ జూచి ;
మొండొక్కయింటిలో వెన్నుఁడు సతులు
కుండలీనృత్యంబుఁ గోరి యాతింపఁ
గనుఁగొని, నాయింట కజ్జాలు వంచి
పెనుపార సతులకుఁ బెట్టంగఁజూచె ;
ఇద్ధసమాధిభూయిష్ఠుఁడై యొక్క
శుద్ధాంతమున నుండఁజూచి యిబ్బంగి
పరవార పదియాఱువేవుర యిండ్ల
పరిపరివిధములఁ బంకజోదరుఁడు
కోరి క్రీడింపఁ గన్గొని దేవమౌని
శౌరిసత్యజ్ఞానసంపదలాత్మ
నచ్చెరువందుచు హరిఁబ్రస్తుతించి

యిచ్చ నెంతయు మెచ్చి యిట్లని పలికె.
"సర్వభూతాత్మక! సతతంబు వెలుఁగు
సర్వజ్ఞుఁడవు నీవు సకలలోకేశ!
మానుషతను బొంది మహనీయ యిట్టి
జ్ఞానాధికుఁడవౌట చర్చింప నరుదు!
యోగమాయారూఢి నొనరిన నిన్ను
యోగీంద్రులును గాన నోపరు కృష్ణ!
ఏయుగంబులయందు నెవ్వరు మున్ను
నాయంత నెఱుఁగరు నళినాక్ష నిన్ను!
నీతత్త్వరూపంబు నెఱిఁ బెక్కుగతులఁ
జేతోగతంబయ్యెఁ జెన్నార నాకు!
నొక్కఁడ వయ్యును నురుపుణ్యమూర్తి!
పెక్కురూపులు దాల్చి పెంపొందుచుండి;
గురుఁడును దండ్రియుఁ గోరి దైవంబుఁ
బరమాత్ముఁడవు పరబ్రహ్మంబు నీవ!"
అని ప్రదక్షిణపూర్వమై వచ్చి మ్రొక్కి
జననాథ! నవ్వుచుఁ జనియె నారదుఁడు
హరియుఁ బదాఱువేలంగనాజనులు
మరిగి వర్తించిన మహనీయకథలు
చదివిన వ్రాసిన సద్భక్తి విన్న
మదిలోఁ దలచిన మనుజోత్తములకుఁ
గర మొప్పు ధర్మార్థకామమోక్షములు
దొరకును భవదుఃఖదోషంబు లణఁగు
నని చెప్పి శుకయోగి యప్పుణ్యచరిత
లనఘ! వెండియు వినుమని చెప్పఁదొడఁగె.

నారదు డిట్లు పల్కి నళినాక్షుఁడంత
నారులు దాను నున్నతకేళిసలుపఁ
గమలారి యామినీకన్యకఁ బ్రీతిఁ
గ్రమమొప్పఁ బెండ్లికి గానఁగు దేర

—: సాయంకాల వర్ణనము :—

చరమాద్రి యను కలశము నీటిలోన
గురువట్టిన ఘుడియకుడుకయో యనఁగ !
పరపైన ద్విజవాక్యఫణతులు చెలఁగఁ
గరమొప్పఁ గ్రుంకె భాస్కరమండలంబు;
ఎఱసంజ యడరి కెంపెక్కె నంబరము ;
తెఱతెఱఁ బొడఁజూపెఁ దార లందంద,
ఆలోన సకలదిశాక్రాంత మగుచు
మేలైన కృష్ణుని మేచాయఁ బోలె
నెఱినొప్పఁ గాళింది నీరంబుపోలె
తఱచైన తేఁటుల దాఁటుల పోలె
పెనుపైన నీలాలపేరులు పోలె
ఘనమైన యేనుఁగ కదుపులు పోలె
నలినొప్పు నీలోత్పలంబులు పోలెఁ
బాలుపైన కస్తూరి ప్రోగులు పోలెఁ
దోలుకారుకాంతులు తుఱుములు పోలెఁ
దలమీరి చీఁకటి దట్టమై పేర్చె
ఘనతమోవారణగర్వంబులణపఁ
గొనకొన్న సింగంపు కొదమకో యనఁగ
రాకావధూమణి ంగిల్లి చూచు

ప్రాకట రత్నదర్పణముకో యనఁగ
శార్వరీసతిముఖజలజమో యనఁగఁ
బూర్వపర్వతముపైఁ బొడమెఁ జందురుఁడు ;
తఱిమి దిక్పతుల దంతపుకరాటమున
నెఱయఁ గర్పూరంబె నించిన మాడ్కి
పరపైన బ్రహ్మాండభాండంబు నిండి
కరమొప్ప విలసిల్లె కౌముదీలక్ష్మి ;
అంతట పీడితులై చకోరములు
వింతనైఁ బఱతెంచె వెన్నెలఁ గ్రోల;
వెరవారఁ గృష్ణుఁడు వెన్నెలబైటఁ
దరుణులు దానును దగ వినోదించి
నందఱి యిండ్లను నమరు పాన్పులను
నందఱఁ గ్రీడించె నన్నిరూపములఁ
దెఱవలుఁ దారు మోదిలి యుండిరంతఁ
దఱుచుగా నెలుగించెఁ దామ్రచూడములు. 410

—: శ్రీకృష్ణుఁడు మేల్కొని ప్రాతఃకాల కృత్యములఁ దీర్చుకొనుట :—

వందిమాగధ భాగవత నినాదములఁ
గ్రందున శౌరి మేల్కొని ధర్మచింతఁ
దలపోయుచును లేచి తల్పంబు డిగ్గి
కలధౌతమయపాదుకలఁ బ్రేమఁ దొడిగి
యువిదలు కైదండలొసఁగి తోనడువ
రవణించు కనకవజ్రపు బిందియలను
జలకములాడి వస్త్రములు మైఁదాల్చి

సలలితంబుగఁ దీర్చి సంధ్యకృత్యములు.
ఎసగంగ నుదయాచలేంద్రంబు మాళి
పసిఁడి కోహళియన భానుఁడు పొడువఁ
గలకొన కర్పూరగంధ వాసనల
నలరెడి విరులచే నతిభక్తితోడ
దేవార్చనంబు భూదేవార్చనంబు
దైవపైతృకములు తెఱఁగొప్పఁ జేసి
తిలభూహిరణ్మయధేను దానముల
సలలితంబుగ విప్రసంఘంబుఁ దనిపి
కోరి విద్వజ్జన గోష్ఠి నాలించి
యారూఢగతిఁ దత్త్వార్థంబుఁ దెలిసి
యంబరాభరణమాల్యానులేపములు
తాంబూలములు నిచ్చి తగ వీడుకొల్పి
దివ్యమాల్యంబులు దివ్యగంధములు
దివ్యభూషణములు దివ్యాంబరములు
ధరియించి తగ నాజ్యదర్పణద్యుతులు
పరికించి మోసాల బయలికేతెంచి
పటహకాహళశంఖపాటకారావ
పటుతరాశీర్వాదభద్రనాదములు
తరమిడి మ్రోయ నందకశంఖచక్ర
వరగదాశార్ఙ్గదుర్వారశస్త్రములు
పురుషరూపముఁ దాల్చి పొరిదన్నుఁ గొలువ
కరుణాకటాక్షవీక్షణరోచు లొలయ

నల్లన నవ్వుచు నఖిలబాంధవులఁ
జల్లని చూపుల శౌరి వీక్షింపఁ
దీరాయతము సేసి తెచ్చి మ్రొక్కుటయు
దారకుఁ గని నవ్వి తగ రథంబెక్కి
పసిఁడిబ్రద్దఁ బూని పడవాళ్లు మ్రోయ
నెసఁగ సందడి జడియించి తోనడువ
నగరి సుధర్మాఖ్యయగు సభాస్థలిని
కరమొప్పు ముత్యాల గద్దియ మీఁద
వీరాసనస్థుఁడై విష్ణుఁ డొప్పారె.
చేరి రసజ్ఞులు సేవకోత్తములు
నగణిత నీతివిద్యావిశారదులుఁ
దగ మంత్రి సామంత దండనాయకులు
నల్లుఁడు కొడుకులు నఖిలబాంధవులు
నెల్లసంపదలతో నేపారి కొలువ
అందంద కరకంకణారావ మలయ
చందనగంధులు చామరల్ వీవఁ
గొలువెల్లఁ దామరకొలను చందమున
నలరి సేవింపఁగ నధికమోదమున
నగ్రజుఁడును దాను నమ్మురారాతి
యుగ్రసేనునిఁ గొల్చియున్న యావేళ
దౌవారికులచేతఁ దగఁజెప్పి పనిచి
యావాసుదేవుని యనుమతిఁ బడసి
చనుదెంచి నొక్కఁ డాజలజాత నేత్రుఁ
గని మ్రొక్కి పలికె నక్కటికంబుదోఁప.

—: రాజులచేఁ బంపఁబడిన దూత శ్రీకృష్ణుని
యెదుట మొఱవెట్టుట :—

"జగతి భారముమాన్ప శత్రుల నడప
నగణితంబగు సాధులగు వారిఁ బ్రోవ
యాదవాన్వయమున నవతార మొంది
తాదినారాయణ! అమరేంద్ర వంద్య!
మగధ భూపాలుఁడు మది నోట లేక
జగతీశ్వరుల నెల్లఁ జంపుచున్నాఁడు!
వెఱవేది యిరువుర వేవుర నృపులఁ
జెఱఁబెట్టి మదిఁ గృపచింత వోవిడిచి
తరమిడి దినమొక్క ధరణీశవరునిఁ
బొరివుచ్చి భైరవపూజఁ గావించు.
అతనికి లోఁబడ్డ యవనీశు లెందుఁ
గతిలేక యున్న మీకడకుఁ బుత్తేర
నరుదెంచినాఁడ నీ వా జరాసంధుఁ
బరిమార్చి నృపకోటి ప్రాణంబు లెత్తు
మేవిధంబున నైన నీ వారిఁ గడవ
నీవె కాకొక్కఁడు నేర్చునే కృష్ణ?
ఇది నీకు విక్రమంబిది నీకుఁ బెంపు!
ఇది నీకు శౌర్యంబు యిందిరాధీశ!
కీర్తియు సుకృతంబు గెలుపు నీకబ్బు!
ఆర్తుల రక్షింపు మంభోజనయన!"

—: నారదుని యాగమనము :—

అని దూత వినుతింప నంత నారదుఁడు

చనుదెంచె దివినుండి శౌరిసన్నిధికి.
అమ్మునికెదురేఁగి యర్ఘ్యపీఠమున
నిమ్ముల నిలిపి మోమీక్షించి పలికె.
"మునినాథ! త్రిభువనంబుల వార్తలెల్ల
ఘనదివ్యదృష్టిని గననివి లేవు!
ఏమి విశేషంబు లెఱిఁగింపు" మనిన:
ఆముని నవ్వుచు హరిఁ జూచి పలికె.
"నీమహత్త్వంబున నిఖిలంబుఁగాంతు
నీమాయకడఁగాన నేరకున్నాఁడ!
కోరి నీ మేనత్తకొడుకు ధర్మజుఁడు
సూరివంద్యుఁడు రాజసూయాధ్వరంబుఁ
జేయనుద్యోగించి చెచ్చెర నిన్ను
శ్రీయుక్తి నాచార్యుఁ జేయనున్నాఁడు!
ఆమఘంబీక్షింప నఖిలదేవతలు
భూమీశ్వరులు వేడ్కఁ బోవుచున్నారు
నీరజాయతనేత్ర నీవువిచ్చేసి
బోరున రిపుకోటిఁ బొరిమార్చు వేగ
నచ్చట శిశుపాలుఁ డడరి నీచేతఁ
జచ్చు నీపయనంబు సమకూర్పవలయు,
పోరి జరాసంధుఁ బొరిమార్ప నెట్టి
వీరున కెందును వెరవుగాదెందు!
అతఁడు భీమునిచేత నట మల్లయుద్ధ
హతుఁడౌను యన్యుల కతఁడ జేయుండు.
భీమునిచేతను బెరపెట్టి చంపు
నే మీకు నెఱిఁగింప నేతెంచినాఁడఁ

—: నారదుని మాటలను విని, శ్రీకృష్ణుఁడుద్ధవాచార్యుని యభిప్రాయము నడుగుట :—

బని విని యదనం''చుఁ బద్మాక్షు వీడు
కొని నారదుఁడు బోవ గోవిందు డంత
నయ్యుద్ధవునిఁ జూచి యంతరంగమున
నెయ్యంబు లియ్యంబు నెరయ నిట్లనియె.
"నీతియు ధర్మంబు నేర్పును హితవుఁ
జాతుర్యమును గల సత్యసంధుఁడవు;
కడఁకతోఁ గార్యంబుఁ గనుచోట మాకుఁ
గడునొప్పు మీరలె కన్నులు బుద్ధి"
యనుటయు నుద్ధవుఁడంబుజోదరునిఁ
గనుఁగొని నమ్రుఁడై కడునొప్పఁ బలికె.
"ఇందిరాధీశ! నీ వెఱుఁగని కృత్య
మెందును గలదె నన్నిలఁ బెద్దఁ జేసి
మన్నించి యడిగెద మార్గంబుఁ దెలియ
విన్నవించెద నది విను"మని పలికె.
"పరమబంధుఁడు నీకు పాండవాగ్రజుఁడు
సురుచిరంబుగ రాజసూయంబు సేయఁ
దలఁచినయట్టి యధ్వరకృత్యమునకుఁ
గలఁకవ లేకుండఁ గాచి రక్షింపు!
ప్రాణంబుతోడ జరాసంధుఁడుండ
స్థాణునకును గావ శక్యంబు గాదు!
వాని నేగతినైన వధియింపకున్న
పూను జన్నంబు సంపూర్ణంబు గాదు.
ఘనబలాఢ్యుఁడు గాన కదనంబులోనఁ

జెనకి యెవ్వనికి నిర్జింపఁగా నరిది
యనిలజార్జునులతో నాపురి కేఁగి
చని విప్రవరులయాచంద్రమై వేడి
మల్లయుద్ధంబున మరి భీముచేత
నెల్లభంగుల వాని నేపడగింపు
మాతఁడు దీరిన నఖిలరాజులకుఁ
బ్రీతియగా పగదీరఁ బెంపొందు నీకుఁ
దగ జరాసంధుచేతను బద్ధులైన
జగతీశ్వరులఁ బ్రోవఁ జనుటయే లెస్స ".

—: శ్రీకృష్ణుని ఇంద్రప్రస్థ ప్రయాణము :—

అని యుద్ధవుండిటు లాడువాక్యములు
విని సంతసము నొంది వెన్నుఁడు ప్రొద్దె
యానకదుందుభి హలపాణి యుగ్ర
సేనాదులనుమతి సేయఁగఁ గదలి
భూతలాధీశులు పుత్తెంచినట్టి
దూతకభీష్ట వస్తువులిచ్చి యనిపి
పటుసైన్య మేఘ పుష్పక బలాహకాది
చటులవాజులఁ బూని సన్నద్ధలీల
గరుడకేతన కాంతిఁ గనుపొప్పు తేరు
గురుతరంబుగ దారకుఁడు దెచ్చి ప్రొక్క
నారోహణము సేసి యఖిలబాంధవులుఁ
దోరంపు వేడుకతోఁ గొల్చి రాఁగఁ ;
జెలువారు కాంచన శిబిరంబు లెక్క
మెలమి పట్టపుదేవులెనమండ్రు నడువ ;

[1]వలనొప్ప పటహాదివాద్యంబు లొలయ
వందిబృందములు కైవారంబు సేయ
సందడి పడవాళ్లు డిసి తోనడువ
నతివైభవముల నిత్యప్రయాణములఁ
జతురతఁ బెక్కు దేశములుత్తరించి
జలజాతనేత్రుఁడు సకలసంపదలఁ
బొలుచునింద్రప్రస్థపురము కేతెంచె.

—: ధర్మజాదులు శ్రీకృష్ణుని సమ్మానించుట :—

అమ్మహాత్మునిరాక యరసి ధర్మజుఁడు
తమ్ములుఁ దాను బాంధవులతో నెదురు
వచ్చి నమ్రుండైన వసుదేవతనయు
గ్రుచ్చికౌఁగిటఁ జేర్చె; గోవిందుఁ డంత
ననిలనందను భీము నక్కునఁ జేర్చె
తనకు మ్రొక్కిన మాద్రి తనయుల నరుని 490
ననువార నాలింగనము సేసి వార
లందఱుఁ గొల్చిరా నమరేంద్రులీలఁ
జెంది యప్పుడ ప్రవేశించె మురారి.
పౌరుల కన్నులపండువ గాఁగ
భూరిపుణ్యుఁడు పాండవుల నగరికి
నరిగి కుంతికి మ్రొక్క నమ్మహాదేవి
కరమొప్పఁ గృష్ణుని కౌఁగిటఁ జేర్చి
యానందర ముబ్బి యులుకులుఁ బారఁ

[1]ఒకే పాదమున్నది. [2]ఒకేపాదమున్నది.

బూని యుండఁ బ్రేమఁ బూజించి కుంతి
పాంచాలసుతయు సుభద్రయుఁ గృష్ణుఁ
గాంచి సాష్టాంగంబు కరమర్థి నెఱఁగి
హరి కాంతలును దాను నన్యోన్యప్రేమఁ
బరిరంభణముల సంభావన క్రియల
సలిపి యింపార మజ్జనభోజనములఁ
గలసి క్రీడించిరి; కమలాక్షుఁ డంత
నాపాండవుల సేమమంతయు నడిగి
యాపార్థు గృహమున కరుగ నన్నరుఁడు
మజ్జనభోజన మహిత సౌఖ్యముల
నజ్జగన్నాథుని నతిభక్తిఁ దనిపి
హంస తూలిక పాన్పునందు సంప్రీతిఁ
గంసారి నునిచి కాల్గడనుండి క్రీడ
నడుగు లొత్తుచు నుచితాలాప లీలఁ
గడఁగి వినోదింపగా ధర్మసుతుఁడు
చనుదెంచుటయు శౌరి చయ్యన లేచి
తనర నానృపు కరస్థలిబట్టి తివియ
నేక శయ్యను వారలిరువురు నుండఁ
జేకొని తమ్ములు సేవించియుండ
"నారగించితే కృష్ణ!" అలసితి వనుచు

—: ధర్మరాజు రాజసూయయాగ విషయమై శ్రీకృష్ణుని యెదుట ప్రస్తావించుట :—

శౌరితోడ నజాతశత్రుఁ డిట్లనియె.
లోకబాంధవ చంద్రలోచన! భక్త

లోకరక్షణ! సితశ్లోక! లోకేశ!
నీ వెఱుఁగని యవి నిఖిలంబు లందు
లేవెల్ల యెడల నిర్లేపుండ వీవ
వినము నీ కెఱిఁగించు విన్నప మొకటి.
అనఘాత్మ! రాజసూయము పేరి క్రతువు
సేయుదు నని మదిఁ జింతించినాఁడ
నేయుపాయంబున నిదిసిద్ధి బొందు
నానతిమ్మనుఁడు నాయమతనూభవుఁ
డాసనంబీక్షించి హరి ప్రీతిఁ బలికె.

—: శ్రీకృష్ణుఁడు రాజసూయయాగము నాచరింప వలసినదిగా ధర్మపుత్రుని ప్రోత్సహించుట :—

కౌరవవృషభ! లోకము రాజులకును
నేరీతి సిద్ధింప దీమహాక్రతువు
ధరణీశ! నీవు నీ తమ్ములు బలిమి
దొరకని కార్య మెందును గలదయ్య?
పితృదేవ సద్విజప్రీతి గావింపు
టతిశయమగుపుణ్య మయ్యధ్వరంబు!
రాజులఁ గెలిచి వారల ధనావళుల
రాజసంబునఁ దెచ్చి రాజసూయంబు
వెలయింపవలయు దిగ్విజయంబు సేయఁ
దలఁచిన వేగ నీ తమ్ములఁ బంపు"
మని చెప్పుటయు విని యమనందనుండు
ననుజుల దిగ్విజయార్థంబు పనుపఁ

—: పాండవులు దిగ్విజయ యాత్రకై వెడలుట :—

జటుల బలాఢ్యుఁడై సహదేవుఁ డెలమి
యట దక్షిణంబున కరిగె పెంపొంది;
నకులుఁడుదగ్రసైన్యము తన్ను గొలువఁ
బ్రకటితంబుగ నేఁగెఁ బడమటి కడకు;
ఘనబలోపేతుఁడై కదలి యర్జునుఁడు
ధనదు దిక్కునకు నుద్ధతవృత్తి నడచె;
సేమంబుతోడుత నెఱిఁ బూర్వదిశకు
భీమబలాఢ్యుఁడై భీముఁడుఁ గదలె;
నీభంగిఁ జని దిక్కులెల్ల సాధించి
యాభీలరణకేళి నహితుల నోర్చి
కరిహయమాణిక్యఘన నిష్కములును
వరరత్నభూషణావలు లొప్పఁ దెచ్చి
ధర్మనందనునకుఁ దగ వేఱువేఱ
నర్మిలి నొప్పించి యనుజు లిట్లనిరి.
"జననాథ! విను జరాసంధుఁడు దక్క
మన కిరి వెట్టని మహిపుఁడు లేడు
వాని నిర్జింప కధ్వరకృత్యమునకుఁ
బూనఁగఁ దలఁచుట బుద్ధిగాదెందు."
అని పల్క నుర్వీశుఁడగు ధర్మసుతునిఁ
గనుఁగొని బోధించి కంసారి పలికె.

—: శ్రీకృష్ణుఁడు జరాసంధుని మాయించెదనని చెప్పుట :—

"జననాథ! నీ భుజాశ్రయశక్తి దలఁప
నెనయ జరాసంధుఁ డెంతటి వాఁడు?

మల్లయుద్ధంబున మారుతి చేత
నెల్లుండి చంపింతు నిటు జూడు మమ్ముఁ
బనుపుము నీకింత భయమంద నేల ?"
అనిపల్కి భీముఁడు నర్జునుఁ డెలమి
తనుఁగొల్చి రాగ నుద్ధత గిరివ్రజము

—: శ్రీకృష్ణుఁడు భీమార్జునులతో బ్రాహ్మణ వేషములను ధరించి గిరివ్రజము ప్రవేశించుట :—

దనర బ్రాహ్మణ వేషధారులై చొచ్చి 580
యరులకభేద్యుఁడై యలరు మాగధుని
వర మందిరమున కవారణ నరిగి
దేవగురుద్విజ తృప్తిఁ గావించు
సావధానుని జరాసంధునిఁ గాంచి
వామనరూపమై వచ్చి యబ్బలిని
భూమి వేఁడినయట్టి బుద్ధుల బ్రోగు
యనిలజార్జునులతో నర్థి దీవించి
చనవున నాజరాసంధుతో ననియె.

—: శ్రీకృష్ణుఁడు జరాసంధుని యుద్ధభిక్ష వేఁడుట :—

" అనఘాత్మ! యీవంటి కర్థితులము మేము
చనుదెంచినారము సకలవస్తువులు
నడిగిన లేదన కర్థుల కిచ్చు
కడుపుణ్యనిధివి మాగధరాజతనయ !
ఏమిగోరిన యర్థ మిచ్చి నిచ్చలును
భూమిలోఁ బొగడొంది బొంక వెన్నఁడును !

ఘనకపోతమునకై కండలు గోసి
తనువిచ్చి శిబి ధాత్రి ధన్యుఁడు గాఁడె!
మును హరిశ్చంద్రుండు మొగి కౌశికునకుఁ
దనరార పుత్రుసఁ దగ విక్రయించి
చండాలరూపమై శౌర్యంబుఁ గ్రాఁగి
యుండి తాఁబొందఁడే యూర్ధ్వలోకంబు! 540
ఒక కపోతము తొల్లి యొక కిరాతునకుఁ
బ్రకటమై తనమేను భక్ష్యంబుఁ జేసి
యెట్టి పుణ్యులకైన నెన్నఁగ రాని
యట్టి లోకము గాంచె నని చెప్ప వినవె!
పడుచును కనకంబుఁ బ్రాయంబు నమ్మి
యడిగిన లేదని యర్థి వర్గంబు
నెడపిన పాపాత్ము లెందును నందుఁ
జెడిపోవుదురనుచుఁ జెప్పిన నతఁడు
వారి తేజంబులు వారి సత్వములు
వారి మేనుల రణవ్రణకిణంబులును
గని మహీనాథులుగా నిశ్చయించి
యనియె వారలతోడ నల్లన నగుచు.
“భూపాలకులు మీకుఁ బుట్టుదేది! విప్ర
రూపంబు లొంది మాప్రోలికి వచ్చి
యడుగుచున్నారు మీరర్థులుగారు!
అడుగుఁడు ప్రాణంబులైన మీకిత్తు!
విప్రవేషముఁ దాల్చి వేఁడుట చేత
విప్రోత్తముఁడ స్వయం విష్ణుఁడ నీవ
యని పలుకఁగ శౌరి యతని తెంపునకు

మనములోపల మెచ్చి మగధున కనియె.
'అనఘ! యుద్ధార్థులమై వచ్చినార
మెనయుఁ గృష్ణుండ నితఁడు వాయుజుఁడు
వాఁడు కవ్వఁడి మాకు ద్వంద్వయుద్ధంబు
పోఁడిగా నిమ్మన్న" పొంగి మాగధుఁడు!
'అగుఁగాక మీకోరి నట్లు యుద్ధంబుఁ
దగ నిచ్చినాఁడ యుద్ధతఁ జేర్చిరండు
గోపాల! నీవోడి కురుకుమారకుల
వైపునఁ దెచ్చితి! పడుచుల తరమె!
పసదప్పి నీవోడి పారిన నేల
కసువు మొల్వదు నేఁడు! కాన నీతోడ
సమరంబు సేయుట సమయంబు గాదు
కమలాక్ష! నాకీడు గాఁ డర్జునుండు
మల్లయుద్ధంబున మారుతాత్మజుని
ద్రుళ్లడంచెద! మీరు తొలఁగఁగఁ జూడఁ

—: భీమజరాసంధుల మల్లయుద్ధము :—

డనిపల్కి సన్నద్ధుఁడై యూరు వెలి
చని యొక్కయెడ సమస్థలముఁ గావించి
మారుతాత్మజుఁడును మగధభూపతియు
నీరసంబున డాసి యేపార నంత ;
నంతకాకారులై యత్యుగ్ర భద్ర
దంతావళంబులు దగ్గఱు మాడ్కి
పటుతర నిర్ఘాతపాతంబులట్లు
చటులతమై మల్లచఱచి యొండొరులఁ

బట్టుచు విడుచుచు బాహుపాశములఁ
జుట్టి విజ్ఞానముల్ చూపి యార్చుచును
సరియగు సవ్యాపసవ్య మార్గములఁ
దరఁబడి గదిసిమై తాఁకి వైచుచును
గడల కొమ్మంటులు గ్రమ్మంగఁ జెట్టు
కడఁగి వ్రేయుచుఁ జేత గదిమి తప్పుచును
నాశీవిషంబుల ననువున మ్రోసి
యాశుగమును బోలి యందంద వ్రేయ
ముదమున దగ్గరి ముష్టిఘాతముల
పదతాడనంబులు పటుశక్తిఁ జూపి
భీముని మగధుండు పిడికిటఁ బొడువ
నామారుతాత్మజుఁ డచలుఁడై నిలిచి
మోకాలఁ గొని గుండె మోవంగఁ బొడువ
వీఁకని మగధభూవిభుఁ డుర్వి వ్రాలె!
క్రమ్మన లేచి భీకర ముష్టి హతుల
నమ్మారుతాత్మజు నందంద నొంప
తలఁకక నాతఁ డాతని జత్రు దేశ
మఱిమఱి బొడిచిన యంగంబు వడఁక 570
పడిపడి నిల్చి యాపవమానసుతుఁడు
నడుముఁ బీడించి విజ్ఞానంబు గొనఁగ
జాడించి యిరువురు సమసత్వ లీల
వీడాడి నొప్పింప వెన్నుఁడు గాంచి!

—: జరాసంధవధ :—

వాయుపుత్రుఁడు జూచువగ వృక్షశాఖఁ

జేయార్చి రెండుగాఁ జీరి నవ్వ్వటయు
నాసన్న దెలిచి మహాబలాత్మజుఁడు
ఆసన్నుఁడగు శత్రు నంటంగఁ బట్టి
పడవైచి కడకాలుఁ బరుసనఁ ద్రొక్కి
వెడవెడ నార్చుచుఁ బ్రిదిలి పోనీక
నటమున్ను జరచేత నంటగ బడిన
చటులాత్ముఁడగు జరాసంధుని మేను
తరమిడి కదళికాస్తంభంబుఁ జీరు
కరిఁబోలె నుగ్రభీకర లీలఁ జీరి
యిరువ్రక్కలుగఁ జేసి యిరువంక వైచి
పరువడి నార్చిన పవమానసుతుని
హరియును నర్జునుఁ డందంద పొగడ
సురసమూహము ప్రీతిఁ జూచి కీర్తించె.

—: శ్రీకృష్ణుఁడు జరాసంధుని కుమారుఁడు సహదేవుని రాజ్య మందునిచి, కారాగృహవాసులగు రాజులను విడిచి పుచ్చుట :—

హరియు జరాసంధియగు సహదేవుఁ
బరగ మగధరాజ్య పట్టంబుఁ గట్టి; 580
యటిముటిఁ జరసాలయందున్న నృపుల
వెలువాపి యందఱ విడిచి పుత్తెంచె.
కారాగృహంబునఁ గడుమాసి సొచ్చి
క్రూర బాధలఁ గంది కుందుచు నున్న
యిరువదివేవురు నెంమన్నూటాఱ్వు
రురుచయ భ్రాంతులై యొండొండ వెడలి
చనుదెంచి కనిరి వాసవలోకవంద్యు

ననుపసుడిదివ్యభూషాంబరాభరణు
భీమార్జునసమేతుఁ బ్రభుదీర్ఘబాహు
కామితార్థప్రదుఁ గడు భక్తి బ్రమోక్తి ;
"శ్రీనాథ ! గోవింద ! శ్రీవత్సచిహ్న !
దానవాంతక ! కృష్ణ ! తామరసాక్ష !
ధారుణి రక్షింప ధర్మంబు నిలుపఁ
గ్రూరదైత్యులఁ ద్రుంపఁ గోరి జన్మించి
యాజనార్దనుఁడ వీవామ్నాయరూప !
ఈజరాసంధుచే నీబాధ నొంది
నునికియు నిది మహాదుపకారమయ్యె !
ఘనయోగివర్యులు గానఁగలేని
నినుఁజూడఁ గంటిమి నిఖిలాండ నిలయ !
తలఁపులుఁ దనువులు దయనిచ్చితీవు
జలజాక్ష ! ఇది పునర్జన్మంబు మాకు !
ఖలు జరాసంధు నొక్కట జయించి
బలియుఁడై పేర్చినీ బకనైరి లావు !"
అని దీనవదనులై యర్థి కీర్తించు
జననాయకులఁ గృపాజలరాశిఁ దేల్చి
జలజాక్షుఁడంత మజ్జనభోజనముల
నలరించి భూషాంబరాదు లర్పించి
వారల నూరార్చి వలనొప్పఁ బలికె.
"క్రూరాత్ము చెరసాలఁ గుంది నొఁగంది
ముచ్చట నున్నారు; మొగిరాజ్యలీల

---

1 ఒకేపాదమున్నది.

లచ్చుగ భోగించుఁ డరుగుడు వేడ్క
మదమత్సరంబులు మాని నేప్రొద్దు
మదిలోన నన్ను నేమఱకుండుఁ" డనుచు
రాజుల ననిచి జరాసంధి చేతఁ
బూజలు గొని రథంబులు వేడ్క నెక్కి
యనిలజార్జునులతో నతివైభవమున
దనుజారి వచ్చె నింద్రప్రస్థపురికి.

—: శ్రీకృష్ణుఁడు భీమార్జునులతో నింద్రప్రస్థ పురికి మఱలి వచ్చుట :—

వచ్చి యాపట్టణద్వారంబు నందు
సచ్చరిత్రుఁడు పాంచజన్యమొత్తుటయు 600
నారవమాలించి యరుదెంచి పౌరు
లారూఢమగు మహాహర్షంబుతోడఁ
గామాది రహితు నిష్కాము శ్రీకృష్ణు
రామానుజన్మునిఁ బురాణ పూరుషునిఁ
గని మ్రొక్కి సంతోషకలితులై రంత ;
అనుజులు కృష్ణుఁడు నరుదెంచి మ్రొక్క
పరమసమ్మదమునఁ బాండవాగ్రజుఁడు
కరమర్థి మువ్వురఁ గౌఁగిటఁ జేర్చి
హరిమోముఁ గని ముదితాత్ముఁడై పలికె
పురుషోత్తమాచ్యుత! పుండరీకాక్ష!
వరద! వామన! భక్తవత్సల! కృష్ణ!
సరసిజాసనవంద్య! సారసనేత్ర!
నీదాసులగు మాకు నిఖిలలోకముల

నీదసాధ్యములగు నిందిరాధీశ!
మఱఁదులు నీవు నమ్మగధేశు మీఁద
యతిమతి నేఁగిన నంతనుండియును
విలసిల్లు నురిగోల వేదనఁ బొందు
పులుగు చందంబునఁ బొరలు చుండితిమి!
చెచ్చెర శత్రునిర్జించి మీరిందు
వచ్చిన ప్రాణంబు వచ్చె గోవింద!"
అని పల్కుటయు పాండవాగ్రజుఁ జూచి
వినయంబుఁ దోఁప నవ్విష్ణుఁ డిట్లనియె.
"నీయాజ్ఞ తలమోచి నెగడిన మాకు
నాయెడ జయలబ్ధులగు టెందు నరుదె?
మూఁడులోకములకు ముల్లైన యట్టి
వాఁడు మగధభూమి వల్లభు నట్టె
వాని నశ్రమమున వధియించె భీముఁ
డేను? నాసత్వము నేమనఁ గలను!
బెడిదంపు పగదీరెఁ బెంపొంద నీవుఁ
దోడరి యజాతశత్రుఁడవైతి గాన

—: శ్రీకృష్ణుని ప్రోత్సాహముచే ధర్మరాజు రాజసూయ
మునకు గడంగుట :—

రాజుల రక్షింప రాజసూయంబు
నోజముఁ దప్పక నొనరింపు మనిన
హరి వాక్యములకుబ్బి యమతనూభవుఁడు
కురుపతి ముఖ్యులఁ గోరి రప్పించి
భాగీరథీతీర పావనస్థలిని

యాగశాలలు గట్టి యఖిల వస్తువులు
సమకూర్చి వ్యాసాది సంయమీశ్వరులఁ
గ్రమ్మ ముప్ప ఋత్విజగణము రావించి
యాగోపకరణంబు లన్నియుఁ దెచ్చి
యాగమో క్తక్రియ నన్ని సంధించి
దక్షుల నియమించి ధర్మనందనుఁడు
దీక్షితుఁడై మహాద్విజకోటితోడ
వేలుచుచుండఁగ విష్ణుఁడంతటికిఁ
జాలి భూసురవర్యసమితితో నిలువ
తమ్ములు సకలబాంధవులును దారుఁ
గ్రమ్మర పరిచర్యఁ గావింపుచుండ
హవ్యభాగమునకు నఖిల దేవతలు
దివ్యయానములతో దివినుండి చూడ

—: యుధిష్ఠిరుఁడు శ్రీకృష్ణున కగ్రపూజ నొసంగుట :

నయ్యుధిష్ఠిరుఁడు ధౌమ్యాదులఁ గూడి
చయ్యన నగ్రపూజలు చేయఁగోరి
యందఱ రాజుల నర్థి నీక్షించి
" ఇందెవ్వరికి నర్ఘ్య మిత్తునో" యనఁగ
సహదేవుఁ డన్నకు జలజాక్షుఁ జూపి
" విహితమాయర్ఘ్యంబు విష్ణున కిమ్ము
ద్విజుఁడును గురుఁడు ఋత్విజుఁడును భూమి
భుజుఁడు దైవంబునై పొలుపారు నతఁడు!
అతనిఁ బూజించిన నఖిల దేవతలు
పితరులు ఋషులు సంప్రీతిగావింతు

ర॥ నవుండు ప్రియమంది యమతనూభవుఁడు
ఘనభక్తి హరికి నర్ఘ్యము సమర్పించె.
బహురత్న భూషణాంబర గంధపుష్ప
విహితభంగుల మంత్ర విధిఁ బూజ సేయ
మునులు రాజులు మనంబుల సంతసిల్ల
ననిమిషావళి వచ్చి యభినుతి సేయ
నాలోన శిశుపాలుఁ డంతయుఁ జూచి
కాలాహిగతి రోసి కరతలం బెత్తి
యొండొండ రోషాగ్ని లొలుకుచుండఁగను
పాండవాగ్రజుఁ జూచి పలికె నుద్వృత్తి

—: శిశుపాలుఁడు శ్రీకృష్ణుని నిందించుట :—

"కటకటా! ధర్మజ! కడుచిన్నవాఁ
డిటు జెప్ప నీబుద్ధి యేల నిట్లయ్యె?
గోపాలకుని జాలికుని సత్యహీను
బాపాత్ముఁ బశుకర్ముఁ బరదారగమను
నేమని పూజించి తిందఱి నడుమ?
ఏమటివాఁడు వీఁడీ యర్ఘ్యమునకు
బలపరాక్రముల భూపతుల సన్మునుల
దలవంపు సేయఁగఁ దగునయ్య నీకు?
ఎఱుగక కూర్మి నీవిచ్చిననైన
తఱి లేచి యర్ఘ్యంబు తానట్లుగొనియె?
పూజనీయులగు నీ పురుషులలోన
నేజాతిగలవాఁడు! ఇటుపెద్ద సేయ?"

—: ధర్మరాజు శిశుపాలునకు సమాధాన మిచ్చుట —

అనిపల్కుటయు విని యంతకాత్మజుఁడు
"వినవోయి! శిశుపాల! వెఱ్ఱివి గాక
హరికి సమానుఁడు నధికుఁడు గలఁడె?
ఇరవుఁదప్పినమాట నేటికాడెదవు?
యజ్ఞరక్షకుఁడును యజ్ఞభోక్తయును
యజ్ఞఫలంబిచ్చు నతఁడును దాన!
అతని తేజోశంబు లఖిలదేవతలు
నతని గాదన నీకు నర్హమే యిట్లు?"
అనిపల్క సభ్యులు నతనిఁ గీర్తించి
కనుఁగొని శిశుపాలుఁ గలుషించి రంత.

—: శిశుపాలవధ :—

ఆమాటలకు దైత్యుఁడాత్మసైన్యంబు
తోమహోగ్రాస్త్రంబులతోఁ బన్నినిలువ!
కురుబలంబుల నాఁగఁగొనక వేగదిసి
పరవశంబొనరింప పంపజోదరుఁడు
వారల వారించి జ్వాలనార్చులొలయ
దారుణ చక్రముద్ధతిఁ బ్రయోగింప
నాదిత్యకుండలాయతతీవ్రమగుచుఁ
జేదిభూపతి శిరచ్ఛేదంబు సేసె.
ఆహారవంబులు నమరసన్నుతులు
నోహోబలంబుల నులివు పెల్లడర 650
నాతని తేజోంశ మందఱుఁ జూడ
నాతతంబుగ వచ్చి హరిఁ జేరఁగలసె!

మనులు ఋత్విజులును మురవైరి లావుఁ
గొనియాడి మెచ్చిరి గురుభక్తి నంత
రాజసూయంబుఁ బూర్ణము సేసి ధర్మ
రాజు, పెంపున భగీరథు సుతయందు
నవభృతస్నాతుఁడై యరుదెంచి రాజ
నివహంబుఁ బూజించి నెరవడిఁ గొలిపి
[1]వరదక్షిణల విప్రవరకోటిఁ దనిపి
యావిభవంబున నఖిలబంధులకు
వావిరి నుత్తమ వస్తువు లొసఁగి
యనుప! సుయోధనుఁడా పట్టణమున
నినుపారఁగొన్ని నెలలు వర్తించి
యాసంపదల పెంపు నయ్యధ్వరంబు
నాసభావిభవంబు నాగౌరవంబుఁ
బాంచాలిరూపసౌభాగ్యసంపదలుఁ
గాంచి నిర్విణ్ణుఁడై కడుచిన్నవోయి
యమ్మహీపతి పేర్మి యంతరంగమునఁ
గ్రమ్మర దనవీటి కరిగె రారాజు.
పోరిఁబాండవులచేతఁ బూజలు వడసి
హరి ద్వారవతి కేఁగె నతివలఁ దాను.
అని చెప్పుటయు కౌరవాధినాయకుఁడు
వినుతుఁడై శుకయోగి విభున కిట్లనియె
వరమునీశ్వర ! నీదువాక్యామృతంబు
గురుభక్తి నేనెంతఁగ్రోలిననైన

[1] ఒకపాదమున్నది.

తనివోందు చిత్తమూద్రైత్యారి మహిమ
వినుపింపు మటుమీఁది వృత్తాంత మనుఁడు
అమ్మహాయోగీంద్రుఁ డమ్మహాత్మునకుఁ
గ్రమ్మన నప్పుణ్య కథఁజెప్పఁదొడఁగె.
ఇవియాదిగాఁ బెక్కు లిందిరావిభుఁడు
వివిధవినోదియై విహరింపుచుండె.
మఱియును గృష్ణుఁడు మహనీయగతుల
తెఱవలఁ గూడి వర్తించెఁ బెంపార;
బహురత్నచిత్రితధర్మ్యహర్మ్యముల
విహరించె సతతము వెలఁదులు దాను;
వరపుష్పతానేక వనముల యందు
మరియును బెక్కైన మదనతంత్రములఁ
దనిపి యాయింతుల ధన్యలఁ జేసె.
అనియిట్లు విష్ణుని యవతారకథలు 670
వినుపించు ఘనులకు విన్నపుణ్యులకు
విని మెచ్చియీఁగల వివరమంతులకు
ఘనదోషహారమును గైవల్యసుఖము
ఘనులు యోగీంద్రులు గమనింపలేని
హరిభక్తిగల్గును నరయంగ నిదియు
వెరఁగున మది గల్గు విమలాత్ములకును
అనియిట్లు నిత్యధర్మారంభు పేర
జనలోకనవపారిజాతంబు పేరఁ
జతురకళాపూర్ణచంద్రుని పేర
నతులవైభవ నిర్జరాధీశు పేర
శోభితనవరూపమూనాస్త్రు పేర

నాభళిమంత్రి కందామాత్యుపేరఁ
గోరిభరద్వాజగోత్రసంజాతుఁ
ధారూఢమతి నయ్యలార్యనందనుఁడు
శృంగారరసకళాశ్రితవచోధనుఁడు
సింగనామాత్యుఁడు చెలువగ్గలించి
సలలితరసభావశబ్దగుంభనల
వలనొప్ప శ్రీభాగవతపురాణమున
మహాదాదియగు దశనుస్కంధసరణి
విహితలీలలనొప్పు విష్ణుచారిత్రఁ
బ్రాకట జగదభిరక్షకాండంబు
నాకల్ప మాకల్ప మగుభంగిఁ జెప్పె.

జగదభిరక్షకాండము సమాప్తము.

శ్రీకృష్ణార్పణమస్తు.

తప్పొప్పుల పట్టిక

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
4	8	రాజ్జున	రాజైన
7	11	నీవి	నీవు
8	15	విరచుట	విఱుచుట
8	19	జలనన	జలన
8	19	చాపమో	శైలమో
8	23	మేరూ	మేరు
11	9	వేఁగ	వేగ
11	19	మఱియును	మరియును.
14	3	వ్ృంత	వృతం
14	19	రఁదండనొలుక	రఁడండ రొలుక
14	25	బెదిదంపు	బెడిదంపు
14	25	జెఱికి	బెఱికి
15	8	నందందఁజూడ	నందండ చూడ
15	22	సౌఖ్వా	సౌఖ్యా
16	9	నందండఁగాంచి	నందండ కాంచి
17	5	కృష్ణుల	కృష్ణుల
19	1	గొచను	గొనుచు
19	8	విణ్ణనుదున	విణ్ణనువున
20	8	పోరులు	పౌరులు

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
27	7	బాండవుల	బాంధవుల
37	19	దసము	దనము
43	10	అర్వా	అరుహా
44	11	నందండఁ జేర్చి	నందంద చేర్చి
57	7	బెద్ద కాలుము	బెద్ద కాలము
67	2	శిఖ	శిఖ
112	17	నెఱుఁగింపు	నెఱిఁగింపు
114	16	దమను	దమనుని
115	22	యుండంద	న దంద
125	23	య క్కటికముతో	యక్కటికముతోడ
135	22	సయ్యంతి	నయ్యింతి
138	4	య రుద్ధుఁ	యనిరుద్ధుఁ
138	5	ెప్పకఁజూచి	తప్పకచూచి
138	9	కలయుల్ల	కలమెల్ల
139	9	మంచము	తల్పము
161	16	కులంబునుఁగూలు	కులంబులు గూలి పోవు.
163	20	త్రైలోన్య	త్రైలోక్య
163	23	చద్రుఁడు	చంద్రుఁడు.
164	8	నెఱిఁగించి	నెఱింగించి
164	9	యనుదెంచె	యరుదెంచె.
169	17	వుత్తెంచె	వుత్తెంచె.
171	8	నఅిక	నఱిక
171	15	కుండలరత్య	కుండలరత్న

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
175	21	చరిత్రంబు	చరితంబు
177	6	చూచుఁబోరి	చూచుచుఁ బోరి
183	12	నెఱుగఁక	నెఱుంగక
189	12	మూఁత	మూఁత
189	15	మొండ్రోక్ర	వెండ్రోక్ర
190	5	జ్ఞానాధికుఁడౌట	జ్ఞానాధికుండౌట
190	21	తలఁచిన	తలంచిన
194	5	బ్రద్దఁబూని	బ్రద్దలఁబూని
198	22	గొల్చిరాఁగ	గొల్చివేరాఁగ
199	19	నగరికి	నగరికిని
207	8	స్థంభ బు	స్తంభంబు
211	3	క్రమ్మమొప్ప	క్రమమొప్ప
213	6	రక్షకుఁడును	రక్షకుండును
213	10	సభ్యలు	సభ్యులు
213	16	పంపజోదరుఁడు	పంకజోదరుఁడు
214	11	నినుపాంఁగొని	నినుపారగాఁగొన్ని
216	6	శ్రీధాగవత	శ్రీభాగవత